# ఎంపిక చేసిన ఆధునిక ప్రభుత్వాలు

# ఎం.ఎ. రాజనీతి శాస్త్రం

## సెమిస్టర్ - IV - పేపర్ - IV


డా॥ కె.వి.ఆర్ శ్రీనివాస్
అధ్యాపకులు
రాజనీతి శాస్త్రం & ప్రభుత్వ పరిపాలనా విభాగం
ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం.

డా॥ కె.సురేష్
అధ్యాపకులు
రాజనీతి శాస్త్ర విభాగము,
శాతవాహన కళాశాల, విజయవాడ

డా॥ డి మనోవికాస్
అధ్యాపకులు
శాతవాహన కళాశాల
విజయవాడ

టి. బాబు మహేష్
అధ్యాపకులు
శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల
గన్నవరం

*ఎడిటర్*

డా॥ కె. శ్రీలక్ష్మమ్మ
అసోసియేట్ ప్రొఫెసర్
హిందూ కళాశాల, గుంటూరు

*డైరెక్టర్*

డా. నాగరాజు బట్టు
ఎంబిఎ, యంహెచ్ఆర్ఎమ్, ఎల్ఎల్ఎమ్, ఎం.ఎ. (సై), ఎం.ఎ. (సో), ఎం.ఇడి., ఎం.ఫిల్., పిహెచ్.డి.



దూరవిద్యా కేంద్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.

ఫోన్ నెం.: 0863-2346208, 0863-2346222,

0863-2346259 (స్టడీ మెటీరియల్)

వెబ్‌సైట్ : www.anucde.info,

ఇమెయిల్ : anucdedirector@gmail.com

**M.A (Political Science) :: SELECT MODERN GOVERNMENTS**

First Edition : 2023

No. of Copies :

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **M.A. Political Science,** Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by :

**Dr. Nagaraju Battu**
Director
Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjuna Nagar-522510

Printed at :

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే గ్రేడ్ 'A'ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్‌సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యాకేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యాకేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్**

ఉపకులపతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# M.A. POLITICAL SCIENCE

## SEMESTER - IV - PAPER - IV

## 404PO21 : SELECT MODERN GOVERNMENTS

**SYLLABUS**

**GOVERNMENT OF U.S.A.**

**UNIT-1**

Important Features of U.S. Constitution-Congress-President - Supreme Court Political Parties - Interest Groups and Public Opinion.

**GOVERNMENT OF BRITAIN**

**UNIT-II**

Constitutional Framework- Parliament-Monarchy-Cabinet and Prime Minister-Judiciary. Party System Interest Groups Rule of Law.

**GOVERNMENT OF JAPAN.**

**UNIT-III**

Basic Features of Japanese Constitution - Monarchy - Diet (Parliament) Prime Minister and Cabinet-Judiciary Political Parties-Pressure Groups-Administrative Reforms

**GOVERNMENT OF CHINA**

**UNIT-IV**

Basic Features Chinese Constitution - The National People Congress (Parliament) - Chairman of the Chinese Republic - Judiciary. Communists Movement and Communist Party

**Reference Books:**


1 C.A. Beard - American Government and Politics

2. C.B. Monro - The Government of United State

3. E.S. Griffith - The American System of Government

4. H.J. Laskie - Parliamentary Government in England

5. G.M. Caster - The Government of Great Britain

6. J.W. Ross - Modern British Government

7. Paramatma Saran - The Government of China

8. Virender Grover - Government and Political of Asian Countries

9. S.R.Maheswari - The Government of Japan

10. Herman Finer - Theory and Practice of Modern Governments

11. A.C. Kapoor - Select Modern Constitutions.


***

# వి ష య సూ చి క


1. అమెరికన్ రాజ్యాంగం 1.1 – 01.14

2. అమెరికన్ కాంగ్రెస్ 2.1 – 02.09

3. అమెరికా అధ్యక్షుడు 3.1 – 03.13

4. అమెరికన్ సుప్రీంకోర్టు 4.1 – 04.13

5. బ్రిటీష్ రాజ్యాంగం 5.1 – 05.10

6. బ్రిటీష్ పార్లమెంట్ 6.1 – 06.26

7. బ్రిటీష్ మంత్రివర్గం 7.1 – 07.14

8. బ్రిటీష్ రాజకీయపార్టీలు 8.1 – 08.08

9. జపనీస్ రాజ్యాంగ ప్రాథమిక లక్షణాలు మరియు రాచరికం 9.1 – 09.10

10. డైట్ పార్లమెంట్ ప్రధానమంత్రి మరియు క్యాబినేట్ 10.1 – 10.10

11. జపాన్ న్యాయవ్యవస్థ రాజకీయ పార్టీలు 11.1 – 11.06

12. ప్రభావ వర్గాలు (ఒత్తిడి సమూహాలు) పరిపాలన సంస్కరణలు 12.1 12.07

13. చైనీస్ రాజ్యాంగం యొక్క లక్షణాలు 13.1 –13.10

14. The National People Congress (Parliament - China) 14.1 – 14.07

15. చైనీస్ రిపబ్లిక్ చైర్మన్ న్యాయవ్యవస్థ 15.1 – 15.8

16. చైనా కమ్యూనిస్టు ఉద్యమం మరియు కమ్యూనిస్టు పార్టీ 16.1 – 16.10

# పాఠం -1

# అమెరికన్ రాజ్యాంగము

**1.0 లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత అమెరికా రాజ్యాంగ రచన ఎప్పుడు మొదలైంది, అదేవిధంగా అమెరికా రాజ్యాంగ ముఖ్య లక్షణాలను గురించి తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ నిర్మాణ విషయక్రమం**


1.0 లక్ష్యాలు

1.1. పరిచయం

1-2. అమెరికా స్వాతంత్ర్య యుద్ధము

1.3 అమెరికా రాజ్యాంగ రచన

1.4 అమెరికన్ రాజ్యాంగ ప్రధాన లక్షణాలు

1.4(1) ఆనుకూల్యత

1.4(2) లిఖిత రాజ్యాంగము

1.4(3) ప్రజాసార్వభౌమత్వము

1.4(4) సమాఖ్య రాజ్యాంగము

1.4(5) సమున్నత శాసనము

1.4 (6) ప్రజాస్వామ్య రాజ్యాంగము

1.4 (7) అధికార పృథక్కోరణ

1.4 (8) అధ్యక్ష ప్రభుత్వము

1.4 (9) దృఢ రాజ్యాంగము

1.4 (10) సవరణ - ఒక పరిశీలన

1.4(11) న్యాయసమీక్ష

1.4 (12) స్వేచ్ఛా పత్రము

1.4(13) యధోచిత న్యాయప్రక్రియ

1.4(14) అమెరికా లౌకిక రాజ్యము

1.5. రాజ్యాంగ పురోగతి

1.6. కాంగ్రెస్ చట్టాలు

1.7. కార్య నిర్వాహకవర్గ పాలనా చర్యలు

1.8 న్యాయమూర్తుల తీర్పులు

1.9 రాజకీయ సంప్రదాయాలు

1.10. రాజ్యాంగ సవరణ

1.11. ముగింపు

1.12. స్వీయమదింపు ప్రశ్నలు

1.13. ఉపయుక్త గ్రంథాలు.

## పాఠం అమెరికన్ రాజ్యాంగము లక్షణాలు

### 1.1. పరిచయం :

17 వ శతాబ్దిలో యూరప్ లోని అన్ని దేశాలనుంచి ముఖ్యంగా బ్రిటన్ నుంచి ప్రజలు మతస్వాతంత్ర్యంకోసం ఆర్థికాభ్యుదయాన్ని కాంక్షించి, అమెరికాకు వలస వెళ్ళి వారిని అమెరికాను అప్పుడు 'నవప్రపంచం' (New World) అని పిలిచేవారు. వలసవెళ్ళినవారు కాలనిస్టలు (Colonists) గా వ్యవహరింపబడినారు. 1680 నాటికి ఈవిధంగా వలస వెళ్ళినవారిలో 90 శాతం బ్రిటిష్ వారు, మిగిలిన 10 శాతం జర్మన్, ఐరిష్, ఫ్రెంచ్. డచ్, స్పానిష్, స్విస్ తదితర జాతీయులు ఉన్నారు. 1690 నాటికి అట్లావలస వచ్చినవారి సంఖ్య 5 లక్షలయింది. 1775 నాటికి వారిసంఖ్య 25 లక్షలకు పెరిగింది.

వలస ప్రజలలో అధికసంఖ్యాకులు ఆంగ్లజాతీయులై నందువల్ల ఇంగ్లీషు భాష, ఆంగ్లో-సాక్సన్ రాజకీయ సంప్రదాయాలు ముఖ్యంగా బ్రిటిష్ వారి "స్వేచ్ఛాయుత జీవనానికి ప్రాతిపదిక అయిన మాగ్నా కార్టా ((Magna Carta), బిల్ఆఫ్‌రైట్స్ (Bill of Rights), హెబియస్ కార్పస్ (Habeas Corpus) మొదలయిన శాసనాంశాలు, బ్రిటిష్ కామన్ లా (British Common Law) అమలులోకి వచ్చినాయి. మిగిలిన యూరోపియన్లు కాలక్రమేణ ఇంగ్లీషుభాష న్యాయశాస్త్రము, ఆచారవ్యవహారాలు అవలంబించినారు.

### 1.2. అమెరికా స్వాతంత్ర్య యుద్ధము :

1763 లో అమెరికాలోని ఇంగ్లీషు వారికి, ఫ్రెంచ్ వారికి వ్యాపార వాణిజ్యాల ఆధిపత్యంకోసం, వలస సంబంధమైన, నౌకాధిపత్యానికి సంబంధించిన, ప్రయోజనాలకోసం పోటీపడడం సప్త వర్ష యుద్ధానికి (Seven Year War) దారితీసింది. ఆ యుద్ధ నిర్వహణకోసం వ్యయాన్ని రాబట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం వలసలపై కొత్త పన్నులను, ఆర్థిక నిర్బంధాలను విధించింది. ఈ పన్ను విధింపును, నిర్బంధాలను వ్యతిరేకిస్తూ, జాన్ఆడమ్స్ (John Adams), థామస్ జఫర్సన్ (Thomas Jefferson) వంటి నాయకులు ప్రజాందోళనను లేవదీసినారు. మూడవ జార్జి ఈ ఉద్యమాన్ని అణిచివేయడానికి బలప్రయోగం చేయసంకల్పించినాడు. 'ప్రాతినిధ్య మివ్వనిదే పన్ను వసూలు చేయరాదు. (No taxation without representation) అనే నినాదం తిరుగుబాటుదారులకు ప్రధానాశయమయింది. ఈ సంఘర్షణ ఫలితమే. 1776 జులై 4వ తేదీన వలస రాజ్యాల స్వాతంత్ర్య ప్రకటనకు దారి తీసింది. వలస రాజ్యాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి బ్రిటన్ అధికారంనుంచి విముక్తి పొందినాయి. వలసలు జార్జి వాషింగ్ టన్ (George Washington) నాయకత్వాన బ్రిటన్‌తో సుదీర్ఘ పోరాటం జరిపి 1783 లో శాంతి ఒడంబడికను చేసుకొన్నాయి. 18 వలస రాజ్యాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలననుంచి పూర్తి స్వాతంత్ర్యాన్ని సాధించినాయి.

## 1.3 అమెరికా రాజ్యాంగ రచన :

జూన్ 1776లో స్వాతంత్ర్యాన్ని ప్రక టించిన వలస రాజ్య కాంగ్రెస్, వారి భావి రాజ్యాంగ రచనకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఒక రాజ్యసమ్మేళనాన్ని (Confederation) ప్రతిపాదించింది. ఈ కాన్ఫెడరేషన్ రాజ్యాంగము 1781 మార్చి 1న అమలులోకి వచ్చింది. ఈ రాజ్య సమ్మేళనానికి అవసరమైనన్ని పరిపాలనాధికారాలు లభించ లేదు, యుద్ధము, శాంతి ఒడంబడికలు చేసుకోవడం, కరెన్సీ. అప్పులు తీసుకోవడం, నౌకా సైనికదళాలు మొదలైన అధికారాలు రాజ్యసమ్మేళనానికి లేవు. సమ్మేళన ప్రభుత్వము ఆర్థికంగా వలస ప్రభుత్వాలిచ్చే నిధులపై ఆధారపడ వలసి వచ్చింది. యుద్ధానంతర సమస్యలు ఈ రాజ్యసమ్మేళనం ఆర్థికస్థితి గతులను కల్లోల పరిచినాయి. సభ్య రాష్ట్రాలు వేటికవి ప్రత్యేకంగా సైన్యాలను ఏర్పాటు చేసుకొన్నాయి. అవి స్వతంత్ర రాజ్యాలుగా వ్యవహరించసాగినాయి. వీటి మధ్య వివాదాలు, సంఘర్షణలు తలయెత్తినాయి. ఈ విషమ పరిస్థితిని తొలగించడానికి సమ్మేళన ప్రభుత్వానికి ప్రత్యేక సాయుధబలాలు గాని, న్యాయశాఖగాని, ఆర్థి కాధికారాలుగాని లేకపోయినాయి. ఈ కారణాలవల్ల సమ్మేళన ప్రభుత్వం నామమాత్ర ప్రభుత్వంగా మిగిలిపోయింది.

1786లో జార్జి వాషింగ్టన్, హామిల్టన్, జేమ్స్ మాడిసన్, జేమ్స్ విల్సన్ బెంజిమిన్ ఫ్రాంక్లిన్, విలియమ్ జాన్సన్, ఎడ్మండ్ రాండాల్ఫ్ (Edmund Randolf) మొదలైన ప్రముఖ రాజకీయనాయకులు ఈ కాన్ఫెడరేషన్ చాలా దుర్బలమై నదని, దీనినిపూర్తిగా మార్చి నూతన రాజ్యాంగాన్ని రూపొందిస్తే గాని అమెరికా స్వాతంత్ర్యం నిలవదని భావించి 1787 మే 14న ఒక జాతీయ- రాజ్యాంగ సదస్సును ఫిలడెల్ఫియాలో ఏర్పాటు చేసినారు. దీనినే ఫిలడెల్ఫియా కన్వెన్షన్ అంటారు. దీని తొలిసమావేశము 55 మంది ప్రతినిధులతో 1787 మే నెలలో రెండవ సోమవారంనాడు, ఫిలడెల్ఫియాలోని 'ఇండిపెండెన్స్‌లు'లో జరిగింది. ఈ సమావేశానికి వర్జీనియా ప్రతినిధి జార్జి వాషింగ్టన్ అధ్యక్షత వహించినారు. ఈ రాజ్యాంగసదస్సులో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మధ్య అధి కార విభజనపై తీవ్రమైన అభిప్రాయభేదాలు చెలరేగినాయి. ఈ సదస్సు సమా లోచనలన్నీ రహస్యంగా జరిగినాయి. 16వారాల సుదీర్ఘ రహస్య చర్చల అనంతరం 1787 సెప్టెంబర్ 17న అమెరికా సంయుక్త రాష్ట్రాల భావిప్రభుత్వాన్ని నిర్ణయించే సంక్షిప్త రాజ్యాంగాన్ని, సదస్సులోని సత్య రాష్ట్రాలప్రతినిధులు, 18 ఏకగ్రీవామోదంతో ప్రకటించినారు. ఈరాజ్యాంగాన్ని 13 రాష్ట్రాలలో కనీసం 9 రాష్ట్రాలుఆమోదిస్తేగాని అమలులోకిరాదని తీర్మానించింది. ఈ రాజ్యాం గంలో ప్రజల ప్రాథమికహక్కుల గురించి ఏమీ చెప్పలేదని వచ్చిన విమర్శల 'ఫలితంగా 'హక్కు లబిల్లు' (Bill of Rights) అనే భాగాన్ని ఇందులో పొందు పరచినారు. 1788 జూన్ 22న ఈ రాజ్యాంగాన్ని అన్ని రాష్ట్రాలు ఆమోదించినాయి. ఈ రాజ్యాంగం 1780 మార్చి 4న అమలులోకివచ్చి అమెరికా సంయుక్త రాష్ట్రాలను నూతనరిపబ్లిక్‌గా రూపొందించింది. 1780 లో రోడ్ ఐలెండ్ (Road Island) రాజ్యాంగాన్ని ఆమోదించింది. దీనికి ప్రథమ అధ్యక్షుడుగా జార్జి వాషింగ్‌టన్ ఎన్నికయినాడు.

## 1.4 అమెరికన్ రాజ్యాంగ ప్రధాన లక్షణాలు

అమెరికన్ రాజ్యాంగము పశ్చిమార్ధగోళం (Western hemisphere) లోని ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో పేరెన్నికగన్నది. చెప్పుకోదగ్గది. ప్రపంచం లోని సమాఖ్య రాజ్యాంగాలకు ఇది గీటురాయి. ఆధునిక కాలంలో లిఖిత రాజ్యాంగాలలో ఇది మొదటిది. నవయుగంలో అమలులోకి వచ్చిన ప్రముఖ రిపబ్లిక్ లలో ఇది మొదటిది.

ఈ రాజ్యాంగ విశిష్ట లక్షణాలను వరస క్రమంలో చర్చించే ముందు దీని రచనా నైపుణ్యాన్ని, భాషా వైశిష్ట్యాన్ని, సంక్షిప్తతను, స్పష్టతను, బావ గోప్యతను కొనియాడక తప్పదు. విభిన్నత్వంతో రూపొందిన కొత్త జాతిలో ఇది సమైక్యభావాన్ని కలిగించింది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో వ్యక్తమయిన మౌలిక ఆశయాలకు ఇది రూపాన్ని కల్పించింది. ఈ రాజ్యాంగ నమూనాను స్వాతంత్ర్య ప్రకటన (Declaration of Independence) తో పాటు అమెరికన్ కాంగ్రెస్ గ్రంథాలయంలో భద్రపరచినారు. ప్రస్తుతం దానిని నేషనల్ ఆర్కైవ్స్ (National archives) లో సురక్షితంగా కాపాడుతున్నారు. బాంబులుపడినా ఇదిచెదరకుండా ఉండేటట్లు భద్రం చేసినారు.

### 1.4.1 అనుకూల్యత (Adaptability) :

1789 లో అమలులోకి వచ్చిన ఈ రాజ్యాంగం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ, వ్యావసాయిక కుటుంబాలతో నిండి, పరిశ్రమలంటే తెలియని, ఆనాటి అమెరికన్ల అవసరాలకు సరిపోయేటట్లు రచించినదే. అదే(అమెరికన్) రాజ్యాంగం చెప్పకోదగిన మార్పులేవీ లేకుండానే 30, 22,887 చ. మై. విశాల భూభాగంలో 50 రాష్ట్రాలతో, అపరిమితమైన పారిశ్రామిక ప్రగతితో, ఆకాశాన్ని అంటే భవ్యహర్మ్యాలతో అంతులేని సిరి సంపదలతో తులదూగుతున్న నేటి అమెరికన్ల అవసరాలను కూడా తీరుస్తుంది. దేశంలో వచ్చిన విపరీతమైన మార్పులు, సంఘంలో వచ్చిన నూతన పరిణామాలు, ప్రజాజీవితంలో వచ్చినమార్పులు రాజ్యాంగాన్ని పెద్దగా మార్చనవ సరం లేకపోయినాయి. అంటే రాజ్యాంగము 1789 నాటి అమెరికాకు, నేటి అమెరికాకు, సరిసమానమైన సౌకర్యాలను కల్పిస్తున్నది. గత 18 దశాబ్దాలుగా కాలం తెచ్చిన మార్పులను అమెరికన్ జాతి ఎదుర్కో వలసిన క్లిష్ట పరిస్థితులను, ఈ రాజ్యాంగం విజయవంతంగా పరిష్కరించేటట్లు తోడ్పడింది. అందువల్ల ఈ రాజ్యాంగాన్ని ప్రజలు పవిత్రభావంతో అరాధిస్తున్నారు.

మాక్స్ లర్నర్ (Max Lerner) అభిప్రాయంలో “అమెరికన్ రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగమనే పాత్రను తమ మేధాశక్తితో నింపినారు. కాలక్రమేణ ప్రజలకు రాజ్యాంగంపై, రాజ్యాంగ నిర్మాతలపై గౌరవప్రపత్తులు అధిక మై నాయి.” ఈ భావంతో దాదాపు నేడు అమెరికన్ ప్రజలందరు ఏకీభవిస్తారు.

### 1.4.2 లిఖిత రాజ్యాంగం Written Constitution :

నేడు అములలోఉన్న లిఖిత రాజ్యాంగాలన్నిటిలో ఇది అతిపురాతనమైనది, సంక్షిప్తమైనది. ఇంత సంక్షిప్త రాజ్యాంగం ప్రపంచంలో ఎక్కడా కనిపించదు. 4 వేల పదాలలో 15 పుటలలో రచింపబడిన ఈ రాజ్యాంగాన్ని చదవడానికి ఒక గంటకు మించి ఎక్కువ కాలం పట్టదు. ఇందులో 7 ప్రకరణాలు (Articles) ఉన్నాయి. దీనికి దరిమిలా 25 సవరణలు ఆమోదించి కలిపినారు. ఈ రాజ్యాంగ రచనను చేసినప్పుడు వారు ఒక సంపూర్ణ రాజ్యాంగాన్ని రూపొందించవలెనని ఆశించలేదు. ఆనాటి రాజకీయవ్యవస్థకు ఇది స్థూలమైన రూపకల్పన చేసింది. కాల క్రమేణ అమలులోకి వచ్చిన రాజ్యాంగ సంప్రదాయాలతో తదితరమార్పులతో జాతి ముందడుగు వేయడానికి అవసరమయ్యే సర్వాలంకారాలను సంతరించు కొని, నేటికి, సర్వాలంకార భూషితమైన సమగ్రమైన, లిఖిత రాజ్యాంగంగా రూపొందింది.

అమెరికా దేశ ప్రజలు తమ రాజ్యాంగాన్ని గొప్పగా గౌరవించి మొదట వ్రాసిన రాజ్యాంగ పత్రాన్ని (Orginal Document Containing the Consti- tution) భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఆ పత్రాన్ని ఎంతో భద్రంగా

నేషనల్ ఆర్కేవ్స్ లో భద్రపరుస్తారు.

ఇదొక సజీవ రాజ్యాంగ పత్రము. మారుతున్న సమాజానికి, తదవసరాలకు అనుగుణంగా ఇది నిరంతరం రూపొందుతూ ఉంటుంది. జాతీయ అవసరాలకు తగినట్లుగా అభివృద్ధి చెందుతున్నది. మాగ్నాకార్టా (Magn Carta) బిల్ ఆఫ్ రైట్స్ (Bill of Rights) మొదలైన బ్రిటిష్ రాజ్యాంగ పత్రాలు, రూసో, మాంటెస్క్యూ, బ్లాక్ స్టోన్ మొదలయిన రాజనీతి శాస్త్రజ్ఞుల రచనలు ఈ రాజ్యాంగాన్ని ప్రభావితం చేసినాయి.

### 1.4.3 ప్రజాసార్వ భౌమత్వము (Sovereignty of the People) :

అమెరికన్ స్వాతంత్ర్య ప్రకటనలో ప్రజలకు తమ కిష్టమైన ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి, మార్పు చేసుకోవడానికి, రద్దుచేసుకోవడానికి హక్కు ఉన్నది. రాజ్యాంగ ప్రస్తావనలో (Preamble) సంయుక్త రాష్ట్రాల ప్రజలమైన మేము అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఈ రాజ్యాంగాన్ని రూపొందించు కొని ఏర్పాటు చేసుకొంటున్నాము. దీనినిబట్టి అధికారము ప్రజలకుచెందినట్లు నిర్ధా రణచేసి చెప్పవచ్చు. అంతేగాక ఈ రాజ్యాంగము, నిరంకశ ప్రభుత్వాధికార ఛాయలు లేనటువంటి, ప్రజలయొక్క, ప్రజలచేత, ప్రజలకోసం కష్టించి పని చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొనే హక్కును ప్రజలకు ప్రసాదించింది. అందువల్ల ఈ రాజ్యాంగం సార్వభౌమాధికారాన్ని ప్రజలలోనే నెలకొల్పిందని చెప్పవచ్చు. ప్రజాభీష్టం ప్రకారం, నాలుగు సంవత్సరాలకొక పర్యాయం, జరిగే ఎన్నికల ఫలితాల ద్వారా విజ్ఞత, సమర్థతకలిగిన ప్రతినిధులతో కూడిన ప్రభుత్వస్థాపనకు, ఈ రాజ్యాంగం అవకాశాన్ని కల్పించింది. ప్రజాస్వామ్యానికి అమెరికన్ రాజ్యాంగం మూలమయిందని, మారు పేరుగా తయారయిం దని డైసీ అన్నాడు.

### 1.4.4 సమాఖ్య రాజ్యాంగము (Federal Constitution):

అమెరికన్ రాజ్యాంగం సమాఖ్య రాజ్యాంగము. ఈ రాజ్యాంగంలో ఫెడరల్ లేదా సమాఖ్య, ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారవిభజన జరిగింది. ఈ అధికార విభజన ప్రకారం సమాఖ్య ప్రభుత్వానికి కొన్ని పాలనాధికారాలు ఇచ్చినారు. రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఇచ్చినారు. సమాఖ్యప్రభుత్వం రాష్ట్రాలకిచ్చిన అంశాలలో జోక్యం కల్గించుకోరాదు. అదేవిధంగా కేంద్రం పాలనాధికారాలలో రాష్ట్రాల జోక్యం లేదు. అవశేషాధికారాలు (Residuary powers) రాష్ట్రాలకిచ్చినారు. ఆస్ట్రేలియాలో కూడా ఈ అధికారాలను రాష్ట్రాల "కిచ్చినా, కెనడా, భారత్లో కేంద్రానికే ఉన్నాయి. ఈ సమాఖ్య రాజ్యాంగం రాష్ట్రాలకు అధిక ప్రాబల్యం ఇచ్చింది. సమాఖ్య ప్రభుత్వం బలహీనమయింది. కొన్ని దక్షిణ రాష్ట్రాలు కేంద్రంపై తిరగబడి 1861-65 సం॥ మధ్యలో అంతర్యుద్ధానికి కారణభూతమైనాయి.

రాజ్యాంగంలోని మొదటిప్రకరణము, 8వ సెక్షన్ ప్రకారం అమెరికన్ కాంగ్రెస్‌కు ఎక్సైజ్, తదితర పన్నులు, దేశరక్షణ బాధ్యత, దేశాభివృద్ధికి అప్పులు తీసుకోవడం, విదేశవ్యాపారము, రవాణాసౌకర్యాలు, కరెన్సీ మొదలైన ద్రవ్య సంబంధమైన విషయాలు, నౌకాదళము, సాయుధబలాలు మొదలైన విషయాలలో తగిన అధికారాలిచ్చినారు. ఇతర రాజ్యాలతో ఒడంబడికలు చేసుకోవడం, కరెన్సీని ముద్రించడం, సమాఖ్య తరఫున అప్పులు తీసుకోవడం, ఎగుమతి దిగుమతులపై సుంకాలు విధించే అధికారాలు మొదలైనవి రాష్ట్రాలు వినియోగించకుండా నిషేధింపబడినాయి. మిగిలిన అధికారాలు రాష్ట్రాల కున్నాయి.

### 1.4.5 సమున్నత శాసనము (Supreme Law of the Land) :

అమెరికన్ రాజ్యాంగం దేశంలో సమున్నతమైంది. రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమైన కేంద్ర రాష్ట్రశాసనాలను, న్యాయస్థానాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తాయి. ఈ రాజ్యాంగం పరుషమైందికూడా, ఇందులో పొందుపరిచిన సమాఖ్య రాష్ట్రప్రభుత్వాలమధ్య చేసిన అధికారవిభజన సులభంగా మార్చడానికి వీలుకానిది. ఈ రాజ్యాంగాన్ని అమలుపరచడానికి, సంరక్షించడానికి, సంపూర్ణ స్వతంత్ర ప్రతిపత్తికలిగిన శక్తిమంతమైన సుప్రీంకోర్టున్నది. అంతేగాక సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఆర్థిక వనరుల విభజనకూడా సమాఖ్య రాజ్యసూత్రాలపై ఆధారపడిచేసిందే.

ఇండియా, ఇంగ్లండ్ లలోవలె ఒకే పౌరసత్వ విధానంగాకాక, అమెరికా సంయుక్త రాష్ట్రాల పౌరుడుగా ఒకటి. ఆ పౌరుడు నివసించే రాష్ట్ర పౌరుడుగా ఇంకొకటి. ఈ విధంగా, ప్రతి అమెరికా పౌరునికి రెండురకాల పౌరసత్వాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రాలమధ్య పౌరసత్వ విధానంలో తేడాలు ఉన్నాయి. రాష్ట్ర పౌరసత్వం ఉన్నంత మాత్రంతో తమ దేశభక్తికి ఎట్లాంటి ఆటంకం రాదని అమెరికా పౌరుల దృఢవిశ్వాసము.

అమెరికన్ రాష్ట్రాలలో ఒక విధమైన న్యాయశాఖానిర్మాణము, కేంద్రానికి సంబంధించిన న్యాయస్థానాలు ఇంకొక నిర్మాణం ఆదేశాలలో ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలలో న్యాయాధిపతులను ప్రజలు ఎన్నుకొంటారు.

### 1.4.6 ప్రజాస్వామ్య రాజ్యాంగము :

ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానం రాజ్యాంగరీత్యా కేంద్రంలో రాష్ట్రాలలో అమలుజరిగింది. ఈ ప్రజాస్వామ్యంలో కేంద్రరాష్ట్రప్రభుత్వాల అధికారాలకు కొన్ని పరిమితులు, అవధులు ఏర్పాటు అయినాయి. అవి ఏయే అధికారాలు వినియోగించుకోవాలో, వేటిని అతిక్రమించరాదో తెలిపినాయి. ఈ పరిమితులు ఏర్పరచడంలోగల ఉద్దేశ మేమంటే జాతీయ లేదా రాష్ట్రప్రభుత్వాలు పౌరుని వ్యక్తిగత స్వేచ్ఛను. ఆస్తు లను నిరంకుశంగా నియతం చేయరాదు. ఈ ప్రభుత్వాలను నిర్ణీతకాలానంతరం ప్రజలు ప్రయోజన వోటింగ్ హక్కుద్వారా ఎన్నుకొంటారనే విషయం వేరే చెప్పవలసిన పనిలేదు. అట్లా ఎన్నుకొన్న ప్రభుత్వాలు ప్రజల మౌలిక హక్కు లకు భంగం కలిగించరాదు.

### 1.4.7 అధికార పృథక్కరణ (Separation of Powers):

శాసననిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయనిర్వహణాధికారాలు మూడూ ప్రత్యేక విభాగాలకు ఇచ్చినారు. వ్యక్తి స్వేచ్ఛను కాపాడటానికి అధికారపృథక్కరణ సిద్ధాంతాన్ని మాంటెస్క్యూ ప్రతిపాదించి, వివరించినాడు. ఈ మూడు అధికారాలను ఒకే వ్యక్తి లేక శాసనసభ చేతులలో కేంద్రీకరించి నప్పుడు, ఆ వ్యక్తిగాని, ఆ సభ గాని అధికారాలను నిరంకుశంగా వినియోగించి వ్యక్తి స్వేచ్ఛను (అపహరించ వచ్చు) కొల్లగొట్టవచ్చు. అందువల్ల అమెరికన్ రాజ్యాంగ నిర్మాతలు నిరంకుశ త్వాన్ని, నియంతృత్వపు పోకడలను నిరోధించడానికి, ప్రభ్వధికారాలు ఏ ఒక్క ప్రభుత్వాంగానికి అప్పగించక, మూడు పాలనా విభాగాలకు పంచినారు. రాజ్యాంగంలో ఈ పాలనాధికారాల పంపిణీని స్పష్టంగా వివరించలేదు. 1,2,3 ప్రకరణాలు ఆ భావాన్నే వ్యక్తంచేస్తున్నాయి. 1వ ప్రకరణంలో చెప్పినట్లుగా శాసన నిర్మాణాధికారాలన్నీ అమెరికన్ కాంగ్రెసూ, 2వ ప్రకరణం ప్రకారం కార్యనిర్వహణ బాధ్యత అధ్యక్షునికి, 8వ ప్రకరణం ప్రకారం న్యాయనిర్వహ ణాధికారం న్యాయనిర్వహణ శాఖకు అప్పగించినారు. ఈ విధంగా 3

రకాలైన అధికారాలు మూడు ప్రత్యేక వ్యవస్థలకు ఇచ్చి, దేనికది స్వతంత్రంగా వ్యవహ రించడానికి తగినఏర్పాటు చేసినారు.

ఈ విషయాన్ని అమెరికన్ సుప్రీంకోర్టు కిలబరన్ Vs థామ్సన్ (Kilburn Vs. Thompson) వివాదంలో స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం ఈ మూడు ప్రభుత్వ విభాగాలు పరస్పర అధికారాలలో జోక్యం కలగజేసుకోరాదు.

ఈ అధికార పంపిణి సిద్ధాంతానికి కొన్ని అవధులను కూడా రాజ్యాంగ నిర్మాతలు ఏర్పరిచినారు. ఈ సిద్ధాంతాన్ని అమలుపరచవలెనని పట్టుబట్టిన మాడిసన్ (Madison) వంటి రాజ్యాంగవేత్త కూడా ఒక ప్రభుత్వాంగంపై మరొక ప్రభుత్వాంగానికి కొంత రాజ్యాంగ సంబంధమైన అదుపు ఉండవలెననే భావాన్ని గుర్తించినాడు. అందువల్లనే ఈ మూడు ప్రభుత్వాంగాలకు ఒకదానిపై మరొక దానికి కొన్ని సత్సంబంధాలు, మరికొన్ని రాజ్యాంగబద్ధమైన నియంత్రణలు ఉండేటట్లు ఏర్పాటు చేయబడింది. ఒక విభాగము మరొక విభాగాన్ని రద్దు చేస్తేనే తప్ప నిరంకుశాధికారాన్ని నిరోధించలేదు. ఈ విధానాన్ని నిరోధ సమతౌల్య (Checks and Balances%) విధానము అంటారు. అధికారపంపిణీని శ్రద్ధగా అమలు చేద్దామనుకొన్న రాజ్యాంగ రచయితలు రాజ్యాంగంలో నిరోధసమతౌల్య వివిధానాన్ని పొందు పరిచినారు. దానిప్రకారం రాజ్యాంగవిహితంగా కార్యనిర్వాహక శాసననిర్మాణ శాఖలకు కేటాయించిన అధికారాలు, రెండు విభాగాలు ం కలిసి అమలుచేయడం జరుగుతుంది. అంటే కార్యనిర్వహణాధికారి యైన అమెరిక న్ అధ్యక్షునికి ప్రభుత్వంలో ఉన్నతోద్యోగులను నియమించే అధికారం ఉంది. అట్లా “ అధ్యక్షుడు నియమించిన ప్రభుత్వాధికారుల నియామకాన్ని అమెరికన్ కాంగ్రెస్ (Congress) లోని ఎగువ సభయైన సెనేట్ (Senate) ఆమోదించవలె. అదే దీవిధంగా అమెరికన్ అధ్యక్షుడు ఇతర రాజ్యాలతో చేసుకొన్న ఒడంబడికలను దీనినేట్ ఆమోదిస్తేగాని అమలు చేయడానికి వీలులేదు. ఈవిధంగా కార్యనిర్వాహక వర్గ అధినేత అయిన అధ్యక్షుని అధికారాలను అదుపులో ఉంచే అధికారం సెనేట్‌కు ఉంది.

అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన బిల్లులను ఆమోదించడానికి, తిరస్కరించడానికి అధ్యక్షునికి అధికారముంది. అధ్యక్షుడు తిరస్కరించిన బిల్లు చట్టం కావడానికి ప్రత్యేక మెజారిటీ దానిని ఆమోదించవలె. అటువంటి ప్రత్యేక మెజారిటీ సంపాదించడం అంత సులభమైన విషయంకాదు. సుప్రీంకోర్టు నిర్వహణకు అవసరమయ్యే నిధులు ఇవ్వడానికి, న్యాయమూర్తులను నియమించటానికి అమెరికన్ అధ్యక్షునికి, కాంగ్రెస్కు అధికారాలు ఉన్నాయి. నేరస్తులను క్షమించటానికి, వారిపై విధించిన శిక్షలను తగ్గించటానికి, రద్దు చేయటానికి అధ్యక్షునికి అధికారంఉంది. కాంగ్రెస్ రూపొందించి అధ్యక్షుడు ఆమోదించిన చట్టాలు రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ఉంటే అవి ‘రాజ్యాంగ విరుద్ధమని’ (Unconstitutional) ప్రకటించే హక్కు సుప్రీంకోర్టుకు ఉంది. ఈ విధంగా మాంటె స్క్యూ ప్రతిపాదించిన అధికార పంపిణి సిద్ధాంతాన్ని దాని కనురూపమైన నిరోధ సమతౌల్య (Checks and Balances) సిద్ధాంతాన్ని అమెరికన్ రాజ్యాంగం అమలుపరిచింది.

### 1.4.8 అధ్యక్ష ప్రభుత్వము ( **Presidential Government**) :

అమెరికన్ కార్య నిర్వాహక వర్గం బ్రిటిష్ కార్యనిర్వాహకవర్గం వంటిదికాదు. అధికారపృథక్క రణ సిద్ధాంతం ప్రకారం కార్యనిర్వాహకవర్గం శాసనసభకు వేరుగా ఉండవలె. అందువల్ల అమెరికన్ కాంగ్రెస్ నుంచి అధ్యక్షుడు వేరైనాడు. కార్యనిర్వహ ణాధికారాలన్నీ అమెరికన్ అధ్యక్షునివే. ఆయన ప్రభుత్వపాలకుడుగా, రాజ్యాధి

నేతగా, ప్రథమ పౌరుడుగా ఉంటాడు. ఆయనను ప్రజలు 4 సంవత్సరాలకొకసారి ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఎన్నుకొంటారు. రాజ్యాంగాన్ని అమలుచేసే బాధ్యత ఆయన వహిస్తాడు, ఆయన కాంగ్రెస్ లో సభ్యుడుకాదు. కాబట్టి కాంగ్రెస్‌కు బాధ్యత వహించడు. రాజ్యాంగం ప్రకారం ఆయనకు కొందరు సలహాదారులుంటారు. కాని కాలక్రమేణ ఈ సలహాదారులు వివిధప్రభుత్వశాఖలకు కార్యదర్శులుగా ఆయనచే నియమితులై, మంత్రిమండలిగా (Cabinet) వ్యవహరిస్తారు. ఈ మంత్రిమండలి అధ్యక్షునికి బాధ్యత వహిస్తుంది. వీరు అమెరికన్ కాంగ్రెస్‌లో సభ్యులు కారు, బాధ్యత వహించరు. వీరు చేసే పనులన్నింటికి అధ్యక్షుడే బాధ్యత వహిస్తాడు.

### 1.4.9. దృఢ రాజ్యాంగము (Rigid Constitution):

అమెరికన్ రాజ్యాంగాన్ని దృఢ రాజ్యాంగంగా వ్యవహరించవచ్చు. రాజ్యాంగ సవరణచేసే విధానానికి అందులో వివరణ ఉంది. ఈ సవరణ చేయడంలో రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు తగిన ప్రాముఖ్యం ఉంది. ఈ సవరణ విధానము ఆ రాజ్యాంగలోని ఐదవ ప్రకరణంలో వివరించబడింది. ఇందులో చెప్పిన సవరణ విధానం ప్రకారం, రాజ్యాంగా నికి ఉద్దేశించిన సవరణ బిల్లును అమెరికన్ కాంగ్రెస్ లోని రెండుసభలూ మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదించవలె. అట్లా ఆమోదించిన సవరణను 3/4 రాష్ట్రాలు ఆమోదించవలె. ఈ ఆమోదవిధానాన్ని అమెరికన్ కాంగ్రెస్ సూచిస్తుంది. అంతేగాక దేశంలోని 2/3 వంతు రాష్ట్రాలు ఏదైనా రాజ్యాంగ సవరణ కావాలని కోరితే అమెరికన్ కాంగ్రెస్ అటువంటి సమస్యను చర్చించడానికి ఒక రాజ్యాంగ సదస్సును ఏర్పాటుచేస్తుంది. ఆ 'సదస్సు ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణను 2/3 మెజారిటీతో అమెరికన్ కాంగ్రెస్, 3/4 వంతు రాష్ట్రాలు ఆమో దించవలె. ఇటువంటి రాజ్యాంగ సవరణ సెనేట్లో ఏ ఒక్క రాష్ట్ర సమాన ప్రాతినిధ్యానికి సంబంధించినా ఆ సవరణను ఆ రాష్ట్రంకూడా ఆమోదిస్తేగాని అమలులోకి రాదు.

రాజ్యాంగ సవరణను కాంగ్రెస్ ఆమోదించిన తరవాత అవి రాష్ట్రాల ఆమోదానికి పంపేముందు, అధ్యక్షుడు ఆ సవరణను ఆమోదించనవసరం లేదు. అన్ని రాష్ట్రాలు ఆమోదించిన తరవాత అధ్యక్షుడు తన ఆమోదాన్ని తెలియ చేయవచ్చు. రాష్ట్రాల ఆమోదానికి ఒక రాజ్యాంగ సవరణబిల్లును పంపిన తర వాత ఎంతకాలవ్యవధి కావలెననే అంశం గురించి రాజ్యాంగం చెప్పలేదు- ఈ వ్యవధిని 7 సంవత్సరాలకు కాంగ్రెస్ పరిమితం చేయడాన్ని సుప్రీంకోర్టు ఆమోదించింది. ఇటువంటి సవరణబిల్లును ఆమోదించటానికి ముందు ప్రజాభిప్రాయాన్ని సేకరించవచ్చు. కాని ఆ బిల్లుకు ఆమోదాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీతరూపంలో అధికారయుతంగా తెలియజేయవలె. సవరణకు రెండు విధానాలను రాజ్యాంగం నిర్ణయించినా సాధారణంగా కాంగ్రెస్ ప్రతిపాదించడం, రాష్ట్రాలు ఆమోదించడం జరుగుతున్నది.

### 1.4.10 సవరణ-ఒక పరిశీలన:

సవరణ విధానం చాలా క్లిష్టమైందని విజ్ఞుల భావన. గత 18 దశాబ్దాలలో రాజ్యాంగ సవరణ ప్రతిపాదనలు ఎన్నో పర్యా యాలు చేసినా 25 సార్లు మాత్రమే రాజ్యాంగబద్ధమైన మెజారిటీతో ఆమోదించినారు. ఈ సవరణలకు 3/4వ రాష్ట్రాల వంతు ఆమోదం లభించడం కష్ట సాధ్యమవుతున్నది. కాంగ్రెస్లో 2/3 వంతులు మెజారిటీతో ఆమోదించిన సవరణ బిల్లు. 37 రాష్ట్రాలు ఆమోదించి, 13 రాష్ట్రాలు తిరస్కరిస్తే అది అమలు నా లో కిరాదు. మిగిలిన 37 రాష్ట్రాలు, కాంగ్రెస్ ఆమోదించిన సవరణను 13 రాష్ట్రాలు తిరస్కరిస్తే అది అమలులోకి రాకూండా చేయడం ప్రజాస్వామ్య తత్వానికే విరుద్ధం. కాంగ్రెస్ ఆమోదించిన సవరణను రాష్ట్రశాసన సభ్యులు చర్చించవచ్చు.

రాష్ట్ర శాసన సభ్యులు రాష్ట్ర శాసనసభకు ఎన్నికవుతారు. వారికి రాజ్యాంగ సవరణను ఆమోదించే హక్కు ఇవ్వడం ప్రజాస్వామ్య విరుద్ధము, ఈ "హక్కు రాష్ట్ర ప్రజలకుఇ స్తే ఎంతో బాగుండేది. రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ ప్రతిపాదించిన సవరణను ఆమోదించడానికి ఉద్దేశించిన రాష్ట్ర రాజ్యాంగ సదస్సులు (State Constitutional Conventions) అమలులోకి రాలేదు.

### 1.4.11 న్యాయసమీక్ష ( Judicial Review) :

రాజ్యాంగసూత్రాలను అతిక్రమించి సమాఖ్య ప్రభుత్వంగాని లేదా రాష్ట్ర ప్రభుత్వాలుగాని ప్రవర్తిస్తే, ఆ అతిక్రమణ రాజ్యాంగ విరుద్ధమని (Ultra-vires / unconstitutional) ప్రకటించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. సమాఖ్య ప్రభుత్వంతరఫున అధ్యక్షుడుగాని లేదా కాంగ్రెస్ –లుగాని రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమైన పాలనచర్యలను లేదా చట్టాలను రూపొందిస్తే, ఆ పాలనచర్యలు లేక చట్టాలు, రాజ్యాంగవిరుద్ధమైనవని, చెల్ల నేరవని ప్రకటించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. రాజ్యాంగ సంరక్షక వ్యవస్థగా సుప్రీంకోర్టు, సమాఖ్యప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే చట్టాలను, నియమనిబంధనలను రాజ్యాంగ సూత్రాలతో పోల్చి, అవి రాజ్యాంగబద్ధమైనవా కాదా అని తీర్పు ఇవ్వవలసినహక్కు సుప్రీంకోర్టుకు ప్రసాదించబడింది. అదే విధంగా ఒక ప్రభుత్వాంగం మరొక ప్రభుత్వాంగపు అధికారాలలో జోక్యం కల్పించుకొంటే, సమాఖ్య ప్రభుత్వ అధికారాలలో రాష్ట్రాలు జోక్యం కల్పించుకొంటే, రాష్ట్ర ప్రభుత్వాధికారాలను సమాఖ్య ప్రభుత్వం అతిక్రమిస్తే. సుప్రీంకోర్టు, ఆ అతిక్రమణలను, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తుంది. న్యాయసమీక్ష (Judicial Review) సిద్ధాంతాన్ని తొలిసారిగా అమెరికన్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ మార్షల్ (John Marshal) 1803లో మార్ బరీ Vs.మాడిసన్ (Marbury Vs. Madison) అనే ప్రఖ్యాత వివాదంలో తీర్పుఇస్తూ ప్రతిపాదించినాడు. ఈ అధికారాన్ని పురస్కరించుకొని సుప్రీంకోర్టు 1789–1937 వరకు కాంగ్రెస్ ఆమోదించిన 64 చట్టాలను చెల్లనేరవని ప్రకటించింది. ఈ కాలంలో అమెరికన్ కాంగ్రెస్ 58 వేల చట్టాలను ఆమోదించింది.

### 1.4.12 స్వేచ్ఛా పత్రము (Document of Liberty):

1791లో అమెరికన్ రాజ్యాంగానికి 10 సవరణలు ఆమోదించబడినాయి. వీటివల్ల రాజ్యాంగరీత్యా, ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ లభించింది. ఈ ప్రాథమికహక్కులను రాజ్యాంగంలో ఒక భాగంగా చేరిస్తేగాని, రాజ్యాంగాన్ని ఆమోదించబోమని కొన్ని రాష్ట్రాలు నిష్కర్షగా చెప్పడంవల్ల, వాటిని సవరణల రూపంలో, రాజ్యాంగానికి అనుబంధించ డం జరిగింది. ఈ హక్కులలో వాక్స్వాతంత్ర్యము, ఆరాధనాస్వాతంత్ర్యము మొదలైనవి చేర్చినారు. వ్యక్తిస్వేచ్ఛను పరిరక్షించటానికి ఏర్పరిచిన హెబియస్. కార్పస్ రిట్‌ను అత్యవసర పరిస్థితులలో తప్పనిలుపుదలచేసే హక్కు ప్రభుత్వానికి లేదు. పౌరులకు ఆస్తి హక్కుకూడా ఇవ్వడం జరిగింది.

### 1.4.13 యథోచిత న్యాయప్రక్రియ ( Right to Due Process of Law) :

ప్రజలలో ప్రాణ, మాన, స్వేచ్ఛ, ఆస్తి హక్కులను చట్టబద్ధమైన చర్యలద్వారాగాక, వేరే విధంగా అపహరించే హక్కు, సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. ఒక వ్యక్తిని నేరస్తుడని శిక్షించ దలిస్తే, ఆ వ్యక్తి చట్టాన్ని అతిక్రమిస్తే, ఆవ్యక్తిని దేశంలో అమలులో ఉన్న చట్టనిబంధనల ప్రకారం మాత్రమే శిక్షించవలె. చట్టాలుకూడా రాజ్యాంగ బద్ధంగా ఉండవలె.

### 1.4.14 అమెరికా లౌకిక రాజ్యము ( Secular state):

అక్కడ అన్ని మతాల వారికి సమానంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా ఏమతానికి ప్రాముఖ్యం ఇవ్వలేదు. అమెరికా ప్రజలలో ఐక్యత ఏర్పడటానికి లౌకిక రాజ్యస్థాపన దోహదమైంది.

ప్రజాభిప్రాయం అమెరికాలో అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయ రంగంలో ప్రత్యక్షంగా చూడవచ్చు. రాజ్యాంగ రీత్యా అమెరికా అధ్యక్షుడు పరోక్షంగా ఎన్నుకో బడవలెనని సూచించడం జరిగినా ఆచరణలో అతడిని ప్రత్యక్షంగానే ఎన్నుకోవడం జరుగుతూ ఉంది. ప్రపంచంలో ఏ ఇతర అధినేతకు రాజ్యాధికారికి ఇవ్వని అధికారాలు అమెరికా ప్రెసిడెంట్‌కు ఇవ్వడం జరిగింది.

ఎన్నిక అయిన తరవాత నాలుగు సంవత్సరాల వరకు అతన్ని మహాభియోగ తీర్మానం (Impeachnent) ద్వారా తప్ప పదవి నుంచి తొలగించటానికి వీలు లేదు. కానీ ప్రజాభిప్రాయం అతనికి విరుద్ధ మైనప్పుడు అతడు పదవినుంచి తప్పని సరిగా తొలిగిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందనే విషయం ఈ మధ్యనే అమెరికాలో జరిగిన సంఘటన రుజువు పరుస్తూఉంది. ఎన్నడూ లేనంత అత్యధిక మెజారిటీతో విజయం పొందిన ప్రెసిడెంట్ నిక్సన్ వాటర్ గేట్ నిందారోపణతో రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. ఈ విధంగా ప్రజాభిప్రాయానికి ప్రత్యక్షంగా ఉన్న విలువ వ్యక్తమవుతున్నది.

### 1.5 రాజ్యాంగ పురోగతి (Progress of the Constitution)

ఫిలడెల్ఫియా (Philadelphia)లో అమెరికన్ రాజ్యాంగ నిర్మాతలు రూపొందించిన రాజ్యాంగము చాలా క్లుప్తమైంది, నిగూఢమైంది. ఇందులో 7 ప్రకరణాలు, ఒక ప్రస్తావన మాత్రమే ఉన్నాయి. ఈ రాజ్యాంగాన్ని ఇంత క్లుప్తంగా రచించడంలో రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశమేమంటే కాలానుగుణంగా సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా రాజ్యాంగం మారవలె, లేదా సహ జంగా అభివృద్ధి పొందవలె. అందువల్ల రాజ్యాంగం లిఖితంగా ఉన్నా సరళంగా, మార్పులకు చేర్పులకు వీలుగా ఉండవలెనని వారు భావించినారు. అందువల్ల వారు రాజ్యాంగాన్ని కొద్దిమాటలలో క్లుప్తంగా చెప్పి వివరాలతో విస్త రించకుండా పెరుగుదలకు అవసరమయ్యే అవకాశాన్ని ఇచ్చినారు.

ప్రముఖ రాజ్యాంగ వేత్త లార్డ్‌బ్రైస్ అన్నట్లు అమెరికన్ జాతిమార్పు చెందినట్లుగా వారి రాజ్యాంగం కూడా మారింది. దానిని వారి ఆశయాలకు అనుగుణంగా మలచుకొన్నారు. కాని రాజ్యాంగంలో వచ్చిన మార్పులవల్ల రాజ్యాంగ నిర్మాతల తొలి లక్ష్యాలకు ఏ మాత్రం విఘాతం కలగలేదు. ఈ రాజ్యాంగ పురోగతిని ఈ విధంగా వర్ణించవచ్చు: అమెరికన్ రాజ్యాంగము లిఖితమైన అధికారపత్రమయినప్పటికీ అందులోని నిగూఢార్థాలు న్యాయమూర్తుల తీర్పులద్వారా వివరించబడినాయి. అంతేగాక అనుపూర్వికాలు (Precedents), సంప్రదాయాలు, జాతీయ ఆకాంక్షలు (National aspi- Arations) రాజ్యాంగ విస్తరణకు తోడ్పడినాయి. ఇట్లా క్రమేణ అభివృద్ధిపొందిన రాజ్యాంగం అమెరికన్ జాతి ఆశయాదర్శాలకు ప్రతిబింబంగా రూపొందినది. ఒక్కమాటలో చెప్పవలెనంటే అమెరికన్ రాజ్యాంగం ఆ జాతి నేతల ఆచరణతో, సాధారణ రాజ్యాంగ సూత్రాలతో కూడిన సజీవపత్రము.

రాజ్యాంగ విస్తరణకు తోడ్పడిన వాటిలో ముఖ్యమైనవి రాజ్యాంగ సవరణలు. అంతేగాక కాంగ్రెస్ రూపొందించిన చట్టాలు, ప్రభుత్వ పాలనావ్యవస్థ సమర్థవంతంగా, ఒడుదుడుకులు లేకుండా నడవడానికి

కార్యనిర్వాహక వర్గం ఏర్పాటుచేసిన నియమనిబంధనలు కూడా రాజ్యాంగవిస్తరణకు తోడ్పడినాయి. ప్రభుత్వాధికారాలను, ప్రభుత్వచర్యలను కాలానుగుణంగా నిర్వచించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తుల తీర్పులుకూడా రాజ్యాంగంలో ఒక అంతర్భాగంగా ఎంచవచ్చు. ప్రెసిడెంట్ ఉడ్రో విల్సన్ అన్నట్లు ఫిలడెల్ఫియా రాజ్యాంగము, రాజ్యాంగమనే మహావృక్షానికి తల్లి వేరు వంటిది. న్యాయమూర్తుల తీర్పులు, కాంగ్రెస్ చట్టాలు, రాజకీయ సంప్రదాయాలు ఆ తల్లి వేరు నుంచి విస్తరించి శాఖోపశాఖలైన వేళ్లు,

## 1.6 కాంగ్రెస్ చట్టాలు :

ప్రభుత్వయంత్రాంగాన్ని నిర్మించే అవకాశాన్ని రాజ్యాంగం కాంగ్రెస్‌కు అప్పగించింది. ఇందులోని 3వ ప్రకరణం ప్రకారం. ఒక సుప్రీంకోర్టు ఉంటుందని, కాలక్రమేణ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన దిగువ న్యాయస్థానాలు ఉంటాయి అని ఉన్నది. 1. 1789 లో న్యాయశాఖకు (Judiciary) సంబంధించిన చట్టాన్ని కాంగ్రెస్ ఆమోదించి తద్వారా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల అర్హతలను, వేతనాన్ని, దిగువకోర్టులను, వాటి అధికార పరిధిని నిర్ణయించింది. ఈ చట్టం రాజ్యాంగానికి చేర్పుగా భావించవచ్చు. 2. 2వ ప్రకరణంలో ప్రభుత్వ పాలనాయంత్రాంగం యొక్క అధికారాలు గాని, అందులో పనిచేసే అధికారులను గురించి వారివారి విధులు, పరిధులను గురించిగాని స్పష్టంగా చెప్పలేదు. ఈ వివరాలను కాంగ్రెస్ చట్టాలద్వారా వివరించింది. 3. సివిల్ సర్వీస్ చట్టాన్ని ఆమోదించి సివిల్ అధికారులు వ్యవస్థను ఏర్పాటు చేసింది. 4. 1946 లో అధ్యక్ష వారసత్వ చట్టా (Presidential Succession Act)న్ని, కాంగ్రెస్ ఆమోదించి, అధ్యక్షుడు తన పదవీకాలంలో మరణించినప్పుడు, ఏ కారణంచేతనైనా ప్రెసిడెంట్ పదవి ఖాళీ పడినప్పుడు ఆ పదవికి వారసులను ఒక నిర్ణీతపద్ధతిలో తెలియజేసింది. 5. ఎన్నికల విధానాన్ని. వోట్ల లెక్కింపు పద్ధతిని తెలియజేసే కాంగ్రెస్ చట్టాలుకూడా రాజ్యాంగంలో భాగాలే. 6. రాజ్యాంగ మిచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని రక్షణవ్యవస్థ, విద్య, విద్యుచ్ఛక్తి, బాంకింగ్ పరిశ్రమకు, రవాణా సౌకర్యాలు మొదలైన విభాగాలలో ప్రభుత్వపాత్రను కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ విభాగాలద్వారా దేశంలో ఒక మహత్తరమైన పారిశ్రామికాభివృద్ధి, నాగరకతా వికాసము, ఆర్థిక ప్రగతి, సాంఘికాభ్యుదయము, తన్మూలంగా సర్వతోముఖాభివృద్ధి సాధించంబడింది. ఈ విధంగా కాంగ్రెస్ ఆమోదించిన చట్టాలు రాజ్యాంగాన్ని విస్తృతం చేసినాయి.

## 1.7 కార్య నిర్వాహకవర్గ పాలనా చర్యలు (Administrative Actions) :

ప్రభుత్వపు ఆజ్ఞలు, ఉ త్తర్వులు, పాలనాచర్యలు రాజ్యాంగ పురోగతికి తోడ్పడినాయి. వాషింగ్టన్, జాక్సన్, అబ్రహాంలింకన్, రూజ్వెల్ట్ వంటి సమర్థులై న అధ్యక్షులు రాజ్యాంగంలో లోపించిన కొన్ని భాగాలను వారి పాలనా ఆజ్ఞ లతో పూరించినారు. జాతి అభివృద్ధికి అవసరమయిన శాసనాలను రూపొందించడంలో కూడా నాయకత్వం వహించినారు. ప్రెసిడెంట్' వాషింగ్టన్ ఏర్పాటుచేసిన కాబినెట్ కాలక్రమేణ అభివృద్ధిచెంది, నేటి అమెరికన్ ప్రభుత్వ వ్యవస్థలో ప్రముఖంగా ఉంది. యుద్ధాన్ని ప్రకటించేహక్కు రాజ్యాంగం కాంగ్రెస్‌కే ఇచ్చినా కొందరు అధ్యక్షులు అమెరికన్ సేనలను రణరంగానికి ఉరికించి, యుద్ధ వాతావరణాన్ని కల్పించి, కాంగ్రెస్లో యుద్ధ ప్రకటనలను చేయించినారు. ఈ శతాబ్దిలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలలో అమెరికాను యుద్ధంలోకి దింపింది అప్పటి అమెరికన్ అధ్యక్షులు విల్సన్ (Wilson), రూజ్వెల్ట్ (Roosevelt)లు అంటే అతిశయోక్తి కాదు. అమెరికన్ కాంగ్రెస్ ప్రభుత్వ విభాగాలకు కొన్ని శాసననిర్మాణ అధికారాల నిచ్చింది. వ్యాపార విషయాలలో పౌరత్వపు హక్కులలో, జనాభా లెక్కల సేకరణలో ఆయా ప్రభుత్వ విభాగాధికారులకు ఇట్లాంటి అధికారాలు

ఇచ్చినారు. వీరు తయారుచేసిన నియమ నిబంధనలు చట్టాలు కాకపోయినా, చట్టాలవలె అమలులోకివచ్చి ఉన్నతస్థాయిని పొందినాయి.

## 1.8 న్యాయమూర్తుల తీర్పులు ( Judicial Decisions) :

ప్రధాన న్యాయ మూర్తి హుగ్స్ అన్నట్లు "మనము రాజ్యాంగం కింద ఉన్నాము. అయితే న్యాయమూర్తులు ఏదంటే అదే రాజ్యాంగము". సంక్షిప్తంగా, కొద్ది పదా లతో రేఖా మాత్రంగా, సూత్రప్రాయంగా రచింపబడిన రాజ్యాంగ సూత్రాలు భిన్నమైన వ్యాఖ్యానాలకు తావిచ్చినాయి. రాజ్యాంగంలోని ఒక పదాన్ని లేదా ప్రకరణాన్ని వ్యాఖ్యానించడం అందులోని నిగూఢార్థాన్ని తెలియజెప్పడ మన్న మాట. అంటే– దానిలో సాధారణంగా ప్రకటితమయ్యే భావాన్ని వివ రించి చెప్పడమన్నమాట. రాజ్యాంగంలోని ప్రతి ప్రకరణము సుప్రీంకోర్టు పరిశీలించిన తరవాత వ్యాఖ్యానించిందే. ఈ వ్యాఖ్యానాల ఫలితమే సూచితాధికారాల సిద్ధాంతము (Doctrine of implied powers), ఒడంబడికల పవిత్రత (Sanctity of contracts) స్వతస్సిద్ధాధికారాలు (Inherent powers)మొదలైన రాజ్యాంగ సిద్ధాంతాల ఆవతరణ.

న్యాయమూర్తుల తీర్పుల ఫలితంగా రాజ్యాంగానికి కింది పాలనా విషయాలలో నూతన వ్యాఖ్యానాలు చేయడంజరిగింది. 1. కేంద్రప్రభుత్వానికి కేటా యించిన ఒక పాలనా విభాగమయిన ప్రసారసాధనాలకు విస్తృతమైన వ్యాఖ్యా నం చెప్పి, అందులో టెలిగ్రామ్, టెలిఫోన్, రేడియోలను చేర్చింది. 2. రాక పోకల విభాగంలో రైలు, విమానమార్గాలను చేర్చింది. సాయుధదళాలకు విశే షార్థాన్నిచ్చి ఫెడరల్ ప్రభుత్వాధికారపరిధిని విస్తరింపజేసింది. 3. వాణిజ్యము (Commerce) అనే పదానికి నవ్య వాఖ్యానాన్ని ఇచ్చి దేశవ్యాపార వాణిజ్యాల పెంపుదలకు తోడ్పడింది. ఈ వ్యాఖ్యానాలను బట్టిచూస్తే ఉడ్రో విల్సన్ అన్నట్లు సుప్రీంకోర్టు సర్వవేళల, సమావేశంలో ఉన్న రాజ్యాంగ సభవంటిది. ఈ సభ నూతన పరిణామాలకు తాజా పరిస్థితులకు తగినట్లుగా రాజ్యాంగాన్ని మలుస్తూ వస్తున్నది. అందువల్ల సుప్రీంకోర్టుకు రాజ్యాంగ ప్రగతిలో ఒక విశిష్ట స్థానము ఉంది.

## 1.9 రాజకీయ సంప్రదాయాలు :

అమెరికా రాజ్యాంగ ప్రగతిలో రాజ కీయ సంప్రదాయాలకు చెప్పుకోదగ్గ స్థానం ఉంది. ఇది అమెరికన్ రాజ్యాంగంలోని పరుషత్వాన్ని చాలావరకు తగ్గించింది. సంప్రదాయాలు చట్టాలపై గాని, న్యాయమూర్తుల తీర్పులపైగాని, ఆధారపడి ఉండవు. అయినప్పటికీ ఇవి చట్టాలవలె, న్యాయమూర్తుల తీర్పులవలె రాజ్యాంగ వ్యవస్థను తీర్చి దిద్దినాయి.

**ఉదా॥** అమెరికన్ రాజ్యాంగంలో రాజకీయ పార్టీల ప్రసక్తి లేదు. కాని ఈనాడు రాజకీయ పార్టీలు అధ్యదుని ఎన్నికలలో, కాంగ్రెస్ ఎన్నికలలో రాజ్యాంగపరంగా ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా సంప్రందాయాలు కాంగ్రెస్ ను, అధ్యక్షుని. ఆయన మంత్రిమండలిని పరస్పరం సన్నిహితం చేసినాయి.

రాజ్యాంగంలో అమెరికన్ కాబినెట్ ప్రసక్తిలేదు. మొదటి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ తనకు సలహా ఇవ్వడానికి నలుగురు సభ్యులను నియమించి నాడు. ఈ సలహా సభ్యులే కాలక్రమేణ అధ్యక్షుని మంత్రిమండలిగా వ్యవహారంలోకి వచ్చినారు. ఈ మంత్రి మండలి ప్రభుత్వపాలనలో ప్రముఖపాత్రను ప్రయోజనకరంగా నిర్వహించడంవల్ల, అమెరికన్ అధ్యక్షుడు దానిని కొన సాగిస్తూ వచ్చినాడు. ఈనాడు అమెరికన్ కాబినెట్ సంప్రదాయ

ఫలితంగా అమలులోకి వచ్చిన ప్రయోజనకరమైన పాలనావ్యవస్థ.

అమెరికన్ అధ్యక్షపదవికి ఒక వ్యక్తి ఎన్ని పర్యాయాలు పోటీచేయ వచ్చునో రాజ్యాంగం తెలపలేదు. కాని తొలి అధ్యక్షుడు జార్జి వాషింగ్టటన్, రెండవ పర్యాయం అధ్యక్ష పదవీకాలం ముగిసినతరువాత పోటీచేయ నిరాకరించినాడు. ఆ తరవాత వచ్చిన అధ్యక్షులు వాషింగ్ టన్ నెల్పకొల్పిన సంప్ర దాయాన్ని గౌరవిస్తూ వచ్చినారు. అంటే- ఈ సంప్రదాయం దాదాపు 150 సంవత్సరాలు అమెరికాలో గౌరవింపబడింది. కాని రెండవ ప్రపంచయుద్ధకాలంలో అప్పటి అనివార్య పరిస్థితుల దృష్ట్యా, రూజ్వెల్ట్ నాల్గవసారి అధ్యక్ష పదవికి పోటీచేసి నెగ్గినాడు. ఆ తరవాత 1951లో రాజ్యాంగాన్ని సవరించి అధ్యక్ష పద వికి ఏ వ్యక్తి రెండు పర్యాయాలకుమించి పోటీచేయరాదని నిర్ణయం చేసినారు.

అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీపెట్టడానికి రాజకీయపార్టీలు మహాసభ. లను జరపడం, కాంగ్రెస్ కమిటీల విధానము, ప్రజాప్రతినిధులకు స్థిరనివాస అర్హతలు మొదలైనవి అమెరికాలోని కొన్ని సంప్రదాయాలు, కాంగ్రెస్ లోని వివిధ కమిటీల సమావేశాలలో కాబినెట్ మంత్రులు పాల్గొని, వారికి అవసరమయిన సమాచారాన్ని అందజేయడం కూడా సంప్రదాయఫలితమే,

### 1.10 రాజ్యాంగ సవరణ (Constitutional Amendment) :

దీని ద్వారా రాజ్యాంగాన్ని మార్పు చేయవచ్చు. సవరణ విధానము ఇంతకుముందే వివరించడం జరిగింది. అమెరికన్ రాజ్యాంగానికి ఇంతవరకు 25 సవరణలు జరిగినాయి. వాటిలో మొదటి పది 1791లో ఆమోదించినవి. మిగిలిన 15 సవరణలు క్రమేణ చేసినవి. ఈ సవరణ విధానము కష్టసాధ్యం కావడంవల్ల దీని ద్వారా రాజ్యాంగం ఎక్కువ ప్రగతిని పొందలేదు.

### 1.11 ముగింపు :

అదే విధంగా 1930 లో తలయెత్తిన ఆర్థిక మాంద్యంవల్ల ఏర్పడిన క్లిష్టసమస్యలను సమాఖ్య ప్రభుత్వం ఎదుర్కో వలసివచ్చింది. ఈ సమస్యల నన్నిం టిని సమర్థవంతంగా పరిష్కరించి ప్రజల దృష్టిలో రాష్ట్రాల దృష్టిలో సమాఖ్య ప్రభుత్వం తన ప్రతిపత్తిని, వ్యక్తిత్వాన్ని విశేషంగా పెంచుకోగలిగింది. నేడు సంయుక్త రాష్ట్రాలను ఒక ప్రామాణిక సమాఖ్య రాజ్యంగా గుర్తించవచ్చు. జాతీయాభివృద్ధికి అవసరమయ్యే జాతీయ ప్రభుత్వాధికారాల కార్యక్రమాల విస్తరణ విషయంలో సుప్రీంకోర్టు పరిమితులను, అవధులను నిర్ణయించినట్లు కనిపించదు. సమాఖ్య ప్రభుత్వానికి చెప్పుకోదగ్గ అధికారాలు సంక్రమించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. అందువల్లనే అమెరికా సంయుక్త రాష్ట్రాలను ఒక నమూనా సమాఖ్యగా గుర్తించవచ్చు.

## 1.12. స్వీయమదింపు పశ్నలు

1. అమెరికన్ రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షనాలను వివరింపుము?
2. అధికార పృధీక్కరణ సిద్ధాంతాన్ని వివరింపుము?

## 1.13. ఉపయుక్త గ్రంథాలు.



| | | |
|---|---|---|
| Dr. S.N. Dubey | : | World Constitutions. |
| C.A. Beard | : | American Government & Politics. |
| C.B. Munroe | : | The Government of United States. |
| H.J Laski | : | Parliamentary Government in England. |
| G.M. Coaster | : | Government of the Great Britian. |
| J.W. Ross | : | Modern British Government. |



౬

# పాఠం -2

# అమెరికన్ కాంగ్రెస్

## 2.0 లక్ష్యాలు :

* ఈ పాఠం చదివిన తరువాత అమెరికన్ స్పీకర్ అధికారాలు, విధులు మరియు అమెరికన్ సెనేట్ మరియు ప్రజాప్రతినిధుల సభ యొక్క అధికారాలు విధులు మొదలైన విషయాలు తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ నిర్మాణ విషయక్రమం**

2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2. ప్రతినిధుల సభ

2.3 సమావేశాలు

2.4 స్పీకర్ (Speaker)

2.5 స్పీకర్ విధులు - అధికారాలు

2.6 సెనేట్

 2.6 (1) సభ్యుల అర్హతలు - ఎన్నిక విధానము

 2.6(2) సభాధ్యక్షుడు

 2.6 (3) అవరోధ విధానము.

 2.6 (4) సెనేట్ విధులు

2.7 కాంగ్రెస్ విధులు - అధికారాలు

 2.7(1) రాజ్యాంగ సంబంధమైన విధులు

 2.7(2) ఎన్నిక సంబంధమైన విధులు

 2.7 (3) కార్యనిర్వాహక విధులు

 2.7(4) న్యాయనిర్వాహణ విధులు

 2.7 (5) పర్యవేక్షక విధులు

 2.7 (6) శాసననిర్మాణ విధులు

 2.7 (7) ఆత్యవసరాధికారాలు

 2.7 (8) ఆర్థిక విధులు

 2.7 (9) గెర్రిమాండరింగ్

 2.7(10) కమిటీ వ్యవస్థ

2.8. ముగింపు
2.9. స్వీయమదింపు ప్రశ్నలు
2.10. ఉపయుక్త గ్రంథాలు

వ్యవహారాలకు వ్యక్తిగతంగా అధ్యక్షునికి బాధ్యతవహిస్తారు. వారికి సహాయ పడడానికి కార్యదర్శులు, సహాయకార్యదర్శులు ఉంటారు. వీరంతా కలిసి ఆయా శాఖవ్యవహారాలను నిర్వహిస్తారు.

ఈ కార్యదర్శులు, కాంగ్రెస్లో తమ శాఖలకు సంబంధించిన చర్చ నీయాంశాలపై సందేహాలకు సమాధానాలు చెబుతారు, అధ్యక్షుని పార్టీకి చెందిన సెనేటర్లకు ప్రభుత్వానికి అవసరమైన బిల్లులను ప్రవేశ పెట్టవలసిందిగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమైన బిల్లులను వ్యతిరేకించవలసిందిగా సూచిస్తారు.

వీరికి కొన్ని న్యాయనిర్వాహణాధికారాలు ఉన్నాయి. ఉదా: తమ శాఖలోని దిగువ అధికారులనుంచి వచ్చిన అప్పీళ్ళను విచారించి న్యాయనిర్ణ యాలు చేస్తారు.

**కాబినెట్ వ్యవస్థ :** మొదట్లో కాబినెట్ లో మూడు పాలనాశాఖలు మాత్రమే ఉన్నాయి. విదేశాంగశాఖ, సాయుధదళాల నిర్వహణశాఖ, ఆర్థిక శాఖ – అవసరాన్ని బట్టి కొత్త శాఖలను కాంగ్రెస్ ఏర్పాటు చేయవచ్చు. కాలక్రమేణ 10 శాఖలు ఏర్పాటయినాయి. అవి విదేశాంగశాఖ, వాణిజ్య, ఆర్థిక, రక్షణ, అంతరంగిక వ్యవహరాలు, వ్యవసాయ, న్యాయ, పోస్ట్, వ్యాపార, కార్మిక, ఆరోగ్య, విద్యా, సంక్షేమశాఖలు. వీటి అధిపతులను కార్యదర్శులు (Secretaries) అంటారు. పోస్టల్శాఖకు పోస్టుమాస్టర్ జనరల్, న్యాయశాఖకు అటార్నీ జనరల్ అధిపతులు. వీరికి సహాయపడటానికి కార్యనిర్వాహక ఏజన్సీలు లేదా బ్యూరోలు (Bureaus) 200 ఉన్నాయి. ఉదాహరణకు బడ్జెట్ సలహా సంఘం (Bureau of the Budget) విజ్ఞానశాస్త్ర సలహాసంఘం (Science Advisory Bureau).

## 2.1 పరిచయం:

రాజ్యాంగంలో రెండవ ప్రకరణ ప్రకారం అమెరికాసంయుక్త రాష్ట్రాల శాసన నిర్మాణాధికారాన్నీ అమెరికన్ కాంగ్రెస్కు ఇచ్చినారు. కాంగ్రెస్ను సర్వశక్తిమంతమైన శాసననిర్మాణ వ్యవస్థగా చేయవలెననేఆశయము రాజ్యాంగ నిర్మాతకులేదు. వారి అభిప్రాయంప్రకారం సమాఖ్య ప్రభుత్వానికి ఇచ్చిన పాలనాంశలపై మాత్రమే కాంగ్రెస్ కు శాసనాధికారాలు ఉండవలె. కాంగ్రెస్కు రాష్ట్రాల కిచ్చిన పాలనాంశాలపై జోక్యం కల్పించుకొనే అధికారంలేదు, కాని రాజ్యాంగమిచ్చిన అధికారాలనేగాక మరికొన్ని సూచితాధికారాలు (Implied powers) కూడా సుప్రీంకోర్టు నిర్ణయాలద్వారా కాంగ్రెస్కు లభించినాయి ఈ అధికారాలవల్ల కాంగ్రెస్ మొత్తం జాతీయ జీవితాన్ని రాసించే సంస్థగా రూపొందింది. కాంగ్రెస్ నిధులను మంజూరు చేయక పోయినట్లయితే ప్రభుత్వ యంత్రాంగం పనిచేయజాలదు. ఈ విధంగా కాంగ్రెస్ అమెరికన్ రాజ్యాంగంలో ప్రముఖ పాత్రనిర్వహిస్తున్నది.

అమెరికన్ కాంగ్రెస్లో రెండు సభలున్నాయి. అవి ఎగువసభ సెనేట్ (Senate), దిగువసభ ప్రజాప్రతినిధులసభ (House of Representatives) ఎగువ సభలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యమిచ్చినారు. ఇందులో సభ్యులకు వయస్సు, మిగిలిన అర్హతలు దిగువసభ సభ్యుల అర్హతలకన్న మిన్న. ప్రజా ప్రతినిధులసభకు ప్రజలు ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఈ రెండుసభలు కలిసి సహకారంతో

వ్యవహరిస్తేనేగాని శాసననిర్మాణం సక్రమంగా జరగదు.

## 2.2 ప్రతినిధుల సభ (House of Representatives) :

ప్రతినిధుల సభలోని సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఎన్నికవుతారు. ఈ సభ్యులు ప్రత్యక్ష ఎన్నికలద్వారా ప్రతి 30వేల వోటర్లకు ఒక సభ్యుని చొప్పున ఎన్నికవుతారు. చిన్న రాష్ట్రాలకు కూడా ఆ రాష్ట్ర జనాభాతో నిమిత్తంలేక, కనీసం రాష్ట్రా నికి ఒక సభ్యున్ని ఎన్నుకొనేహక్కు ఇచ్చినారు. మొట్టమొదట ఈ సభలో 65 మంది సభ్యులుండేవారు. 1984 నాటికి ఈ సభ్యులసంఖ్య 485కు పెరిగింది. ఈ సభకుపోటీచేసే వ్యక్తి 25 సంవత్సరాలు నిండిన అమెరికన్ పౌరుడై, తాను పోటీచేసే రాష్ట్రనివాసియై, ఆ రాష్ట్రంలో పోటీచేసేనాటికి కనీసం ఏడు సంవ త్సరాలు పౌరసత్వమూ ఉండవలె. ప్రభుత్వోద్యోగు లెవ్వరు ఈ ఎన్నికలలో పోటీచేయరాదు. ఈ సభాసభ్యత్వము ఉన్నంతకాలం ఏ ప్రభుత్వోద్యోగాన్ని చేపట్టరాదు.

## 2.3 సమావేశాలు :

1933లో ఆమోదించబడిన 20వ రాజ్యాంగ సవరణ ప్రకారం నవంబర్ లో ఎన్నికైన సభ్యులు జనవరి 3 న సమావేశమయ్యే కాం గ్రెస్కు హాజరుకావలె. రెండుసభలు ఒకేసారి సమావేశమై, ఒకేకాలంలో సెనేట్ అధ్యక్షుడు, ప్రతినిధుల సభ స్పీకర్, శాసన నిర్మాణావశ్యకతనుబట్టి సభలను ఎప్పుడైనా సమావేశ పరచవచ్చు. రెండు సభల మెజారిటీ లేదా మైనారిటీ నాయకులు అవసరమని భావిస్తే వారు సమష్టిగా, ఎగువసభ కార్యదర్శిని, దిగువసభ గుమాస్తాను (Clerk) లిఖిత పూర్వకంగా అభ్యర్థిస్తే కాంగ్రెస్సు తిరిగి సమావేశపరచవచ్చు. ఇటువంటి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు కావడానికి అధ్యక్షుని ఆహ్వానాలు ఉండవలెననే నియమంలేదు. ఈ సమావేశాలను సెనేట్ కార్యదర్శి, ప్రతినిధుల సభ క్లార్క్ ఏర్పాటుచేయవచ్చు.

వోటుచేసే హక్కు 21 సం॥రాల కనీస వయస్సు నుంచి 18 సంవత్స రాలకు తగ్గించినట్లు 26 వ రాజ్యాంగ చట్ట సవరణ ప్రకారం 1971లో తీర్మా నించడం జరిగింది. ఈ సభలోని ప్రతి మెంబర్కు సంవత్సరానికి 12,500 డాలర్ల జీతం ఇవ్వడం జరుగుతుంది. అంతేకాక ఇతర సౌకర్యాలకు గాను 25 వేల డాలర్లు ఇస్తారు. ప్రయాణం చేసేప్పుడు మైలుకు 20 సెంట్లు అలవెన్స్ ఇస్తారు. తపాలా శాఖ ద్వారా పంపించే అన్ని వస్తువులు ఉచితంగా పంపడం జరుగుతుంది. ఈ విధంగా ఈ సభ ఎంతో ఖర్చులో కూడుకొని ఉంది (The House of representatives is perhaps, the most expensive law mak- ing institution in the world).

## 2.4 స్పీకర్ (Speaker):

ప్రతినిధుల సభాధ్యక్షుడైన స్పీకరు శాసన సభ్యులు ఎన్ను కొంటారు. అతడు ఈ సభలో సభ్యుడై ఉ ండవలెనని రాజ్యాం గం చెప్పలేదు. కాని సంప్రదాయానుసారంగా సభా సభ్యుడినే స్పీకర్గా ఎన్ను కొంటారు. ఈ సభ, ప్రథమ సమావేశంలోనే మెజారిటీ పార్టీ నాయకుని స్పీకర్గా ఎన్నుకొంటారు. ఈయన ఎన్నిక అనంతరం, ఇంగ్లండ్ లోని కామన్స్ సభా స్పీకర్ వలె తన పార్టీకి రాజీనామా చేయవలసిన అవసరంలేదు. అంటే ఎన్నిక అనంతరంకూడా తన పార్టీ సభ్యత్వాన్ని కొనసాగిస్తాడు. అందువల్ల స్పీకర్ ఎన్నిక కామన్సుభ స్పీకర్ ఎన్నికవలె ఏకగ్రీవంగా జరగక మెజారిటీ పార్టీ అభీష్టానుసారంగా జరుగుతుంది. ఇంగ్లండ్లో స్పీకర్ పోటీచేసే నియోజక వర్గంనుంచి ఇతరులు పోటీ చేయరు. కాని అమెరికాలో ఆ సంప్రదాయంలేదు.

సార్వత్రిక ఎన్నికలలో స్పీకర్ పార్టీకి తిరిగి మెజారిటీ అభిస్తే అదే రక్షకర్ను తిరిగి ఎన్నుకోవాలనే సంప్రదాయం అమలులోకి వచ్చింది. ఒక కారికర్ దాదాపు 16 సంవత్సరాలు అనే పదవిలో ఉన్నాడు. రెండవ పార్టీకి మెజారిటీపస్తే స్పీకర్ మారిపోతాడు.

## 2.5 స్పీకర్ విధులు-అధికారాలు:

కామన్స్ సభలోని స్పీకర్వలె ఈ ప్రతి నిధుల సభ స్పీకర్ నిష్పాక్షికంగా వ్యవహరించడు. అతడు మెజారిటీ పార్టీ నాయకుడుగా తన పదవిని వినియోగించుకొని పార్టీ ప్రయోజనాలకు అను కూలంగా వ్యవహరిస్తాడు.

ప్రతినిధుల సభకు ఒక నాయకుడు ఉండవలెనని రాజ్యాంగము నిర్ణయించ లేదు, ఈ సభ తనంతటతానే సమర్థవంతంగా వ్యవహరించగలదని రాజ్యాంగ నిర్మాతలు ఆశించినారు. కాని ఈ సభకు నాయకత్వం లభించింది. ఆలోటును స్పీకర్ భర్తీచేసినాడు. కాలక్రమేణ మెజారిటీ పార్టీ నాయకుడైన స్పీకర్ సభా నాయకుడుగా రూపొందినాడు. అందువల్ల ఆయన అధికారాలు క్రమేణ పెరగసాగినాయి.

1910లో స్పీకర్పై తిరుగుబాటు వచ్చేవరకు స్థాయీసంఘాలను నియమించే అధికారం ఆయనకుండేది. తన అభీష్టానుసారం బిల్లులను ఆమోదింపజేసే వాడు, ఆ రోజులలో రెండు పార్టీలలోని అభ్యుదయవాదులు తిగురుబాటు చేసి స్పీకర్ అధికారాలను తగ్గించినారు. ఆ అధికారాలను సభకే ఇచ్చినారు.

ప్రస్తుతం ఈయనకున్న అధికారాలలో ముఖ్యమైనవి, సభాసమావేశాలకు అధ్యక్షత వహించి సక్రమంగా నిర్వహించడం, సమావేశాలలో హద్దుమీరి ప్రవర్తించిన వారిని అదుపులో ఉంచడం, అనవసరమని భావించిన సమావేశాలను రద్దుచేయడం మొదలైనవి. సభాసభ్యులను స్పీకర్ శిక్షించడానికిగాని, ఆ భిశంనించడానికిగాని వీలులేదు. అట్లాంటి శిక్షలను సభ విధించవచ్చు. సభా నిబంధనలకు తన ఇష్టంవచ్చిన వ్యాఖ్యానాన్ని ఇవ్వవచ్చు. కాని మెజారిటీసభ్యులకు ఇష్టంలేని పక్షంలో ఆ వ్యాఖ్యానాన్ని ఉపసంహరించవచ్చు. కాని స్పీకర్ రూలింగ్ను సాధారణంగా సభ్యులు తిరస్కరించరు.

సభలో తలయెత్తిన వివాదాలను వోటింగ్ ద్వారా తేల్చివేస్తారు. సభ ఆమోదించిన బిల్లుపై సంతకం స్పీకర్ చేస్తాడు. అతడు స్థాయీసంఘాలను నియమిస్తాడు. బిల్లులను కమిటీలకు నివేదిస్తాడు. ఇతర సభ్యులవలెనే స్పీకర్కి కూడా మాట్లాడడానికి, వోటు వేయడానికి హక్కు ఇచ్చినారు. అదేవిధంగా సభలో ఒక తీర్మానానికి సమసంఖ్యలో వోట్లుపడి ఎటూ తేలనప్పుడు అతడు వోటుచేస్తాడు. ఇంగ్లండ్ లో స్పీకర్ అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు తప్ప, వోటు చేయడు.

స్పీకర్కు కొన్ని విశిష్టాధికారాలు, గౌరవ మర్యాదలు ఉన్నాయి. అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడినప్పుడు ఉపాధ్యక్షుని పదవిభర్తీకానప్పుడు ఈయన అధ్యక్షుడు అవుతాడు.

## 2.6 (సెనేట్)

అమెరికాసంయుక్త రాష్ట్రాలలోని 50 రాష్ట్రాలకు, కాంగ్రెస్ ఎగువ సభయైన ఈ సెనేట్ , రాష్ట్రానికి ఇద్దరు సభ్యుల చొప్పున, మొత్తం 100 మంది సభ్యులుంటారు. ఈసభా సభ్యులలో 1/3వ వంతు రెండు

సంవత్సరాల అనంతరం పదవీ విరమణచేస్తారు. వారి స్థానంలో అదేరాష్ట్రాల నుంచి కొత్త సభ్యులు ఎన్నుకొనబడతారు. ఒక పర్యాయం సెనేటర్‌గా ఎన్నికైనవారు 6 సంవత్సరాలు పదవిలో ఉంటారు. రెండు సంవత్సరాలు మాత్రమే పదవిలో ఉండే ప్రతినిధులసభా సభ్యులతో పోలిస్తే, 6 సంవత్సరాలు పదవిలో ఉండే సెనేటర్ ఎక్కువ ప్రయోజనకరమైన స్థితిలో ఉంటాడు.

సెనేట్ సభ్యత్వం ప్రతినిధులసభా సభ్యత్వంకన్న ఎక్కువ గౌరవ మర్యా దలతో కూడుకొన్నది. కొందరు వ్యక్తులు ఈ సభలో 18 సంవత్సరాలనుంచి 24 సంవత్సరాల వరకు సెనేటర్లుగా ఉన్నారు. శాశ్వత అస్థిత్వంగల సెనేట్ దేశా నికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ఎక్కువ సంఘటనాశక్తి గల సభ.

ఈ సభలో అన్ని రాష్ట్రాలకు జనసంఖ్యతో నిమిత్తం లేకుండా సమాన ప్రాతినిధ్యం ఉంది. ఇది అమెరికన్ సమాఖ్యరాజ్య విశిష్టలక్షణము.

### 2.6.1 సభ్యుల అర్హతలు-ఎన్నిక విధానము:

సెనేట్‌కు పోటీచేయదలచిన వ్యక్తికి 30 సంవత్సరాల వయస్సు ఉండవలె; అమెరికన్ పౌరుడై ఉండవలె. ఏ రాష్ట్రంనుంచి, పోటీచేయదలచినాడో అతడు ఆ రాష్ట్రనివాసియై ఉండవలె పోటీచేసేనాటికి అమెరికాలో 9 సంవత్సరాలు నివసించి ఉండవలె. 17వ రాజ్యాంగ సవరణ ప్రకారం సెనేట్ సభ్యులు ప్రజలచేత ప్రత్యకంగా ఎన్నుకోబడునట్లు తీర్మానించడం జరిగింది.

### 2.6.2 సభాధ్యక్షుడు :

ప్రతి సెనేట్ సభ్యునికి సంవత్సరానికి 75 వేల డాలర్లు వేతనలుగా ఇస్తారు. ఈ సభకు అమెరికా వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షత వహిస్తాడు. ఆయన సెనేట్ సభ్యుడుగాడు, ఆయన సెనేట్లో మెజారిటీ నాయకుడుగాక పోవచ్చు. కమిటీలను నియమించే అధికారం ఆయనకు లేదు. శాసననిర్మాణంలో ఆయనకు ప్రాధాన్యం లేదు. చర్చలను అదుపులో ఉంచే అధికారంలేదు. సెనేటర్లు ఉపన్యసించడానికి నిలిచినప్పుడు, వారిని వరుసక్రమంలో నిర్ణయిస్తాడు. పార్టీల మధ్య వ్యత్యాసం చూపక ఈయన నిష్పక్షపాతంగా వ్యవహరించవలె.

### 2.6.3 అవరోధ విధానము ( Filibuster) :

సెనేట్ సభ్యులకువారి ఇష్టంవచ్చినంతకాలం ప్రసగించేహక్కు ఉంది. తమకు ఇష్టంలేని బిల్లును వ్యతిరేకించడానికి సెనేటర్లు నిరవధికంగా మాట్లాడతారు. ఈ పద్ధతిని అవలంబించిన మొట్టమొదటి వ్యక్తి ఫిలిబస్టర్ అనే సభ్యుడు. అదేవిధంగా ఆయనతో ఏకీభవించే సెనేటర్లంతా ఇదే పద్ధతిలో నిరవధికంగా ప్రసంగిస్తారు. ఈ పద్ధతిలో విసుగుపుట్టి ఈ బిల్లును ఏదోవిధంగా ఉపసంహరిస్తారు 1958లో ఒక సెనేటర్ 22 గంటల 26 నిమి మాట్లాడినాడు. అదేవిధంగా 1948లో దక్షిణాది రాష్ట్రాల సెనేటర్లు పౌర హక్కుల బిల్లుపై జరిగిన చర్చలో ఈ పద్ధతిని అవలబించినారు. ఈ స్వేచ్ఛా ప్రసంగధోరణిలోని ప్రమాదాన్ని గుర్తించి సెనేట్ 1917లో ఒక తీర్మానం ఆమోదించింది. దాని ప్రకారం సెనేట్కు హాజరైన సభ్యులలో 2/3 వంతు మెజారిటీ చర్చలో సభ్యులు మాట్లాడే హక్కును ఒక గంటకు పరిమితం చేయవచ్చు. ఈ తీర్మానాన్ని 1949లో మరొక తీర్మానం ద్వారా మార్పు చేయడం జరిగింది. దీని ప్రకారం సెనేట్లోని మొత్తం సభ్యుల 'హక్కును పరిమితం చేయడానికి వీలులేదు. 1959లో 1917 తీర్మానాన్ని తిరిగి ఆమోదించినారు. సాధారణంగా చాలా అరుదుగాగాని అవరోధవిధానాన్ని సెనేటర్లు

అనుసరించరు.

### 2.6.4 సెనేట్ విధులు:

సెనేట్ ప్రెసిడెంట్‌కు సలహా సంప్రదింపులనందజేస్తూ పరిపాలనలో తోడ్పడాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించినారు. ప్రెసిడెంట్ వాషింగ్టన్‌కు సలహా ఇవ్వడానికి మొదటి సెనేట్ నిరాకరించినందువల్ల ఆ తరవాత వచ్చిన సెనేట్లు కూడా సలహా ఇవ్వడానికి నిరాకరించినాయి. కొన్ని ముఖ్య విషయాలలో ఉదాహరణకు: ప్రభుత్వ నియామాకాలు, యుద్ధ ప్రకటన, సెనేట్ అనుమతి అధ్యక్షునికి లభించవలె. ఈ సభకు శాసన నిర్మాణవిషయంలో ప్రతినిధులసభతో సమానమైన హక్కులు ఉన్నాయి. అధ్యక్షుని అభిశంసించ (Censure) వలసి వచ్చినపుడు సెనేట్ న్యాయస్థానంవలె వ్యవహరిస్తుంది. ఈ అధికారాలవల్ల ప్రతినిధుల సభకన్న సెనేట్ బలీయమైన, ప్రతిష్టాకరమైన శాసనసభగా తయారయింది. అంతేగాక మరి ఏ ఇతర దేశాల ఎగువసభకు లేనటువంటి విశేషాధికారాలు సెనేట్‌కు ఉన్నాయి.

అమెరికన్ ప్రెసిడెంట్ నియమించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల, సైనికాధికారుల, రాయబారుల తదితర ప్రముఖోద్యోగుల నియామకాలను సెనేట్ ఆమోదించవలె. సాధారణంగా సెనేట్ వీటిని తిరస్కరించదు. ఒక వేళ తిరస్కరిస్తే ఆ నియామకం రాజ్యాంగ విరుద్ధము. అధ్యక్షుడు వివిధరాష్ట్రాలకు చెందిన ఫెడరల్ ఉద్యోగుల నియమాకం చేయవలసినప్పుడు ఆ రాష్ట్రాలకు చెందిన తన పార్టీ సెనేటర్ల సలహాను, ఆమోదాన్ని పొందవలె. ఆ రాష్ట్ర సెనే టర్లు ఇద్దరూ ఇతర పార్టీకి చెందినట్లయితే వారిని సంప్రదించనవసరంలేదు. తన పార్టీ సెనేటర్‌ను అధ్యక్షుడు సంప్రదించే సంప్రదాయం (Senatorial courtasy) చాలాకాలం నుంచి అమలులో ఉంది.

అమెరికన్ అధ్యక్షుడు విదేశాలతో ఒడంబడికలు చేసుకొనబోయే ముందు, తన విదేశాంగ కార్యదర్శిద్వారా సెనెట్లోని విదేశాంగ వ్యవహారాల కమిటీ (Foreign Relations Committee) సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొంటాడు. ఆ ఒడంబడికను అధ్యక్షుడు సెనేట్ దానిని కమిటీ పరిశీలనకు పంపుతుంది, దానిని కమిటీ ఆమోదించిన తరువాత 2/3 మెజారిటీతో ఆమోదించవలె. ప్రెసిడెంట్ విల్సన్ మొదటి ప్రపంచయుద్ధానంతరం ఏర్పరచుకొన్న 'వర్సేల్ సంధి (Treaty of Versailles)' ని సెనేట్ ఆమోదించలేదు.

అధ్యక్ష, ఉపాధ్యక్షులు తదితర ఉన్నతాధికారులపై మోపిన దేశద్రోహము, లంచగొండితనము, తదితర నేరాల విచారణకు సెనేట్ ' 'మహాభియోగ న్యాయస్థానం' (Court of Impeachment) గా వ్యవహరిస్తుంది. ప్రతినిధుల సభ నేరా రోపణ చేస్తుంది. ఆ ఆరోపణల విచారణలో సెనేట్ న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. ప్రెసిడెంట్ పై జరిపేనేర విచారణను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జరిపిస్తారు. అందువల్ల సెనేట్ అమెరికన్ కాంగ్రెస్ లో ప్రముఖ స్థానాన్ని పొందింది.

అమెరికన్ ప్రభుత్వానికి సెనేట్ గరిమనాభివంటిది. ప్రతినిధులసభయొక్క విశృంఖలతను, అధ్యక్షుని నియంతృత్వపు పోకడలను సమర్థవంతగా నిరోధించగల శక్తి దీనికున్నది. ఈ సభ వారిద్దరికి ప్రతిద్వంధిగా నిలుస్తుంది. పరువుప్రతిష్ఠ లలో ఇది ప్రపంచంలో అసమానమైన ఎగువసభగా విరాజిల్లుతున్నది. అంతేగాక అతిశక్తి మంతమైన శాసనసభగా గూడా గుర్తింపబడుతున్నది.

**2.7 కాంగ్రెస్ విధులు, అధికారాలు:**

కాంగ్రెస్ శాసన నిర్మాణాధికారాలతో పాటు, శాసన నిర్మాణేతర (Non-legislative Functions) విధులు కూడా ఉన్నవి.

**2.7(1) రాజ్యాంగ సంబంధమైన విధులు ( Constitutional Functions):**

రాజ్యాంగాన్ని సవరించే హక్కు కొంతవరకు కాంగ్రెస్కు ఇచ్చినారు. అంతే గాక రాజ్యాంగ సవరణ గురించి అవసరమైన వివరాలను సమకూర్చే అధికారం కూడా కాంగ్రెస్‌కు ఇచ్చినారు.

**2.7 (2) ఎన్నిక సంబంధమైన విధులు (Electoral Functions) :**

అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలలో వోట్లను లెక్కించేటప్పుడు, అధ్యక్ష పదవికి పోటీచేసిన అభ్యర్థులలో ఏ ఒక్కరికి మెజారిటీ రానప్పుడు, ఎక్కువ ఓట్లు వచ్చిన మొదటి ఇద్దరు అభ్యర్థులలో ఒకరిని, వోటింగ్ ద్వారా అధ్యక్షునిగా నిర్ణయిస్తుంది. అదే విధంగా ఉపాధ్యక్ష పదవికి పోటీచేసిన అభ్యర్థులలో ఏ ఒక్కరికి మెజారిటీ రానప్పుడు, సెనేట్ ఎక్కువ వోట్లు వచ్చిన మొదటి ఇద్దరిలో ఒకర్ని ఎన్నుకొంటుంది. అధ్యక్షస్థానంలో ఖాళీ ఏర్పడినప్పుడు వ్యక్తిని సెనేట్ నిర్ణయింస్తుంది. ఆ పదవి నలంకరించవలసిన వ్యక్తిని సెనెట్ నిర్ణయిస్తుంది.

**2.7(3) కార్యనిర్వాహక విధులు ( Executive Functions):**

వీటిలో ప్రధాన మైనవి, ఏమంటే ప్రభుత్వ నియమాకాలకు విదేశాలతో, లేదా అంతర్జాతీయ ఒడంబడికలను ఆమోదించటం. ప్రెసిడెంట్ చేసే సునూరు 17000 నియామకాలకు సెనేట్ ఆమోదం లభించవలె. విదేశాంగవ్యవహారాలను సెనేట్ పర్య వేక్షిస్తుంది. యుద్ధ ప్రకటన చేసేహక్కు కాంగ్రెస్కే ఉంది. యుద్ధానికయ్యే ఖర్చును కాంగ్రెస్ మంజూరు చేస్తుంది.

**2.7(4) న్యాయనిర్వహణ విధులు (Judicial Functions) :**

అధ్యక్ష, ఉపాధ్యక్ష తదితర ఫెడరల్ అధికారులపై మహాభియోగ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తుంది. 2/3 వంతు మెజారిటీతో కాంగ్రెస్ నుంచి ఏ సభ్యునినైనా బహిష్కరించవచ్చు కాని ఇది అసాధారణ చర్య కాంగ్రెస్ చర్యలకు, కార్య కలాపాలకు ఎవరైనా భంగం వాటిల్ల జేస్తే వారిని శిక్షించే హక్కు కాంగ్రెస్‌కు ఉంది.

**2.7(5) పర్యవేక్షక విధులు** : ప్రెసిడెంట్ కింద పనిచేసే పాలనా విభాగాలను ఏర్పాటుచేయడం, అందులోని ఉద్యోగుల విధులను, జీతాలను నిర్ణయంచేయడం కాంగ్రెస్ కర్తవ్యము. ఈ పాలనావిభాగాలకు అవసరమైన విధులను కాంగ్రెస్ మంజూరు చేస్తుంది. కాంగ్రెస్ ఆమోదించిన చట్టాలను, అధికారులు సక్రమంగా అమలుపరుస్తున్నది లేనిది చూసేది కాంగ్రెస్. ప్రభుత్వాంగాలలో ఏ శాఖకు సంబంధించిన విషయాలగురించైనా కాంగ్రెస్ తన కమిటీలద్వారా దర్యాప్తు జరిపించవచ్చు. దీనివల్ల పరిపాలనా వ్యవస్థను బాధ్యతాయుతం చేయవచ్చు.

**2.7. (6) శాసన నిర్మాణ విధులు:**

రెండు శాసనసభలూ ఆమోదించనిదే ఏ బిల్లూ చట్టం కానేరదు. రాజ్యాంగమే ఏ పాలనాంశాలపై కాంగ్రెస్ చట్టాలను చేయవచ్చునో నిర్ణయించింది. అవిగాక సుప్రీంకోర్టు ప్రతిపాదించిన సూచితాధి. కారాల సిద్ధాంతము (Doctrine of Implied Powers) వల్ల శాసననిర్మాణాధికారాలు విస్తృతమైనాయి. రాజ్యాంగంలోని ప్రజాసంక్షేమానికి

సంబంధించిన (General Welfare Clause) కాంగ్రెస్ అధికారాలను పెంచింది. రెండు సభలు ఆమోదించిన బిల్లును అధ్యక్షుడు వీటో చేయవచ్చు. అట్లా వీటో చేసిన బిల్లును కాంగ్రెస్ 2/3 వంతు మెజారిటీతో ఆమోదిస్తే అధ్యదునికి తిరస్కరించే అధికారం లేదు.

### 2.7 (7). అత్యవసరాధికారాలు (Emergency Powers) :

రాజ్యాంగం కాంగ్రెస్కు అత్యవసరాధికారాలను ఇవ్వలేదు. అయినప్పటికీ కొన్ని క్లిష్ట పరిస్థి తులలో కాంగ్రెస్ చట్టాలను రూపొందించింది. అట్లాంటి చట్టాలను సాధారణ పరిస్థితులలో కాంగ్రెస్ రూపొందించదు. యుద్ధకాలంలో అన్ని రంగాలను అదు పులో ఉంచే చట్టాలను, 1930 ఆర్థిక సంక్షోభంలో అవసరమైన చట్టాలను తయారుచేసి కాంగ్రెస్ తన ఖ్యాతిని నిలబెట్టుకొన్నది. నేడు దేశానికి సంబం విధించిన క్లిష్టసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ అవలంబించే విధానాలను ప్రశ్నించే వారెవరు లేరు.

### 2.7(8) ఆర్థిక విధులు (Financial functions) :

బడ్జెట్‌ను కాంగ్రెస్ ఆమోదించనిదే ధనాన్ని వెచ్చించడంగాని, పన్నుల రూపంలో సేకరించటానికిగాని ప్రభుత్వానికి అధికారం లేదు. ప్రభుత్వంచే రూపొందించి, ప్రభుత్వ పార్టీనాయకుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను, కాంగ్రెస్ తగు రీతిగా సవరించవచ్చు. అధ్యక్షుడు ఇతర దేశాలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని తగ్గించవచ్చు, లేదా నిలుపు చేయవచ్చు.

ఆర్థిక సంబంధమైన బిల్లులను ప్రతినిధులసభలోనే ప్రవేశపెట్టవలె. ఆ బిల్లులను సవరించడంలో, తిరస్కరించడంలో సెనేటు కూడా సమానాధికారాలు ఉన్నాయి. దేశ ఆర్థికవ్యవస్థను అదుపులో ఉంచటంలో కాంగ్రెస్కు ఒక విశిష్టస్థానముంది. రాజ్యాంగము ప్రభుత్వాంగాలలో కాంగ్రెస్కు ప్రాధాన్యం ఇచ్చింది. చట్టాలను రూపొందించడంలో ఏకైక అధికారమిచ్చింది. జాతీయ నిధులపై, సాయుధబలాలపై ఆధిపత్యము, ప్రభుత్వపాలనావిభాగాలపై దర్యాప్తు చేసే అధికారము; అధ్యక్షుడు, తదితర ఉన్నతాధికారులపై అభిశంసనాధికారాలు లభించినాయి.

### 2.7.(9) గెర్రీమాండరింగ్ (Gerrymandering) :

సార్వత్రిక ఎన్నికలముందు అధికారంలో ఉన్న పార్టీ, కాంగ్రెస్ ఎన్నికలకు నియోజకవర్గాలను నిర్ణయించడంలో రాష్ట్రంలో తమ పార్టీ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను ఒక నియోజకవర్గంగా నిర్ణ యిస్తారు. తమ ప్రత్యర్థులకు పోటీలో సీట్లు కానివిధంగా వారిని రెండు మూడు నియోజక వర్గాలలో పంచుతూ కొత్త నియోజకవర్గా లను ఏర్పాటుచేస్తారు. ఈ విధంగా నియోజకవర్గాలను తమ కనుకూలంగా ఏర్పాటుచేసే విధానాన్ని గెర్రిమాండరింగ్ అంటారు.

### 2.7. (10) కమిటీ వ్యవస్థ :

అమెరికాలోని శాసన సభలో కమిటీలకు ప్రత్యేక స్థానముంది. ఈ కమిటీలు అధ్యక్ష ప్రభుత్వ విధానమున్న అమెరికాలో ఉన్నత ప్రాము ఖ్యం వహించి ఉన్నాయి. రీడ్ అభిప్రాయం ప్రకారం శాసన సభ కన్నుగా, చెవిగా, మెదడుగా ఈ కమిటీలు పని చేస్తున్నాయి. (The Committee the eye, The ear, the hand and very often the brain of the House) విల్సన్ అభిప్రాయంలో చిన్న శాసన సభలు Little legislatures కమిటీలలో ఏ బిల్లు అయినా

అనుకూలంగా సిఫారసు చేయబడినట్లయితే, దానిని శాసనసభ తప్పక ఆమోదిస్తుంది. శాసన నిర్మాణ విధులు చాలా మట్టుకు కమిటీల మూలంగానే జరుగుతున్నాయి. ప్రత్యేక నేరారోపణ విచారణ కమిటీలు Special Inves- tigation Committee) విదేశ వ్యవహారాల కమిటి (Foreign Relations Committee) మొదలైనవి.

## 2.8 ముగింపు :

ప్రపంచంలో అమెరికా రాజ్యాంగానికి ఒక ప్రాముఖ్యత ఉంది. ఎందుకనగా అమెరికాకు స్వాతంత్ర్యం 1776లో వచ్చిన రాజ్యాంగ రచనకు 1787లో మే 14న ఒక జాతీయ రాజ్యాంగ సదస్సు ఫిలదెల్ఫియాలో ఏర్పాటు చేయటం జరిగింది. దీనినే ఫిలడెల్ఫియా కన్వెన్షన్ అంటారు. ఇది ప్రపంచంలో మొట్టమొదటి రాజ్యాంగ రచన సమావేశంగా చెప్పవచ్చు. అప్పటినుండి అమెరికాలోని ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో అభివృద్ధి చెందుతూ నేడు మూడు ప్రపంచ దేశాలలకు ఒక మార్గదర్శిగా మారింది.

అదే విధంగా అమెరికా రాజ్యాంగంలోని రెండవ నిబంధన ప్రకాశం అమెరికా సంయుక్త రాష్ట్రాల శాసన నిర్మాణ అధికారాన్ని అమెరికన్ కాంగ్రెస్‌కు ఇవ్వడం జరిగింది. అమెరికన్ కాంగ్రెస్‌లో రెండు సభలు ఉన్నాయి. అవి ఎగువ సభ సెనేట్ దిగువసభ ప్రజాప్రతినిధుల సభ, ఎగువ సబలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం వహించడం జరుగుతుంది. ప్రజా ప్రతినిధుల సభకు ప్రజలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ప్రపంచంలోని అన్ని ఎగువ సభల కన్నా అమెరికన్ సెనేట్ బలమైనదిగా చెప్పవచ్చు.

## 2.9 స్వీయ మదింపు ప్రశ్నలు

1. అమెరికన్ కాంగ్రెస్ యొక్క అర్హతలు, అధికారాలు, విధులు వివరింపుము.
2. అమెరికన్ సెనెట్ యొక్క అధికారాలు, విధులు, వివరింపుము.
3. అమెరికన్ ప్రతినిధుల సభ యొక్క అధికారాలు వివరింపుము.

## 2.10. ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| Dr. S.N. Dubey | : | World Constitutions. |
| C.A. Beard | : | American Government & Politics. |
| C.B. Munroe | : | The Government of United States. |
| H.J Laski | : | Parliamentary Government in England. |
| G.M. Coaster | : | Government of the Great Britian. |
| J.W. Ross | : | Modern British Government. |

# పాఠం -3

# అమెరికా అధ్యక్షుడు

**3.0 లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత అమెరికా ప్రజాస్వామ్య ప్రభుత్వంతో అధ్యక్షుని అర్హతలు, ఎన్నిక విధానం తొలగించు విధానం మరియు అధ్యక్షుని యొక్క కార్యనిర్వాహక అధికారాలు, న్యాయఅధికారాలు, శాసన అధికారాల గురించి తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ నిర్మాణ విషయక్రమం**


3.0 లక్ష్యాలు

3.1. పరిచయం

3.2. అర్హతలు- జీతము

3.3. పదవీ కాలము

3.4 - అధ్యక్ష ఎన్నిక మరియు తొలగించు విధానము

3.4(1) అధ్యక్ష ఎన్నిక విధానము.

3.4 (2) అధ్యక్ష తొలగించు విధానము.

3.5. అధ్యక్షుని అధికారాలు - విధులు

3.5 (1) కార్యనిర్వహణాధికారాలు

3.5 (2) న్యాయధికారాలు

3.5 (3) సైనికాధికారాలు

3.5 (4) విదేశాంగ వ్యవహారాలు

3.5(5) శాసన నిర్మాణాధికారాలు .

3.5 (6) అత్యవసరాధికారాలు

3.6. అధ్యక్షుడు - జాతీయనాయకత్వము

3.7. అధ్యక్షుడు - ఒక సమీక్ష

3.8. అమెరికన్ అధ్యక్షుడు -బ్రిటిష్ ప్రధాని

3.9. అమెరికన్ అధ్యక్షుడు - భారత రాష్ట్రపతి

3.10. ముగింపు

3.11. స్వీయమదింపు ప్రశ్నలు

3.12. ఉపయుక్త గ్రంథాలు

సంబంధంగా ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి అది ఉద్దేశింపబడింది. అందువల్ల ఆనాటి కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి హామిల్టన్ కృషి ఫలితంగా కాంగ్రెస్కు రాజ్యాంగరీత్యా విదేశాలతో వ్యాపారం, రాష్ట్రాలమధ్య వ్యాపార సంబంధాలను అదుపుచేసే అధికారము ఉన్నదని నిర్ణయమైంది. కాబట్టి వ్యాపారాభివృద్ధికి అవసరమయ్యే వస్తూత్పత్తి, క్రయవిక్రయాదులు, రహదారుల నిర్మాణం చేసేహక్కు కేంద్రప్రభుత్వానికున్నదని సుప్రీంకోర్టు అంగీకరించింది. తత్ఫలితంగా కేంద్రప్రభుత్వానికి ఆర్థిక వ్యవహారాలపై ఆధిపత్యం లభించింది.

జాతీయ ప్రభుత్వానికి కార్మికుల యజమానుల సంబంధాలు, రేడియో ప్రసారము, రైల్వే తదితర రవాణా సాధనాలు, స్టాక్ ఎక్ఛ్సేంజిపై అదుపు మొద లై న ఎన్నో విషయాలపై సమాఖ్యప్రభుత్వం పూర్తి అధికారాలను పొందింది. ఈ జాతీయ ప్రభుత్వాధికారాలు యుద్ధకాలంలో అపరిమితంగా పెరిగినాయి. యుద్ధవిజయానికి దేశ ఆర్థిక 'పారిశ్రామిక' వ్యావసాయిక వనరుల అభివృద్ధి, సమీకరణ అవసరమయింది.

అదే విధంగా 1930 లో తలయెత్తిన ఆర్థిక మాంద్యంవల్ల ఏర్పడిన క్లిష్టసమస్యలను సమాఖ్యప్రభుత్వం ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమస్యల నన్నింటిని సమర్థవంతంగా పరిష్కరించి ప్రజల దృష్టిలో రాష్ట్రాల దృష్టిలో సమాఖ్య ప్రభుత్వం తన ప్రతిపత్తిని, వ్యక్తిత్వాన్ని విశేషంగా పెంచుకోగలిగింది.

నేడు సంయుక్తరాష్ట్రాలను ఒక ప్రామాణిక సమాఖ్య రాజ్యంగా గుర్తించవచ్చు. జాతీయాభివృద్ధికి అవసరమయ్యే జాతీయప్రభుత్వాధికారాల కార్యక్రమాల విస్తరణ విషయంలో సుప్రీంకోర్టు పరిమితులను, అవధులను నిర్ణయించినట్లు కనిపించదు. సమాఖ్య ప్రభుత్వానికి చెప్పుకోదగ్గ అధికారాలు సంక్రమించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. అందువల్లనే అమెరికా సంయుక్త రాష్ట్రాలను నమూనా సమాఖ్యగా గుర్తించవచ్చు.

## అమెరికా అధ్యక్షుడు ( President of The United States of America)

### 3.1 పరిచయం

అధ్యక్షుడు ప్రభుత్వ యంత్రాంగానికి సమున్నతాధికారి. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు రాజ్యాధినేత. ఆయనకు బ్రిటిష్ రాణికన్న హెచ్చు అధికారాలు ఉన్నాయి. బ్రిటిష్ రాణివలె నామమాత్రాధికారి కాదు. ఆయన అధికారాలు బ్రిటిష్ ప్రధాని అధికారాలకన్న మిన్న. ఈ అధ్యక్ష పదవీ వ్యవస్థను గురించి ఎంత ఎక్కువ పరిశీలన జేస్తే. ఆ పదవి విశిష్టత అంత ఎక్కువగా ద్యోతకమవుతుంది.' మాజీ అధ్యక్షుడు స్వర్గీయ కెన్నడీ ఉద్దేశంలో, అమెరికన్ "అధ్యక్షుడే రాజ్యాధినేత. అతడు తన అధికారాన్ని ఎవరికిదత్తం చేయవీలులేదు లేదా ఎవరితోను పంచుకొనే వీలులేదు. అమెరికన్ అధ్యక్షుని అధికారాలు భారత రాష్ట్రపతి అధికారాలవలెగాక యథార్థమైనవి.

అమెరికన్ అధ్యక్షునిలో కార్యనిర్వహణాధికారమంతా కేంద్రీకృతం కావలెనని రాజ్యాంగ నిర్మాతల అభిప్రాయము. అధ్యక్షుని పదవీకాలంపై కాంగ్రెస్కు ఎటువంటి ప్రమేయంలేదు. కాంగ్రెస్ లో ఆయన సభ్యుడుకాదు; దానికి ఆయన బాధ్యత వహించడు.

అధ్యక్షునికి సలహా ఇవ్వడానికి ఏర్పాటుచేసిన మంత్రిమండలి రాజ్యాంగ పరమైనదిగాదు. అది

సంప్రదాయం ప్రకారం అమలులోకి వచ్చింది. అది అధ్యక్షుడు నియమించిన మంత్రిమండలి– ఆయనకే బాధ్యత వహిస్తుందిబీ కాంగ్రెస్కు బాధ్యతవహించదు. మంత్రిమండలి సలహాను తిరస్కరించడానికి గాని, మంత్రివర్గ సభ్యులను పదవినుంచి తొలగించడానికి అధ్యక్షునికి సంపూర్ణాధికారముంది. మన రాష్ట్రపతికిగాని, బ్రిటిష్ రాణికిగాని ఇట్లాంటి అధికారం లేదు.

అధ్యక్షుని అధికారాలకు నిరోధసమతౌల్య సిద్ధాంతం (Checks and Balances) ప్రకారం కొన్ని అవధులు ఏర్పాటు చేసినారు. అతడు నిరంకుశుడు గాకుండా కొన్ని విషయాలలో శాసన సభాధికారానికి లోబడి తన. విధులను నేరవేర్చవలె. అధ్యక్షుడు తిరిగి ఎన్నిక కావడానికి అవకాశం కల్పించడంవల్ల ప్రభుత్వవిధానాలకు స్థిరత్వము, అనికతము (Continuity) ఏర్పడినాయి. ఆమెరికన్ అధ్యక్షుడు ఆ రాజ్యంలో ప్రథమ పౌరుడు. జాతీయ " కీర్తి ప్రతిష్ఠలకు చిహ్నము. ఈయన ప్రపంచంలోని రాజ్యాధినేత (Head of the State)లలో అత్యధికారాలు ఉన్న కార్యనిర్వహణాధికారి.

## 3.2 అర్హతలు – జీతము :

అధ్యక్షపదవికి పోటీచేసే వ్యక్తి అమెరికాలో జన్మించి, అమెరికన్ పౌరుడై ఉండవలె. 35 సంవత్సరాలకు మించినవాడై ఉండవలె. కనీసం 14 సంవత్సరాలు అమెరికాలో స్థిరనివాసమేర్పరుచుకొన్న వాడై ఉండవలె.

అతని జీతభత్యాలను కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ఒక అధ్యక్షుని పదవీకాలంలో అతని జీతభత్యాలను హెచ్చించరాదు. తగ్గించరాదు. 1949లో అధ్యక్షుని జీతము సాలీన 75 వేల డాలర్ల నుంచి ఒక్క లక్ష డాలర్లకు పెంచినారు. 50 వేల డాలర్ల భత్యాన్ని ఏర్పాటు చేసినారు. పదవీ విరమణానంతరం పెన్షన్. మరణానంతరం భార్యకు జీవితపర్యంతము 30 వేల డాలర్ల భరణముఇస్తారు. ఆయన అధికారయుత పర్యటనలకు, వినోదాలకు, అధికార నివాసమైన వైట్ హౌస్ (White House)లో తగిన సౌకర్యాలు ఉండడానికి ప్రత్యేకనిధులు కేటాయించినారు. ఆయన ఉపయోగార్థం ఎన్నో కార్లు, ప్రత్యేకంగా తయారుచేసిన పుల్మాన్. (Pullman) కారు ఇచ్చినారు. ఈ కారులో టెలిఫోన్, టెలివిజన్, వైర్ లెస్ మొదలైన అధునాతన సౌకర్యాలు ఉన్నాయి. ప్రెసిడెంట్ కెన్నడీ హత్య జరిగిన తరువాత కారుకు ఆటోమేటిక్ బుల్లెట్ ప్రూఫ్ తెరలు (Atomatic bullet proof curtains)ఏర్పాటు చేసినారు.

అధ్యక్షుని పదవీకాలంలో ఆయననుఅరెస్టు చేయడానికి వీలు లేదు, చట్టసంబంధ మైన చర్యలు తీసుకోరాదు. మహాభియోగం (Impeachment) ద్వారా ఆయనను తొలగించవచ్చు. పదవీచ్యుతుడైన తరువాత ఆయనపై న్యాయసంబంధమైన చర్యలు తీసుకోవచ్చు.

రాజ్యాంగంలోని రెండో ప్రకరణం ప్రకారం అధ్యక్షుడు తన పదవీ కాలం ముగియక ముందే స్వర్గస్థుడైనా, పదవికి రాజీనామా చేసినా, లేదా ఏదై న కారణంవల్ల తన విధులను నిర్వర్తించలేకపోయినా, ఉపాధ్యక్షుడు అధ్యక్షపదవిని చేపట్టి అధ్యక్షుని విధులను నిర్వహిస్తాడు, అధ్యక్ష ఉపాధ్యక్షులు ఇద్దరు తమ పదవీ బాధ్యతలను నిర్వహించలేకపోతే కాంగ్రెస్, చట్టంద్వారా అధ్యడపదవి నిర్వహించవలసిన వారిని నిర్ణయిస్తుంది. 1886 కాంగ్రెస్ చట్టం ప్రకారం అధ్యక్ష స్థానము ఖాళీ అయినప్పుడు ఉపాధ్యక్షుడు ఆ పదవిలోకి వస్తాడు. 1947 కాంగ్రెస్ చట్టం ప్రకారం అధ్యక్ష ఉపాధ్యక్షులు విధులు నిర్వహింపజాల నప్పుడు ప్రతి నిధుల సభాధ్యక్షుడు (Speaker of the

House of Representatives) పదవి లోకి వస్తాడు. ఆ తరవాత సెనేట్ తాత్కాలి కాధ్యక్షుడు (President Protempore Senate) అధ్యక్ష పదవికి వస్తాడు. ఆ తరవాత సెక్రటరీ ఆఫ్ స్టేట్ (Secretary of State), ఆయన తరువాత కోశాధికార మంత్రి (Secretary of Treasury), యుద్ధమంత్రి (Secretary of War), న్యాయ మంత్రి(Secretary of Justice), తపాలా శాఖ డైరెక్టర్(Director of Post offices), నౌకా దళాధిపతి (Chief of the Navy), అంతరంగిక వ్యవహారాల మంత్రి (Minister for Interior), వ్యవసాయం, వాణిజ్యము, కార్మికశాఖల మంత్రులు (Heads of Agriculture, Commerce and Labour) వరసక్రమంగా అధికారంలోకి వస్తారు. అధ్యక్షుని మరణానంతరం ఉపాధ్యక్షుడు (Vice-President) అధ్యక్షస్థానాన్ని అలంకరించినప్పుడు ఉపాధ్యక్ష పదవి ఎవరు నిర్వహించవలె అనే విషయంపై రాజ్యాంగం ఏమీ చెప్పలేదు. ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ మరణానంతరం అప్పటి ఉపాధ్యక్షుడు ట్రూమన్ అధ్యక్షుడుగా వ్యవహరించినప్పుడు, ఆ తరవాత ప్రెసి డెంట్ కెన్నడీ మరణానంతరం ఉపాధ్యక్షుడయినప్పుడు, ఉపాధ్యక్షపదవులు భర్తీ కాలేదు.

నిక్సన్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు అతని వైస్ ప్రెసిడెంట్ ఆగ్న్యూ (Agnews) కొన్ని బలవత్తర కారణాలవల్ల విధిలేని పరిస్థితులలో రాజీనామ ఇచ్చి నాడు, అప్పుడు నిక్సన్ గిరాల్డ్ ఫోర్డ్ను తన వెస్ ప్రెసిడెంట్గా నియమించి నాడు. ఆ తరవాత నిక్సన్ కూడా తన పదవికి రాజీనామా ఇచ్చినాడు. అప్పుడు రాజ్యాంగ రీత్యా ఫోర్డ్ ప్రెసిడెంట్ అయి నెల్సన్ రాక్ ఫెల్లర్ను (Nelson Rockfeller) వైస్ ప్రెసిడెంట్గా నియమించినాడు.

ఈ విధంగా ప్రస్తుత కాలంలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులను అలంకరించిన వ్యక్తులిద్దరూ ఎన్నుకోబడిన వారే గాక నియమింపబడిన వారుగా ఉన్నారు. ఈ విచిత్ర రాజకీయ పరిస్థితి అమెరికా రాజకీయ చరిత్రలో అపూర్వమైనది.

## 3.3 పదవీ కాలము :

అధ్యక్షుడుగా ఎన్నికైన నాల్గు సంవత్సరాలు అధి కారంలో ఉంటాడు. ఎన్ని పర్యాయాలు అధ్యక్షుడు పోటీ చేయవచ్చుననే విషయంపై రాజ్యాంగం ఏమీ చెప్పలేదు. మొదటి ప్రెసిడెంట్ వాషింగ్ టన్ రెండు పర్యాయాల అనంతరం మూడో పర్యాయం పోటీచేయ నిరాకరించి నాడు. ఆ తరవాత అధ్యక్షుడు రెండు పర్యాయాలకన్న పోటీ చేయరాదనే సంప్రదాయం నెలకొన్నది. ఈ సంప్రదాయం ఫ్రాంక్లిన్ రూజ్వెల్ట్ 1940లో దేశంలోని అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మూడో పర్యాయం ఎన్నికయి, 1944లో 4వ పర్యాయంకూడా ఎన్నికై నాడు. 1951లో ఆమోదించిన 22వ సవరణ ప్రకారం అధ్యక్షుడు 3వ పర్యాయం పోటీచేయరాదు.

## 3.4. అధ్యక్ష ఎన్నిక మరియు తొలగించు విధానము :

### 3.4(1) అధ్యక్ష ఎన్నిక విధానము :

రాజ్యాంగ నిర్మాతలు అధ్యక్షుని ఎన్నిక విధానాన్ని రూపొందించడంలో కాంగ్రెసు ప్రాధాన్యత ఇవ్వలేదు. అధ్యక్షుని ఎన్నికకు ఒక నియోజక గణాన్ని (Electoral college) ప్రజలు ఎన్ను కొంటారు. ప్రతి రాష్ట్రము కాంగ్రెస్ తనకు ఎంత ప్రాతినిధ్యముందో, దానికి సమానమైన సంఖ్యలో ప్రతినిధులను నియోజక గణానికి

ఎన్నుకొంటుంది.

ఉదాహరణకు : ఒక రాష్ట్రంనుంచి ఇద్దరు సెనేటర్లు, నల్గురు ప్రతి నిధులు, కాంగ్రెస్కు ఎన్నికైతే ఆ రాష్ట్రం ఆరు ఎలెక్టర్లను (Electors) అధ్యక్షుని ఎన్నిక చేసే నియోజక గణానికి ఎన్నుకొంటుంది. ఆ ఎలెక్టర్లు తమ రాష్ట్రంలోనే కలుసుకొని అధ్యక్షుని ఎన్నికకు వోటుచేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఎలెక్టర్ల వోట్లకు సీలు వేసి సెనేట్ అధ్యక్షునికి పంపుతుంది. అట్లా పోలయిన వోట్లను లెక్కించి అత్యధికబలం సంపాదించిన అభ్యర్థిని అధ్యక్షునిగను, ఆ తరవాత సంఖ్యాబలం సంపాదించిన అభ్యర్థిని ఉపాధ్యదునిగా ఎన్నుకొంటారు. అట్లా ఎన్నికయిన అభ్యర్థులకు స్పష్టమైన మెజారిటీ ఉండవలె. ఒక వేళ అట్లాంటి మెజారిటీ ఏ ఒక రికి రాకపోతే అందరికన్న ఎక్కువ వోట్లువచ్చిన మొదటి అయిదుగురు అభ్యర్థు లలో ఒకరిని ప్రతినిధుల సభ ఎన్నుకొంటుంది

ఇటువంటి ఎన్నిక విధానాన్ని రూపొందించటంలో రాజ్యాంగ నిర్మా తల అభిప్రాయమేమంటే ఎలెక్టర్లు విజ్ఞు లయిన, అనుభవజ్ఞులయిన పౌరులై యుండి, అభ్యర్థుల శక్తి సామర్థ్యాలను బాగా పరిశీలించి ఎన్నుకొంటారని భావించినారు. మొదటి రెండు అధ్యక్షుల ఎన్నికలు వారు భావించినట్లే జరిగినాయి. కాని 1798లో జరిగిన ఎన్నికలలో ఎంతోముందుగానే వోటర్లు జాన్ ఆడమ్స్ (John Adams) లేదా థామస్ జఫర్ సన్లలో ఎవరికో ఒకరికే వోటు ఇవ్వడానికి ముందే తీర్మానించినారని తెలిసింది. 1800 సంవత్సరం ఎన్నికలలో ఎలెక్టర్లు రిపబ్లి కన్, ఫెడరలిస్ట్ పార్టీలే నిర్ణయించి, వారినే ఎన్నుకొనేటట్లు, చేసినాయి. అధిక రిపబ్లికన్ పార్టీ జఫర్ సన్ ను అధ్యక్షునిగాను బర్న్ (Burn)ను ఉపాధ్యక్షునిగాను నిర్ణయించింది. కాని ఇద్దరికీ సమానంగా 78వోట్లు వచ్చినాయి. అందువల్ల ప్రతినిధుల సభ వారిలో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకోవలసివచ్చింది జఫర్ సన్ ఎంతో కష్టం మీద ఎన్నికైనాడు. ఈ సంఘటన ఎన్నిక విధానంలోని లోపాన్ని బహిర్గతం చేసింది. అందువల్ల రాజ్యాంగానికి 12వ సవరణ జరిగింది. ఈ సవరణ ప్రకారం వోటర్లు అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు విడివిడిగా వోటుచేస్తారు. ఏ స్థానంలో ఎవరికి ఎక్కువ వోట్లు వస్తాయో ఆ స్థానానికి వారు ఎన్నిక అవుతారు. అధ్యక్ష స్థానానికి నిలబడిన అభ్యర్థులలో ఎవరికీ మెజారిటీ లభించకపోతే ప్రతినిధులసభ ఎక్కువ వోట్లు సంపాదించిన మొదటి ముగ్గురుఅభ్యర్థులలో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకొంటుంది. అదే విధంగా సెనేట్ మొదటి ఇద్దరిలో ఒకరిని ఉ పాధ్యదునిగా ఎన్నుకొంటుంది.

రాజ్యాంగ నిర్మాతలు అధ్యదుని ఎన్నిక పరోక్షంగా జరగాలని ఆశించి నారు. కాని పార్టీ విధానం అవతరణవల్ల అవి ప్రశ్యక్ష ఎన్నికలై నాయి. ఒక పార్టీ నిలబెట్టిన ఎలక్టర్లకు వోటు చేసేటప్పుడే ప్రజలు ఏ అధ్యక్షపదవి అభ్యర్థికి వోటుచేస్తున్నారో వారికి తెలుసు. అంటే– రిపబ్లికన్ పార్టీ తరపున ఎలెక్టర్లను ఎన్నుకొనే పౌరుడు, ఆ పార్టీ నిలబెట్టిన అధ్యక్షపదవి అభ్యర్థికి వోటు చేస్తున్నా నని గ్రహిస్తాడు. ఈ ఎన్నికల కోలాహలం అమెరికన్ రాజకీయ రంగంలో చాలా ప్రాముఖ్యం వహించింది. అధ్యక్షుని ఎన్నికలలో రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల జాతీయమహాసభలలో అధ్యక్ష ఉపాధ్యక్ష స్థానాలకు తమ అభ్యర్థులను నిర్ణయిస్తాయి. ఆ పార్టీలు నిర్ణయించిన అభ్యర్థులకు పార్టీల సానుభూతి పరులు దేశమంతా ప్రచారం చేస్తారు. అధ్యక్షుని ఎన్నిక నాలుగు సంవత్సకాల కొక పర్యాయం ప్రతి లీప్ సంవత్సరం (Leap year) లో నవంబర్ నెలలో జరుగుతుంది. నవంబర్లో ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆ తరవాత వచ్చే జనవరి 20న పదవీ స్వీకారం చేస్తారు. ఈ అధ్యక్ష ఉపాధ్యక్షులను

ఎన్నుకొనే నియోజకగణం సంఖ్య 538. అందులో 270 వోట్లను సంపాదించిన వ్యక్తి విజ యాన్ని పొందుతాడు.

ఎలెక్టోరల్ కాలేజి ఎన్నికలు పూర్తి అయిన గంటలలో ఏ పార్టీ అధ్య ర్థులు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ స్థానాలకు అధిక మైన వోట్లు సంపాదించగలిగినారో అన్న విషయం అమెరికాలోని ప్రజానీకానికి, ప్రపంచ ప్రజలకు తెలు స్తుంది. ఓడిపోయిన పార్టీ అభ్యర్థులు తమకు ప్రజానీకం ఇచ్చిన మద్దతులకు, ధన్యవాదాలు తెలుపుతూ విజయం పొందిన అభ్యర్థులకు తమ శుభాకాంక్షలు తెలపడం ఆచారంగా ఉంది.

ఆ తరవాత లాంఛన ప్రాయంగా, నామ మాత్రా వశిష్టంగా ఎలెక్టోరల్ కాలేజీ సభ్యులు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లను ఎన్నుకొంటారు.

ఎలెక్షన్ల అనంతరం జనవరి 20 తేదిన మిట్ట మధ్యాహ్నన కాలంలో నూతన ప్రెసిడెంట్ నాలుగు సంవత్సరాల పదవీ కాలానికి పదవీ స్వీకారం చేస్తాడు.

### 3.4 (2) అధ్యక్ష తొలగించు విధానము

మహాభియోగం (Impeachment) ద్వారా మాత్రమే అధ్యక్షుని తొలగించవచ్చు. ఈ పద్ధతి ప్రకారం దేశద్రోహం, లంచగొండితనం, మొదలై న తీవ్రనేరాలకు మాత్రమే అధ్యడుని విచారించవచ్చు. ఇంతవరకు ఈ విధానం వల్ల ఏ ఒక్క అధ్యక్షుడు పదవినుంచి తొలగలేదు. ప్రెసిడెంట్ జాక్సన్ పై ప్రతిపాదించిన నేరారోపణతో కూడిన మహాభియోగ తీర్మానం ఒక్క వోటు తేడాతో వీగిపోయింది.

ప్రెసిడెంట్ నిక్సన్ పై మహాభియోగం ఆరోపించటానికి రెప్రెసెంటే టిప్స్ సభ సిద్ధ పడింది. కానీ పరిస్థితులు విషమించక ముందే అతడు రాజీనామా చేసినాడు.

ఈ విధానాన్ని అమలు జరపటానికి అధ్యక్షునిపైన నేరారోపణ కాంగ్రెస్ దిగువసభఅయిన ప్రతినిధులసభలో 2/3 మెజారిటీతో ఆమోదించవలె. అట్లా ఆమోదించిన నేరారోపణను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన సెనేట్ విచారిస్తుంది. ఆ విచారణానంతరము 2/3వ వంతు మెజారిటీతో, సెనేట్ నేరాన్ని ఆమోదిస్తే ఆయన పదవీచ్యుతుడౌతాడు. ఆ తరవాత ఆయ నను సాధారణ న్యాయస్థానాలలో విచారించవచ్చు.

### 3.5 అధ్యక్షుని అధికారాలు-విధులు :

రాజ్యాంగం అధ్యక్షుని అధికారాలను, విధులను చాలవరకు నిర్దేశించింది కొన్ని అధికారాలు కాంగ్రెస్ చట్టాల ద్వారా రాజకీయ సంప్రదాయాలద్వారా అయనకు సంక్రమించినాయి. మిగిలిన అధికారాలు న్యాయస్థానాల తీర్పుల ద్వారా అధ్యక్షునికి లభించినాయి.

అమెరికన్ అధ్యక్షుని అధికారాలను (i) కార్యనిర్వాహక, (ii) శాసన నిర్మాణ, (iii) న్యాయసుబంధమైన, (iv) ఆర్థికసంబంధమైనవిగా విభజించి వివరించవచ్చు.

రాజ్యాంగంలోని రెండో ప్రకరణం అధ్యడుని ఎన్నిక, పదవీ కాలపరిమితి, అర్హతలు, పదవీ ప్రమాణం

మొదలైన అంశాలు మాత్రమే వివరించింది. కాని అధ్యక్షుని అధికారాలను, విధులను గురించి వివరంగా చెప్పలేదు. ఈనాడు అధ్యక్షుడు చెలాయిస్తున్న ఎన్నో పాలనాధికారాలు కాంగ్రెస్ చట్టాల ద్వారా సంక్రమించినాయి. ప్రభుత్వ ఆంతరంగిక, విదేశాంగ విధానాలను రూపొందించ డం, ప్రభుత్వోన్నతాధికారులను నియమించడం మొదలైన అధికారాలను కాంగ్రెస్ ఇచ్చింది. అదే విధంగా 1988లో ఆర్థికసంబంధమైన మార్పులు చేయ డానికి, రెండో ప్రపంచయుద్ధకాలంలో ప్రజాస్వామ్యరాజ్యాలకు సహాయం చేయడానికి యుద్ధానంతరం ఆర్థికంగా చితికిపోయిన దేశాల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను ఇచ్చే అధికారాలను కాంగ్రెస్ అధ్యమునికి ఇచ్చింది. అట్లాగే సుప్రీంకోర్టు నేరస్థులను క్షమించే అధికారాన్ని అధ్యడునికి ఇచ్చింది. రాజ్యాంగ సంప్రదాయరీత్యా బిల్లులను వీటోచేసే అధికారము, శాసనసభలనుద్దేశించి సందేశ మిచ్చే అధికారము లభించినాయి. ఆచరణలో అధ్యక్షుడు అధికారాన్ని ఎంత వరకు వినియోగించగలడో అతని వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంది.

దేశంలో అంతర్యుద్ధం చెలరేగినకాలంలో అబ్రహామ్ లింకన్ (Abraham Lincoln) నియంతగా వ్యవహరించినాడు. మొదటి ప్రపంచయుద్ధకాలంలో విల్సన్, రెండవ ప్రపంచయుద్ధకాలంలో రూజ్వెల్ట్ విశేషాధికారాలను చెలాయించి నారు. సమర్థులు, కార్యోన్ముఖులు అయిన అధ్యక్షులు ఎంతో సమర్థవంతంగా ఆ పదవిని నిర్వహించి అమెరికన్ అధ్యక్షునికి సాటి అయిన పదవి మరి ఏ ఇతర రాజ్యాంగంలోనూ లేనట్లు రుజువు చేసినారు.

### 3.5.1 కార్యనిర్వహణాధికారాలు:

అధ్యక్షుడు ప్రభుత్వ ప్రాధానాధికారి. ఈ హెూదాలో ఫెడరల్ ప్రభుత్వవ్యవస్థలోని 2117 డిపార్ట్మెంట్లు, బ్యూరోలు, కమిషన్లు, కార్పొరేషన్లు, బోర్డులపై ఆధిపత్యంవహిస్తాడు. ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థలోని 22 లక్షల మంది ఉద్యోగులపై అజమాయిషీ చేస్తాడు. ఆయనకు సహాయంచేయడానికి ఒక ప్రత్యేక సచివాలయం (Secretariat) ఉంది. ఈ సచివాలయము ఆయన అధికారనివాసమైన వైట్ హౌస్లో పనిచేస్తుంది. ఇందులో 200 మందికిపైగా ఉన్నతోద్యోగులు పనిచేస్తున్నారు. వీరు అన్ని పాలనా విష యాలలో అధ్యక్షునికి తాజాసమాచారం అందిస్తారు. కాంగ్రెస్కు అధ్యక్షునికి మధ్య సంధానకర్తలు (co-ordinators) గా వ్యవహరిస్తారు. అధికారుల నియమ కంలో, వారిపై పర్యవేక్షణ చేయడంలో సచివాలయోద్యోగులు అధ్యక్షునికి తోడ్పడతారు.

జాతీయ పాలనావ్యవస్థాధినేతగా అధ్యక్షుడు తన విధులను నిర్వహించ వలె. రాజ్యాంగాన్ని, చట్టాలను, న్యాయస్థానాల తీర్పులను విదేశాలతో చేసుకొన్న ఒడంబడికలను అమలుపరచవలె. సమస్త ప్రభుత్వయంత్రాంగాన్ని పనిచేయించేది అధ్యక్షుడే.

అధ్యక్షుడు తన పదవీ ప్రమాణంలో రాజ్యాంగాన్ని రక్షిస్తానని, చట్టాలను అమలుపరుస్తానని, ప్రజలహక్కులను ప్రాణమానధనాలను సంరంక్షిస్తానని వాగ్దానం చేస్తాడు. ఆ ప్రకారం అధ్యక్షుడు వ్యవహరించవలె. అదే ప్రకారం న్యాయస్థానాల తీర్పులను, అవి వాఖ్యానించిన చట్టాలను అమలుపరుస్తాడు. 1957 లో అధ్యక్షుడు జాతివిచక్షణ విధాన నిరోధానికి హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలుజరపడానికి సైన్యాన్ని పంపవలసివచ్చింది. 1962లో నీగ్రో విద్యార్థియైన జానె మెరిడిత్ను కోర్టు ఆజ్ఞ ప్రకారం మిసిసిపీ విశ్వవిద్యాలయంలో చేర్చుకోవడానికి ఆరాష్ట్ర గవర్నర్ నిరాక రిస్తే ప్రెసిడెంట్ కెన్నడీ సైన్యాన్ని పంపి కోర్టుతీర్పును అమలు పరిచినాడు. అత్యవసర

పరిస్థితులలో సైనికుల నుపయోగించి దేశవ్యాప్తమైన సమ్మెలను విప్లవకర పరిస్థితులను, నిరోధించవలసి వచ్చింది.

ఫెడరల్ అధికారులను అధ్యక్షుడు నియమిస్తాడు. అటువంటి నియమకాలను సెనేట్ ఆమోదించవలె, సెనేట్ సహకార అనుమతులతో మంత్రులను, దౌత్య ప్రతినిధులను, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, తదితర అధికారులను నియమిస్తాడు. ప్రభుత్వంలో అధ్యక్షుడు నియమించిన ఉన్నతాధికారులు సుమారు 7 వేలు ఉ న్నారు. కాంగ్రెస్ విధించిన పౌరత్వ అర్హతలు, సాంకే తిక శిక్షణ వగై రా షరతులకు కట్టుబడి ఈ అధికారులను అధ్యక్షుడు నియమిస్తే, సెనేట్ ఆ నియమకాలను ఆమోదిస్తుంది. న్యాయమూర్తులు తప్ప మిగిలిన అధి కారులు 4 సంవత్సరాలు అధికారంలో ఉంటారు. సామాన్యంగా సంప్రదాయ రీత్యా, సెనేట్ అధ్యక్షుడు చేసిన నియమాకాలను ఆమోదిస్తుంది. సెనేట్ లో ప్రతిపక్షానికి మెజారిటీ ఉన్నాకూడా అధ్యక్షుని నియమాకాలను సాధారణంగా వ్యతిరేకించదు.

అధ్యక్షుడు ఒక రాష్ట్రంలోని ఫెడరల్ అధికారులను నియమించేటప్పుడు, ఆ రాష్ట్రంలో ఎన్నికై తన పార్టీకి చెందిన సెనేట్ సభ్యుడు ఉంటే, అట్లాంటి సభ్యుని లేదా సభ్యులతో ఈ నియామాకం గురించి సంప్రదించి, వారి అంగీకారాన్ని పొందవలె. అట్లాచేయకపోతే సెనేటర్లని సంప్రదించడం (Sena- torial Courtesy) అనే సంప్రదాయము అధ్యక్షుడు ఉల్లంఘించినట్లు భావించ బడి, సెనేట్ అధ్యక్షుని నియమకాలను తిరస్కరిస్తుంది. సాధారణంగా అధ్యక్షుడు సెనేట్ సభ్యులు, ప్రతినిధుల సభాసభ్యులు చేసిన సిఫార్సులను చాలవరకు ఆమోదిస్తాడు.

రాయబారులను నియమించడం, విదేశాలతో ఒడంబడికలను కుదుర్చు కోవడం, అమలుపరచడం, యుద్ధప్రకటన, సంధిచేసుకోవడం మొదలైన వైదేశిక రాజనీతికి సంబంధించిన అధికారాలు అధ్యక్షునికి ఉ న్నాయి.

### 3.5.2- న్యాయధికారాలు :

సెనేట్ అంగీకారంతో ప్రెసిడెంట్ న్యాయాధిపతు లను నియమిస్తాడు. న్యాయస్థానాలు విధించిన శిక్షలను తగ్గించడం, తాత్కాలికంగా నిలిపివేయడం, వాయిదా వేయడం లేదా తమించడం మొదలైన అధి కారాలు అధ్యక్షునికి ఉన్నాయి. కానీ ఈ న్యాయాధికారాలపై కొన్ని పరిమి తులు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వచట్టాలను ధిక్కరించిన నేరస్థులను అతడు క్షమించగలడు. రాష్ట్ర ప్రభుత్వ నేరాలను ధిక్కరించిన నేరస్థులను క్షమిం చటానికి అతనికి అధికారంలేదు. మహాభియోగంద్వారా నేరారోపణ చేయబడిన వ్యక్తిని తమించే అధికారం అధ్యక్షునికి లేదు.

### 3.5 3 సైనికాధికారాలు :

అమెరికా అధ్యక్షుడు సర్వసైన్యాధ్యక్షుడు. ఆ హోదాతో సాయుధబలాల సేనాధిపతులపై అజమాయిషి చేస్తారు. సైనిక వైమానిక, నౌకదళాలు ఈయన ఆజ్ఞకులోబడి పనిచేస్తాయి. సైనికాధికారాలను అధ్యక్షుడు నియమిస్తాడు. యుద్ధ పరిస్థితుల దృష్ట్యా కొందరిని పదవుల నుంచి తొలగించి యుద్ధప్రకటన చేసే హక్కు రాజ్యాంగరీత్యా కాంగ్రెస్కు ఉంది. కాని జరిగిన రెండు ప్రపంచయుద్ధాలలో కాంగ్రెస్ యుద్ధ ప్రకటన చేయక ముందే అమెరికా సాయుధబలాలు యుద్ధరంగలోకి ఉరికినాయి. 1950 లో కొరియా యుద్ధంలో అమెరికన్ సేనలను ప్రవేశ

పెట్టిన నాటికి కాంగ్రెస్ పూర్వానుమతి లభించ లేదు. యుద్ధకాలంలో కాంగ్రెస్ అధ్యక్షునికి తన సైనికాధికారాలను బదిలీచేసింది. అధికారాలను వినియోగించు కొని మొదటి ప్రపంచయుద్ధంలో విల్సన్, రెండో ప్రపంచయుద్ధంలో రూజ్వెల్ట్ అమెరికాకు విజయాన్ని సాధించినారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడవలసి వచ్చినప్పుడు. రాష్ట్రప్రభుత్వాల అభ్యర్థనపై గాని, లేదా అధ్యక్షుడు అవసరమని భావించినప్పుడు గాని, సైనికబలాన్ని ఉపయోగించవచ్చు. కానీ ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ తీర్మానం అనుసరించి కాంగ్రెస్ పూర్వానుమతి లేకుండా ప్రెసి డెంట్ విదేశాలకు అమెరికా సైన్యాలు పంపకూడదు,

### 3.5.4 విదేశాంగ వ్యవహారాలు :

అమెరికా విదేశాంగ విధానాన్ని రూపొందించే ప్రధాన బాధ్యత అధ్యక్షునిదే. విదేశాలలో విప్లవాల ఫలితంగా ఏర్పడిన నూతన ప్రభుత్వాలను గుర్తించడం, లేదా తిరస్కరించడం, రాయబారులను నియమిం చడం లేదా వారిని ఉపసంహరించడం అధ్యదుని ప్రధాన కర్తవ్యము.

### 3.5.5 శాసన నిర్మాణాధికారాలు:

రాజ్యాంగము అధ్యదుని ప్రధాన కార్యనిర్వహణాధికారిగా నియమించింది. ఆయన శాసననిర్మాణవిధినిర్వహణలో కాంగ్రెస్ తగిన సహకారాన్ని ఇవ్వవలె రాజ్యాంగంలోని రెండవ ప్రకరణం ప్రకారం అధ్యక్షుడు అప్పుడప్పుడు దేశపరిస్థితిని గురించిన సమాచారాన్ని, సందేశ రూపంలో ఇవ్వవలె. దేశాభ్యున్నతికి అవసరమని భావించిన పాలనాంశాలపై ఆయన కాంగ్రెస్కు తగిన శాసనాలను రూపొందించమని కోరవచ్చు.

అధ్యక్షుడు తనసందేశాన్ని కాంగ్రెస్సమావేశ ప్రారంభంలో స్వయంగా వెళ్ళి చదువవచ్చు లేదా ఆ సందేశాన్ని సభలకు పంపవచ్చు. రూజ్వెల్ట్ మొదలైన అధ్యక్షులు కాంగ్రెస్కు స్వయంగా వెళ్ళి సందేశాల నిచ్చినారు. ఈ సందేశాల ద్వారా దేశసమస్యల పరిష్కారాన్ని సూచించినారు. కొత్త సశానాల అవశ్యకత గురించి తెలియ జేసినారు. ఒక్కొక్కసారి ఈ సందేశాలద్వారా ప్రభుత్వం కోరిన నూతన విదేశాంగ విధానాన్ని రూపొందించవచ్చు, లేదా ఒక శత్రుదేశాన్ని హెచ్చరించవచ్చు. అధ్యక్షుడు కాంగ్రెస్ తన డైరెక్టర్ద్వారా బడ్జెట్ను సమర్పిస్తాడు.

కాంగ్రెస్ ఆమోధించిన బిల్లులను అధ్యక్షుని అనుమతికోసం పంపవలె. ఆయన అనుమతి లభించగానే చట్టంగా పరిగణించబడుతుంది. బిల్లు అధ్యక్షునికి అంగీకారయోగ్యం కాకపోతే ఆ బిల్లును పదిరోజులలోగా తన అభ్యంతరా లతో కాంగ్రెస్కు తిరిగిపంపవలె. అట్లా తిప్పి పంపిన బిల్లు కాంగ్రెస్ లోని రెండు సభలు 2/3 వంతు మెజారిటీతో ఆమోదిస్తేగాని దానికి చట్టంగా పరిగణనరాదు. ఒక బిల్లు అప్పటికి అధ్యక్షుని . అనుమతికి సమర్పించిన పది రోజులలోపు కాంగ్రెస్ సమావేశాలు వాయిదాపడితే ఆ బిల్లు అధ్యక్షుని అనుమతిని పొందక పోతే అది రద్దు అయినట్లు (pocket veto) పరిగణిస్తారు. అమెరికన్ అధ్యక్షులలో ఎక్కువ బిల్లులను వీటో చేసింది రూజ్వెల్ట్.

### 3.5.6 అత్యవసరాధికారాలు :

దేశంలోని శాంతి భద్రతల పరిరక్షణకు అధ్యక్షుడు సైనిక శాసనా (Martial law)న్ని ప్రకటించవచ్చు. జాతీయ ఆర్థిక జీవనానికి ప్రతిష్టంభన కలిగే ఆర్థికసంక్షోభంలో అధ్యక్షుడు అత్యవసర పరిస్థితిని ప్రకటించి

దేశాన్ని కాపాడి అబ్రహాంలింకన్, విల్సన్ రూజ్వెల్ట్ మొదలైన అధ్యక్షులు తమ రాజకీయ ప్రతిష్ఠను కార్యాచరణాధికారాన్ని పెంపొందించు కొన్నారు.

## 3.6. అధ్యక్షుడు-జాతీయనాయకత్వము:

అమెరికన్ అధ్యక్షుడు దేశంలోని మెజారిటీపార్టీనాయకుడు, అధిక సంఖ్యాకులైన వోటర్ల అభిమానాన్ని విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తి. రాజకీయచైతన్యంగల అమెరికన్ ప్రజలు ఆయనను మకు టంలేని రాజుగా గుర్తించినారు. రాజ్యాంగం ఉద్దేశించకపోయినా బ్రిటిష్ ప్రధానివలె, ఆయన తన పార్టీకి తిరుగులేని నాయకుడు, ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో, ఉన్న తాధికారులను నియమించడంలో, శాసన నిర్మాణానికి తోడ్పడడంలో, సాధారణంగా ఆయన పార్టీ కార్య క్రమాన్ని, పార్టీ నాయకుల అభిప్రాయాలను అమలుపరుస్తారు.

అమెరికన్ అధ్యక్షుడు నాలుగు సంవత్సరాల కొకపర్యాయం ఎన్నికవుతాడు. ఆయన పదవీకాలం మధ్యలో కాంగ్రెస్లోని ప్రతినిధుల సభకు, సెనేట్లో మూడవవంతు సభ్యులను ఎన్నుకొనడానికి ఎన్నికలు జరుగుతాయి. అట్లాజరిగే ఎన్నికలలో ప్రతినిధుల సభలోనూ, సెనేట్లోనూ, ప్రతిపక్షం వారికి మెజారిటీ స్థానాలు లభిస్తే అధ్యక్షునికి కాంగ్రెస్కు మధ్య ఘర్షణలు తల యెత్తవచ్చు. అధ్యక్షుని విధానాలను కాంగ్రెస్ వ్యతిరేకించే అవకాశాలున్నాయి. అటువంటి పరిస్థితులు అమెరికన్ రాజ్యాంగచరిత్రలో తరచుగా తలయెత్తుతుంటాయి. అప్పుడు అధ్యక్షుడు ప్రభుత్వ విధానాలను వోర్పుతో, నేర్పుతో నిర్వహించవలసి ఉంటుంది.

అధ్యక్షుడు పార్టీ నాయకుల సలహానేగాక ప్రజాభిప్రాయాన్ని గూడా గుర్తించి, తదను గుణంగా వ్యవహరిస్తాడు. అట్లా వ్యవహరించినప్పుడు ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి వారిలో నవచైతన్యాన్ని రేకెత్తించి, వారినికూడా తనతోపాటు కార్యోన్ముఖులను చేస్తాడు. కాంగ్రెస్ లోని తన పార్టీ నాయకులు ద్వారా కాంగ్రెస్ కార్యక్రమాలను తన అభీష్టానుసారంగా అమలు జరిపిస్తాడు. అమెరికన్ జాతీయ ఆదర్శాలకు ఆయన ప్రతీక. ప్రజలు ఆయన నుంచి ఉ జాన్ని పొందుతారు. ఆయనచేసే పత్రికా విలేఖరుల గోష్ఠి, రేడియో, టెలివిజన్ ప్రసంగాలు అమెరికన్ ప్రజల దృష్టినేగాక ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షిస్తాయి. ప్రెసిడెంట్ విల్సన్ అన్నట్లు అమెరికన్ అధ్యక్షుడు ప్రభుత్వాధినేత రాజ్యాధినేత అయినందున అతని ప్రతిచర్య ప్రజాదృష్టిని ఆకర్షిస్తుంది. అందువల్ల ప్రజాభిమానాన్ని చూరగొనడానికి, దానిని నిలుపుకోవటానికి ప్రత్యేక కృషి చేస్తాడు.

## 3.7 అధ్యక్షుడు-ఒక సమీక్ష :

ప్రభుత్వంలోని అధికారాలన్ని అధ్యక్షునిలో కేంద్రీ కృతమై, అవి కాలక్రమేణ విస్తృతమై అధ్యక్షుని నియంతగా తయారు చేస్తున్నాయా అనే అభిప్రాయాన్ని కొందరు విమర్శకులు వెలిబుచ్చినారు. కాని అధ్యక్షుని అధికారాలను నిశితంగా పరిశీలిస్తే ఈ అభిప్రాయం యథార్థంకాదని గోచరిస్తుంది. నేటి ప్రభుత్వము ప్రజాసౌకర్యాలను సంక్షేమ కార్యక్రమాలను విస్తృతపరచవలసి నందువల్ల యజమానులకు, కార్మికులకు మధ్య తలయెత్తే వివాదాలను పరిష్కరించవలసి నందువల్ల, సంఘవిద్రోహకర శక్తులను నిరోధించవలసినందువల్ల, శక్తిమంతంగా వ్యవహరించవలసి వస్తుంది. ఇటువంటి కార్యక్రమాల వల్ల ప్రభుత్వాధినేత అయిన అధ్యక్షుడు నియంతగా కనిపించడంలో అశ్చర్యంలేదు.

కాని ఆయన నియంతృత్వపు పోకడలను అరికట్టడానికి రాజ్యాంగరీత్యా సుప్రీంకోర్టు, కాంగ్రెస్ సర్వకాలాలలో జాగరూకత వహిస్తున్నాయి. అంతేగాక రాజ్యాంగంలోని 21వ సవరణ ప్రకారం ఏవ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడు పదవి నిర్వహించరాదు. ఆయన మొదటి పదవీకాలం ముగియగానే మళ్ళీ అమెరికన్ వోటర్లు ఎన్నుకొననిదే తిరిగి అధ్యక్ష పదవినలంకరించలేడు. అంటే అధ్యక్షుడు రాజ్యాంగరీత్యా. ఎన్ని కలదృష్ట్యా, తన అధికారాలను సక్రమంగా వినియోగిస్తూ, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ వ్యవహరించవలసి ఉంటుందే గాని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఆయనను ప్రజలు హర్షించరు. ఎన్నికలలో అతనికి చుక్కెదురౌతుంది.

హేరాల్డ్ జె. లాస్కీ అభిప్రాయంలో అధ్యక్షుడు తన పదవీ బాధ్యతలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ఆయనకు ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వవలె. అయితే రాజ్యాంగం ఆయన అధికారాలకు ఎన్నో అవరోధాలను కల్పించింది. ఆయనచేసే ఉద్యోగ నియామకాలకు, రూపొందించే విదే శాంగవిధానానికి సెనేట్ ఆమోదముద్ర లభించవలె. ఆయన ప్రభుత్వవ్యయం కాంగ్రెస్ మంజూరు చేయవలె.తన హక్కులను సంరక్షించు కోవడంలో కాంగ్రెస్ ఎప్పుడూ వెనకంజవేయదు. అధ్యక్షుడు తన అధికారపరిధిని అధిగమించి వ్యవ హరిస్తే కాంగ్రెస్ అప్రమత్తతతో వ్యవహరించి అరికడుతుంది.

అధ్యక్షుడు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తే సుప్రీంకోర్టు, ప్రతిపక్షము, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనను అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తాయి.

### 3.8. అమెరికన్ అధ్యక్షుడు - బ్రిటిష్ ప్రధాని :

అమెరికన్ అధ్యక్షుడు కాబినేట్ మంత్రులను తన ఇష్టానుసారం నియమించవచ్చు లేదా పదవినుంచి తొలగించవచ్చు. కాబినెట్ మంత్రులు ఆయన అనుచరులేగాని ఆయన సహచరులు కారు. బ్రిటిష్ ప్రధానికి ఆయన మంత్రివర్గసభ్యులు సహచరులు. అందువల్ల వారంతాకలిసి సమష్టి బాధ్యతపై వ్యవహరిస్తారు. కాని అమెరికన్ అధ్యక్షుడు ప్రభుత్వవ్యవహారాలకు తానే బాధ్యత వహిస్తాడు,

అమెరికన్ అధ్యక్షుడు కాంగ్రెస్ ఆమోదించిన బిల్లులను సాధారణంగా అమలు పరచవలె. కాంగ్రెస్ ఆయనకు సభ్యత్వం లేనందున తనకు ఇష్టంవచ్చి నటువంటివి, ప్రభుత్వానికి అవసరమైన బిల్లులనూ ప్రవేశపెట్టడానికి అంత సౌలభ్యంలేదు. కాని కాంగ్రెస్ ఆమోదించిన బిల్లును ఆయన అంగీకరించకపోతే వీటో చేయవచ్చు. బ్రిటిష్ ప్రధానికి ఈ ఇబ్బందులు లేవు. ఎందుకంటే ప్రధాని ఆయన మంత్రివర్గసభ్యులు పార్ల మెంట్లో సభ్యులే. పార్లమెంట్ లో ప్రవేశ పెట్టే బిల్లులన్నీ వారు ప్రవేశపెట్టేవే. పార్లమెంట్ ఆమోదించిన బిల్లులు రాజానుమతి లభించిన తరవాత అమలుచేయడం సులువు.

అమెరికన్ అధ్యక్షుడు సర్వసైన్యాధ్యక్షుడు కాబట్టి యుద్ధసమయాలలో, తదితర క్లిష్టపరిస్థితులలో స్వతంత్రంగా వ్యవహరించగలడు. కాని బ్రిటిష్ ప్రధాని సర్వసైన్యాధ్యక్షుడు గాడు. ఈ పదవి బ్రిటిష్ ప్రభువుకు ఉండడంవల్ల ప్రధాని ప్రభువుకు సలహాదారుగా వ్యవహరించి, తద్వారా సమస్త కార్యనిర్వహణచేయవలసి ఉంటుంది. వాస్తవికంగా బ్రిటిష్ ప్రభువు నామమాత్రాధికారి. ఈ అధికారం పార్ల మెంట్చే వినియోగించబడుతుంది. అంటే పార్లమెంట్ లోని మెజారిటీ సభ్యుల అనుమతి ప్రకారం వ్యవహరించి, వారి అభీష్టానుసారం తన అధికారాలను వినియోగించవలసి ఉంటుంది.

బ్రిటిష్ ప్రధాని కామన్స్ సభలో అధికసంఖ్యాకుల విశ్వాసాన్ని చూర గొనినంత కాలమే అధికారంలో ఉండగలడు. అమెరికన్ అధ్యక్షుడు ఒక పర్యాయం ఎన్నికైన తరువాత, కాంగ్రెస్ ఆయనను పదవినుంచి తొలగించవలె నంటే అతికష్టమైన మహాభియోగ విధానమే శరణ్యము. అందువల్ల అమెరికన్ అధ్యక్షుని పదవి, ప్రధాని పదవికన్న స్థిరమైనదనవచ్చు.

### 3.9 అమెరికన్ అధ్యక్షడు భారత రాష్ట్రపతి :

అమెరికన్ అధ్యక్షుని ప్రజలు ఎన్నుకొంటారు కాబట్టి అతనికి ఎక్కువ అధికారాలు ఉన్నాయి. కాని భారత రాష్ట్రపతి ఎన్నిక పరోదంగా పార్లమెంట్, రాష్ట్రశాసనసభ్యులద్వారా జరగ డంవల్ల ఈయన అధికారాలు పరిమితమైనవి. భారత రాష్ట్రపతి తన విధుల నన్నింటిని మంత్రిమండలి, ప్రధానమంత్రి సలహాపై నిర్వర్తించవలె. కాని అమెరికన్ అధ్యక్షునికి ఈ బెడదలేదు.

రాజ్యాంగరీత్యా వీరిద్దరి అధికారాలకు చాలా సామ్యము ఉంది. కాని ఆచరణలో అమెరికన్ అధ్యదుడు తన అధికారాలనన్నిటిని స్వయంగా చెలాయిస్తాడు. భారత రాష్ట్రపతి తన అధికారాలనన్నింటిని ప్రధాని సలహాపై మాత్రమే నిర్వర్తిస్తాడు. అమెరికన్ అధ్యథుని వీటో అధికారం భారత రాష్ట పతి వీటో అధికారంకన్న యథార్థమైనది, శక్తిమంతమైనది. భారత పార్ల మెంట్ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి ఆమోదకరంగా లేనట్లయితే, ఆయన బిల్లును పార్లమెంట్‌కు పునః పరిశీలనకోసం పంపవచ్చు. అట్లా పంపిన బిల్లును పార్ల మెంట్ తిరిగి సాధారణ మెజారిటీతో ఆమోదించిన రాష్ట్రపతి ఆ బిల్లుకు తన ఆమోదాన్ని విధిగా తెలియజేయవలె. కాని అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన బిల్లును అధ్యక్షుడు వీటో చేయవచ్చు. అధ్యక్షుడు వీటోచేసిన బిల్లును కాంగ్రెస్ 2/3 మెజారిటీతో తిరిగి ఆమోదించవలె. అది సాధారణ పరిస్థితులలో కష్టసాధ్యము. అధ్యక్షుడు వీటో చేసిన బిల్లులను కాంగ్రెస్ తిరిగి చర్చకు పెట్ట కుండా వదిలివేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. కాబట్టి భారతరాష్ట్రపతి వీటో అధికారం కన్న అమెరికన్ అధ్యక్షుని శక్తిమంతమైనది. వీటో అధికారమే యథార్థమైనది, శక్తివంతమైనది.

### 3.10 ముగింపు :

అమెరికన్ అధ్యక్షుని మంత్రివర్గము ఆయన చెప్పుచేతల్లో ఉంటూ సలహా ఇస్తుంటుంది. కాని సలహాను అధ్యక్షుడు పాటించనక్కరలేదు. రాష్ట్రపతికి సలహా ఇచ్చే మంత్రిమండలి శక్తిమంతమైంది. ఆ మంత్రిమండలి నాయకుడుగా వ్యవహరించే ప్రధానమంత్రి పార్లమెంట్లోని మెజారిటీ పార్టీ నాయకుడు. కాబట్టి ప్రధాని సలహాను రాష్ట్రపతి విధిగా పాటించవలె.

అమెరికన్ అధ్యక్షుడు, భారతరాష్ట్రపతి ఇద్దరూ సర్వసైన్యాధ్యక్షులే వీరిద్దరికీ ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులను నియమించే అధికారం ఉంది. కాని అమెరికన్ అధ్యక్షుడు చేసిన న్యాయమూర్తుల నియా మకం సెనేట్ ఆమోదించవలె. కాని భారత రాష్ట్ర పతిచేసే న్యాయమూర్తి నియమకాలు నిర్నిబంధమైనవి. ఇద్దరు అధ్యక్షులకు నేరస్తులను థమించే అధికారం ఉంది. రాష్ట్ర పాలకులను అధ్యక్షుడు నియమిస్తాడు. అమెరికాలో - గవర్నర్లను రాష్ట్ర ప్రజలు ఎన్నుకొంటారు.

## 3.11. స్వీయమదింపు ప్రశ్నలు

1) అమెరికా అధ్యక్షుని యొక్క అధికారాలు, విధులు వివరింపుము?

2) అమెరికా అధ్యక్షుని ఎన్నిక విధిని మరియు తొలగింపు విధానం వివరింపుము.

## 3.12. ఉపయుక్త గ్రంథాలు


Dr. S.N. Dubey : World Constitutions.
C.A. Beard : American Government & Politics.
C.B. Munroe : The Government of United States.
H.J Laski : Parliamentary Government in England.
G.M. Coaster : Government of the Great Britian.
J.W. Ross : Modern British Government.


౯

# పాఠం -4

# అమెరికన్ సుప్రీంకోర్టు, అమెరికాలోని రాజకీయ పార్టీలు మరియు ప్రభావ వర్గాలు

**Supreme Court of the United States of America**

4.0 లక్ష్యాలు :

* ఈ పాఠం చదివిన తరువాత అమెరికాలోని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల నియామకం, సుప్రీంకోర్టు అధికారాలు, విధులు గురించి తెలుసుకోవచ్చు. అమెరికాలో రాజకీయ పార్టీల ఆవిర్భావం, మరియు అమెరికాలో ప్రభావ వర్గాల పాత్రను తెలుసుకోవచ్చు.

పాఠ్యాంశ విషయ నిర్మాణక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2. సుప్రీకోరా సుప్రీంకోర్టు - నాయమూర్తుల నియామకము, అర్హతలు

4. 3. సుప్రీంకోర్టు అధికారాలు

4.3 (1) ప్రారంభక అధికారాలు

4.3 (2) అప్పిళ్ళ విచారణ

4.3(3) రాజ్యాంగ పరిరక్షణ

4.3(4) న్యాయసమీక్ష

4.4 ఫెడరల్ కోర్టులు

4.4(1) రాజ్యాంగ సంబంధమైన న్యాయస్థానాలు

4.4(2) శాసన సంబంధమైన న్యాయస్థానాలు

4.5. జిల్లా కొట్టలు

4.6. న్యాయ సమీక్షాధికారము

4.7. రాజకీయ పార్టీలు

4.7 (i) డెమోక్రటిక్ పార్టి

4.7 (ii) రిపబ్లికన్ పార్టీ

4.8. పార్టీ వ్యవస్థ

4.9 ముగింపు

4.10. స్వీయమదింపు ప్రశ్నలు

4.11. ఉపయుక్త గ్రంథాలు

## 4.1 పరిచయం

రాజ్యాంగంలోని మూడో ప్రకరణం, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని న్యాయ నిర్వహణాధికారము, సుప్రీంకోర్టు, తదితర కోర్టులకు ఇచ్చింది. ఆ ప్రకరణంలో సుప్రీం కోర్టు నిర్మాణాన్ని గురించి ప్రస్తావించలేదు. కోర్టులో నియమితులై న న్యాయ మూర్తుల సంఖ్యగాని, వారి జీతభత్యాల వివరాలుగాని రాజ్యాంగంలో తెలుపలేదు. న్యాయమూర్తుల పదవీకాలం ఇన్ని సంవత్సరాలని నిర్ణయించక, వారికి స్వతంత్రత, స్వేచ్ఛగా అధికారాన్ని వినియోగించే, అవకాశాన్ని కలిగించడం కోసం, వారు సత్ప్రవర్తన కలిగియున్నంతకాలం పదవులలో ఉండేటట్లు పేర్కొనడంజరిగింది. సుప్రీంకోర్టు, దిగువకోర్టుల న్యాయుమూర్తుల సంఖ్య. తదితర వివరాలను నిర్ణయించే అధికారము కాంగ్రెస్కు ఇచ్చినారు. సుప్రీంకోర్టును రద్దుచేసే అధికారం, న్యాయమూర్తుల జీతాలు వారి పదవీ కాలం తగ్గించే అధికారము, వారిని పదవులనుంచి తొలగించే అధికారము కాంగ్రెస్కు లేదు. న్యాయమూర్తులను పదవులనుంచి తొలగించవలెనంటే కాంగ్రెస్ లో ప్రవేశ పెట్టే అభిశంసన తీర్మానం ద్వారా సాధ్యమవుతుంది. ఈ ప్రకరణం ముఖ్యోద్దేశము సుప్రీంకోర్టు తదితర ఫెడరల్ కోర్టుల స్వతంత్ర ప్రతిపత్తిని సంరక్షించడమే అని వేరుగా చెప్పనక్కరలేదు.

1789లో సుప్రీంకోర్టులో 6 గురు న్యాయమూర్తులు మాత్రమే ఉండేవారు. 1801 లో ఈ సంఖ్య 5 కాగా, 1807లో 7కు పెరిగి, 1837 లో 9అయి 1863లో 10 కి పెరిగింది. 1866 లో ఈ కోర్టులోని న్యాయమూర్తులు మరణిస్తే, పదవి విరమణచేస్తే, ఆస్థానాలనుభర్తీచేయక, వీరిసంఖ్య 7 కు తగ్గేటట్లుగ నిర్ణయించబడింది. మళ్ళీ 1869 లో ఈ సంఖ్య 9కి పెంచబడి స్థిరంగా ఉంది.. పోయింది. 1987లో ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ వీరి సంఖ్యను 15 చేయడానికి సంకల్పించి నారు, రూజ్వెల్ట్ న్యాయమూర్తుల సంఖ్యను పెంచి తన అభిప్రాయాలతో ఏకీభవించే న్యాయమూర్తులను నియమించి వారిద్వారా ప్రభుత్వనిధులను సుప్రీం కోర్టుచే ఆమోదింప జేయడానికి ప్రయత్నించినాడు. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 9.

## 4.2 న్యాయమూర్తుల నియామకము, అర్హతలు:

ఈ న్యాయమూర్తుల అమెరికన్ అధ్యక్షుడు నియమిస్తాడు. ఈ నియామకాలను సెనెట్ ఆమోదించవలె. ప్రెసిడెంట్ చేసిన నియామకాలను సెనేట్ తిరస్కరించడంకూడా జరిగింది. 1980 లో ప్రెసిడెంట్ హూవర్ రిపబ్లికన్ పార్టీకి చెందిన జాన్ పార్కర్ ను సుప్రీం కోర్టుకు నియమిస్తే సెనేట్ తిరస్కరించింది. అట్లా తిరస్కరించడానికి కారణము జాన్ పార్కర్ దేశంలోని కార్మిక సంఘాలను, నిగ్రోలను ద్వేషించడమే. ఒకమారు నియమింపబడిన న్యాయమూర్తి యావజ్జీవం పదవిలో ఉండవచ్చు. వీరిని మహాభియోగ తీర్మానంద్వారా పదవీచ్యుతులను చేయవచ్చు. కాని 1789 నుంచి ఇప్పటివరకు అట్లా జరగలేదు. ఒక్కమారు అభిశంసన జరిగింది కాని, అది సఫలం కాలేదు. సాధారణంగా అధ్యక్షుడు తన పార్టీకి చెందిన వారిలో మేధావులను, న్యాయశాస్త్ర కోవిడులను మాత్రమే న్యాయమూర్తులుగా నియమిస్తాడు. న్యాయమూర్తులకు అవసరమయ్యే అర్హతలను రాజ్యాంగంలో చెప్పలేదు.

సాధారణంగా ప్రతివారంలో మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో సుప్రీంకోర్టులో 9 మంది న్యాయమూర్తుల సమక్షంలో వివాదాలు విచారించడంజరుగుతుంది. శనివారంనాడు న్యాయమూర్తులు సమావేశమై అంతకు ముందు నాలుగు రోజులలో వారు విచారించిన వివాదాలలోని అంశాలపై చర్చలు జరుపుతారు. సోమవారము వారు తీర్పులు చెబుతారు. అట్లా తీర్పులు చేప్పేటప్పుడు ఆరుగురు న్యాయమూర్తులు కోర్టులో హాజరై ఉండవలె. ఈ కోర్టు ప్రతి సంవత్సరము వాషింగ్టన్ లో అక్టోబర్ లో సమావేశమై మరుసటి సంవత్సరం జూన్ వరకు కొనసాగిస్తుంది. ప్రధాన న్యాయమూర్తికి సాలీనా జీతము 25,500 డాలర్లు, ఇతర న్యాయమూర్తులకు సాలీనా 25,000 డాలర్లు. అంశాలపై తలయెత్తే వివాదాలలో సుప్రీంకోర్టులకు అధికారం ఇచ్చినారు.

సుప్రీంకోర్టు అధికారానికి లోబడి 11 సర్క్యూట్ కోర్టులున్నాయి.

## 4.3 సుప్రీంకోర్టు అధికారాలు :

రాజ్యాంగం ప్రకారం దిగువ ఉదహరించిన అంశాలపై తలయెత్తే వివాదాలలో సుప్రీంకోర్టులకు అధికారం ఇచ్చినారు.

### 4.3.1 ప్రారంభక అధికారపరిధి (%Original Jurisdiction)

(i) రాజ్యాంగ సంబంధమైన, (ii) ఫెడరల్ చట్టాలకు సంబంధించిన, (iii) విదేశ ఒడంబడికలకు సంబంధించిన, (iv) కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలమధ్య (v)కార్య నిర్వాహక వర్గము, శాసనసభల మధ్య, (vi)) ఫెడరల్ ప్రభుత్వ చర్యవల్ల పౌర హక్కులకు భంగం వాటిల్లినప్పుడు (vii) రెండు రాష్ట్రాల మధ్య, (viii) రాష్ట్రము కేంద్రము; ఒక రాష్ట్రము ఎక్కువ రాష్ట్రాలు, ఉత్పన్నమయ్యే వివాదాలు పరిష్కరింపబడతాయి. వాటి మధ్య ఉత్పన్నమయ్యే వివాదాలు పరిష్కరించబడతాయి.

విదేశీయ రాయబారులకు అమెరికన్ పౌరులకు సంబంధించిన, ఫెడరల్ సంబంధించిన వివాదాలను ఈ కోర్టు విచారిస్తుంది. విదేశీయ రాయ బారుల వ్యవహారాలలో రాష్ట్రప్రభుత్వాలు జోక్యం చేసుకోకుండా ఈ కోర్టు కాపాడుతుంది.

అడ్మిరాలిటీ వివాదాలు, సముద్రాలపై పయనించే అమెరికన్ ఓడలకు సంబంధించిన మార్టైమ్ వివాదాలు, అమెరికన్ తీరజలాలలో తలయెత్తిన ఓడల వివాదాలు, ఓడలరవాణా చార్జీలు, నావికుల జీతాలు, నౌకా ప్రమాదాలలో ఏర్పడే నష్టాలు, నౌకా భీమాకు సంబంధించిన వివాదాలలో ఈ కోర్టు తీర్పు ఇస్తుంది.

కేంద్రప్రభుత్వానికి రాష్ట్రాలకు మధ్య వచ్చిన తగాదాలు, లేదా రెండు. రాష్ట్రాలమధ్య వివాదాలను సుప్రీంకోర్టు విచారిస్తుంది.

రాష్ట్రాల పౌరులమధ్య, పౌరులకు విదేశీయుల మధ్య వివాదాలను సుప్రీం కోర్టు విచారిస్తుంది. ఫెడరల్ చట్టాల అతిక్రమణ, కాపీరైట్ హక్కులకు సంబంధించిన వివాదాలను విచారిస్తుంది. ఈ అధికారపరిధిని అమెరికన్ కాంగ్రెస్ అవసరమైనప్పుడు మార్చవచ్చు. ఫెడరల్ ప్రభుత్వాంగాలకు సంబంధించిన వివాదాలు, ఫెడరల్ ప్రభుత్వ శాఖలలో తలఎత్తే వివాదాలు, సివిల్ కేసులలో 8 వేల డాలర్ల విలువగల ఆస్తికి సంబంధించిన వివాదాలు రాష్ట్ర కోర్టులనుంచి ఫెడరల్ కోర్టుకు మార్చిన వివాదాలు సుప్రీంకోర్టు పరిష్కరించవచ్చు.

### 4.3. 2. అప్పీళ్ల విచారణ అధికార పరిధి (Appellate Jurisdiction):

ఇది దిగువ సమాఖ్య న్యాయస్థానాలనుంచి వచ్చే అప్పీళ్ళను విచారించి తీర్పులు ఇస్తుంది. రాజ్యాంగంపై వాఖ్యానాలపై, కాంగ్రెస్ చట్టాలపై, ఫెడరల్ ప్రభుత్వం కుదుర్చుకొనిన ఒడంబడికలపై, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాలనుంచి వచ్చే అప్పీళ్ళను విచారిస్తుంది. సర్క్యూట్ కోర్టులు ఇతర కోర్టులనుంచి అప్పీళ్ళను విచారిస్తుంది.

### 4.3.3. రాజ్యాంగ పరిరక్షణ :

పౌరహక్కుల పరిరక్షిణ : ఫెడరల్ రిట్లు (Writs) హెబియస్ కార్పస్, మాండమస్, సర్ సియరరీ (Certiorari) మొద లైన వాటిని సుప్రీంకోర్టు అమెరికన్ పౌరులహక్కులను పరిరక్షించడానికి సాధారణంగా వినియోగిస్తుంది.

సుప్రీంకోర్టు రాష్ట్రంలోని కోర్టులపైన ఉన్నత న్యాయస్థానము. 14 వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏ రాష్ట్రము ఒక వ్యక్తి ఆస్తిని, స్వేచ్ఛను ప్రాణాన్ని న్యాయస్థానంలో విచారించనిదే నష్టపరచడానికి వీలులేదు. వ్యక్తు యొక్క హక్కులను సంరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వాలపై తగిన చర్య తీసుకొనవచ్చు.

### 4.3.4. న్యాయసమీక్ష (Judicial Review) :

కాంగ్రెస్ ఆమోదించిన చట్టాలు, రాష్ట్రశాసనసభలు రూపొందించిన శాసనాలు, రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే సుప్రీంకోర్టు వాటిని రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించవచ్చు. సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు యిచ్చినచట్టాలు అమలులోకి రాజాలవు. సుప్రీంకోర్టు రాజ్యాంగ సంరక్షణ కర్తగా ఈ న్యాయసవీ ధికారాన్ని చెలాయిస్తున్నది. అమెరికాలో న్యాయసమీక్షాధికారం చలాయించడంద్వారా సుప్రీంకోర్టు పరిమిత అధికారంగల మూడో శాసన సభగా ఏర్పడింది. (The Supreme court, by exercising the power of Judicial Review has become, in fact, a third Chamber in a limited sense).

అమెరికన్ సుప్రీంకోర్టుయొక్క ప్రారంభక అధికారపరిధి (Original Jurisdiction) కింద వివాదాలు అరుదుగా వస్తాయి. ఉదా: 1952-53 సంవత్సరంలో సుప్రీంకోర్టు విచారించిన 198 కేసులలో 88 దిగువ కోర్టులనుంచి వచ్చిన అప్పీళ్ళుబీ మిగిలిన 110 సర్సియరరీ రిట్ ప్రకారం సుప్రీంకోర్టు ముందుకు దాఖలు చేసిన వివాదాలు, న్యాయసమీక్షాధికారం (Judicial review), సూచితా అధికారాల (Implied powers) సిద్ధాంతం ద్వారా లభించిన అధికారం వల్ల కోర్టు ప్రాధాన్యం ఎంతో ఇనుమడించింది. జె. యఫ్. హస్కిన్ (J. F. Haskin) సుప్రీంకోర్టును ప్రభుత్వయంత్రాంగంలో సమతౌల్యాన్ని సాధించే సాధనంగా అభివర్ణించినాడు. 1 మరొక రచయిత ఫ్రాంక్‌ఫర్టర్ అన్నట్లు సుప్రీంకోర్టే అమెరికన్ రాజ్యాంగమయింది.

అమెరికన్ సుప్రీంకోర్టు ఇండియన్ సుప్రీంకోర్టువలె అధ్యక్షునికి సలహా ఇవ్వదు. మొదటి ప్రెసిడెంట్ వాషింగ్టన్ అమెరికా ఫ్రాన్స్ చేసుకొన్న ఒడంబడికలోని కొన్ని అంశాలపై తనకున్న సందేహాలకు సలహా ఇవ్వవలసిందిగా సుప్రీంకోర్టును కోరగా సుప్రీంకోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ఆ తరువాత అమెరికన్ సుప్రీంకోర్టు అధ్యక్షునికి సలహా ఇవ్వడం లేదు.

## 4.4 ఫెడరల్ కోర్టులు :

అమెరికాలోని ఫెడరల్ కోర్టులను రెండు రకాలుగా విభజించవచ్చు.

**4.4.(1) రాజ్యాంగసంబంధమైన న్యాయస్థానాలు ( Constitutional courts).**

వీటిలో సుప్రీంకోర్టు, సర్క్యూట్ అపీలోకోర్టు, జిల్లాకోర్టులు. ఉన్నాయి.

**4.4. (2) శాసన సంబంధమైన న్యాయస్థానాలు ( Legislative Courts):**

వీటిని కాంగ్రెస్ నెలకొల్పింది. ఇవి కాంగ్రెస్ పరిపాలనా నిర్వహణకోసం చేసే శాస –నాలను అమలుపరచడంలో తోడ్పడతాయి. ఉదా: కస్టమ్స్ న్యాయస్థానాలు (Customs courts)ఈ శాఖకు చెందినవి. ఇవి పన్నులువసూలుచేస్తాయి. ఎగుమతి, దిగుమతి సుంకాలవసూలుకు కాంగ్రెస్ చేసిన శాసనాలను అమలుపరచడంలో వచ్చే వివాదాలను పరిష్కరించడానికి ఏర్పడినాయి.

రాజ్యాంగ సంబంధ న్యాయస్థానాలు: మొదటిది సుప్రీంకోర్టు. దీనిని గురించి ఇంతకు ముందే వివరించడం జరిగింది. (Federal Appeal Courts)

This great tribunal Supreme Court of America is a bala- nce wheel in the Governmental machine. J. F. Haskin.

అమెరికాలో 11 ఫెడరల్ అప్పీల్ కోర్టులు ఉన్నాయి. వీటినుంచి వచ్చే అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణ చేస్తుంది.

**4.5 జిల్లా కోర్టులు ( District Courts):**

దేశాన్ని 90 జిల్లాలుగా విభజించి ఒకొక్క జిల్లాకు ఒక జిల్లా కోర్టును ఏర్పాటు చేసినారు ఇవి ఒరిజినల్ కోర్టులు. అప్పుడప్పుడు రాష్ట్ర కోర్టుల నుంచి కేసులను వీటికి మార్చవచ్చు.

ఇవిగాక ప్రతిరాష్ట్రంలో ఒక్కొక్క సుప్రీంకోర్టు, దాని ఆధ్వర్యాన కొన్ని దిగువ కోర్టులు పనిచేస్తున్నాయి. ఇవి ఆయా రాష్ట్రాలలో రాష్ట్ర వ్యవ హారానికి చెంది, రాష్ట్ర పౌరుల మధ్య పొడసూపిన వివాదాలను పరిష్కరిస్తాయి. కొన్ని రాష్ట్ర న్యాయస్థానాలకు న్యాయమూర్తులను ప్రజలు ఎన్నుకొంటారు. ఈ విషయానికి సంబంధించిన చట్టాలు, వివిధ రాష్ట్రాలలో ఒకే తీరుగాలేవు.

**4.6 న్యాయసమీక్షాధికారము (Judicial Review) :**

రాజ్యాంగానికి సుప్రీం కోర్టు సంరక్షణకర్త, ఈ హెూదాలో సుప్రీంకోర్టు కాంగ్రెస్ చేసిన చట్టాలను, రాష్ట్ర శాసనసభలు రూపొందించిన చట్టాలను రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే అవి రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించవచ్చు. సుప్రీంకోర్టు, కేంద్ర, రాష్ట్ర చట్టాలను అట్లా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించే హక్కును న్యాయ సమీక్షాధికారము అంటారు. అట్లా ప్రకటించే హక్కు రాజ్యాంగ నిర్మాతలు సుప్రీంకోర్టుకు ఇవ్వలేదని, సుప్రీంకోర్టు ఆ అధికారాన్ని క్రమంగా హస్తగతం చేసుకోవడం కార్యనిర్వహక, శాసన నిర్మాణశాఖలపై దురాక్రమణ చేయడమేనని ఒక వర్గపు రాజ్యాంగ వేత్తల అభిప్రాయము. మరొక వర్గంవారు ఇటువంటి అధికారము లిఖితమైన, పరుషమైన రాజ్యాంగంలో నిగూఢంగా సూచితమై ఉందని అభిప్రాయ పడుతున్నారు.

రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం, సంరక్షించే అధికారం, సుప్రీం కోర్టుకు ఉందనటం నిర్వివాదాంశము. దీనిని 1803లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్షల్ (Marshal) మార్బరీ Vs. మాడిసన్ (Marbury Vs. Madison) వివాదంలో స్పష్టపరిచినాడు. రాజ్యాంగం దేశంలో అత్యున్నతమైన చట్టమని,

న్యాయమూర్తులు దానిని విధిగా అమలుపరచవలెనని, కాంగ్రెస్ ఆమోదించిన చట్టంగాని, అందులో కొన్ని అంశాలుగాని, రాజ్యాంగానికి వీరు ద్ధంగా ఉంటే అట్లాంటి కాంగ్రెస్ చట్టాన్ని లేదా రాష్ట్ర చట్టాన్ని, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించే అధికారం సుప్రీంకోర్టుకు ఉన్నదని మార్షల్ అభిప్రాయము. రాజ్యాంగము అత్యున్నత శాసనము. సుప్రీంకోర్టు రాజ్యాంగానికి ప్రతినిధిగా దానిని అమలు పరుస్తుంది. ఇట్లా అమలుపరచడంలో సుప్రీంకోర్టుకు కాంగ్రెస్‌పై గాని, రాష్ట్ర శాసనసభలపై గాని ద్వేషంలేదు. సుప్రీంకోర్టుకు ఇట్లాంటి అధికార వినియోగంతో ఎట్లాంటి ఆధిక్యత లభించదు. రాజ్యాంగ సార్వభౌమాధికారాన్ని సుప్రీంకోర్టు ద్వారా అమలుపరచడం జరుగుతుంది. ఈ న్యాయసమీక్షా (Judicial review) అధికారంవల్ల కేంద్రరాష్ట్ర శాసనసభలకన్న, వాటి శాసనాలకన్న, రాజ్యాంగము అత్యున్నతమైనదని మనకు" తెలుస్తుంది. రాజ్యాంగము దేశంలోని అత్యున్నత న్యాయసూత్రాల సంపుటి అనీ, శాసనసభల అవతరణకు కారణభూత మైనదనీ అందరకు తెలిసినదే. ఈ శాసన సభలు ఆమోదించే శాసనాలు రాజ్యాంగాన్ని అనుసరించవలసిన వేగాని, విరుద్ధంగా ఉండేవీలులేదని స్పష్టమయింది.

సుప్రీంకోర్టు వినియోగిస్తున్న న్యాయసమీక్షాధికారం కొన్ని విమర్శలకు గురిఅయింది. కాంగ్రెస్, రాష్ట్ర శాసనసభల చట్టాలను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించేహక్కు సుప్రీంకోర్టును, అత్యున్నత శాసనసభగా రూపొందించింది. సుప్రీంకోర్టు, చాలా సందర్భాలలో, ఒక న్యాయ మూర్తి మెజారిటీతో న్యాయ సమీక్ష సంబంధమైన తీర్పులు ఇచ్చింది. అది అభ్యంతరకరమైన పద్ధతి. న్యాయ మూర్తులు, ఇట్లాంటి తీర్పులు ఇవ్వటంలో, రాజకీయ ప్రభావాలకు లోనయినారు. ఈ విధమైన అభిప్రాయాలు, విమర్శలు ఉన్నాయి. ఎట్లా ఉన్నా అమెరికా దేశంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగంలో ఉన్నతోన్నతమైన స్థానం ఆక్రమించడమేకాక, ప్రపంచంలోని ఉన్నత న్యాయస్థానలలో అత్యంత గౌరవస్థానం పొందిఉంది.

## 4. 7. రాజకీయ పార్టీలు (Political Parties)

ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయాన్ని సంఘటితపరిచి పార్టీ సిద్ధాంతాన్ని, కార్యక్రమాన్ని ప్రకటించి, అధికారంలోకి వచ్చినప్పుడు వాటిని అమలు పరచడానికి, ప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికారంలో ఉన్న పార్టీ చేసేతప్పొప్పులను ప్రజలకు తెలియ జెప్పడానికి, పార్టీ వ్యవస్థ మినహాయిస్తే మరొక సాధనంలేదు. ఇటువంటి సాధనం లేకపోతే ప్రజలు తమ అభిప్రాయాలను వివిధ రూపాలలో వ్యక్తీకరిస్తారు. అది రాజకీయ అవ్యవస్థకు, సంక్షోభానికి దారితీస్తుంది. కాబట్టి ప్రజలయొక్క ఆశయాలకు, ఆకాండలకు మార్గదర్శిగా ఉండటానికి నాయకత్వంకావలె. అందుకోసం పార్టీ అవసరమవుతుంది.

అమెరికన్ రాజ్యాంగ నిర్మాతలు పార్టీ తత్వానికి వ్యతిరేకులు, పార్టీ విధానం విభజనకు, సంఘర్షనకు, సంకుచితత్వానికి, వ్యక్తిగత స్వార్థప్రయోజనాల అభివృద్ధికి దారితీస్తుందని వారు నమ్మినారు. రాజ్యాంగవేత్త అయిన జేమ్స్ మేడిసన్ (James Maidson) ఈ పార్టీతత్వాన్ని 'ముఠాదౌర్జన్యము(Voilence of the faction) అన్నాడు. ఈ దౌర్జన్య విధానాన్ని నిరోధించడానికి రాజ్యాంగంలో అధికారపృథక్కరణ విధానాన్ని నిరోధ సమతౌల్యాల పద్ధతిని ప్రవేశపెట్టినారు.

పార్టీతత్వాన్ని అదుపులో ఉంచడానికి తొలి అధ్యక్షుడు జార్జివాషింగ్ టన్ తన మంత్రి వర్గంలోకి ఫెడరలిస్ట్ అయిన హామిల్టన్ (Hamilton)ను, తద్వ వ్యతిరేకి థామస్ జఫర్ సన్ (Thomas Jafferson) తో చేర్చుకొన్నాడు.

వాషింగ్టన్ రెండో అధ్యక్షపాలనకాలంలో జఫర్సన్ రాజీనామా చేసి తన పార్టీని బలపరచుకోవడానికి కృషిచేసినాడు. 1796లో జరిగిన ఎన్నికలలో రెండు పార్టీలు తీవ్రప్రచారంలోదిగి ఒక్కటి ఆడమ్సు, రెండవది జఫర్సన్ బలపరచినాయి. 1800 నాటికి ఆ పార్టీలు బలపడి రాజ్యాంగానికి సవరణ చేయవలసి వచ్చింది. ఆ సవరణ ద్వారా నియోజకగణా (Electoral College) న్ని ఏర్పాటుచేయవలసి వచ్చింది. ఈ పార్టీలు దేశ అధ్యక్షుడు ఎన్నికలలో ప్రముఖపాత్ర వహించసాగినాయి.

న్యూ ఇంగ్లండ్, మధ్య రాష్ట్రాలలోని ఆర్థిక, వ్యాపార, పారిశ్రామిక వర్గాల తోడ్పాటు మీద ఫెడరలిస్టుపార్టీ (Fedarlist Party) ఆధారపడివుంది. దక్షిణాదినగరాల వ్యావసాయిక వర్గాలు, ఉత్తరరాష్ట్రాలలోని గ్రామీణప్రయోజనాల పరిరక్షణకు రిపబ్లికన్ పార్టీ (Republican Party) నడుంకట్టింది. ఫెడర్ లిస్ట్ పార్టీకి హామిల్టన్ నాయకత్వం వహించినాడు. బలమైన కేంద్రప్రభుత్వాన్ని శక్తిమంతమైన ఆర్థికవ్యవస్థను రూపొందించవలెనని. అన్ని రాష్ట్రాలు ఒక బల మైన కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడవలెనని ఆపార్టీ వాంఛించింది.

ఈ పార్టీకి వ్యతిరేకంగా ఏర్పడిన పార్టీకి, థామస్ జఫర్ సన్ నాయకుడు. ఈయన వ్యవసాయదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని భావించినాడు. హామిల్టన్ పార్టీ విధానాలు వ్యాపారస్తులైన బహుకొద్దిమందికే ఉపయోగపడతాయని భావించినాడు. ఈయన కేంద్ర ప్రభుత్వాధికారాన్ని వీలై నంతవరకు పరిమితంచేసి రాష్ట్రాల అధికారాలను విస్తృతపరిచి, ప్రజల హక్కులను కాపాడవలెనని వాంఛించినాడు.

హమిల్టన్ స్థాపించిన ఫెడరలిస్ట్ పార్టీ కాలక్రమేణ మార్పులు చెంది. నేటి రిపబ్లికన్ పార్టీ (Republican Party) గా రూపొందింది. జఫర్ సన్ స్థాపించిన పార్టీ కాలక్రమేణ డెమొక్రాటిక్ పార్టీ (Democratic Party) గా రూపొందింది. ఇవిగాక మరికొన్ని చిన్న చిన్న పార్టీలు తలయెత్తినా కాలక్రమేణ ఈ రెండుపార్టీలలో, ఏదో ఒక దానిలో సంలీనమైనాయి.

**4.7(i) డెమోక్రటిక్ పార్టీ :**

జఫర్ సన్ పార్టీ స్థాపించిన 1 1/2 శతాబ్దాలలో ఎన్నోమార్పులు చెంది ఈ నాడు డెమోక్రటిక్ (Democratic Party) గా రూపొందింది. ప్రారంభదశలో ఈ పార్టీ దిగుమతి ఎగుమతి సుంకాల విధింపులకు, సామ్రాజ్యవ్యాప్తికి, ఓడ, వ్యాపారాభివృద్ధికి, ఆర్థిక సహాయమివ్వడానికి వ్యతిరేకి. వ్యావసాయిక వర్గాలకు, ఆదిలో ప్రాతినిధ్యం వహించినా కాలక్రమేణ పారిశ్రామిక వేత్తల, పెద్ద వ్యాపారస్తుల వర్గాలను ఆకర్షించసాగింది. 1808లో ఫెడరల్ పార్టీ అంతరించిన తరువాత ఇది అధికారంలోకి వచ్చింది. కాని పార్టీ నాయకత్వంలో వచ్చిన అభిప్రాయభేదాలవల్ల రెండు వర్గాలుగా చీలిపోయి బలహీనమయింది. అంతర్యుద్ధంలో బానిసత్వాన్ని బలపరచినందున రాజకీయాలలో వెనకబడింది. అందువల్ల కొన్ని దశాబ్దాల వరకు కోలుకోలేకపోయింది. వాత మళ్ళీ అది సంఘటితమై అధికారంలోకి వచ్చింది. ఈ పార్టీ క్లీవ్ లాండ్ (1885–89), ఉడ్రోవిల్సన్ (Woodrow Wilson) అధ్యక్షతన కొంతకాలము, ఫ్రాంక్లిన్. డి. రూజ్వెల్ట్ (Franklin D. Rosevelt)అధ్యక్షతన నాల్గు పర్యాయాలు, జాన్. యఫ్. కెన్నడి (John F. Kennedy), లిండన్ బి. జాన్సన్ (Lindon Johnson) ల మార్గదర్శకత్వంలో కొంతకాలం అధికారాన్ని చేపట్టింది. ఈ పార్టీ యువతరంవారి దృష్టిని బాగా ఆకర్షించింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్న చేసింది. రూజ్వెల్ట్ కాలంలో ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది. నీగ్రోల హక్కులను సంరంక్షించే

ప్రయత్నంచేస్తున్నది.

**4.7 (2) రిపబ్లికన్ పార్టీ :** ఈ పార్టీ హామిల్టన్ స్థాపించిన ఫెడరలిస్ట్ పార్టీకి వారసత్వంగా వచ్చింది. ఇందలో కొంతకాలానికి విగ్గులు (Whigs) కలసినారు. 1854 లో రిపబ్లికన్ పార్టీతో స్థాపించబడి, బానిసత్వనిర్మూలనకు బహుళ ప్రచారంచేసింది. 1860లో అబ్రహాంలింకన్ (Abraham Linclon) అధ్యక్షతన అధికారంలోకి వచ్చింది. రైతుల, కార్మికుల పరిస్థితులను మెరుగుపరిచే ప్రయ త్నం చేసింది. 1860-1908, వరకు మధ్యలో 8 సంవత్సరాలు మినహాయిస్తే అధ్యక్షస్థానాన్ని వరసగా పొందగల్గింది. ఈ పార్టీకి చెందిన గ్రాంట్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు లంచగొండితనం అధికం కావడంవల్ల పార్టీ ఖ్యాతి దెబ్బతిని అడుగునపడింది. మళ్ళీ థియోడార్ రూస్వెల్ట్ అధ్యదుతన ఇది తిరిగి అధికారంలోకి వచ్చింది. స్వదేశీపరిశ్రమల రక్షణ. వలసల వ్యాప్తి, సైనికులకు తదితరులకు పెన్షన్, నీగ్రోలకు పౌరత్వ హక్కులు మొదలైన విధానాలను అమలుపరచింది. 1952 లో ప్రెసిడెంట్ ఐసెన్ వర్ నాయకత్వంలో రెండు పర్యాయాలు, 1968లో రిచర్డ్ నిక్సన్ అధ్యక్షతన తిరిగి అధికారాంలోకి వచ్చింది.

**4.8 పార్టీ వ్యవస్థ :**

ఈ రెండు పార్టీలవ్యవస్థ దాదాపు ఒ కేవిధంగా ఉంటుంది. ఈ రెండు పార్టీలలో కార్మిక కర్షకవర్గాలు, పారిశ్రామిక యజమానులు, మధ్య తగగతి వారికి ప్రాతినిధ్యం ఉంది. అతివాదరాజకీయ సిద్ధాంతాలను రెండు పార్టీలు వ్యతిరేకిస్తాయి. రెండు పెట్టుబడిదారి విధానాన్ని బలపరిచేవే, నాయకుల వ్యక్తిత్వంమీద, వారి ఆశయాలమీద వీటి అభివృద్ధి ఆధారపడిఉంది. అధికార కేంద్రీ కరణకు రిపబ్లికన్ పార్టీ, అధికార వికేంద్రీకరణకు డెమొక్రటిక్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తాయి.

ఈ విధంగా అమెరికాలో రెండు పార్టీల పద్ధతి వచ్చినా వాస్తవంగా వీటిలో ప్రాథమిక తేడాలు లేవని అనేక రచయితల అభిప్రాయము. అమెరికాలో రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలు రెండు కలిసి ఒకే పార్టీగా ఉన్నాయి.

బ్రైస్ అభిప్రాయం ప్రకారం అమెరికాలోని రెండు పార్టీలకు వేరు వేరు వేరు లేబుల్స్ ఉన్న ఖాళీ సీసాల వంటివి (The two great parties of U. S. A are like empty bottles, each bearing a label denoting the kind of liquor it contains).

శాశ్వత పార్టీ వ్యవస్థలో 100 నుంచి 500 వోటర్ల యూనిట్ను ప్రిసింక్ట్ (Precinct) అంటారు. ఇది పార్టీకి ప్రాథమిక విభాగము. ఇదే పార్టీ వ్యవస్థకు పునాదిరాయి. ఇట్లాంటి విభాగాలు సుమారు 1 లక్ష 25 వేలు, ఒక్కొక్క పార్టీలో ఉన్నాయి. దీనికి ఒక కమిటీ ఉంటుంది. అధ్యక్షుడు వోటర్లతో సన్నిహిత సంబంధాన్ని పెట్టుకొంటాడు.

పట్టణాలలో వార్డుకమిటీ, పల్లెలలో గ్రామ కమిటీలు ఉంటాయి. ఇవి ప్రెసింక్ట్ కమిటీలకన్న పెద్దవి. ఈ కమిటీలపైన కౌంటీ కేంద్ర కమిటీలు (County Central Committees) ఉంటాయి. ఇట్లాంటివి ప్రతిపార్టీకి 3 వేలు ఉన్నాయి. ఇవిగాక డిస్ట్రిక్ట్ కమిటీలు (District Committees) ఉంటాయి. ప్రతి రాష్ట్రానికి ఒక స్టేట్ సెంట్రల్ (State Central Commttee) కమిటీ ఉంటుంది. ఇది కాంగ్రెస్కు, రాష్ట్ర శాసనసభలకు అభ్యర్థులను నిలబెట్టి పని చేస్తుంది. జాతీయస్థాయిలో రెండు పార్టీలకు ప్రత్యేక నేషనల్ కమిటీలు ఉన్నాయి. ఇవి అధ్యక్ష, ఉపాధ్యక్ష

అభ్యర్థులను నిర్ణయించి, వారి ఎన్నికలలో తీవ్రకృషి చేస్తాయి. స్థూలంగా అమెరికన్ పార్టీ వ్యవస్థ జాతీయ, రాష్ట్ర, జిల్లా, గ్రామ ప్రిసిక్ట్ స్థాయిలలో సమర్ధవతంగా పనిచేస్తున్నది.

### 4.10 అమెరికాలో ప్రభావ వర్గాలు:

అమెరికాను "ప్రభావ వర్గాల స్వర్గసీమగా భావిస్తారు. అక్కడి విభిన్న సాంఘిక వ్యవస్థ, పెట్టుబడిదారీ విధానం, వికేంద్రీకృతమైన కేంద్ర రాష్ట్ర స్థాయి విధాన నిర్ణాయక అధికారం మొదలయిన అనేక విషయాలు అనేక అసోసియేషనల్, సంస్థాపరమైన ప్రభావ వర్గాలు ఉద్భవించి పనిచేయడానికి అవకాశం కల్పించాయి. ఈ వర్గాలు అక్కడి అన్ని ప్రభుత్వ నిర్మాణాలలోకి చొచ్చుకొని పోగలవు. ఒక్కొక్కప్పుడు విధాన నిర్ణయ అధికారాన్ని కూడా చేజిక్కించుకోగలవు. ఈ వర్గాలు ఖచ్చితమైన సిద్ధాంతపరమైన దృక్పదం అంటూ ఏమీ లేకుండా చాలా వరకు రోజువారీ అవసరాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుంటాయి. మొత్తం మీద అన్నీ ప్రస్తుత వ్యవస్థను సమర్థించేవే. కార్మిక, వ్యవసాయ, వ్యాపార వర్గాలలో వుండే అంతర్గత విభజనలకు, విభేదాలకు వాటి లక్ష్యాలు విలువలు కేవలం కొంతవరకే కారణం. అయితే వినియోగదారుల, పర్యావరణ పరిరక్షణ ఉద్యమాల పెరుగుదల వల్ల ప్రభావ వర్గాల పంథాలలో సిద్ధాంత పరంగా కొంత పెరుగుదల కన్పించింది.

అమెరికాలో వలెనే బ్రిటన్, స్వీడన్, జర్మనీలలోనూ వ్యాపార, వ్యవసాయిక, కార్మిక తదితర వృత్తి సంఘాలు చురుగ్గా, సమర్థవంతంగా వున్నాయి. అయితే వాటి వ్యవహార సరళిలో కొద్ది తేడాలున్నాయి. అమెరికాలో కన్నా ఈ దేశాలలో న్యాయ, శాసన నిర్మాణ వ్యవస్థలు బలహీనంగా వున్నందున ప్రభావ వర్గాలు చాలా వరకు జాతీయ రాజకీయ పక్షాల నాయకులకు, కార్యనిర్వాహక శాఖకు తమ డిమాండ్లు తెలియచేసే ప్రయత్నంలో వుంటారు. తమ రాజకీయ వ్యవస్థలకు తగ్గట్లుగానే బ్రిటిష్, స్వీడన్, పశ్చిమ జర్మనీలోని అసోసియేషనల్ ప్రభావ వర్గాలు చాలావరకు కేంద్రీకృతంగా' వ్యవహరిస్తాయి. అమెరికాలో ఇవి "వికేంద్రీకృతంగా వుంటాయి.

అమెరికా, బ్రిటిన్, స్వీడన్, జర్మనీలలోని ప్రభావ వర్గాల మధ్య పోలికలు కూడా ఉన్నాయి. అన్ని దేశాలలోని పెద్ద ప్రభావ వర్గాలు అమలులో వున్న విలువలను, రాజకీయ వ్యవస్థను సమర్థిస్తాయి. ఒకే రంగంలో వుండే ప్రభావ వర్గాల మధ్య సిద్దాంతపరమైన బేదాలు చాలా తక్కువ. అంతేగాక ఈ వర్గాలన్నీ తమకు సంబంధించిన ప్రభుత్వ విధాన నిర్ణయ వ్యవస్థలలో "ప్రాతినిధ్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. సంప్రదించబడే హక్కును, ప్రభుత్వ అయితే ఫ్రాన్స్ నిర్ణయాన్ని వ్యతిరేకించే హక్కును కోరుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీలలో పరిస్థితి వేరుగా వుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల విషయంలో ఈ తేడాలు ప్రస్ఫుటంగా వున్నాయి. ఈ దేశాలలోని కార్మిక సంఘాలు కమ్యూనిజం, సోషలిజం, క్రిస్టియన్ డెమోక్రసీ' వంటి వివిధ సిద్ధాంతాల పరంగా చీలిపోయివున్నాయి. పైగా వాటి డిమాండ్లు కేవలం అధిక వేతనాలు, మంచి పని పరిస్థితులకే పరిమితం కాకుడా" కార్మిక యాజమాన్య సంబంధాలను సంపూర్ణంగా మార్చాలని, మౌలిక ప్రభుత్వ సంస్థలను పునర్నిర్మించాలని కూడా కోరుతున్నాయి. ఫ్రాన్స్లో కన్నా ఇటలీ ప్రభుత్వానికి ప్రణాళికా పరిధి విస్తృతమైనది. అందుచేత ఇటలీలో కార్మిక సంఘాలు ప్రభుత్వ ప్రణాళికల విషయమై ఎక్కువ వత్తిడి చేస్తాయి. ఇలా ప్రభావం చూపడానికి కారణం చాలా వరకు ఇటలీలో శ్రామికవర్గం" సంఘటితమై ఉండడం. మూడు, పెద్ద కార్మిక సమాఖ్యలు తమ సిద్ధాంత పరమైన విబేధాలు అధిగమించి ప్రభుత్వంతో, ప్రైవేటు యాజమాన్యంతో బేరసారాలు చేయడానికి అనువుగా తమలో

తాము సమన్వయం ఏర్పాటు చేసుకొన్నాయి.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రభావ వర్గాల గురించి అధ్యయనం చేయడానికి పూర్వం అక్కడ రాజకీయ వ్యవస్థ యంత్రాంగాల గురించి తగిన అవగాహన ఏర్పరచుకోవాల్సి ఉంటుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు భౌగోళికంగా ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉన్నాయి. జవాభావరంగా ప్రపంచంలో మూడో పెద్ద దేశంగా పరిగణించబడినాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, సంస్థలకు అవిపెట్టని కోటగా ఉంటున్నాయి. సామ్యవాద విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. పందెమ్మిదో శతాబ్దపు ఆడమస్మిత్ స్వేచ్ఛా వ్యాపార విధానానికి ఇరవయ్యో శతాబ్దపు యల్టన్ ఫ్రీడ్మన్ ఆలోచనలకు అమెరికా సంయుక్త రాష్ట్రాల నిలువెత్తు సాక్షిగా పరిగణించబడినాయి. అమెరికానే రాజకీయ వ్యవస్థపై ఆదేశ కాంగ్రెస్, అధ్యక్షులు, పార్టీలు విశేషమైన ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. సమాఖ్యవ్యవస్థ, అధికారాలు వేర్పాటు, న్యాయసమీక్ష అనే ప్రాథమిక భావనలతో కూడిన రాజ్యాంగం ఆదేశంలో అమలులో ఉంది.

విభిన్న ఆసక్తులు గల పార్టీలు, ప్రజలు, ప్రభావవర్గాలు అమెరికాలో ఉన్నాయి. అలెక్సెస్ డిటాక్వెల్లీ (Alexis De Tocqueville), డెమోక్రసీ ఇన్ అమెరికా (Democracy in America) జెమ్స్బ్రైస్ (James Bryce) అమెరికన్ కామన్ వెల్త్ (American Cominion Wealth) గున్నార్ మిర్డాల్ (Gunnar Myrdal), యాన్ అమెరికన్ డైలమా ది నీగ్రో ప్రోబ్లెమ్ అండ్ మోడరన్ డెమోక్రసీ), (An American Dilemma: The Negro Problem and Modera Democracy) వంటి ప్రముఖ రచయితలు తమ గ్రంథాలలో అమెరికన్ రాజకీయ వ్యవస్థలో ప్రభానవర్గాల ప్రాబల్యత గురించి ప్రస్తావించారు. అట్లాగే శామ్యూల్ పి.హంటింగ్‌లున్ (Samuel P.Huntington) హెర్బర్ మెక్‌క్లోజీ (Herbert Me Closky), అలిడాబ్రిల్ (Alida Brill), మైఖెల్ ఎస్.డెల్లీ కార్పెని (Michael S. Deili Carpini) స్కాట్ కీలర్ (Scott Keeler) వంటి రచయితలు కూడా ఆమెరికన్ రాజకీయ వ్యవస్థలో ప్రభావవర్గాల ప్రాబల్యత గురించి తను రచనలలో వెల్లడించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సంఘటిత రాజకీయ సముదాయాలు, ప్రభావవర్గాలకూ గల వైవిధ్యం, ప్రభావం, ప్రాబల్యం. గురించి పైన పేర్కొన్న రచయితలు ప్రముఖంగా ప్రస్తావించి కొనియాడారు. గతంలో కంటే వర్తమాన కాలంలో అమెరికాలో ప్రభావవర్గాలు విస్తృత సంఖ్యలో ఏర్పడి, వైవిధ్యంగల విధులను నిర్వహిస్తూ, గతంలో కంటే ఎంతో ప్రాభవాన్ని, ప్రాబల్యతను కలిగి ఉన్నాయి. అవి అమెరికన్ రాజకీయ వ్యవస్థలో వివిధ ప్రభుత్వాలను ప్రభావితం చేసేందుకై వైవిధ్యంతో కూడిన వ్యూహాలను అనుసరిస్తున్నాయి.

అమెరికాలో ప్రభావ వర్గాలను కీలక అధికార కేంద్రాలుగానూ (Crucial Power Centres) రాజకీయ క్రియాశీల కమిటీలుగాను (Political Action Committees) పిలుస్తారు. అవి ప్రచార సాధనాలుగానూ, లాబీయింగ్ యంత్రాంగాలుగానూ వ్యవహరించి ప్రభుత్వ విధానాలను తమదైన శైలిలో వినూత్నరీతిలో విశేషంగా ప్రభావితం చేస్తాయని అమెరికా రాజకీయాలను ఆసక్తి దాయకంగా పరిశీలించిన విదేశీ దౌత్యవేత్తలు, న్యాయకోవిదులు, అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు భావిస్తారు.

అమెరికాలో ప్రభావవర్గాలనేవి ఏఒక్క పార్టీకి అనుబంధంగా ఉండకుండా ఎన్నికల సమయంలో ఆశించిన రీతిలో అభ్యర్థుల జయాపజయాలను నిర్ణయించేందుకు అపారమైన ఆర్థిక వనరులను వెచ్చిస్తాయి. అవి ప్రత్యక్షంగా ఏ ఒక్క అభ్యర్థి, పార్టీ ప్రణాళిక, పార్టీ అభ్యర్థులను స్వయంగా నిర్ణయించవు. అయితే తామనుకొన్న విధానాలకు

అనుకూలంగా వ్యవహరిస్తారని భావించే అభ్యర్థుల విజయానికి తీవ్రస్థాయిలో కృషిచేస్తాయి. ప్రభుత్వ అధికారుల విధాన నిర్ణయాలలో ప్రమేయం పెట్టుకొంటాయి. అందుచేత తమ విధానాలకు మద్దతునిచ్చి, తమను బలపరిచే అభ్యర్థులు లేదా పార్టీల పట్ల అనుకూల వైఖరిని అనుసరిస్తాయి. 1995-96లో అమెరికాలో ప్రభావవర్గాలుగా ప్రసిద్ధి చెందిన వాటిలో జాతీయ విద్యారాజకీయ క్రియా కమిటీ (National Education Association Political Committee), కాంపైన్ అమెరికా (Campaign America) అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కౌంటీ & మున్సిపల్ ఎంప్లాయీస్ పీపుల్, క్వాలిఫైడ్ (American Federation of State Counity & Municipal Employees Propic, qualified), అసోసియేషన్ ఆప్ ట్రెయల్ లాయ్సు ఆఫ్ అమెరికా పొలిటికల్ ఆకక్షన్‌కమిటీ (Association of trial lawyers of Americon Political Action Committee) వంటివి అమెరికాలోని ప్రభావవర్గాలలో ముఖ్యమైనవి. అటువంటి అనేక సంస్థలు ఆదేశంలో స్వాతంత్ర్యపోరాట కాలం నుంచి పనిచేస్తూ ప్రజల ప్రశంసలకు పాత్రులయ్యాయి. ఉదాహరణకు 1893లో స్థాపించబడిన. యాంటీసెలూన్ లీగ్ (Anti Saloon League) అనే ప్రభావవర్గం అమెరికాలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీలైన డెమోక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలకు మద్దతునిస్తూ మత్తుపానీయాల తయారీ అమ్మకాలను నిషేధిస్తూ రాజ్యాంగసవరణ, చట్టాన్నొకదానిని తీసుకురావాల్సి ఉంటుందనే అంశానికి మద్దతునిచ్చింది. 1919లో అమెరికన్ రాజ్యాంగానికి జరిగిన పద్దెనిమిదో సవరణకు ఆ ప్రధానవర్గం కృషియే ప్రధాన కారణమని అనేక మంది చరిత్రకారులు భావించారు.

ఇరవయ్యో శతాబ్దంలో అమెరికాలో ప్రాచుర్యంలోకి వచ్చిన రాజకీయ విద్యాకమిటీ (Cornmittee on Political Education) సంఘటిత శ్రామికుల ఆసక్తులకు మద్దతు పలికే రాజకీయ నాయకులకు అనేక మిలియన్ల డాలర్లను, వేలాదిమంది కార్యకర్తలను సమకూర్చింది. ఇక 1974 నుంచి అమెరికన్ చరిత్రలో అనూహ్యరీతిలో అత్యధిక సంఖ్యలో ప్రభావవర్గాలు ఆవిర్భవించి వివిధ వర్గాల ఆసక్తుల పరిరక్షణకై కృషి చేస్తున్నాయి. విశేష సంఖ్యలో' ప్రభావవర్గాలు ఏర్పడడానికి కారణం ఆ ఏడాది (1974)లో సమాఖ్య ఎన్నికల ప్రచార చట్టానికి (Federal Election Campeign Act) అనేక ప్రచురణలు జరగడంగా పరిశీలకులు పేర్కొన్నారు. ఆ చట్టం ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, పార్టీలకు సంస్థలందించే విరాళాల మొత్తాన్ని పెంచడం జరిగింది. అయితే సంస్థలు ఆయా పార్టీలు అభ్యర్థులకు నేరుగా ఆర్థిక సహాయంఅందించకుండా, ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థుల విజయానికి స్వచ్ఛందంగా విరాళాలను ప్రకటించే వెసలుబాటు ఇవ్వబడింది. 1978లో ఎన్నికలో 608కి పైగా ప్రభావవర్గాలు రాజకీయ వ్యవహారాలలో పాల్గొనగా, 1994 నాటికి వాటి సంఖ్య 3,954కి పెరిగింది.

అమెరికాలో రాజకీయ క్రియా కమిటీ (PACS - Political Action Committee) లను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. సంకుచిత, భౌతిక రాజకీయ క్రియా కమిటీలు (Narrow Material interest political action Committee), 2. ఏకత్వ భౌతికేతర రాజకీయ క్రియా కమిటీలు ( Single Non-material interest political action committee), 3. ఆధ్యాతికమక రాజకీయ క్రియా కమిటీలు (Idelogical Political Committee) మొదటి తరహా కమిటీలు ఎన్నికల సమయంలో కొన్ని ప్రత్యేక వ్యాపారవర్గాల పట్ల సానుభూతిని ప్రదర్శించేందుకు దోహదపడే రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు మద్దతునిచ్చేందుకు కృషిచేస్తాయి. అటువంటి వ్యాపార సంస్థలలో కోకాకోలా, జనరల్ ఎలక్ట్రికల్స్ (GE - General Electricals), జనరల్ మోటార్స్ (GM- General Motors), టెక్సాకె (Texaco) లకు సంబంధించి ప్రభావ వర్గాలను పేర్కొనవచ్చు. అట్లాగే

వైమానిక పైలట్ల అసోసియేషన్ (Airlines polots Association) అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కౌంటీ & మునిసిపల్ ఎంప్లాయీస్ (American Federation of State Country & Municipal Employees) అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ (American Federation of Teachers) వంటివి కూడా ఆ రకమైన ప్రభావవర్గాలకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. పైన పేర్కొన్నవి కాకుండా మొత్తం పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ప్రభావవర్గాలు అమెరికాలో పెద్దసంఖ్యలో ఉన్నాయి. వాటిలో డలాస్ ఎనర్జీ, పొలిటికల్ ఆక్షన్ కమిటీ (చమురు) (Dallas Energy Political Action Committee), ఎడిసన్ ఎలక్ట్రిక్ ఇనిస్టిట్యూట్ (విద్యుత్‌శక్తి) (Edison Electric Institute (Electric Power); నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్రోడ్‌కాస్టర్స్ (రేడియో, టెలివిజన్) (National Assocation of Broadcasters (Radio, Television) వంటివి కూడా అమెరికాలో పనిచేస్తున్న ప్రభావవర్గాలలో ముఖ్యమైనవి.

రెండవ తరహా కమిటీలు భౌతికేతర అంశాల ఆధారంగా ఆయా అభ్యర్థులకు ఆసరాగా ఉంటాయి. అటువంటి వాటిలో దినేషనల్ అబార్షన్ రైట్స్ ఆక్షన్ లీగ్ (The National Abortion Rights Auction League), ది నేషనల్ రైట్స్ టు లైఫ్ కమిటీ (యాంటీ అబార్షన్) (The National Rights to life committee (Anti-abortion) వంటి గర్భ విచ్ఛిత్తికి (Abortion) అనుకూలంగానో, వ్యతిరేకంగానో పనిచేసే ప్రభావవర్గాలు. అట్లాగే నేషనల్ రైఫిల్ అసోసియేషన్ /యాంటీ గన్ కంట్రోల్ (National Rifle Association (Anti-guncontrol) హేండ్‌గన్ కంట్రోల్ ఇంక ప్రో కంట్రోల్ (Anti-gun Control Inc (Pre-control) వంటి తుపాకుల వాడకాన్ని సమర్థించే, వ్యతిరేకించే ప్రభానవర్గాలకు ఉదాహరణలుగా పేర్కొనబడినాయి.

ఇక మూడవ తరహా ప్రభావ వర్గాలు లిబరల్ లేక కంజర్వేటివ్ భావాలకు అంకితమైన అభ్యర్థులకు మద్దతునిచ్చేందుకు ఏర్పడినాయి. లిబరల్ రాజకీయ భావాలతో కూడిన ప్రభావవర్గాలలో నేషనల్ కమిటీ ఫర్ యాన్ ఎఫెక్టివ్ కాంగ్రెస్ (National Committee for an Effective Congress) హాల్‌ఉడ్ ఉమన్స్ పొలిటికల్ కమిటీ (Hollywood Womens Political Committee) వంటివి ఉన్నాయి. కంజర్వేటివ్ భావాలకు చెందిన ప్రభావవర్గాలలో నేషనల్ కంజర్వేటివ్ పొలిటికల్ ఆక్షన్ కమిటీ (National Conservation Political Action Commttee) కంజర్వేటివ్ విక్టరీ కమిటీ (Conservative Victory Committee) వంటివి ఉన్నాయి.

అమెరికాలో ప్రభావవర్గాలు లాబీయింగ్‌లకు పాల్పడతాయి. అవి ఆదేశ రాజధాని వాషింగ్టన్లో తమ ప్రతినిధులను నియమించుకొని ప్రభుత్వాధికారులను ప్రభుత్వ విధానాల అమలులో క్రియాశీలంగా వ్యవహరించాల్సిందిగా కోరుతాయి. అవి తమకు ఇష్టమైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ సంబంధమైన చర్యలకు అనుకూలంగానూ ఇతర అంశాలకు వ్యతిరేకంగానూ వ్యవహరించాల్సిందిగా ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెస్తాయి.

అయితే అమెరికాలో ప్రభావవర్గాలు ఎన్నికల ప్రక్రియ, లాబీయింగ్ వంటి విషయంలో ప్రమేయం పెట్టుకొన్నప్పటికీ కొన్ని విదేశాలలో అనుసరించే ఇతర పద్ధతులను అనుసరించేందుకూ కూడా సిద్ధంగా ఉంటున్నాయి. అటువంటి వాటిలో విస్తృత రాజకీయ ప్రచారం, ప్రదర్శనలు, సమ్మెలు, బంట్లు, బాయ్‌కాట్‌లు, అహింసాయుత పౌర అవిధేయత మొదలైనవి ఉన్నాయి. అరుదైన సందర్భాలలో అవి హింసాత్మక సంఘనలకు కూడా పాల్పడేందుకు సంసిద్ధంగా ఉంటాయి. అయితే తక్కిన రాజ్యాలతో పోల్చితే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వినూత్నమైన నిరసన వ్యక్తమవుతోంది.

అది లిటిగేషన్‌కు సంబంధించినది. దానిని ప్రభావవర్గాలు రాజకీయ ప్రయోజనాల సాధనకు వినియోగిస్తున్నాయి. ఈ సందర్భంలో అలెక్సిస్ డి టాక్వెల్లీ డెమోక్రసీ ఇన్ అమెరికా (Democracy in America) అనే గ్రంథంలో క్రింది విధంగా పేర్కొన్నాడు. అమెరికాలో అరుదైన సందర్భాలలో రాజకీయ సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతాయి. అటువంటి సమస్యల పరిష్కారంలో న్యాయ వ్యవస్థ తగినవిధంగా వ్యవహరిస్తుంది. రాజకీయ శాస్త్రవేత్తలైన బెంజిమెన్‌గిన్స్‌బెర్గ్ (Benjamin Ginsberg), మర్టిన్ షిఫర్ (Martin Shefter) లు ఒకానొక సందర్భంలో అమెరికన్ న్యాయవ్యవస్థలో వివాదాల పరిష్కారం గురించి ప్రస్తావిస్తూ 1955-1985ల మధ్య అమెరికాలో సమాఖ్య జిల్లా న్యాయస్థానాలలో ప్రతియేటా వివాదాల సంఖ్య 50,000 నుంచి 2,50,000 వరకు పెరుగుతూ వచ్చాయన్నారు. అందుకు కారణం ప్రభావవర్గాల సంఖ్య అనూహ్యంగా అధికమవడంగా వారు భావించారు. ఎన్నికల్లో అంతంతమాత్రంగానే పాల్గొనే ప్రభావవర్గాలు, ఎన్నికలైన తరువాత తమకు జరిగిన కష్టనష్టాలను భర్తీ చేసుకొనేందుకై లాబీలకు పాల్పడడం, న్యాయస్థానాలలో అప్పీళ్ళను దాఖలు చేయడం వంటి చర్యలకు పాల్పడడంగా వారు నిర్ధారించారు.

## 4.11 ముగింపు :

'మొత్తం మీద అమెరికాలో ప్రభావవర్గాలు ఇతర ప్రజాస్వామ్య దేశాలలోని ప్రభావవర్గాల కంటే విభిన్నమైనవిగా ఉంటాయి.. అమెరికా ప్రభావవర్గాల ప్రధాన లక్షణాలలో చెప్పుకోదగినవి అసంఖ్యాకత్వం (Multiplicity of Interest groups) తీవ్రమైన పోటీ (Severe Competition). భిన్నత్వం (Diversit %) లు. అవి రాజకీయ రంగంలో వివిధ ప్రాతినిధ్య సంస్థలకు జరిగే ఎన్నికలలో పోటీకి తమ అభ్యర్థులను ప్రత్యక్షంగా నిలబెట్టకపోయినప్పటికీ, రాజకీయ పార్టీల జయాపజయాలు అభ్యర్థుల వ్యక్తిగత పేరు ప్రతిష్ఠలు, అధికార పార్టీ రాజకీయ భవిష్యత్తు వంటి అంశాలను ప్రభాసవర్గాలు విశేషంగా నియంత్రణ చేస్తాయి.

## 4.12 స్వీయమదింపు ప్రశ్నలు :

1) అమెరికాలో సుప్రీంకోర్టు యొక్క అధికారాలు మరియు విధులు వివరింపుము?

2) అమెరికాలో రాజకీయ పార్టీల ఆవిర్భావం మరియు అధికారాలు, విధులు వివరింపుము?

3) అమెరికాలోని ప్రభావర్గాల ప్రభావం వాటి యొక్క లక్షణాలను వివరింపుము?

## 4.13. ఉపయుక్త గ్రంథాలు


Dr. S.N. Dubey : World Constitutions.

C.A. Beard : American Government & Politics.

C.B. Munroe : The Government of United States.

H.J Laski : Parliamentary Government in England.

G.M. Coaster : Government of the Great Britian.

J.W. Ross : Modern British Government.

# పాఠం -5

# బ్రిటిష్ రాజ్యాంగము

**లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత బ్రిటన్‌లో రాజరిక వ్యవస్థ అధికారాన్ని కల్పోయి పార్లమెంటరీ వ్యవస్థగా మారింది. ఏఏ అంశాలు బ్రిటీష్ రాజ్యాంగానికి లక్షణాలుగా తెలుసుకోవచ్చు.

## పాఠ్యాంశ విషయ నిర్మాణక్రమం


5.1. పరిచయం

5.2. బ్రిటిష్ రాజ్యాంగం మూలాధారాలు

- 5.2.1 ఛార్టర్లు
- 5.2.2 పార్లమెంట్ చట్టాలు
- 5.2.3 న్యాయమూర్తుల తీర్పులు
- 5.2.4. ప్రముఖ రచయితల గ్రంథాలు
- 5.2.5 సామాన్య న్యాయము
- 5.2.6 సంప్రదాయాలు

5.3. బ్రిటిష్ రాజ్యాంగ ముఖ్య లక్షణాలు

5.4 సంప్రదాయాలు

5.5 చట్టము - సంప్రదాయము

5.6 కొన్ని ముఖ్య సంప్రదాయాలు

5.7 సంప్రదాయాలు ఎందుకు ఆచరించవలె?

5.8 ముగింపు

5.9. ప్రశ్నలు

5.10 సూచన పుస్తకాలు


## 5.1 పరిచయం

బ్రిటిష్ రాజ్యాంగం ఆధునిక రాజ్యాంగాలలో ప్రాచీనమైనది. ప్రజా స్వామ్య వ్యవస్థకు పార్లమెంటరీ ప్రభుత్వ విధానానికి మాతృక వంటిది. నేటి బ్రిటిష్ రాజ్యాంగము, దాదాపు 10వ శతాబ్దంనుంచి, క్రమపరిణామం పొంది ప్రస్తుత రూపాన్ని పొందింది. 17వ శతాబ్దిలో, రాజుకు, పార్లమెంటుకు మధ్యం ప్రారంభమయిన సంఘర్షణ ఫలితంగా, రాజరికపు ప్రాబల్యం తగ్గి. పార్లమెంట్ అధిపత్య స్థాపన జరిగింది. 18వ శతాబ్ది బ్రిటన్ లో ఉద్భవించి పెంపొందిన క్యాబి నెట్ మంత్రివర్గ వ్యవస్థ ఎన్నో ఆధునిక రాజ్యాలకు మార్గదర్శకమయింది. భారత రాజ్యాంగం ప్రధానంగా బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థనే అనుసరించింది.

బ్రిటిష్ రాజ్యాంగము జాతికీర్తికి చిహ్నము. వారి మేధాసంపత్తికి గీటురాయి. అందులో ప్రజాస్వామ్యము, రాజరికము సమన్వయమయినాయి. రాజరికంలోని నిరంకుశత్వాన్ని, ప్రజాస్వామ్యంలోని విశృంఖలత్వాన్ని పరిత్యజించి, రెండు విధానాలలోని మంచిని సమన్వయపరిచి, ఒక నూతన రాజకీయ వ్యవస్థను రూపొందించింది. ఆ నూతన రాజ్యాంగవ్యవస్తే రాజ్యాంగబద్ధమైన రాజరికమని (Constitutional monarchy), పరిమిత రాజరికమని (Limited monachry) ఖ్యాతిగడించింది. ఈవిధానం ప్రపంచంలోని ప్రఖ్యాత రాజ్యాంగ నిపుణుల ప్రశంసల నందుకొన్నది.

## 5.2. బ్రిటిష్ రాజ్యాంగం మూలాధారాలు (Sources of the British Consistution)

రాజ్యాంగ శాస్త్రవేత్త మన్రో వివరించినట్లు అనేక సంస్థల, సిద్ధాంతాల ఆచరణ సమ్మేళన ఫలితమే బ్రిటిష్ రాజ్యాంగము. అది ఎన్నో చార్టర్లు, మరెన్నో న్యాయమూర్తుల తీర్పులు, కామన్ లా (Common Law), ఆను పూర్వికాలు (Precedents), ఆచారాలు (Customs) రాజ్యాంగ సంప్రదాయాల నుంచి ఉద్భవించింది. ఈ రాజ్యాంగం అలిఖిత రాజ్యాంగమైనా కొంతవరకు లిఖితమైనది.

ఫ్రెంచ్ రాజనీతిశాస్త్ర రచయిత డీ టాక్విల్లీ (De Tocquevilie) ఇంగ్లండ్ లో రాజ్యాంగమనేది లేదని అభిప్రాయపడినారు. అదే అభిప్రాయాన్ని తన సహజ హాస్య ధోరణిలో "మనకు బ్రిటిష్ రాజ్యాంగం ఉంది. కాని అదేమిటో ఎవరికి తెలియదు. అదెక్కడా లిఖితమైలేదు. మనము తూర్పు పవనాన్ని ఎంత మార్చగలమో దానిని అంతే సవరించగలము. కాని అమెరికాలో ఒక వాస్తవమైన, స్పష్టమయిన, చదవ తగిన రాజ్యాంగం ఉంది. అందులోని ప్రతి వ్యాక్యాన్ని మీకు వేలు పెట్టి చూపించగలను" అని జార్జి బెర్నార్డ్‌షా చమత్కరించినారు.

అమెరికన్, భారత రాజ్యాంగం వలె బ్రిటిష్ రాజాంగమనే గ్రంథం మార్కెట్లో లభ్యం కాదు. కింది మూలాధారాల నుంచి ఇంగ్లీషు రాజ్యాంగం జనించినదని చెప్పవచ్చు. (1) ఛార్టర్లు (Charters), (2) నియత శాసనాలు (Statutes), (3) న్యాయమూర్తుల తీర్పులు (Judicial decissions), (4) ప్రముఖ రచయితగ్రంథాలు, (5) కామన్‌లా (Common Law), (3) సంప్రదాయాలు (Conventions).

### 5.2.1 ఛార్టర్లు (Charters) :

ఇవిబ్రిటిష్ రాజ్యాంగానికి ప్రధానమైన మూలా ఆధారాలు ఇవి. రాజకీయ సంక్షోభాల లేదా రాజకీయ సంఘర్షణల ఫలితంగారెండు పక్షాలచే ఆమోదింపబడిన రాజకీయ ఒప్పందాల రూపంలో ఉన్నాయి. ఇందులో హక్కుల బిల్లు (Bill of Rights), హక్కుల విజ్ఞప్తి పత్రము (Petition of Rights), బ్రిటిష్ రాజరిక సత్వర వారసత్వ చట్టము (Act of Sucession) మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ఇందులో చెప్పుకోదగ్గవి - మాగ్నాకార్టా, 1215 (Magna Carta), హక్కుల విజ్ఞప్తి పత్రము (Petition of Rights) 1628, హక్కుల బిల్లు, 1689 (Bill of Rights), వారసత్వచట్టము, 1701 (Act of Settlement), స్కాట్లాండ్‌తో ఐక్యమత్య చట్టము, (Act of Union with Scotland), సంస్కరణచట్టాలు (Reform Acts), పార్లమెంట్ చట్టాలు (Parlaiment Acts of 1191, 1940), ఐర్లాండ్ ప్రభుత్వ చట్టము, 1920 (Govt. of Ireland Act), వెస్ట్ మినిస్టర్ చట్టము, 1931 (Statutes of Westminister), పబ్లిక్ ఆర్డర్ చట్టము 1936, (Public Order Act) క్రౌన్‌కు సంబందించిన మంత్రుల చట్టము (The Ministers of Crown Act of 1937). భారత స్వాతంత్ర్య చట్టము (Indian Indipendance Act of 1947), ప్రజల ప్రాతినిధ్య చట్టము (Representation of the Peoples Act 1949) ప్రభువుల ప్రాతినిధ్య చట్టము (Peerage Act 1958, 63). ఇవన్ని ఇంగ్లీషు రాజ్యాంగ

చరిత్రలో, సువర్ణాక్షరాలతో లిఖింపబడిన చరిత్ర ప్రసిద్ధి గడించిన చట్టాలు. వీటిలో కొన్ని పార్లమెంట్ ఆమోదించకపోయినప్పటికీ రాజ్యాంగంలో ప్రధాన భాగాలుగా, గుర్తింపబడి అమలులోకి వచ్చినాయి. 1215 మాగ్నకార్టా, హక్కుల విజ్ఞప్తి పత్రము 1628, హక్కుల బిల్లు 1689 ఈ మూడు బ్రిటిష్ రాజ్యాంగానికి బైబిల్ వంటివి బ్రిటీష్ ప్రధాని విలియమ్ పిట్ ది ఎల్డర్ (William Pitt. the Elder) అభివర్ణించినాడు.

### 5.2.2 పార్లమెంట్ చట్టాలు :

పార్లమెంటుచే ఆమోదింపబడి బ్రిటిష్ రాజ్యాంగానికి ప్రామాణిక మూలాధారాలైన కింది చట్టాలెన్నో బ్రిటిష్ రాజ్యాం గంలో భాగాలుగా ఏర్పడినాయి. ఇవి ప్రజల వోటింగ్ హక్కును, ప్రాథమిక హక్కులను గురించి విపులంగా తెలియజేస్తాయి. ఇవి చరిత్రాత్మక రాజ్యాంగ సంబంధమైన మైలురాళ్ళు (Landmarks) కావు. వీటికోసం రాజ్యాంగ సంబంధమైన సంఘర్షణలు జరగలేదు. ఇవి కాలక్రమేణా అవసరమైన ప్రజల కోర్కెల సంతృప్తికోసం సాధారణ చట్టాల రూపంలో వెలువడినాయి. ఇవి నేటి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రూపొందటానికి కారణభూతమయినందున, వీటిని రద్దు చేయటానికి సర్వశక్తివంతమైన పార్లమెంట్ కూడా సాహసించలేదు, అటువంటి ప్రయత్నం ప్రజాభిప్రాయాన్ని తోసిబుచ్చటమే అవుతుంది. పార్లమెంటు చట్టాలలో ముఖ్యమయినవి సంస్కరణ చట్టాలు (Reform Acts of 1832, 1867, 1884, 1918, 1928, 1948), మునిసిపల్ కార్పొరేషన్ ఆక్ట్ (Municipal Cor- poration Act, 1935), పార్లమెంట్, మునిసిపల్ ఎన్నికల చట్టము (Parlia- mentary and Municpal Election Act of, 1872), రాజ్యాంగ పరిత్యాగ చట్టము (Abdication Act, 1936), ఇవిపార్లమెంట్చే ఆమోదించబడి రాజ్యాంగాన్ని రూపొందించిన చట్టాలు.

### 5.2.3 న్యాయమూర్తుల తీర్పులు ( **Judicial Decisions**) :

ఇవి ప్రతిదేశ రాజ్యాంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. అదేవిధంగా న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు బ్రిటిష్ రాజ్యాంగంలో ఒక ముఖ్య ఆధారంగా గుర్తింపబడినాయి. అమెరికన్ సుప్రీంకోర్టు చేసిన న్యాయనిర్ణయాలు రాజ్యాంగ చరిత్రలో ప్రాముఖ్యం వహించినాయి. (i) బుషెల్ కేసు (Buchells case)లో జ్యూరీ స్వతంత్ర ప్రతిపత్తి గుర్తింపబడింది. (ii) హెూవెల్ కేసు (Howells case) వల్ల న్యాయ మూర్తులు తమ విధ్యుక్త ధర్మ నిర్వాహణలో చేసిన పొరపాట్లకు శిక్షార్హులు కారని నిర్ణయించింది. (iii) సోమర్సెట్ కేసు (Somersett case) వల్ల బ్రిటన్లో బానిసత్వం లేదని తేలింది. ఈవిధంగా బ్రిటన్ న్యాయస్థానాలు చేసిన తీర్పులు బ్రిటిష్ ప్రజల హక్కుల రక్షణకు శ్రీరామ రక్షగా రూపొందినాయి.

### 5.2.4. ప్రముఖ రచయితల గ్రంథాలు :

ప్రతిదేశరాజ్యాంగంలో ప్రముఖ రచయితల గ్రంథాలకు సముచిత స్థానము ఇవ్వడం జరిగింది. అందులో రాజ్యాంగం గురించి చేసిన వ్యాఖ్యానాలు, పార్లమెంటు పనిచేసేవిధానం గురించిన విమర్శలు రాజ్యాంగ చట్టంపై సమీక్షలున్నాయి. వీటిని న్యాయస్థానాలు, మంత్రిమండలి, పార్లమెంట్ గుర్తించినాయి. అటువంటి వాటిలో పేరెన్నిక గన్నవి: (1) ఏన్సన్ రచించిన 'లా అండ్ కస్టమ్ ఆఫ్ ది కాన్స్టిట్యూషన్ (Ansons Law and Cus- tom of the Constitution), (2) మేయోరచించిన 'పార్ల మెంటరీ ప్రాక్టీస్' (Mays Parliamentary Practice). (3) డైసీ వ్రాసిన 'లా ఆఫ్ ది కాన్స్టిట్యూషన్' (Diciys Law of the Constitution). (4) బేజ్హాట్ రచించిన 'ఇంగ్లీష్ కాన్స్టిట్యూషన్' (Bagehots English Constitution), (5) బేజ్హాట్ వ్రాసిన 'లా ఆఫ్ ది కాన్స్టిట్యూషన్' (Jennings Law of the

Constitution) (6) ఆగ్ వ్రాసిన 'ఇంగ్లీష్ గవర్నమెంట్ అండ్ పాలిటిక్స్' (Oggs English Government and Politics).

### 5.2.5 సామాన్య న్యాయము (Common Law) :

ఇది తరతరాలు సంప్రదాయ సిద్ధంగా న్యాయమూర్తులు గుర్తించి వివాదాలలో తీర్పులిచ్చి రాజ్యాంగం అమలుచేసిన సాంఘిక ఆచారము (Common custom of realm) 'కామన్' అనే పదానికి హారిసన్ అర్థంచెబుతూ మధ్యయుగాలలో రాజు ఉన్నత న్యాయస్థానాలలో అమలుపరిచిన సామాన్య ఆచారాలు అని, వీటికి, స్థానికంగా ప్రత్యేక మండలాలలో ఉన్న ప్రత్యేక ఆచారాలకు వ్యత్యాసం ఉన్నదని అన్నాడు. వైయక్తిక వివాదాలలో న్యాయమూర్తుల తీర్పుల ఫలితంగా తరతరాలుగా రూపొందిన న్యాయసూత్రావళే ఈ కామన్ లా. ఈ సూత్రావళి పార్ల మెంట్‌చే ఆమోదింపబడలేదు. రాజ్యాంగంద్వారారూపొందలేదు. అయినప్పటికీ ఈన్యాయ మూర్తుల తీర్పులలోని న్యాయసూత్రాలను ప్రభుత్వమూ, ప్రజలు గుర్తించినారు. అవి ఆచరణయోగ్యమని, అవశ్యమని లేదా విధాయకంగా పాటించబడి తీరవలె అని ప్రజలు భావిస్తున్నారు. ఈ కామన్ లా నుంచే రాజుకు విశే షాధికారము (Preroga-tive), పార్లమెంటుకు ఆధిపత్యం లభించినాయి. న్యాయ స్థానాలలో జ్యూరీ సహాయంతో న్యాయనిర్ణయం చేయడం, వాక్‌స్వాతంత్ర్యము, సభాస్వాతంత్ర్యము, ప్రభుత్వాధికారులు తమ అధికారాలను దుర్విని యోగపరిచినప్పుడు అట్లాంటి దుర్వినియోగంవల్ల నష్టం పొందిన వ్యక్తులు తగిన పరిహారం పొందడం మొదలైన సూత్రాలు న్యాయమూర్తుల తీర్పులవల్ల రూపొందిన న్యాయసూత్రాలు. పార్ల మెంటరీ చట్టాలవలెనే కామన్ లా కూడా న్యాయమూర్తుల తీర్పుల ఫలితంగా ఎడతెగని అభివృద్ధిని చెందుతున్నది అని మన్రో అన్నాడు.

### 5.2.6 సంప్రదాయాలు (Conventions) :

ఇవి బ్రిటిష్ రాజ్యాంగంలో అన్నింటికన్న ముఖ్యమైనవి. ఇవి ఈ రాజ్యాంగానికి పునాదివంటివి. ప్రజా సంస్థల అధికార విభాగాలను కార్యకలాపాలను క్రమబద్ధంచేసే ఒడంబడికలు, ఆచారాలు, అలవాట్లు మొదలైనవే సంప్రదాయాలు. ఏది సంప్రదాయమో, ఏది రాజ్యాంగ సూత్రమో విడమరిచి చెప్పడంకష్టము. కాలం గడిచిన కొద్దీ సంప్రదాయాలు రాజ్యాంగంలోని భాగాలుగా గుర్తించబడినాయి. అంటే– ఆ సంప్రదాయాలే రాజ్యాంగ సూత్రాలుగా పరిణామం పొందుతాయి. కాల గతిలో కొన్ని పాత సంప్రదాయాలు అంతర్ధానమైపోయి వాటి స్థానాన్ని కొన్ని కొత్త ఆచారాలు ఆక్రమించినాయి. (ఇంగ్లీష్ రాజ్యాంగంలో సంప్రదాయాల కున్న ప్రాముఖ్యం గురించి చెప్పడం కష్టము. ఈ రాజ్యాంగంలో సంప్రదాయాల ప్రభావము అధికంగా ఉండడంవల్ల దీనికి అలిఖిత రాజ్యాంగమని పేరు వచ్చింది. ప్రభుత్వంలోని వివిధపాలనా విభాగాలు చాలవరకు సంప్రదాయాల ప్రకారమే నడుస్తున్నాయి. సంప్రదాయాలను అలిఖత రాజ్యాంగ సిద్ధాంతాలు (Unwritten maxims of the constitution) అని జె.యస్.మిల్ (J. S. Mill) తన అభిప్రాయాన్ని వెలిబుచ్చినాడు. సంప్రదాయాలను రాజ్యాంగ ఆచారాలు (Customs of the constitution) అని ఏన్సన్ (Anson) అన్నాడు.

ఈ విధంగా బ్రిటిష్ రాజ్యాంగ పరిణామాన్ని పరిశీలించినట్లయితే క్రమ క్రమంగా ఆ రాజ్యాంగం పరిణామం చెందడం గమనించవచ్చు. ఈ రాజ్యాంగం క్రమంగా వికసించిన పుష్పంవలె రాణించి, ఎన్నో ఇతర రాజ్యాం గాలకు మార్గదర్శకమైయింది. రాజ్యాంగాల వ్యవస్థకు మాతృక అయింది. బ్రిటిష్ పార్లమెంట్ ఇతర పార్లమెంట్లకు తల్లివంటిది, (British constitu- tion is the mother of all constitutions, the British parliament is the mother of all parliaments- Munroe)

## 5.3. బ్రిటిష్ రాజ్యాంగ ముఖ్య లక్షణాలు :

అమెరికా, కెనడ, ఇండియా, సోవియట్ రష్యా రాజ్యాంగాల మాదిరి బ్రిటిష్ రాజ్యాంగం లిఖితమైనదికాదు. ఈ రాజ్యాంగాన్ని వ్రాత పూర్వకంగా పొందుపరచడం జరగలేదు. రాజ్యాంగంలోని ప్రధానాంశాలన్నీ వివిధ మూలా ధారాలై న సంప్రదాయాలు, సామాన్యన్యాయము, ప్రముఖరచయితల గ్రంథాలు న్యాయమూర్తుల తీర్పులు, నియతశాసనాలు, ఛార్టర్‌లవల్ల ఏర్పడినాయి. The English constitution does not exist at all అనే సూక్తి ఈ కారణం వల్లనే ఏర్పడింది.

ఈ రాజ్యాంగం క్రమంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిణామం చెందింది. ప్రఖ్యాత రచయిత మన్రో ఇట్లా చక్కగా వ్యక్తం చేసినాడు. The English constitution is not a complete thing but it is in the process of growth". అంటే ఇంగ్లీషు రాజ్యాంగం వికసిస్తున్న రాజ్యాంగమేకాని పరిపూర్ణత చెందినది కాదు. English constitution is a living organism అన్నాడు ఆగ్.

బ్రిటిష్ రాజ్యాంగం సరళమైనది. అది అలిఖితమైనందువల్ల, ఏక ప్రభుత్వ విధానం కలిగినందువల్ల రాజ్యాంగ సవరణ విధానం ఇందులో లేదు. సామాన్య చట్టాలను ఏర్పరిచే పార్లమెంట్ వాటిని ఆమోదించే పద్ధతిలోనే రాజ్యాంగ విషయాలను మార్చవచ్చు. లార్డ్‌బ్రైస్ ఈ అభిప్రాయాన్నే చక్కగా వ్యక్తం చేసినాడు. "ఈ రాజ్యాంగం విచ్ఛిన్నం చేయకుండా "పెంపొందించడానికి, మార్పుచేయడానికి వీలు కలుగుతుంది". (The British constitution stretched and bent, so as to meet emergencies without breaking its framework).

ఇందులో ఏక ప్రభుత్వ రాజ్యాంగం ఉంది. అన్ని రాజ్యాధికారాలు ఒకే కేంద్ర ప్రభుత్వంలో కేంద్రీకృతమైనాయి. ఫెడరల్ ప్రభుత్వవిధానంలో మాదిరిగా కేంద్రం, రాష్ట్రాలమధ్య అధికార విభజన ప్రసక్తి లేదు. స్థానిక ప్రభుత్వ స్వరూపస్వభావాలను మార్చగల సర్వాధికారాలు కేంద్రప్రభుత్వానికి ఉన్నాయి.

ఈ రాజ్యాంగంలో పార్ల మెంట్‌కు ఉన్నత స్థానం ఇవ్వడం జరిగింది. శాసనాలను రూపొందించడానికి అవిశ్వాస తీర్మానంద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని తొలగించటానికి సంపూర్ణాధికారాలున్నాయి. ఇంగ్లండ్ రాజుకు నామ మాత్రంగా కొన్ని అధికారాలు మాత్రమే ఉన్నాయి. రాజు, ప్రధానమంత్రి సలహాను తప్పనిసరిగా అనుసరించవలె. పార్లమెంటరీ ప్రభుత్వ విధానానికి బ్రిటన్ బేకన్ లైట్ (Bacon light) వంటిది.

సమన్యాయ పరిపాలనా విధానం బ్రిటిష్ రాజ్యాంగ లక్షణాలలో ముఖ్యమైనది.

సమన్యాయ పరిపాలనా విధానం బ్రిటిష్ రాజ్యాంగ లక్షణాలలో ముఖ్యమైన లక్ష్యం. బ్రిటన్‌లో పౌరులందరినీ న్యాయదృష్టిలో సమానంగా చూడటమే ఈ విధానం ముఖ్య లక్షణము "All men are equal in the eyes of law".

బ్రిటిష్ రాజ్యంలో సంప్రధాయాలకు అత్యంత ప్రాముఖ్యం ఏర్పడింది. న్యూమన్ అనే రాజనీతి శాస్త్రజ్ఞుని అభిప్రాయం ప్రకారం సంప్రదాయ ప్రాతిపదికగా అనేక కట్టుబాట్లు ఉండటమే బ్రిటిష్ రాజ్యాంగంలో ఒక ప్రత్యేక విశిష్టత ఏర్పడటానికి ముఖ్యకారణము.

ఈ రాజ్యాంగం వివిధ రకాలైన ప్రభుత్వ విధాన సమ్మేళనంతో కూడి 'ఉంది. 'రాజరికం' 'పరిమిత

రాజ్యాంగం' (ప్రభువుల సభ ఉన్నందువల్ల) ప్రజా ప్రతినిధులతో కూడిన కామన్స్ సభవల్ల ప్రజాస్వామ్యం ఈ రాజ్యాంగంలో మేళవింపబడింది. "The growth of the United Kingdom is in ultimate theory an absolute monarchy and in actual charcter, a democratic Republic".

ఈ రకమైన వివిధ విధానాలు ఈ రాజ్యాంగంలో శాతాబ్దాల పర్యంతరం నిరాఘాటంగా జరిగిపోవడం ఆశ్చర్యకరమైన విషయము".

### 5. 5 సంప్రదాయాలు (Conventions)

ప్రతిదేశ రాజ్యాంగ అనుసవరణ ప్రభుత్వ యంత్రాంగాలకు ఒక ప్రవ ర్తనా నియమావళి ఉంటుంది. ఇది సమాజ నీతి ప్రతిపాదితం, న్యాయస్థానా.... లచే గుర్తించబడింది. ఈ విధమైన ప్రవర్తనా నియమావళి బ్రిటన్ లో విశే షంగా కనబడుతుంది. ఇది ఏ పార్లమెంట్ చట్టంలో కాని, న్యాయమూర్తుల తీర్పులలో కాని కన్పించదు. అయినప్పటికీ ఆచరణలో ఇవి మాగ్నాకార్టా వంటి గొప్ప ఛార్టర్ కన్న హక్కుల విజ్ఞప్తిపత్రం (Petition of Rights) కన్నా పవిత్రరాజ్యాంగ సిద్ధాంతాలుగా గుర్తింపబడుతున్నాయి. ఒక్కమాటలో చెప్పవలెనంటే పార్ల మెంట్ చట్టాలతోపాటు అలిఖితమైన సంప్రదాయాలు సముచితస్థానాన్ని పొందినాయి. సంప్రదాయాన్ని ఉ ల్లంఘించినప్పుడు అట్లా ఉల్లంఘించిన ప్రభుత్వంపై గాని, రాజకీయ పార్టీపై గాని, 'రాజకీయనాయకుని పై గాని రాజకీయంగా పెద్దదుమారం లేస్తుంది. దానినిబట్టి సంప్రదాయనికి ఎంత విలువ ఉందో తెలుస్తున్నది.

ఇట్లాంటి సంప్రదాయాల సంఖ్య బ్రిటిష్ రాజ్యాంగంలో హెచ్చు.. అందువల్లనే బ్రిటిష్ రాజ్యాంగం సంప్రదాయ బద్ధమైనది అని అన్నారు. సంప్రదాయాలు అలిఖితమని వేరే చెప్పనక్కరలేదు. ఇంగ్లీషురాజ్యాంగంపై వీటి ప్రభావమున్నందువల్లనే దీనిని అలిఖిత రాజ్యాంగమని కూడా అన్నారు.

"సంప్రదాయాలు అనే దేహానికి శాసనాలు రక్తమాంసాలవంటివి" ఈ %ూూ% సంప్రదాయాలు, రాజ్యాంగసూత్రాలు సులువుగా అమలు పరచడానికి, సహాయ కారులుగా ఉంటాయి. సంప్రదాయాలు కాలానుగుణంగా మారుతూ ఉంటాయి. ఏ రాజ్యాంగం దానంతట అదే పనిచేయజాలదు. దానిని వ్యక్తులే పనిచేయించ వలె. అది జాతీయ సహకారాన్ని సముపార్జించే సాధనము. సాధనము ఎంత ముఖ్యమో సహకార భావం అంతే ముఖ్యం. అట్లాంటి సహకారాన్ని సంత రించే నియమావళి రాజ్యాంగ సంప్రదాయము. జాతి జీవితంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలోని అంశాలుగూడా మారవలెగదా! చట్టం స్థిరత్వాన్ని పొందినా, కొత్త అవసరాలు, వాటికి తగినట్లుగా రాజ్యాంగా నికి కొత్త వ్యాఖ్యానాలు ఇవ్వవలె. కొత్త అవసరాల సంతృప్తికి మనుష్యులు చట్టాలను సరిదిద్ది అట్లా సరిదిద్దిన చట్టాలతో రాజ్యాంగ వ్యవహారాలను నిర్వహించుకోవలె.

ఏ రాజ్యాంగంలో అయితే ప్రభుత్వాధికారంకొన్ని సంస్థల లేదా వ్యక్తులచేతులలో కేంద్రీకరింపబడి ఉ న్నప్పుడు, ఆ రాజ్యాంగంలో, కాలక్రమేణ, కొన్ని సంప్రదాయాలు పెరగక తప్పవు. ప్రభుత్వంలోని విభిన్నాంగాలను నిర్వ హించే వ్యక్తులమధ్య ఒక విధమైన సహకారము, సద్భావము ఉండవలె. వాటితో సంబంధమున్న వారికందరికీ ఆ సంస్థలపట్ల విశ్వాసం. ఉండవలె. అట్లాగే రాజ్యాంగంలో ఉండే వివిధ సమాజాలకు కూడా రాజ్యంపై విశ్వాసం ఉండ వలె. అందువల్ల రాజ్యంలోని భిన్నాంగాలమధ్య పరస్పరంగా వాటికి ప్రజల మధ్య సమరస

సహకారభావాన్ని విశ్వాసాన్ని పెంపొందించి పనిచేయిం చే సంప్రదాయాలు క్రమంగా పెంపొందుతాయి.

ఇట్లాంటి సంప్రదాయాలకు రెండు ప్రధానలక్షణాలుంటాయి. (1) రాజ్యం గం అమలు పరచడానికి అవసరమైన భావనలను, సంప్రదాయాలు కలిగిస్తాయి. రాజ్యాంగాన్ని సాఫీగా పనిచేయించే నియమావళిని రూపొందిస్తాయి. (2) ప్రస్తుతం అమలులో ఉన్న రాజ్యాంగ సిద్ధాంతాల ప్రకారం రాజ్యాంగం ఆచరణ లోకి వచ్చేటట్లు చూస్తాయి.

జెన్నింగ్స్ అభిప్రాయంలో సంప్రదాయాలు రెండుప్రధాన లక్ష్యాలసాధన అతి కోసం ఏర్పడినాయి. (1) దృఢరాజ్యాంగాన్ని మారుతున్న సాంఘిక భావాలకు, అవసరాలకు అనుగుణంగా పనిచేయిస్తుంది. (2) రాజ్యాంగయంత్రాన్ని వ్యక్తుల చేత సక్రమంగా పనిచేయిస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాలను కాబినెట్ అమలు పరుస్తుంది. అధికార పక్షము (Ruling party) ప్రతి పక్షాలు (Opposition) కలిసి ప్రభుత్వం పనిచేయడానికి తోడ్పడతాయి.

### 5.6 చట్టము – సంప్రదాయము :

చట్టము శాసనసభచే రూపొందించబడుతుంది. సంప్రదాయం రాజ్యాంగ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు లేదా ప్రభుత్వంవల్ల ఏర్ప డుతుంది.. నేటి సంప్రదాయాలు భవిష్యత్తులో చట్టాలుగా రూపొందవచ్చు.

చట్టాన్ని న్యాయస్థానాలు అమలు పరుస్తాయి. సంప్రదాయాలను న్యాయ స్థానాలు అమలు పరచవు. పరిస్థితులను బట్టి సంప్రదాయాలు ఉద్భవిస్తాయి.

చట్టం ఒక్కమారుగా అమలులోకి వస్తుంది. సంప్రదాయం నెమ్మ దిగా క్రమంగా పెరుగుతుంది. చట్టానికి, సంప్రదాయానికి సన్నిహితసంబంధం ఉన్నది. ఈ రెండు ప్రభుత్వ యంత్రాంగాన్ని సక్రమంగా నడపడానికి పనికి వచ్చే పరికరాలు.

### 5.7 కొన్ని ముఖ్య సంప్రదాయాలు :

(1) పార్లమెంట్ లోని రెండు సభలు ఆమోదించిన బిల్లును రాజు తిరస్కరించరాదు. అంటే వీటో (Veto) చేయరాదు. అనేది ఒక సత్సంప్రదాయము.

(2) బ్రిటిష్, మంత్రివర్గం సంప్రదాయంవల్ల ఏర్పడింది. రాజు ప్రధాన మంత్రిని నియమించే విధానము, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం, మంత్రుల నియామకము, అందులో ప్రధాన మంత్రికిగల పూర్తి స్వేచ్ఛ, అందులో రాజు జోక్యం కల్గించుకోరాదనే ఆంక్ష మొదలైనవి సంప్రదాయానుసారం ఏర్పడినవే.

(3) కామన్స్ సభలో మెజారిటీ ఉన్నన్నాళ్ళు మంత్రి వర్గం: అధికారంలో ఉంటుంది. మంత్రివర్గం ప్రతిపాదించిన బిల్లుగాని, తీర్మానంగాని, ఆర్థిక ప్రతిపాదనగాని వీగిపోయినప్పుడు మంత్రి మండలి రాజీనామా చేయవలె. రాజు ప్రతిపక్షనాయకుని ఆహ్వానించి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలడేమో కనుక్కోవలె. అట్లా వీలుగాని పక్షంలో మెజారిటీ కోల్పోయిన ప్రధాని పార్ల మెంట్ ను రద్దుచేయవలసిందిగా రాజుకు సలహా ఇవ్వవచ్చు. అట్లాంటి సలహాలను రాజు పాటించి తీరవలెననేది సంప్రదాయము. ఎన్నికలలో మంత్రివర్గ సభ్యులు ఓడినప్పుడు పార్ల మెంటరీ సంప్రదాయం ప్రకారం నూతన పార్లమెంట్‌ను సమావేశపరచక ముందే తమ పదవులకు

రాజీనామా ఇవ్వవలె

(4) మంత్రివర్గ సభ్యులు పార్ల మెంటుకు సమష్టిగా బాధ్యత (Collective- responsibility) వహించవలెననడం సంప్రదాయమే. ఏ ఒక్క మంత్రి ప్రతి పాదన వీగిపోయినా మంత్రివర్గమంతా రాజీనామా చేయవలె. అంటే- మంత్రులందరు సమైక్యంగా అవిభాజ్యమైన బాధ్యత వహించి ఒకే వ్యక్తిగా వ్యవహరించవలె.

(5) సాధారణంగా ప్రధానమంత్రి కామన్స్ సభలో సభ్యుడై ఉండవలె. ( ప్రభువుల సభలోని సభ్యుడు ప్రధానిగా వ్యవహరించకూడదు). కాని 19వ శాతాబ్దిలో లార్డ్‌పామర్స్టన్ (Lord Palmerston), లార్డ్ శాలిస్బరీ (Lord Salis- bury) ప్రభువుల సభనుంచే ప్రధానులుగా నియమింపబడినారు. 20వ శతాబ్దిలో బ్రిటిష్ ప్రధాని కామన్స్ సభలోనేగాని ప్రభువుల సభలో సభ్యుడై ఉండరాదు.

(6) కామన్స్ సభాపతి అయిన స్పీకర్ (Speaker) పార్టీ రాజకీయాలకు అతీతుడుగా వ్యవహరించవలె. ఆయన తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి నిష్పాక్షికంగా వ్యవహరించవలె. రాబోయే సాధారణ ఎన్నికలలో (General- elections) ఆయన నియోజకవర్గంలో ఇతర పార్టీలు పోటీచేయవు. ఎన్నిక అన్నంతరం ఆయనతో స్పీకర్ పదవికి మరెవ్వరూ పోటీ చేయరు. అంటే- ఆయన కోరుకొన్నంతకాలం స్పీకర్‌గా పని చేయవచ్చు. సాధారణంగా సభా పతికి వోటుచేసే అధికారం లేదు. కానీ అధికార పక్షం, ప్రతి పక్షం రెండూ సమానమైన వోట్లతోటి ఏ విషయంపైన అయినా తలపడిన పక్షంలో సభాపతితన నిర్ణాయకపు ఓటు (Casting vote) ద్వారా ప్రతిష్టంభన తొలగించవలె.

(7) ప్రభువుల సభలోని ఒక విభాగము బ్రిటన్‌కు ఉన్నత న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. అది న్యాయస్థానంగా వ్యవహరించేటప్పుడు లాలార్డ్స్ (Law Lords) తప్ప ఇతరులు న్యాయమూర్తులుగా వ్యవహరించరాదు.

(8) పార్లమెంట్ ను, రాజు కనీసం సంవత్సరానికొక పర్యాయమైనా సమావేశ పరచవలె.

(9) కామన్స్ సభలోని పార్టీల బలాన్నిబట్టి పార్లమెంట్ కమిటీలలో అదే నిష్పత్తిలో సభ్యత్వ మివ్వవలె.

(10) పార్ల మెంట్ లోని ఉభయసభలలో ప్రభుత్వపక్ష సభ్యుడు, ఆ తరవాత ప్రతిపక్ష సభ్యుడు ఒకరి తరవాత ఒకరు వరుసక్రమంలో మాట్లాడవలె.

(11) ఒక బిల్లు చట్టంగా రూపొందించడానికి ఉభయసభలలో అది మూడు పర్యాయాలు (Three readings) చర్చించబడి ఆమోదింపబడవలె.

(12) సాధారణ ఎన్నికలలో ఒకపార్టీనుంచి అధికారం మరొక పార్టీకి మారేటప్పుడు సివిల్ సర్వీస్ అధికారులలో ఎటువంటి మార్పుచేయడంజరగదు. ఈ విధంగా ఎన్నో సంప్రదాయాలు అమలులోకి వచ్చి బ్రిటిష్ రాజ్యాంగం సక్రమంగా సాఫీగా నడుస్తున్నది.

**5. 8 సంప్రదాయాలు ఎందుకు ఆచరించవలె? :**

డైసీ ఉద్దేశంలో కామన్స్ సభలో ప్రధాని మెజారిటీ కోల్పోయి నప్పుడు అతడు రాజీనామా చేయవలె. అట్లా చేయకపోతే అతనిపై కోర్టులో ఎట్లాంటి చర్య అమలుజరుపడానికివీలుండదు. పార్లమెంటును ప్రతి సంవత్సరము సమావేశపరచలేననే సంప్రదాయాన్ని ఉల్లంఘించినప్పుడు అట్లాంటి ఉల్లంఘనను కోర్టు విచారించదు. అట్లాంటి ఉల్లంఘ నను రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇవ్వదు. పార్ల మెంటరీ చట్టాలవలె వాటిని ప్రజలపై ప్రభుత్వంపై న్యాయబద్ధంగా అమలు జరిపే వీలులేదు. అందుచేత వాటి వెనక ప్రభుత్వాధికారంలేదు. అయినప్పటికీ రాజ్యాంగ సంప్రదాయాలు పార్లమెంటరీ చట్టాలవలె ఎందుకు విధిగా పాటింపబడుతున్నాయి?

ఇందుకు మొదటి సమాధానం బలమైన ప్రజాభిప్రాయము. సంప్రదాయాలు అమలుకు అనుగుణంగా ఉండడంవల్ల ప్రభుత్వం వాటిని అనుసరించక తప్పదు. రెండోది సంప్రదాయాలను గౌరవించకపోతే ప్రభుత్వ పాలకులు మహాభియోగాన్ని (Impeachment) ఎదుర్కోవలసి వస్తుందనే భయంతో వాటిని గౌరవిస్తున్నారు. కాని ఇంగ్లండ్లో చాలాకాలంగా 'ఇంపిచ్ మెంట్' ఆచరణలో లేదు.)

సంప్రదాయాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే న్యాయస్థానాలు శిక్షవిధిస్తాయి. అనే భయం రాజకీయ వేత్తలకు, పౌరులకు కూడా లేదు. కాని కొన్ని సంప్ర నాయాలను అతిక్రమిస్తే ప్రభుత్వదైనందిన కార్యకలాపాలలో తీవ్రప్రతిష్ఠంభన ఏర్పడుతుంది. ఉదాహరణకు సంవత్సరానికి ఒక మారు పార్లమెంటు ను విధిగా సమావేశపరచవలెననే రాజ్యాంగ సంప్రదాయాన్ని అమలు పరచక పోతేబడ్జెట్ను ప్రవేశపెట్టి ఆమోదించడానికి వీలుండదు. సైనిక చట్టాన్ని (Army Act) అమలు పరచటానికి వీలుండదు. సై నికులకు జీతాలు ముట్టవు. సైనికులపై ప్రభుత్వం అదుపు కుంటుపడుతుంది. తత్కారణంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లు తుంది. ప్రభుత్వానికి పన్నులు వసూలుచేసే హక్కుగాని, ప్రజాధనాన్ని విని యోగించే హక్కుగాని ఉండదు. ప్రభుత్వం అట్లా పార్లమెంట్ అనుమతి లేకుండా పన్నులు వసూలుచే స్తే కోర్టు ప్రభుత్వచర్యలు చట్టవ్యతిరేకమని తీర్పు ఇస్తుంది. అందువల్ల పార్ల మెంట్ ను సమావేశ పరచకపోతే ప్రభుత్వ యంత్రాంగం స్తంభిస్తుంది. అందువల్ల రాజ్యాంగ సంప్రదాయాలను అతిక్రమించడానికి వీలుగాదు.

కామన్స్ సభలో మెజారిటీ విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రివర్గం రాజీనామా చేయకపోతే జరిగేదేమిటి? వెంటనే రాజ్యాంగరీత్యా చర్యలు తీసుకొనే వీలులేకపోవచ్చు, కాని పార్లమెంట్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిబిల్లు బడ్జెట్' వీగిపోతాయి. అందుచేత ప్రభుత్వానికి కావలసిన చట్టాలుగాని, ధనంకాని లభ్యంకావు. అంతేగాక ఇట్లాంటి ముఖ్యమైన రాజ్యాంగ సంప్రదాయాలను అతిక్రమిస్తే ప్రజానుకూలతను కోల్పోయి, వచ్చే ఎన్నికలలో ఓటమితప్పదనే భయం వారిని వేధిస్తుంది. అందువల్ల ప్రభుత్వం రాజ్యాంగ సంప్రదాయాన్ని గౌరవించక తప్పదు.

### 5.9 ముగింపు :

బ్రిటిష్ రాజు దాదాపు ఒక శతాబ్దానికిపైగా తన వీటో (Veto) అధికా రాన్ని ఉపయోగించలేదు. అంటే పార్లమెంట్ ఆమోదించిన బిల్లును రాజ వీటో చేయరాదనేది సంప్రదాయంగా రూపొందింది. ఈ సంప్రదాయాన్ని ఉల్లంఘిస్తే రాజ్యాంగ సంక్షోభ మేర్పడి రాజరికాన్నే రద్దుచేయమనే అందోళన చేసే పరిస్థితి ఏర్పడవచ్చు. కీత్ (Keith) అభిప్రాయం ప్రకారం సంప్రదాయాలు గౌరవించబడటం, వాటి ప్రయోజనాలవల్ల నేకానీ భయంవల్ల కాదు. లాస్కీ ఉద్దేశం వాటి అనుసరణ వాటి పవిత్రత తద్వారా ప్రజాభిమానం. వల్లనే అని చెప్పడం జరిగింది.

## 5.9. స్వీయ మదింపు ప్రశ్నలు

1) బ్రిటన్ రాజ్యాంగ రచన చారిత్రక అభివృద్ధిని వివరింపుము?

2) బ్రిటన్ రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలను వివరింపుము?

## 5.10 ఉపయుక్త గ్రంథాలు


Dr. S.N. Dubey : World Constitutions.
C.A. Beard : American Government & Politics.
C.B. Munroe : The Government of United States.
H.J Laski : Parliamentary Government in England.
G.M. Coaster : Government of the Great Britian.
J.W. Ross : Modern British Government.

# పాఠం -6

# బ్రిటిష్ పార్లమెంట్

**లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత బ్రిటన్‌లో పార్లమెంటరీ వ్యవస్థ ఏవిధంగా ఆవిర్భవించింది, దాని చారిత్రక ప్రగతి, పార్లమెంట్ అధికారాలు, విధులు మరియు స్పీకర్ అధికారాలు విధులను గురించి తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణక్రమం**

6.1. పరిచయం

6.2. పార్లమెంట్-చారిత్రక ప్రగతి

6.3. ( ప్రభువులు సభ (House of Lords)

6.3(1) ప్రత్యేకాధికారాలు

6.3 (2) ప్రభువుల సభ - విధులు, అధికారాలు

6.3 (3) ఆర్థిక అధికారాలు

6.3 (4) న్యాయాధికారాలు

6.3 (5) సభ్యుల అనర్హతలు

6.3 (6) సభాకార్య కలాపాల నిర్వహణ

6.3 (7) లార్డ్ ఛాన్సలర్

6.3 (8) ప్రభువులసభ - సంస్కరణలు

6.4. కామన్స్ సభ (House of Commons)

6.4 (1) సభ్యుల అర్హతలు

6.4(2) సభా కాలపరిమితి.

6.4 (3) సభానిర్వహణ విధానము

6.4(4) సభ్యుల ప్రత్యేకాధికారాలు

6.4 (5) స్పీకర్

6.4 (5.1) స్పీకర్ విధులు

6.4 (6) కామన్స్ సభ విధులు

6.4 (6.1) శాసన నిర్మాణ విధులు

6.4. (6.2) ఆర్థిక సంబంధమైన విధులు

6.4(6.3) ప్రభుత్వంపై అజమాయిషీ

6.4 (7) విమర్శ

6.4.(8) ప్రతిపక్షము

6.5. రాజు - రాజరికము (The king and the Crown)

6.5 (1) రాజు - క్రౌన్

6.5 (2) రాజరికము - వారసత్వపు హక్కు

6.5 (3) రాజరికపు ప్రత్యేకాధికారాలు

6.5 (4) (క్రౌన్ అధికారాలు

6.5 (4ఎ) రాజు కార్యనిర్వ హణాధికారాలు

6.5 (4బి) రాజు - శాసనాధికారాలు

6.5 (4సి) రాజు - న్యాయాధికారాలు

6.5 (5) బ్రిటీష్ రాజరికము - దాని భవిష్యత్తు

6.6.ప్రీవీ కౌన్సిల్ (Privy Cancil)

6.6(1) ప్రీవీ కౌన్సిల్ - ప్రస్తుత స్థితి

6.7. ముగింపు

6.8. స్వీయమదింపు ప్రశ్నలు

6.9. ఉపయుక్త గ్రంథాలు.

## 6.1 పరిచయం:

బ్రిటిష్ ప్రభుత్వంలో శాసన నిర్మాణశాఖకు పార్లమెంట్ అని పేరు. సార్వభౌమాధికారం నామమాత్రాధికారియైన రాణిచేతుల్లోగాక బ్రిటిష్ పార్టమెంట్లో నెలకొల్పబడింది. ఈ సార్వభౌమాధికారమే బ్రిటిష్ ఫార్లమెంట్ విశిష్ట లక్షణమని ఆచార్య డైసీ అభిప్రాయపడినాడు. ఈ సార్వభౌమాధి కారానికి అవధులులేవని సర్ ఎడ్వర్డ్ కోక్ (Sir Edward Coke) అన్నాడు. బ్లాక్‌స్టోన్ (Black Stone) కూడా అదే అభిప్రాయాలను వెలిబుచ్చుతూ పార్ల మెంట్ చేయలేని పని ఇంగ్లండ్‌లో ఏది లేదని చెప్పినాడు. సర్ జె. ఆర్. ఎ. మారియర్ ప్రకారం ప్రపంచ శాసనసభలలో ఇంగ్లీషు శాసన నిర్మాణ వ్యవస్థ అతిముఖ్యమైనది. ప్రాచీనతలో, అధికారవిస్తరణలో అపరిమితాధికారాలలో దీనితో ఏవి పోల్చతగవు.

బ్రిటిష్ పార్లమెంట్‌కు సార్వభౌమాధికారం ఉన్నదని రుజువుచేయడానికి ఆమోదించబడి అమలులోకివచ్చిన దిగువ చట్టాలను ఆచార్యడై సీ ఉదహరించినాడు. (1) వారసత్వచట్టము (Act of Settlement). ఇది రాజ వంశంలో వారసత్వాన్ని నిర్ణయించింది. (2) వాస్తవిక చట్టం (Septennial Act of 1716). ఇది మూడుసంవత్సరాలు మాత్రమే ఉండిన పార్లమెంట్ గడువును 7 సంవత్సరాలకు పొడిగించింది. అంటే పార్లమెంట్ తన జీవితకాలాన్ని కావలెనంటే ఎంతైనా పెంచుకోగలదని నిర్ధారణ అయింది. (3) ఆక్ట్ ఆఫ్ ఇన్ డెమ్‌నిటీ (Act of Indemnity). ఇది 'డిసెంటర్ల'నే ఒక తెగవారిమీద విధించిన విచక్షణా నిబంధవలను తొలగించింది. డైసీపార్లమెంట్ అధికారాన్ని విపులీకరిస్తూ సోదాహరణంగా ఇతర ప్రభుత్వాంగాలు చేయలేని అసంభవాలను చేయగలదన్నాడు. ఉదాహరణకు: ఒకమైనర్‌న్ను యుక్త వయస్సు వచ్చినవానిగా ప్రకటించగలదు. ఒక కేసులో నిందితునిపై న్యాయవిచారణ జరుగుతున్నప్పుడు ఆ నిందితునే తన కేసుని విచారించే న్యాయాధికారిగా నియమించగలదు. (It can make a man a judge in his own case). ఇదేవిధంగా బ్రిటిష్ పార్లమెంట్ సార్వభౌమత్వంకల వ్యవస్థఅని, సర్వశక్తిమంతమైనదని, తిరుగులేని

అధికారాలను చెలాయించగలదని అనేక ప్రముఖ రాజనీతి శాస్త్రజ్ఞులు డి టాక్విల్లీ, మారియట్, బ్రైస్, సర్ థామస్ ఎరిస్కిన్ మే బలపరిచినారు.

## 6.2 పార్లమెంట్ చారిత్రక ప్రగతి :

పార్లమెంట్ ముఖ్యాంగాలు మూడు, రాజు, ప్రభువుల సభ (House of Lords), కామన్స్ సభ (House of Commons). 13వ శతాబ్దిలో ఇంగ్లండుకు రాజైన జాన్ ఆనాటి ప్రభువులకు బందీఅయివారి ఆజ్ఞ మేరకు 1215 జూన్ 15న రన్నీ మెడ్ మైదానంలో మాగ్నకార్టా (Magna Carta : Great Charter) పై సంతకం చేసినాడు. ఆపత్రంలో పార్లమెంట్ అనే పదము ఉపయోగించబడింది. 1258 జూన్‌లో రాజును అప్పటి ప్రభువులు సంవ త్సరానికి మూడుపర్యాయాలు పార్లమెంటును సమావేశపరిచి రాజుకు, రాజ్యా నికి సంబంధించిన ముఖ్యవిషయాలను చర్చించవలెనని కోరినారు.

1295లో ఎడ్వర్డ్ I రాజు నేటిపార్లమెంట్‌కు మార్గదర్శకమైన మోడల్ పార్లమెంట్ (Model Parliament) ను రూపొందించినాడు. సార్వభౌమాధికారము రాజుదా, పార్లమెంట్‌దా అని తేల్చుకోవడానికి రాజుకు, పార్లమెంట్ కు మధ్య అంతర్యుద్ధం జరిగి చివరకు 1688లో రక్తరహిత విప్లవంతరువాత పార్లమెంట్ సార్వభౌమాధికారం స్థిరమయి రాజురాజ్యాంగబద్ధుడైన పార్లమెంట్'కు అనుగామియైన ప్రభువుగా రూపొందినాడు.

13వ శతాబ్దినుంచి నేటివరకు జరిగిన దాదాపు 71/2 శతాబ్దాల చరిత్రలో కాలక్రమేణ పార్లమెంట్ ప్రగతిపొందుతూ అనేక ఒడుదుడుకులకు లోనౌతూ అనేక పోరాటాలకు గురిఅవుతూ మొదటి ప్రపంచ సంగ్రామం ప్రారంభమైన నాటికి దాదాపు పూర్తి పరిణతి పొందింది. ఆ తరువాతగూడా కొన్ని సంస్కరణలు జరగకపోలేదు. ఈ బ్రిటిష్ పార్లమెంట్ నేడు ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలలోని శాసనసభలకు ఆదర్శ ప్రాయమైందిగా (Model) అనుసరణీయమైందిగా అభివర్ణించవచ్చు.

పార్లమెంట్‌కు సంబంధించినంత వరకు బ్రిటిష్ రాజు లేదా రాణి అధికారాలను ఇంతవరకు తెలుసుకొన్నాము. ఇప్పుడు ప్రభువులసభ, కామన్స్ సభలనుగురించి వాటి అధికారాలను గురించి తెలుసుకొందాము.

## 6.4. ప్రభువుల సభ (House of Lords)

1295లో ఎడ్వర్డ్ 1 రాజు సమావేశపరిచిన మోడల్ పార్లమెంట్లో భూస్వాములు (Nobles, Feudal Lords), చర్చి అధికారులు, సామాన్య ప్రతినిధులు కలిసి పనిచేయడం ప్రారంభించినారు. కాలక్రమేణ భూస్వాముల ప్రతినిధులకు (Lords, Earis, Dukes, Marquises తదితర భూస్వాములకు) ఒక ప్రత్యేక సభ, సామాన్యప్రజలకు మరొకసభ అమలులోకి వచ్చింది. ఈ సభకు మొదట్లో అధికారాలు ఎక్కువ ఉండేవి. ఇందులోని సభ్యులు, ఆ కాలంలో దిగువసభలోని సభ్యులకన్న ఉన్నత కుటుంబీకులు, విద్యాధికులు, ఉత్తమ సంప్రదాయపరులు కావడంవల్ల పార్లమెంట్‌లో ఈ సభకు ప్రాధాన్యం ఎక్కువగా ఉండేది. అందువల్ల ఈ సభను ఎగువసభ (Upper House) అని, ప్రజాప్రతి నిధుల సభను దిగువసభ (Lower House) అని వ్యవహరించినారు.

నేడు ప్రభువుల సభలో దాదాపు 800 మందికిపైగా సభ్యులు ఉన్నారు. ఈ సభ్యులు దిగువ ఉదహరించిన 7 రకాలకు చెందినవారుగా ఉన్నారు.

(1) రాజ వంశీయులు. వీరు సాధారణంగా ఈ సభా కార్యక్రమాలకు హాజరుకారు. ప్రస్తుతం 4 రాకుమారులకు ఈరకమైనసభ్యత్వమివ్వడం జరిగింది. చార్లస్ రాకుమారుడు (ప్రిన్స్ ఆఫ్ వేల్స్), విండ్సర్, గ్లౌసెష్టర్, కెంట్ ప్రభువులు (Duke of Windsor, and Gloucester and Kent).

(2) వంశపారంపర్యంగా సభ్యులయిన ప్రభువులు ( Peers). వీరు ఈ సభలో అత్యధిక మెజారిటీలో ఉన్నారు. వీరందరు వారసత్వరీత్యా సభ్యత్వాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి ఈసభ్యత్వం జన్మతః సంక్రమిస్తుంది. ఈరకపు సభ్యు లలో మూడుతరగతుల వారున్నారు. ఇంగ్లండ్ ప్రభువులు (Peers of England). ఇంగ్లండ్ ప్రత్యేక రాజ్యంగా ఉన్నప్పుడు ఈసభ్యత్వం లభించింది. 1707 లో ఇంగ్లండ్, స్కాట్లండ్ కలిసి ఒక రాజ్యంగా ఏర్పడినప్పుడు స్కాట్లండ్ ప్రభు వులు ఎన్నుకొన్న 18 మంది ప్రభువులను గ్రేట్ బ్రిటన్ ప్రభువులు (Peers of Great Britain) అంటారు. 1800లో గ్రేట్ బ్రిటన్ లో ఐర్లాండ్ విలీనమై యునైటెడ్ కింగ్ డమ్ ఏర్పడినతరువాత మరికొంతమందికి సభ్యత్వ మివ్వడం జరిగింది. వీరిని యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభువులు (Peers of United Kingdom) అంటారు.

ప్రభువుల సభలో వారసత్వరీత్యా సభ్యులకు సంఖ్యాపరిమితిలేదు. అవసరమైతే మంత్రిమండలి సలహాపై రాణి కావలసినన్ని స్థానాలకు నూతనసభ్యులను నియమించవచ్చు.

(3) స్కాట్లండ్ ఎనుకొన్న 16 మంది స్కాట్లండ్ ప్రభువులు (Peers of Scotland). వీరు 1707లో యూనియన్ ఆక్ట్ ప్రకారం ఎన్నుకోబడినవారు.

(4) 1800 యూనియన్ ఆర్ట్ ప్రకారం ఐర్లాండ్ లోని 234 ఐరిష్ ప్రభువులు ఎన్నుకొన్నవారు, 28 మంది ప్రభువులు. వీరికిజీవితసభ్యత్వం ఉంటుంది. వీరుగాని వీరివారసులుగాని 1922 వరకు ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. 1922లో ఐర్లాండ్‌ను (Eire) ఐర్ అనే ప్రత్యేక రాజ్యం ఏర్పడినప్పుడు అప్పటివరకు ఐర్లాండ్ ప్రతినిధులుగా ఉన్న వారిని మాత్రమే వారి జీవితకాలం వరకు సభ్యులుగా ఉండేటట్లు, వారివారసులకు ఆసభ్యత్వం చెందకుండేటట్లు ఒడంబడిక చేసుకొన్నారు. అందువల్ల 1922 తరువాత కాలక్రమేణ వారిసంఖ్యతగ్గి 1959కి ఐర్లాండ్ తరఫున ఒక్క సభ్యుడే మిగిలినాడు.

(5) మతానికి ప్రాతినిధ్యం వహించే 26 మంది ప్రఖ్యాత మతాధిపతులు, మతప్రభువులు (Spiritual Peers) నియమితులైనారు. వారిలో ప్రముఖులు కాంటర్ బరీ ఆర్చ్ బిషప్ (Arch Bishop of Cantarbury), యార్క్ ఆర్చ్ బిషప్, లండన్, దర్హామ్, వించస్టర్ బిషప్‌లు. వీరుగాక మిగిలిన 21 మందిని యునైటెడ్ కింగ్‌డమ్‌లోని మిగిలిన సీనియర్ బిషప్‌లను ఎన్నిక చేస్తారు.

(6) 9 మంది న్యాయశాస్త్రంలో నిష్ణాతులైన ప్రభువులకు (Law An Lords) జీవిత సభ్యత్వం ఇచ్చినారు. ప్రభువులసభ ఇంగ్లండ్ లో అత్యున్నత న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. న్యాయనిర్వహణ విధిని ఈ ప్రభువులు నిర్వహిస్తారు.

(7) లైఫ్ పీరేజ్ ఆక్ట్ (Life Peerages Act 1958) ప్రకారం క్రౌన్‌కు కామన్ వెల్త్ దేశాలనుంచిగాని, యునై టెడ్ కింగ్‌డమ్‌లోగాని పలురంగాలలో విశిష్టమైన సేవచేసిన వారికి సభ్యత్వం ఇవ్వడంజరుతుగుంది. ఈరకం సభ్యుల సంఖ్యకు పరిమితిలేదు.

కామన్స్ సభ ఆమోదించిన ప్రభుత్వపు బిల్లులను ప్రభువులసభ వ్యతిరేకిస్తే, "ప్రభువులసభలో మెజారిటీ

పొందడానికి అవసరమైనంత మంది కొత్త సభ్యులను నియమించే రాజకీయ సంప్రదాయం ఉండింది. 1711, 1832 సంవత్సరాలలో ఈ అధికారాన్ని వినియోగించి ప్రభుత్వం ప్రభువులసభలో కొత్త సభ్యులను నియమించి తద్వారా మెజారిటీ సంసాదించింది. కాని 1911, 1949 లలో ప్రభువులసభకు సంబంధించిన సంస్కరణలను చట్టాలు ఆమోదించడంవల్ల 3. ప్రస్తుత కామన్స్ సభ ఆమోదించిన అధికారబిల్లులను ప్రభువులు తిరస్కరించినా ఆ బిల్లులు చట్టాలై పోతాయి. సాధారణ ఎన్నికలలో ప్రజలు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలిపిన అంశాలమీద, ప్రభుత్వమే బిల్లులను ప్రవేశ పెట్టినప్పుడు ప్రభువులు వ్యతిరేకించడం విజ్ఞతకాదని మానివేసినారు.

### 6.3(1) ప్రత్యేకాధికారాలు (Privileges of the Peers) :

కామన్ సభలోని సభ్యులకున్నట్లు ప్రభువుల సభలోని సభ్యులకుకూడా కొన్ని ప్రత్యేకాధికారాలు, కొన్ని ప్రత్యేకహక్కులు ఉన్నాయి. కొన్ని విషయాలలో వారికన్న వీరికి ఎక్కువ అధికారాలున్నాయి. (1) కామన్‌సభలోని సభ్యులు రాణిగారిని కలుసుకొని సంభాషించవలెనంటే సభాధ్యక్షుడైన స్పీకర్ ద్వారా సంభాషించ వలె. ప్రభువులు రాణిగారితో నేరుగా మాట్లాడవచ్చు. ఈ సభాసభ్యులు సభలోని మెజారిటీ చేసివనిర్ణయంపై వారినిరసనను, సభయొక్క జర్నల్ (Journal) లో రికార్డు చేయవచ్చు. తమ ప్రత్యేకహక్కులకు భంగం వాటిల్లినప్పుడు సరా హక్కుల ధిక్కరణ నేరం క్రింద (Contempt of the House) సభా సమావేశ కాలంలోకాని, ఆతరవాతగాని తగినచర్య తీసుకోవచ్చు. (2) ఈ సభలోని ఒక విభాగం రాజ్యంలో సమున్నత న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. సభ్యులకు సభలో వాక్స్వాతంత్ర్యం మొదలైన హక్కులుంటాయి. సమావేశకాలంలో సభ్యుని అరెస్టుచేయడానికి వీలులేదు.

### 6.3 (2) ప్రభువులసభ-విధులు, అధికారాలు:

ఇది బ్రిటిష్ పార్ల మెంట్ ఎగువసభ. 1911వ సంవత్సరానికిముందు అమలులో ఉన్న అధికారాలను 1911 తరవాత అధికారాలను వేరువేరుగా చర్చిద్దాము. శాసన నిర్మాణాధికారాలు- 1911కు ముందు ఏ బిల్లునైనా ఈ సభలో ప్రతిపాదించవచ్చు. ఈ సభ శాసనాధికారాలు కామన్స్ సభ అధికారాలతో సమానము, కాని, సంప్రదాయాను సారంగా ఆర్థిక బిల్లులను దిగువసభ అయిన కామన్స్ సభలోనేగాని ప్రభువుల సభలో ప్రవేశ పెట్ట రాదు. మిగిలిన బిల్లులన్నీ రెండుసభలు ఆమోదించిన తరవాతనే చట్టాలుగా రూపొందుతాయి.

1911లో రూపొందించిన పార్లమెంట్ చట్టము (Parliament Act of 1911) కామన్స్ సభ ఉన్నతాధికారాన్ని సంపూర్ణంగా నెలకొల్పింది. ఈ చట్టం ప్రకారం కామన్స సభలో ఆమోదించినబిల్లును ప్రభువులసభ తిరస్క రిస్తే అదేబిల్లును కామన్స్‌సభ వరసగా మూడుపర్యాయాలు మూడుసమావేశా లలో ఆమోదించినప్పుడు అట్లాంటి బిల్లును ప్రభువులసభ నిరాకరించినప్పటికీ రాణిఆమోదానికి పంపవచ్చు. ఈ బిల్లును మొదటి పర్యాయం ప్రతిపాదించి నప్పటినుంచి 3వ పర్యాయం అమోదించేలోపల రెండు సంవత్సరాల కాల వ్యవధి ఉండవలె.

1949లో ఆమోదించిన సవరణ చట్టంప్రకారం ఒక సంవత్సరం కాల వ్యవధిలో కామన్స్ సభ రెండు వేరువేరు సమావేశాలలో రెండుసార్లు ఆమోదిస్తే దానిని ఎగువసభ తిరస్కరించినా రాణిఆమోదానికి పంపవచ్చు. రెండో ప్రపంచ యుద్ధానంతరం అధికారంలోకి వచ్చినలేబర్ పార్టీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను జాతీయంచేయదలచి ఆజాతీయీకరణను ప్రతిఘటించ నెంచిన ప్రభువుల సభ అధికారాలనుమరింతగా పరిమితం చేయడానికి ఈ చట్టాన్ని ఆమోదించడంజరిగింది. సాధారణబిల్లులను ఆమోదించడంలో ప్రభువులసభ ఒక సంవత్సరం

కాలయాపన చేయవచ్చు.

ప్రభుత్వాన్ని చర్చలద్వారా ప్రభువులసభ ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభువుల సభా సభ్యులకు రాజకీయ పరిజ్ఞానము, పరిపాలనానుభవము, దూరదృష్టి ఉండడం వల్ల ఈ సభాచర్చల స్థాయి, కామన్స్ సభాస్థాయికన్న ఉదాత్తంగా, నిష్పాక్షికంగా ఉంటుంది. వీరిని 5 సంవత్సరాలకొక పర్యాయం తిరిగి ఎన్నుకోవలసిన అవసరం లేకపోవడంవల్ల వోట్లను దృష్టిలో పెట్టుకోక నిర్భయంగా ప్రతి సమస్యపై అభిప్రాయాలను వెలిబుచ్చగలరు. వీరి ప్రసంగాలపై కాలపరిమితిలేదు. వీరికి పార్టీక్రమశిక్షణ అనే భయంలేదు. సభ రద్దవుతుందనే భయంలేదు. అందు వల్ల భయరహిత వాతావరణంలో చర్చలు సాగుతాయి. ఇందులో మాజీప్రధా నులకు, పరిణతిచెందిన నాయకులకు సభ్యత్వం ఇస్తారు. అందువల్ల ఈ సథకు ఒక ప్రత్యేకత ఉంది.

ఈ సభలోకూడా మంత్రులను ప్రశ్నించవచ్చు. బిల్లులపై సమగ్రమైన చర్చలు జరపవచ్చు. తీర్మానాలద్వారా ప్రభుత్వదృష్టిని జాతీయసమస్యలపై కేంద్రీకరింప జేయవచ్చు. ఇందులోని సభ్యులలో కొందరిని మంత్రివర్గంలో నియమించవచ్చు. 1950 లేబర్ పార్టీమంత్రివర్గం ముగ్గురు కాబినెట్ హోదాలో ఉన్న మంత్రులు, ఇద్దరు సాధారణ మంత్రులు, ముగ్గురు కార్యదర్శులు ఈ సభ నుంచి ఎన్నికయినవారు.

### 6.3 (3) ఆర్థికాధికారాలు :

ఆర్థిక బిల్లులమీద ఈ సభవారి అధికారం పూర్తిగా తగ్గించి వేయదంజరిగింది. ప్రస్తుతం కామన్‌సభ ఆమోదించిన ఆర్థికబిల్లును తన ఆమోదాన్ని తెల్పకుండా ఒక నెలరోజులు మాత్రమే జాప్యం చేయగలదు. ఆ గడువుతీరిన తరవాత ఈ సభఆమోదంతో నిమిత్తం లేకుండానే ఆ బిల్లు రాణి ఆమోదానికి పంపడంజరుగుతుంది. ఆర్థికబిల్లులో బడ్జెట్, ఆడిట్, అప్రొపియేషన్ (Appropriation Bill) బిల్లు మొదలైనవి ఉంటాయి.

ఏ బిల్లు ఆర్థికబిల్లో నిర్ణయించే అధికారం స్పీకర్ కుంది.

ఉన్నత న్యాయస్థానంగా వ్యవహరించే టప్పుడు తొమ్మిదిమంది లా లార్డ్స్ (Nine Law Lords) మాత్రమే సమావేశమై అపీళ్ళను తీర్మానిస్తారు. లార్డ్ ఛాన్సలర్ (Lord Chancellor) అధ్యక్షత వహిస్తాడు. యునై టెడ్ కింగ్ డమనుంచీ వచ్చే సివిల్ అపిళ్ళకు ఈన్యాయస్థానం తుదితీర్మానం ఇస్తుంది.

కామన్స్ సభ చేసే నేరారోపణ కేసులను (Impeachment cases) కూడా విచారించే అధికారం ప్రభువులసభకు ఉంది. కానిబాధ్యతాయుత మంత్రివర్గం ఏర్పడడంతో ఈ రకాల కేసుల విచారణలు అంతరించినాయి. 1800లో ఈ రక మైన కడపటి కేసును విచారించడం జరిగింది.

### 6.3(4) న్యాయాధికారాలు :

ఇందులోని ఒక విభాగం రాజ్యంలోని అత్యు న్నత న్యాయస్థానం (High Court of Appeal)గా ఉంటుంది. ఈ సభన్యాయ స్థానంగా వ్యవహరించే టప్పుడు న్యాయ ప్రభువులు (Law Lords), ప్రభువుల సభలో సభ్యులుగా ఉన్న ప్రముఖ మాజీ న్యాయమూర్తులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

### 6.3(5) సభ్యుల అనర్హతలు :

ఈ సభాసభ్యులు కామన్సుభకు జరిగే ఎన్నికలలో వోటుచేసే హక్కు లేదు, పోటీచేసే హక్కు లేదు. 1963లో ఆమోదించిన పీరేజ్ ఆక్టుకు పూర్వం తనహోదాను పరిత్యజించే హక్కులేదు. ఈ చట్టంపల్ల ఆ హక్కు

ఇచ్చినారు. లార్డ్ హ్యూమ్ తనహోదాను పరిత్యజించి 'సర్' అలెక్ డగ్లస్ హ్యూమ్' గా కామన్‌సభ ఎన్నికలకు పోటీచేసి గెల్చినాడు. వారసత్వ రీత్యా వచ్చిన పీరెస్ (Peeress) ప్రభువులసభలో పాల్గొనరాదు, కాని క్రౌన్ ప్రత్యేకంగా నియమించిన పీరెస్‌లు మాత్రం వారి జీవితాంతంవరకు సభలో పాల్గొనవచ్చు. ప్రభువుల భార్యలు, పిరెస్ భర్తలు కామన్స్ సభకు పోటీచేయ వచ్చు. ఈ సభాసభ్యులకు జీతభత్యాలుండవు. తమ నివాస స్థలంనుంచి వెస్ట్ మినిస్టర్ రాజభవనం వరకు అయ్యేప్రయాణం ఖర్చులు మాత్రమే ఇస్తారు. సభాకార్యక్రమాలలో పాల్గొనేటప్పుడు రోజుభత్యం ఇస్తారు.

### 6. 3 (6) సభాకార్య కలాపాల నిర్వహణ :

పార్లమెంట్ లోని రెండు సభలు ఒకే మారు సమావేశమవుతాయి. ఒకేసారి వాయిదా పడతాయి. 5 సంవత్సరాల అనంతరం కామన్స్ సభరద్దవుతుంది. కాని ఈసభ రద్దుకాదు. వారంలో నాలుగు రోజులు సమావేశాలు జరుగుతాయి. సమావేశమయి నప్పుడు రెండు గంటలకు తక్కువలేకుండా చర్చ జరుగుతుంది. ఎంతో ప్రధానమైన అంశం చర్చించే సమయంలోనే 900 మందికిపైగా సభ్యులున్న ఈ సభలో 70-80 మంది సభ్యులు మాత్రమే పాల్గొంటుంటారు. అంటే - సభ్యులకు సభా కార్యక్రమంలో ఆసక్తి తక్కువ అని రుజువవుతున్నది. 1957 సంస్కరణ చట్టము (Reform Act) తరువాత ఈ సభకు కోరమ్ 3. ఒక బిల్లును ఆమోదించడానికి కనీసం 30 మంది సభ్యులు సభకు హాజరై వోటింగ్‌లో పాల్గొనవలె. ప్రస్తుతం ఈ సభాసమావేశా లకు హాజరయ్యే సభ్యుల సరాసరి సంఖ్య 120. సభాధ్యక్షుని అనుమతితో సభాసమావేశాలకు హాజరుకాకుండా ఉండవచ్చు.

ఈ సభలో చర్చలు స్వేచ్ఛగా, సావధానంగా కామన్‌సభ చర్చల కంటె ఉన్నత స్థాయిలో హుందాగా జరుగుతాయి. ఈ సభాసమావేశాలలో వాక్స్వా తంత్ర్యం పూర్తిగా ఉంది. ఈ సభాసమావేశాలకు అధ్యక్షతవహించే అధికారిని లార్డ్ ఛాన్సలర్ (Lord Chancellor) అంటారు.

### 6.3 (7) లార్డ్ ఛాన్సలర్ (Lord Chancellor):

ఇతనిని క్రౌన్ నియమిస్తుంది. ఈయన సభకు హాజరుకాని పక్షంలో ఆ తరవాత అధ్యక్షస్థానమలంకరించవలసిన వ్యక్తుల జాబితాను క్రౌనే నిర్ణయిస్తుంది. ఈయన సభాపతిగా ఉంటాడు. కాబినెట్ మంత్రిగా కూడా ఉంటాడు. అధ్యక్షుడుకూడా ఇతర సభ్యులవలెనే చర్చ లలో పాల్గొనవచ్చు. వోటు చేయవచ్చు, కానీ నిర్ణాయకమైన వోటు (Casting vote) మాత్రం ఈయనకు లేదు. ఈయన అధికారాలు కామన్స్ సభాపతి అధికారాలకన్న చాలా తక్కువ.

ఈ సభలో అనేక స్థాయీసంఘాలులేవు. పూర్ణసభాకమిటీ (Committee of the whole House) ఆమోదించిన బిల్లును తిరిగి పరిశీలించడం అవసరమని భావించినట్లయితే పునఃపరిశీలన చేయడానికి ఒక కమిటీ ఉంది. సెలక్ట్ కమిటీని (Select Committee) లేదా సెషన్‌కమిటీ చర్చనీయాంశాలపై విషయసేకరణ చేస్తుంది. ప్రయివేట్ బిల్లులమీద ఐదుగురు సభ్యులతో కూడిన సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేయవచ్చు. సెషన్‌కమిటీలో ఎక్కువ మంది సభ్యులుంటారు. సామా న్యంగా పూర్ణసభాకమిటీ చాలా వరకు చర్చిస్తుంది. ఈ సభ పూర్ణసభాకమిటీగా సమావేశమయినప్పుడు లార్డ్‌చైర్‌మన్ (Lord Chairman of the Committes) దీనికి అధ్యక్షత వహిస్తాడు.

### 6.4.(8) ప్రభువులసభ-సంస్కరణలు :

ఈ శతాబ్ది ప్రారంభంనుంచి ప్రభువుల సభను రద్దుచేయాలని బ్రిటిష్ లేబర్ పార్టీ వాదిస్తున్నది. కాని లిబరల్ పార్టీ దీనిని రద్దుపరచ నవసరం లేదని, కొన్ని సంస్కరణల ద్వారా దీనిని సంస్కరించి ఎక్కువ ఉపయోగకరమైన సభగా రూపొందించవలెనని భావిస్తున్నది. ప్రభువులసభను రద్దుపరచవలెననే వారు ఈ విధంగా వాదిస్తారు: ఈ ప్రజాస్వామ్యయుగంలో ముఖ్యంగా ప్రజాస్వామ్యప్రభుత్వం అమలులో ఉన్న యునై టెడ్ కింగ్ డమ్‌లో ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించిన సనాతనమైన ఈ ప్రభువులసభ అసంబద్ధ మై నది. కుమారుడుకూడా తండ్రి మాదిరిగానే ప్రతిభావంతుడవునని అనుకోవటం అర్థ రహితము. ఈ సభాసభ్యులు ప్రజమోదం పొంది ఎన్నుకోబడిన వారుకారు. ఈ సభ్యులకు జన్మతః ప్రతిభ ఉందనుకొన్నా, ఫైనర్ అన్నట్లు నేటి ప్రపంచం ప్రజామోదం పొందని ప్రతిభావంతులను ప్రజాప్రతినిధులుగా అంగీకరించదు. పీరేజ్ బిల్లు (Peerage Bill)ను 1963లో ప్రవేశ పెడుతూ, లేబర్ పార్టీ నాయకుడు పాట్రిక్ గార్డన్ వాకర్ (Patrick Gordon Walker) ఈ సభను రద్దుచేయడం వారసత్వపు ప్రాతినిధ్యాన్ని తొలగించడానికి ప్రథమ సోపానమువంటిది అన్నాడు.

ఈ సభా సభ్యులకు సభా చర్చలలో ఆసక్తి పూజ్యము. 900 మందికి సభ్యత్వమున్న ఈ సభలో దాదాపు 60-70 మందికి మించి ఎప్పుడు సభకు హాజరు కారు. హాజరయిన వారిలో కూడా ఏ కొద్ది మందో తప్ప మిగిలినవారు చర్చలలో పాల్గొనరు. అట్లా పాల్గొన్న వారిలో కూడా చాలమంది మాజీ ప్రధానులు, రాజ కీయ నాయకులేగాని వారసత్వ ప్రభువులు ఈ చర్చలలో గణనీయమైన పాత్ర వహించడంలేదు.

ఇందులోని సభ్యులలో అధికసంఖ్యాకులు కన్సర్వేటివ్ పార్టీ అనుయా యులు. ప్రజాభిప్రాయం ఎట్లా ఉన్నప్పటికి వీరందరూ ఎటువంటి పరిస్థితుల లోనూ కన్సర్వేటివ్ పార్టీనే బలపరుస్తారు. ఆ పార్టీ నాయకుల ఇష్టానుసారమే ప్రవర్తిస్తారు.

ఇది ధనికుల దుర్గము అంటాడు రామ్సేమ్యూర్. పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు ఇందులో ప్రాతినిధ్యముంది. ఈ సభ్యులకు ఆర్థికసంబంధాలులేని ప్రధాన పరిశ్రమ అనేది ఏదిలేదు. ఇందులోని సభ్యులలో దాదాపు మూడవ వంతుకు పైగా దేశంలోని ప్రధాన పారిశ్రామిక సంస్థలకు డైరెక్టర్లు, వారికి కన్సర్వేటివ్ పార్టీ ప్రముఖ నాయకులతో వ్యాపార, వివాహ తదితర సన్ని హిత సంబంధాలున్నాయి. ఇట్లాంటి సభ్యులున్న ప్రభువులసభ ఏనాటికీ అభ్యుదయకరమైన కార్యక్రమాన్ని చేపట్టలేదు. అభివృద్ధినిరోధకశక్తులను అరికట్ట లేదు.

శాసన నిర్మాణంలో కూడా ఈ సభకు నిర్దిష్టమైన అధికారాలు లేవు. అన్ని విధాలా అసందర్భంగా ఉన్న ఈ సభలోని సభ్యుల హెూదాలను కాపాడమం టానికి, సభను నిర్వహించడానికి ప్రజలడబ్బు వినియోగమవు తున్నది. ధనిక వర్గాలకు, మతైకశక్తులకు ప్రాతినిధ్యం వహించే ఈ ప్రభువులసభ ప్రజా స్వామ్యంలో మారుతున్న సమాజ అవసరాలకు, కోర్కెలకు అనుగుణంగా ప్రజాభాహుళ్య క్షేమాన్ని పెంపొందింప జేసే పనులు చేయజాలదు. అందువల్ల బ్రిటిష్ ప్రజాస్వామ్యంలో దీనికి స్థానంలేదని, దీనిని రద్దుపరచాలని కొందరు వాదిస్తారు.

ప్రభువులసభ కొనసాగించటానికి కొందరు కింద వివరించిన కారణాలను పేర్కొంటారు. ఈ సభ కొన్ని శతాబ్దులుగా ప్రసిద్ధిగడించిన సంస్థ. గతంలో దీనికి ఉజ్జ్వలమైన చరిత్ర ఉంది. ఆ దేశ ప్రజలకు ఎన్నో క్లిష్టసమయాల్లో బాసటగా నిల్చి రాజరికపు అధికారాలను ప్రజలకు క్రమేణ అందించడానికి కృషి చేసిన సంస్థ. దీనిని

అంతమొందించాలని, ఈ సకాధికారాలలో తీవ్రమైన మార్పులు తీసికొనిరావాలని లేబర్ పార్టీ చేసిన ప్రయత్నాలు పూర్తిగా సఫలీకృతం కాలేదు. 1911 – 1949 లలో దీని అధికారాలను కొంతవరకు పరిమితం చేస్తూ చట్టాలను చేయడం జరిగింది. బ్రిటిష్ ప్రజలు దీనిని పూర్తిగా రద్దుచేయడానికి సుముఖులు కారు అనే విషయం స్పష్టమవుతున్నది. రాజరికాన్ని గాని, ప్రభువుల సభనుగాని రద్దు పరచడానికి ఏ బ్రిటిష్ పౌరుడు అంగీకరించడు. వాటి అధికారాలను కొంత మార్పుచేసి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సంస్కరించడానికి ఇష్టపడతాడు.

(The House of Lords is to be mended but not ended).

బ్రిటిష్ రాజ్యాంగంలోని ప్రతి సంస్థ కొన్ని శతాబ్దుల రాజ్యాంగ పరిణామ ఫలితమే. వారు రాజ్యాంగాన్ని సరికొత్తగా సృష్టించరు. అట్లాంటి నూతన సృష్టి వారి తత్వానికే వ్యతిరేకము. అందువల్ల చిరకాలంగా అమలులో ఉన్న సంస్థలను, వాటిలోని లోపాలను అవసరమైనంత వరకు సవరిస్తూ, కొనసాగిస్తారు. ఈ సభలో ప్రజాప్రాతినిధ్యాన్ని కల్పించడం వారి అభిమతంకాదు. ఇందులో ప్రజా ప్రాతినిధ్యం కల్గించిననాడు ఇది కామన్స్ సభకు ప్రతిపక్షంగా పోటీపడి, శాసన నిర్మాణంలో ప్రతిష్టంభన కలగ జేయగలదనే నమ్మకం వారికి ఉన్నది.

శాసనాలను రూపొందించే పార్లమెంట్ లో రెండు సభలుండడం ప్రయోజనకరమని చాతా, రాజ్యాలు ఎగువసభను కొనసాగిస్తున్నాయి. అందువల్ల బ్రిటన్లో ఈ ప్రభువులో సరను 1911లోను, 1948లోను రద్దుచేయకుండా సంస్కరించటం జరిగింది. ఆ తరువాత ఇది ప్రయోజనకరంగా వ్యవహరిస్తున్నదని భావింప జొచ్చినారు. అందువల్లనే లేబర్ పార్టీ దీనిని రద్దు చేయలేదు.

జాతీయమైన, ఆవేశపూరితమైన ప్రజల ఉద్వేగాలకు ఆవేశకావేషాలకు లోనయ్యే దిగువసభ సూచించే మౌలికవిధానాలను కొంతకాలమైనా నిరోధించే భక్తి మరొకటి ఉండటం అవసరమే. కామన్‌సభ అతివేగంగా పోయే మోటారు వంటిదైతే దానిని సురక్షితంగా గమ్యానికి చేర్చడానికి ఉపయుక్తమయ్యే బ్రేకు వంటిదే ప్రభువుల సభ.

ఈ సభాసభ్యులకు ఎన్నికల భయంలేదు. ప్రజాభిప్రాయాన్ని బట్టి నడచుకోవలసిన అవసరంలేదు. అందువల్ల ఈసభలో జరిగే చర్చలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఉంటాయి. కామన్స్ సభాసభ్యులకు ఈ అవకాశం తక్కువ.

అనుభవజ్ఞులైన రాజనీతిజ్ఞులు, మేధావంతులైన ఉన్నత కుటుంబీకులు, నిష్ణాతులైన న్యాయశాస్త్రకోవిదులు, శాంతికాముకులైన మతగురువులు సభ్యులుగా ఉన్న ఈ సభాచర్చలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో ఎంతో తోడ్పడతాయి. వీటివల్ల ప్రజలు ప్రభుత్వం ప్రభావితమౌతాయి. ఈ చర్చల విప్రభావం కామన్స్ సభసభ్యులపై, మంత్రిమండలిపై కూడా చెప్పుకోదగినంతగా ఉంటుంది.

ప్రభువులసభ పనిచేసే తీరుతెన్నులను పరిశీలిస్తే ఈ సభ బిల్లులను తయారుచేయడంలో, అందులోని అంశాలను చర్చించడంలో ప్రభుత్వవిధానాన్ని విమర్శించి సరిదిద్దడంలో నిర్మాణాత్మకమైన పాత్ర వహి స్తున్నదని చెప్పక తప్పదు. అందు నవల్ల ఉపయోగకరమైన ఈ సభను రద్దుచేయాలనటం సబబుకాదు.

ప్రపంచంలోని శాసనసభలలో మరెక్కడ కనుపించనంత ప్రతిభావంతుల సమూహం. ఈ ప్రభువుల సభలో చూడవచ్చునని ప్రముఖ బ్రిటిష్ రాజనీతి శాస్త్రవేత్త వాల్టర్ బ్లేజ్ హాట్ (Walter Bagehot) అన్నాడు. ఇందులో

మాజీ ప్రధానులు, దౌత్యోద్యోగులు, సైనికాధికారులు, విశ్వవిద్యాలయ ఆచా ర్యులు, వార్తాపత్రిక సంపాదకులు, పారిశ్రామికవేత్తలు మరెందరో ప్రతిభావంతులుంటారు. వీరందరు జాతీయ సమస్యలను సమగ్రంగా, స్వేచ్ఛగా స్వతంత్ర బుద్ధితో చర్చించి సముచిత నిర్ణయాలు చేస్తారు.

ఈ సభకు కొంత నైతిక బలమున్నదంటాడు బ్రైస్. సభలోని ఉత్తమ శ్రేణికి చెందిన బుద్ధిమంతులు దీనికి ఇటువంటి ప్రతిష్ఠ కలుగచేసినారు. అంతే నాక ఇందులోని ఒక విభాగం రాజ్యానికి సమున్నత న్యాయస్థానంగా పని చేయడం వల్ల ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రయివేట్ సభ్యులు ప్రవేశ పెట్టిన బిల్లులను ఈ సభలో విపులంగా చర్చిం చడంవల్ల కామన్స్ సభకు కొంత కార్యభారం తగ్గుతుంది. కామన్స్‌సభ ఆమోదించిన బిల్లును చర్చలలో కొంత జాప్యం చేయడంవల్ల ఆ బిల్లుపై ప్రజాభిప్రాయం వ్యక్తంకావడానికి తగిన అవకాశం లభిస్తుంది. ఈ కారణాలవల్ల ప్రభువులసభను అవసరమైనంత వరకు సంస్కరించి ప్రయోజనకరమైన సంస్థగా నిలవడమే ఉత్తమమని అభిజ్ఞుల అభిప్రాయము.

## 6.4 కామన్స్ సభ (House of Commons)

బ్రిటిష్ పార్ల మెంట్ లోని దిగువసభను హౌస్ ఆఫ్ కామన్స్ లేదా కామన్స్ సభ అంటారు. ఇది వాస్తవమైన ప్రజా ప్రతినిధుల సభ. దీని సభ్యుల సంఖ్య 630. వీరిలో 511 మంది ఇంగ్లండ్ నుంచి, 36మంది వేల్స్ నుంచి 71 మంది స్కాట్లండ్ నుంచి, 12 మంది ఉత్తర ఐర్లాండ్నుంచి ఎన్నిక చేయ బడతారు. ఈ ఎన్నికల నిమిత్తం దేశము ఏకసభ్య నియోజకవర్గాలు (Single member constituencies)గా విభజితమయింది. కామన్స్సభకు ప్రభువుల సభ కన్న ఎక్కువ అధికారాలు ఉన్నాయి. ఈ సభ నెలకొల్పిన సంప్రదాయాలు ఇతర ప్రజాస్వామ్య దేశాల శాసనసభలు చాలావరకు ప్రామాణికంగా గుర్తించి ఆచరిస్తున్నాయి. కమిటీద్వారా పార్ల మెంట్ పనిచేసే పద్ధతి ప్రథమంగా అమలు.. లోకి వచ్చింది ఈ సభతోనే.

### 6.4 (1) సభ్యుల అర్హతలు:

ఈ మధ్యనే 1-1-1970 నుంచి అమలులోకి వచ్చిన రాజ్యాంగశాసనం ప్రకారం వోటు చేయడానికి కనీస వయోపరిమితి 18 సం॥రాలని తీర్మానించడం జరిగింది. కాని వోటు ఉన్నా 21 సం॥రాలు వచ్చే వరకు కామన్స్ సభ సభ్యత్వానికి పోటీచేయటానికికానీ, జూరీలో సభ్యుడుగా ఉండటానికి కానీ హక్కులేదు. అదే విధంగా బ్రిటిష్ డొమీనియన్‌ల నుంచి ఇంగ్లండ్ లో నివాసమేర్పరుచుకొన్న వారు కూడా ఎన్నికలలో పాల్గొనవచ్చు. కింద ఉదహరించిన వారు ఎన్నికలలో పాల్గొనడానికి అనర్హులు. మతి స్థిమితం లేనివారు, దివాలా తీసిన వారు, నేరస్తులు, ఇంగ్లండ్, స్కాట్లండ్ లోని ఎస్టా బ్లిష్డ్ చర్చికి సంబంధించిన మతబోధకులు, రోమన్ కాథలిక్ మత గురువులు ప్రభువుల సభాసభ్యులు, క్రౌనే సేవలో ఉన్న ఉద్యోగులు, అంటే- 1957లో ఆమోదించిన కామన్స్ సభ అనర్హతల చట్టం ప్రకారం, న్యాయమూర్తులు, సైని కులు, పోలీసు ఉద్యోగులు, కామన్వెల్త్ లో సభ్యత్వం లేనటువంటి దేశాల శాసన సభ్యులు ఈ ఎన్నికలలో పోటీచేయడానికి అనర్హులు.

### 6.4 (2) సభా కాలపరిమితి:

సాధారణంగా కామన్స్ సభాసభ్యులు 5 సంవత్స రాలకొక పర్యాయం ఎన్నిక అవుతారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రధాని సలహాపై 5 సంవత్సరాలకాలవ్యవధి పూర్తిగాకముందే రాజు ఈ సభను రద్దుచేయవచ్చు.

అదేవిధంగా అత్యవసర పరిస్థితులలో సభాకాలపరిమితిని పొడి చెంచమని, కాలపరిమితి పూర్తిగాకముందే రద్దుచేయమని ప్రధాని క్రౌనుకు సలహా ఇవ్వవచ్చు. ఉదా :- 1910 డిసెంబర్ లో ఎన్నుకోబడిన కామన్స్ సభ 2014లో వచ్చిన మొదటి ప్రపంచయుద్ధం కారణంగా 1915లో రద్దవక 1918 వరకు దాని కాలపరిమితిక్ర క్రమేణ 5 దఫాలుగా పొడిగించడంజరిగింది.అదేవిధంగా 1935లో ఎన్నుకోబడిన కామన్‌సభను రెండవ ప్రపంచయుద్ధంవల్ల 1945 వరకు పొడిగించడం జరిగింది. 1929 జూన్లో ఎన్నుకొన్న కామన్‌సభను కొన్ని ప్రత్యేక పరిస్థితులవల్ల 1931 ఆగష్టున అంటే 2 సంవత్సరాలకే రద్దు చేసినారు.

### 6.4.(3) సభానిర్వహణ విధానము :

ఈసభ కనీసం సంవత్సరానికి ఒక పర్యాయం -సమావేశమై తీరవలె. ఎందువల్లనంటే సంవత్సరానికి ఒకమారు బడ్జెట్ను ఆమో -పించడం. కొత్త పన్నులు విధించడం, అత్యావశ్యకమైన శాసనాలను చేయడం - మొదలైన విధులను నిర్వహించవలసిఉంది. అందువల్ల సభాసమావేశం అక్టోబర్ లేదా నవంబర్ లో ప్రారంభమై కొన్ని నెలలపాటు జరుగుతుంది. 1947 - నుంచి ఈ సభాసమా వేశం ప్రతివారంలో మొదటి 5 రోజులు అంటే సోమవారం నుంచి శుక్రవారంవరకు జరుగుతాయి. సోమవారం నుంచి గురువారం వరకు మధ్యాన్నం 2 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతుంది. శుక్ర వారంనాడు ఉదయం 11గంటలనుంచి సాయంత్రం 4గంటలవరకు జరుగుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాత్రి అంతా సమావేశం కొనసాగి చర్చలు జరిగేవి. ఈ సభా కార్యక్రమాలను ఒక నిర్ణీతపద్ధతిలో కొన్ని నియమ నిబంధనల ప్రకారం జరిపే అధికారి స్పీకర్. చర్చనీయ విషయాలలోని ప్రతిఅంశానికి ఎంతెంత కాలాన్ని ఇవ్వవలెనో నిర్ణయించి ఆకాలవ్యవధి పూర్తి కాగానే చర్చ పూర్తి అయినా కాకపోయినా వోటింగ్ జరిపే పద్దతిని గిలెటన్ (Guillotine) పద్ధతి అంటారు. ఇది మొండిగా, సుదీర్ఘంగా వాదించ పూనుకొన్న ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలను పరిమితం చేసే ఆయుధము. కంగారూ ముగింపు (Kanga roo closure) పద్ధతిద్వారా నివేధిక దశలో ఉన్న బిల్లులోని ప్రధానాంశాలమీద వచ్చిన ముఖ్యమైన సవరణలపై చర్చ జరిపి, అప్రధానమైన సవరణలను (Amend cuments) వదలివేయడంజరుగుతుంది. ఈవిధమైన కంగారూముగింపు విధానం 1909 లో అప్పటి స్పీకర్ ప్రవేశ పెట్టినప్పటి నుంచి అమలులో ఉంది.

### 6.4.(4) సభ్యుల ప్రత్యేకాధికారాలు:

సభాకార్యక్రమాలకు ఎట్లాంటి అవరోధం కలగనీయకుండా ఉండడానికి సభ్యులకు, సభకు, కొన్ని ప్రత్యేక హక్కులు, అధికారాలు, ప్రత్యేక రక్షణలు (Immunities) ఇవ్వబడినాయి. (In the House of commons, the speaker formally claims from the crown their ancient and undoubted rights and privileges at the... of each parliament). ఉదా: సివిల్ నేరారోపణపై కోర్టులు విధించబోయే జైలుశిక్షలను సభా సమావేశాలకు రోజులముందు, సభా సమావేశాలకు తరవాత 40 రోజుల -వరకు విధించరాదసరవ సభాచర్చలలో సభ్యులకుపూర్తి స్వాతంత్ర్యముంది. రాణిని సభాపతిద్వారా కలుసుకోవడానికి హక్కు ఇవ్వడంజరిగింది. అదేవిధంగా సభాహక్కులకు భంగం వాటిల్లచేసేవారినిగాని, న్యూనపరచడానికి ప్రయత్నించి నటువంటి వారినిగాని, శిక్షించడానికి ఈ సభవారికి పూర్తిహక్కు ఉన్నది. సభా కార్యక్రమాలను నిర్ణయించుకోవడానికి సభకు పూర్తి స్వేచ్ఛఉంది.

### 6.4 (5) స్పీకర్ (Speaker):

కామన్స్ సభాధ్యక్షుడునిస్పీకర్ అంటారు. ఈయనను సభాసభ్యులు ఎన్నుకొంటారు. ఈయన సభాకార్యక్రమాలకు అధ్యక్షత వహించిన నిర్వహిస్తారు. స్పీకర్ లేకుండా సభాసమావేశాలు జరపడానికి వీలులేదు. స్పీకర్ మరణించినప్పుడు వెంటనే మరొక స్పీకర్‌ను ఎన్నుకొనందే సభాసమావేశాన్ని కొన సాగించడానికి వీలులేదు. ఈపదవి ఎంతో బాధ్యత, హెూదా, గౌరవం, హుందాలతో కూడినది. 1377లో ఎన్నికయిన సర్ థామస్ హంగర్ ఫోర్డ్ తొలిశాసన సభాధ్యక్షుడిగా వ్యవహరించినాడు. అప్పటినుంచి 18 వ శతాబ్ది అంతంవరకు రాజ నిర్ణయం చేసిన వ్యక్తినే సభాధ్యక్షునిగా ఎన్నుకునేవారు. కాని ఇప్పుడు సభా సభ్యులు వారిలో ఒక రినిస్పీకర్‌గా ఎన్నుకోవడం, ఆ ఎన్నికైన సభ్యుని ఆమోదించి నియమించడం నేటివిధానము. శాసన సభాధ్యక్షునికి సంబంధించి కొన్ని విశిష్టసంప్రదాయాలు ఏర్పడినాయి.

సభాధ్యక్షునిగా ఎన్నికయిన వ్యక్తి ఎన్నికయిన మరుక్షణంనుంచి తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవలె. ఏరాజకీయపార్టీతోను సంబంధం పెట్టుకోరాదు. ఆయన పోటీచేసే నియోజకవర్గంలో మరియే ఇతరవ్యక్తి ఆయనతో పోటీచేయడు. ఎన్నికల అనంతరం మళ్ళీఆయననే స్పీకర్‌గా ఎన్నుకొంటారు. సాధారణంగా ఆయన జీవితపర్యంతం, లేదా పదవికి రాజీనామా ఇచ్చేవరకు స్పీకర్గా వ్యవహరిస్తాడు. 18వ శతాబ్ది ప్రారంభంలో ఆన్సో తన నిష్పాక్షిక మైన నడవడిక ద్వారా సభావారిచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడి 34 సంవత్సరాలు ఆ పదవిని నిర్వహించినాడు. కాని ఆయన తరవాత వచ్చిన సభాధిపతులు ఈ సంప్రదాయాన్ని గట్టిగా నిలబెట్టుకోలేక పోయినారు. కాని ప్రస్తుతమున్న సంప్రదాయం ప్రకారం స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొంటున్నారు. స్పీకర్ ను ప్రభుత్వపక్షం, ప్రతిపక్షాలుకలిసి ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తున్నాయి.

స్పీకర్‌గా పనిచేస్తున్న వ్యక్తి పోటిచేస్తున్న నియోజక వర్గంనుంచి పార్టీ తన అభ్యర్థిని పోటికి పెట్టరాదు. 1935, 45, 55లలో ఈ సంప్రదాయాన్ని ఉల్లంఘించి స్పీకర్‌కు వ్యతిరేకంగా లేబర్ పార్టీతన అభ్యర్థులను పోటీ పెట్టింది. కాని ఆ నియోజకవర్గ ప్రజలు లేబర్ పార్టీ అభ్యర్థులకు ఓడించి స్పీకర్ పట్లతమకు గల ప్రగాఢ గౌరవ సద్భావాలను ప్రకటించినారు. స్పీకర్ ఏ పార్టితోను బంధంలేక పార్టీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించవలె. అయన సభా చర్చలలో పాల్గోరాదు. ఆయనకు నిర్ణాయక వోటు వేసేహక్కు ఉంది కానీ దానిని వినియోగించడం చాలా అరుదు.

### 6.5 (4.1) స్పీకర్ విధులు :

బ్రిటిష్ రాజ్యాంగ సంప్రభాకారులు, చట్టాలు కామన్స్ సభయొక్క స్టాండిగ్ ఆర్డర్ల (Standing orders) ప్రకారం సభాధ్యక్షుని విధులను మూడురకాలుగా విభజించవచ్చు. (1) ఈయన కామన్స్ సభకు ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. (The seaker speaks for the House and not to it) సభ గౌరవ ప్రతిష్ఠలను సంరక్షించడం, సభ ప్రత్యేకాధికారాల పరిరక్షణ, సభానిర్ణయాలను, తీర్మానాలను, ఆజ్ఞలను, నియమనిబంధనలను అమలుపరచటం ఈయన ప్రత్యేక బాధ్యత కామన్స్ సభ తరపున బ్రిటిష్ రాణికి విజ్ఞప్తులను సమర్పించడం ఈయనకర్తవ్యం. సభాసభ్యులు ఆయన ద్వారానే రాణిని కలుసుకోవచ్చు. సామూహికంగా సభ్యులందరు రాణిని కలుసుకోదలిస్తే ఆయన వారికి నాయకత్వం వహిస్తాడు. సభ తరపున అభినందనలుగాని, అభిశంసలను (Censure) గాని

తెలియజేస్తాడు. ప్రభువులసభకు కామన్స్ సభ ప్రేమోదించిన ఆర్థిక బిల్లులను సమర్పిస్తాడు.

(2) ఈయన కామన్స్‌సభలో ప్రముఖ కార్యనిర్వహణాధికారి. ఎన్నో పనులను సభతరఫున నిర్వహిస్తాడు. అవసరమైన వారంట్‌లను జారీచేస్తాడు. ఉదా :- సభలో ఒక స్థానము ఖాళీ అయినప్పుడు ఆస్థానాన్ని భర్తీ చేయవలిసిందిగా సభాధ్యక్షుని వారంట్ జారీ చేయమని సభవారుకోరవచ్చు. అదేవిధంగా సభాహక్కులను భంగపరిచిన నేరస్తులను సభకుహాజరు కావలెనని, అందుకు అవసరమైన సాక్షులను సభకు హాజరు చేయమని రక్షణసిబ్బందికి ఆజ్ఞనుజారీచేయవచ్చు. అప్పుడప్పుడు కొన్ని ముఖ్యమైన రాజ్యాంగం సంబంధమైన మహాసభలకు ఆయన అధ్యక్షత వహిస్తాడు. 1914లో బకింగ్‌హామ్ పాలెస్ లో జరిగిన రాజ్యాంగ మహాసభలకు అధ్యక్షత వహించినాడు.

(3) సభా కార్యక్రమాలను క్రమపద్ధతిలో క్రమశిక్షణతో నిర్వహించడం స్పీకర్ ముఖ్యకర్తవ్యము. గ్లాడ్‌స్టన్ అన్నట్లు శాసన సభాధ్యక్షుడు కామన్స్ సభను, సభ్యులనుంచి రక్షించవలె. (The Speakers first function was to defend the House against itself-Gladstone) సభ్యులుగాని ఇతరులుగాని సభా గౌరవానికి భంగం కల్గిస్తే తగుచర్య తీసికోవలసి ఉంటుంది. సభ్యులు క్రమ శిక్షణతో మెలిగేటట్లు, పార్లమెంట్లో అసభ్యకరంకాని భాషలో ప్రసంగిచేటట్లు స్పీకర్ చూస్తాడు. ఆ తరువాత సభలో మాట్లాడే వ్యక్తులకు అవకాశం వరసక్రమంలో నిర్ణయించవలసిఉంది. ప్రభుత్వం చర్చలకుగాని, ప్రశ్నలకుగాని సముచిత సమాధానం ఈయకపోతే ఈయన ప్రభుత్వంచేత చెప్పిస్తాడు.

### 6.4.6 కామన్స్ సభ విధులు :

కామన్స్ సభ విధులను భాధ్యతలను స్థూలంగా మూడు రకాలుగా విభజించవచ్చు. (1) శాసన నిర్మాణము, (2) ఆర్థిక వ్యవహారాలు, (8) ప్రభుత్వం పై అజమాయిషి.

### 6.4.6 (1) శాసన నిర్మాణ విధులు :

బ్రిటిష్ పార్లమెంట్ ప్రధానకర్తవ్యం ప్రజల శ్రేయస్సుకు అవసరమయ్యే చట్టాలను రూపొందించడం. ప్రభువులసభ, కామన్స్‌సభ కలిసి చట్టాన్ని రూపొందిస్తాయి. శాసనసంబంధమైన బిల్లు ఏదై నా గాని, ఆర్థిక బిల్లునుగాని ఈ సభలో ప్రవేశ పెట్టవచ్చు. అట్లా ప్రవేశపెట్టబడిన ప్రతిబిల్లు మూడు రీడింగ్‌లలో ఆమోదింపబడవలె. ఆ తరవాత అదే బిల్లును ఎగువసభకూడా మూడు రీడింగ్‌లలో ఆమోదించవలె. అప్పుడు ఆ బిల్లు రాణిసమ్మతిని పొందితే అది చట్టమవుతుంది. ప్రతి బిల్లును మూడు రీడింగ్‌లలో ఎందుకు ఆమోదించవలెనో కారణాలు చెప్పడం కష్టము. కాని ఇది మధ్య, యుగాలనుంచి అమలులో ఉంది. బిల్లు త్వరితగతిని తొందరపాటుతో అనేక దోషాలతో చట్టంగాకుండా నిరోధించడానికే ఈవిధానాన్ని ఏర్పాటు చేసిఉండ వచ్చు. అదే విధంగా రాజ్యాంగసంబంధమైన బిల్లులను, ప్రయివేట్ సభ్యులు, ప్రవేశ పెట్టిన బిల్లులను కామన్స్ సభ చర్చించి ఆమోదించవచ్చు.. ఈ సభకు అమలులో ఉన్న చట్టాన్ని సవరించడానికి, మార్పు చేయడానికి, లేదా కొన్ని భాగాలను రద్దుచేయడానికి హక్కు ఉన్నది. బ్రిటన్ అధీనంలో ఉన్న వలసరాజ్యాని లకు రాజ్యాంగ చట్టాలను కామన్స్ సభ రూపొందించవచ్చు.

**6.4.6(2) ఆర్థిక సంబంధమైన విధులు :**

డబ్బున్నవానిదే రాజ్యమనే తెలుగు నానుడి ప్రకారం ఏ ప్రభుత్వంలోనైనా డబ్బు ఎవరిచేతులలో ఉంటుందో వారి చేతులలోనే రాజ్యాధికారం ఉంటుంది. ఆర్థిక సంబంధమైన బిల్లులను ఈ సభలోనే తప్ప ఎగువసభఅయిన ప్రభువులసభలో ప్రవేశపెట్టరాదు. అట్లాంటి బిల్లును ఈ సభ మొత్తం ఒక కమిటీగా ఏర్పడి చర్చించి ఆమోదిస్తుంది. ఈ సభ వ్యయాన్ని మంజూరు చేయడంగాని కొత్త పన్నులను విధించడంగాని, రాణి అనుమతి లేనిదే చేయరాదు. అంటే ప్రభుత్వం కోరిక మీద ఇట్లాంటి వ్యయాన్ని చర్చించి ఆమోదించవచ్చు. అంటే ఆర్థిక బిల్లులను సభలో ప్రవేశపెట్టే హక్కు మంత్రి వర్గానికే ఉంది.

1911 లో ఆమోదించిన పార్ల మెంట్ చట్టం ప్రకారం కామన్స్ సభ ఆమోదించిన ఆర్థిక సంబంధమైన బిల్లు పార్లమెంట్ సమావేశం సమాప్తం కావడానికి ఒక నెల ముందుగా ప్రభువులసభకు పంపవలె. ఆ తరవాత రాణిగారి సమ్మతి ద్వారా ఆబిల్లు అమలులోకి వస్తుంది. ఈ నెలరోజుల వ్యవధిలో ప్రభువులు సభ ఆ ఆర్థిక సంబంధమైన బిల్లును ఆమోదించి నప్పటికి, నిరాకరించినప్పటికీ, వాటితో నిమి త్తంలేకుండానే ఆ బిల్లు రాణిసమ్మతిని పొందుతుంది. అంటే ఆర్థిక సంబంధమైన బిల్లులను ఆమోదించడంలో ప్రభువులసభ ఒక నెలరోజులు మాత్రమే జాప్యంచేయగలదు. ఆర్థికసంబంధమైన బిల్లులపై కామన్స్ సభదే అంతిమ నిర్ణయము.

బడ్జెట్‌ను స్థూలంగా చర్చించి ఆమోదించడం కామన్స్ సభ ప్రధానవిధి బ్రిటిష్ ఆర్థిక మంత్రి ఛాన్సలర్ ఆఫ్ ది ఎక్స్ చెకర్ (Chancellor of the Exchequer) ప్రభుత్వపు సాలుసరి ఆదాయవ్యయాలను సూచిస్తూ కొన్ని ప్రతి పాదనలను చేస్తాడు. బడ్జెట్ పై చర్చను ఆయనే ప్రారంభిస్తాడు. బడ్జెట్‌లో ప్రతి ప్రభుత్వవిభాగానికి అయ్యే సాలుసరిఖర్చు డిమాండ్ రూపంలో సూచించడం జరుగుతుంది.. ఉదా: విదేశాంగశాఖకు అయ్యే ఖర్చు ఆ శాఖ డిమాండ్ ను? అట్లాగే విద్యాశాఖకు అయ్యే ఖర్చు ఆశాఖ డిమాండ్‌గాను సూచించడం జరుగుతుంది. ప్రతిశాఖ డిమాండ్‌ను చర్చించి వోటింగ్‌కు పెడతారు. ఓటింగ్ అనంతరం అప్రోప్రియేషన్ బిల్లు (Appropriation Bill)లో డిమాండ్‌లను పొందుపరిచి పార్లమెంట్ ఆమోదిస్తుంది. ఆ తరవాత బడ్జెట్‌ను చర్చించి ఆమోదిస్తుంది. ఈ విధంగా ప్రభుత్వ వ్యయానికి సంబంధించిన భాగము, బిల్లు, పన్నుల ప్రతిపాదనలు కలిసి బడ్జెట్‌గా ప్రవేశ పెట్టబడి ఆమోదింపబడతాయి. ప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించిన సాంవత్సరిక నివేదికలు కామన్స్ సభకు సమర్పించవలె.

**6.4..6 (3) ప్రభుత్వంపై అజమాయిషీ :**

ప్రభుత్వంపై ఈ సభవారికి సంపూర్ణమైన, యదార్థమైన అప్రతిహతమైన అజమాయిషీ చేసే అధికారం ఉంది. సభవారి విశ్వాసమున్నంత వరకే మంత్రివర్గం అధికారంలో ఉంటుంది. ఎప్పుడైతే సభ వారు, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని (No-confidence motion) ఆమోదిస్తారో అప్పుడే మంత్రివర్గం పడిపోతుంది. బడ్జెట్ ను ప్రతిపాదించినప్పుడు కొన్ని పద్దులను నిరాకరించడం ద్వారా, కోత తీర్మానాల (Cut-motions) ద్వారా సభ వారు ప్రభుత్వాన్ని అదుపులో ఉంచుతారు. మంత్రులకు సంబంధించిన శాఖల నిర్వహణ తీరులపై ప్రశ్నలు వేసి సమాధానాలు కోరడం, తిరిగి అనుబంధ ప్రశ్నలను వేయడం, అభిశంసన తీర్మానం (Censure motion) ప్రవేశపెట్టడం, మొదలైన చర్యలద్వారా కామన్స్ సభ ప్రభుత్వాన్ని తనఅదుపాజ్ఞలలో ఉంచుకొంటుంది. మంత్రులందరు సభకు సమష్టిగా బాధ్యులై

నందువల్ల ఏ ఒక్కమంత్రి సభా విశ్వాసంకోల్పోయినప్పటికీ మంత్రులందరు రాజీనామాచేయవలె ప్రభు వుల సభకు మంత్రి వర్గంపై ఈ ఆధిపత్యంలేదు. పార్ల మెంట్ ప్రజా ప్రతినిధుల జాతీయ వేదిక (National platform) ప్రజలు ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విషయాలు కూలంకషంగా అక్కడ చర్చ చేయడానికి అవకాశముంది. ప్రతిపక్ష వర్గం ముఖ్యకర్తవ్యం ప్రభుత్వ పార్టీ విధానాలను ప్రయోజనాత్మకదృష్టితో విమర్శించి దేశపురోభివృద్ధికి తోడ్పడటం. ఈ విధంగా పార్లమెంట్ డిబేటింగ్ హౌస్‌గా వ్యవహరిస్తుంది.

### 6.4.7 విమర్శ:

రాజ్యాంగరీత్యా పార్లమెంట్ కు సార్వభౌమాధికార కార్య నిర్వాహకవర్గాన్ని అజమాయిషీచేసే అధికారమున్నప్పటికీ వాస్తవానికి ఈసార్వ భౌమాధికారాలన్నీ పార్లమెంట్లోని మెజారిటీపార్టీహస్తగతమైనాయి. ఈ మెజారిటీ పార్టీ నాయకత్వం వహించే మంత్రిమండలి ఈ అధికారాలను చెలా యిస్తున్నది. అందుకనే బ్రిటిష్ కాబినెట్ నియంతృత్వపు పోకడలను అను సరిస్తున్నదనే విమర్శ బహుళ ప్రచారంలోకి వచ్చింది. ఈ కాబినెట్ నియంతృ సత్వానికి పార్టీ క్రమశిక్షణ, పార్టీ విఫ్ (Whip) ఆదేశాన్ని పార్టీసభ్యులందరూ తూచా తప్పకుండా అనుసరించవలెననే సంప్రదాయం ముఖ్యకారణాలు.

పార్లమెంట్ చర్చించవలసిన బిల్లుల సంఖ్య చాలా హెచ్చుగా ఉన్నందున వాటిని చర్చించటానికి అవసరమైనంత సమయము సభ్యులకు లభ్యంకాకపోవడంవల్ల ప్రతిబిల్లును ఒక ప్రత్యేక కమిటికి నివేదించడం, కమిటీవారు ఆ బిల్లుపై చేసిన సిఫార్సులను స్థూలంగా చర్చించి ఆమోదించడం ఒక బలమైన సంప్రదాయమైంది. అందువల్ల పార్లమెంట్ అధికారాలు కొంతవరకు కమిటీలకు వినియోగించడం (Delegate) జరిగింది.

ఆర్ధికసంబంధమైన హక్కులను రాజ్యాంగం పార్లమెంట్‌కు ప్రసాదించింది. కాని ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి ప్రకారం కాబినెట్ తయారు చేసి ప్రతిపాదించిన బడ్జెట్‌ను యథాతథంగా అనుసరిస్తున్నది. అంటే ఆచరణలో మంత్రిమండలి రూపొందించిన బడ్జెట్ పార్లమెంట్ మార్పుచేయలేదని తేలింది. ఈ కారణాలవల్ల పార్లమెంట్ అధికారాలు సన్నగిల్లి, సార్వభౌమాధికారం మంత్రిమండలి అధీనమయినదనడం సత్యదూరం కాదేమో!

(The growth of cabinet dictatorship has to a remarkable extent diminished the power and prestige of Parliament. But it proceedings of significance, made it appear that Parliament exists mainly for the purpose of maintaining or some what in effectivel criticising an all good but omnipotent caibnet and transferred the main discussions of political crises from parliament to platform and members Ramsay Mure.)

### 6.4.8. ప్రతిపక్షము (Her Majestys Opposition) :

కామన్స్ సభలోని ప్రతి పక్షం బ్రిటిష్ ప్రభుత్వయంత్రాంగంలో ఒక ప్రముఖమైన అంతర్భాగమున అది యునైటెడ్ కింగ్ డమ్‌కు ప్రత్యామ్నాయ ప్రభుత్వము. కామన్స్ సభలోని పార్టీల బలాబలాలలో ఏ మాత్రం మార్పువచ్చినప్పటికీ ప్రతిపక్షంవారు ప్రభుత్వాన్ని చేపట్టి రాజ్యంచేస్తారు. సాధారణంగా రాబోయే సాధారణ ఎన్నికలలో అప్పటివరకు ప్రతిపక్షంగావున్న పార్టీ ప్రభుత్వ లోపాలను వోటర్లకు నచ్చజెప్పి మెజారిటీ బలాన్ని గెల్చుకొనేందుకు ప్రయత్నిస్తుంది. అప్పుడు ప్రతి పక్షమే మెజారిటీ సంపాదించి ప్రభుత్వాధికారాలను చేపట్టి రాజ్యాన్ని ఏలు తుంది. ప్రతిపక్షనాయకునికి ప్రభుత్వనిధులనుంచి జీతం ఇవ్వడం జరుగుతుంది. అతడు విధులను

సక్రమంగా సంతృప్తికరంగా నిర్వహించడానికి జీతం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతిపక్షానికి ప్రధానకర్తవ్యం ప్రభుత్వవిధానాలు దేశహితానికి తోడ్పడేటట్లు చేయడమే. ప్రభుత్వం నిర్వహించే విధులకు అవరోధాలను, అభ్యంతరాలను కల్గించడం ప్రతిపక్ష లక్ష్యంగాదు. ప్రభుత్వకర్తవ్యనిర్వహణను నిరోధించడం గాక విమర్శించడమే దానికర్తవ్యము. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రతి పదం ప్రభుత్వకార్యనిర్వహణను నిరోధించవచ్చు. ప్రభుత్వవిధానాలను ప్రజలు ఆమోదించరని భావించినప్పుడు ప్రతిపక్షం ఒక చర్చనీయాంశాన్ని ప్రజాభి ప్రాయానికి నివేదించమని కోరవచ్చు.

ప్రతిపక్షం ఒక ఛాయా మంత్రివర్గా (Shadow Cabinet)న్ని ఏర్పరచుకొంటుంది. ఇందులోని సభ్యులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క పాలనాంశం ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వ పక్షం ఎన్నికలలో గెల్చి ప్రభుత్వాన్ని చేపట్టినప్పుడు అందులోని సభ్యులు అవే పాలనాంశాలకు సంబంధించిన శాఖలనే స్వీకరిస్తారు. ఆ పాలనాంశాలలో వారు నిష్ణాతులుగా ఉంటారు.

కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ప్రతిపక్ష విధానాలలో పెద్ద వ్యత్యాసం కన్పించదు. కొన్ని పర్యాయాలు వీరు తీవ్రవాదోపవాదాలకు, ఆవేశాలకు లోనయి కామన్స్ సభ వాతావరణాన్ని కలుషితం చేస్తుంటారు. యుద్ధకాలంలో ప్రతిపక్షం ప్రభుత్వానికి దేశరక్షణ కార్యక్రమాలలో చేదోడువాదోడుగా ఉంటుంది.

బ్రిటన్లో ప్రతిపక్ష నాయకునికి అన్ని ప్రధాన ప్రభుత్వ కార్యకలాపాలలో సముచిత స్థానం ఇవ్వడంజరుగుతుంది. విదేశాలు పర్యటించేటప్పుడు విదేశ రాజ్యాధినేతలు ఆయనను సగౌరవంగా చూస్తారు. ప్రధానికి ప్రతీపక్ష నాయకుని గురించి తెలిసినంతగా తన భార్యను గురించి తెలియదేమోననే రాజకీయ సూక్తి ఒకటి ఉంది.

నేటి ప్రజాస్వామ్య రాజ్యాలన్నింటిలోను ప్రతిపక్షం నిర్వహించవలసిన ప్రధాన కర్తవ్యం రోజురోజుకు సర్వాధికారాలతో తులతూగుతున్న ప్రభుత్వ పక్షాన్ని అదుపులో ఉంచడమే. రెండు పార్టీల విధానంలో ప్రతిపక్షం శక్తిమంతంగా పనిచేస్తుంది. బహుపక్ష విధానంలో ప్రతిపక్షాలు సమర్థవంతంగా పనిచేయకుండా ఉన్నాయి. మొదటినుంచి బ్రిటన్‌లో ప్రతిపక్షం చాలా శక్తిమంతంగా పనిచేస్తున్నది. ఈ విధానాన్నే బ్రిటిష్ వలస రాజ్యాల ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి.

పై విమర్శనుబట్టి పార్లమెంట్ అధికారం చాలమట్టుకు తగ్గి, కాబినెట్ నిరంకుశత్వం ఎక్కువైనదనే అభిప్రాయం ఏర్పడవచ్చు. కాని ఇది పూర్తిగా యధార్థం కాదు. కాబినెట్ అధికారాలు ఎక్కువయినట్లే; పార్లమెంట్ అధికారాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. కొత్త కమిటీలద్వారా పార్లమెంట్ వ్యవహరి స్తున్నది. ప్రజాభిప్రాయం ప్రకారం కాబినెట్ నడుచుకొనేటట్లు పార్ల మెంట్ ఒత్తిడి చేస్తుంది. పార్ల మెంట్‌కు ఉన్నతమైన, ప్రత్యేకమైన స్థానం ఉంది. దాని రాజకీయస్థానం కుంటుబడిందని అనుకోవడం సమంజసంకాదు. ఫార్లమెంటరీ ప్రభుత్వ విధానం ముఖ్యసూత్రం పార్లమెంట్ ఆధిపత్యమే. అందువల్ల రాజ్యాంగ సంప్రదాయాలను అతిక్రమించడానికి వీలుగాదు.

కామన్స్ సభలో మెజారిటీ విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రివర్గం రాజీనామా చేయకపోతే జరిగేదేమిటి? వెంటనే రాజ్యాంగరీత్యా చర్యలు తీసుకొనే వీలులేకపోవచ్చు, కాని పార్లమెంట్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిబిల్లు,

బడ్జెట్ వీగిపోతాయి. అందుచేత ప్రభుత్వానికి కావలసిన చట్టాలుగాని, ధనంకాని లభ్యంకావు. అంతేగాక ఇట్లాంటి ముఖ్యమైన రాజ్యాంగ సంప్రదాయాలను అతిక్రమిస్తే ప్రజానుకూలతను కోల్పోయి, వచ్చే ఎన్నికలలో ఓటమితప్పదనే భయం వారిని వేధిస్తుంది. అందువల్ల ప్రభుత్వం రాజ్యాంగ సంప్రదాయాన్ని గౌరవించక తప్పదు.

బ్రిటిష్ రాజు దాదాపు ఒక శతాబ్దానికిపైగా తన వీటో (Veto) అధికారాన్ని ఉపయోగించలేదు. అంటే పార్ల మెంట్ ఆమోదించిన బిల్లును రాజు వీటో చేయరాదనేది సంప్రదాయంగా రూపొందింది. ఈ సంప్రదాయాన్ని ఉల్లంఘిస్తే రాజ్యాంగ సంక్షోభ మేర్పడి రాజరికాన్ని రద్దుచేయమనే అందోళన చేసే పరిస్థితి ఏర్పడవచ్చు. కీత్ (Keith) అభిప్రాయం ప్రకారం సంప్రదాయాలు గౌరవించబడటం, వాటి ప్రయోజనాలవల్ల నేకానీ భయంవల్ల కాదు. లాస్కీ ఉద్దేశం వాటి అనుసరణ వాటి పవిత్రత తద్వారా ప్రజాభిమానం వల్లనే అని.

## 6.5 రాజు- రాజరిక ము (The King and the Crown)

17వ శతాబ్దికి పూర్వం ఇంగ్లీషు రాజ్యవ్యవహారాలలో రాజ్యాధికారం సంపూర్ణంగా రాజు చేతుల్లో ఉండేది. ఆయనకు తిరుగులేని నిరంకుశాధికారం ఉండేది. అతని, అధికారానికి ఎదురులేదు. అతని ఆజ్ఞ శాసన తుల్యము. రాజ్యాంగంపై అధిపత్యం సమగ్రము. అతడు దైవాంశసంభూతుడని కూడా ప్రజలలో విశ్వాసము ఉండేది.

కాలక్రమేణ కొందరు రాజులు ప్రజాక్షేమాన్ని విస్మరించి, స్వార్థపరులై నిరంకుశంగా, ప్రజాకంటకులవలె ప్రవర్తించినందువల్ల, ప్రజాప్రతినిధులలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. రాజు అధికారాన్ని వ్యతిరేకించే ఉద్యమాన్ని వారు లేవదీసినారు. ఆ ఉద్యమ ఫలితమే ఇంగ్లండ్ లో సార్వభౌమత్వము రాజుదా, పార్ల మెంటుదా అనే రాజ్యాంగ వివాదం ఉత్పన్నమయింది. ఈ ఉద్యమంలో ప్రజాప్రతినిధులను అణగదొక్కి తన నిరంకుశాధికారాన్ని రక్షించు కోవడానికి మొదటి ఛార్లెస్ అనే బ్రిటిష్ రాజు తన సైనిక బలాన్ని ప్రయోగించినాడు. దానిని ప్రజలు ప్రతిఘటించినారు. దాని పరిణామమే అంత ర్యుద్ధము (Civil War 1641). అందులో రాజు పూర్తిగా ఓడిపోయినాడు.

ప్రభుత్వ వ్యవహారాలపై పార్లమెంట్ ఆధిపత్యం ప్రతిష్ఠింపబడింది. 1688ని రక్తరహిత విప్లవము (Blood-less Revolution), పార్ల మెంట్ ఆధిపత్యాన్ని సుస్థిరం చేసింది. రాజు పార్లమెంట్‌కు బద్ధుడై, పార్లమెంట్ అభీష్టం ప్రకారం పాలించవలసి వచ్చింది. ఆ తరువాత కాబినెట్ మంత్రివర్గం రూపొందింది. ఆ కాబినెట్ రాజుకు రాజ్యాంగరీత్యా సలహాసంఘమై, రాజుపేర సర్వాధికారాలు చెలాయించే పాలనా వ్యవస్థ అయింది. రాజు నామమాత్ర పాలకుడుగా ప్రభుత్వాధికారానికి గౌరవచిహ్నంగా మాత్రమే మిగిలిపోయినాడు.

## 6.6.(1) రాజు - క్రౌన్ (King and Crown) :

రాజుకు, క్రౌనుమధ్య కొన్ని ప్రధానమైన వ్యత్యాసాలు ఉన్నాయి. 'రాజు' లేదా 'రాణి' ఇంగ్లండ్‌ను పరి పాలించే, ఒక ప్రత్యేక వ్యక్తికి సంబంధించి వాడిన పదము, 'క్రౌన్' (Crown) అనే పదాన్ని రాజపదవికి సంబంధించిన వ్యవస్థను గురించి విపులంగా తెలియజేయడానికి వాడతారు. ఒక ప్రత్యేక వ్యక్తి, తన జీవితకాలంలో రాజ పదవిలో ఉండి, అతడు వినియోగించే అధికారానికి చిహ్నమే 'రాజు', 'క్రౌన్' ఒక ప్రత్యేక వ్యక్తికి పరిమితంకాక ఆ వ్యక్తికి ముందు, ఆ పదవి నధిష్ఠించి అధికారం చెలాయించిన వ్యక్తులకు, ఆ తరవాత ఆ పదవిని చేపట్టబోయే వ్యక్తుల అధికారానికి సంబంధించి, నిరంతరంగా సాగే ఒక వ్యవస్థ. ఈ సునిశిత వ్యత్యాసము, కింది ఇంగ్లీషు

నానుడిలో వ్యక్తి కరింపబడింది. – రాజు దివంగ తుదై నాడు. రాజు అమరుడుగుగాక' (The King is dead, long live the King). దీనిని బట్టి మనకు స్పష్టమయిందేమిటంటే ఒక రాజు మరణించవచ్చు; కాని క్రౌన్ అవిచ్ఛిన్నంగా కొనసాగుతుందనే భావనను పై వాక్యం స్పష్టం చేస్తుంది. రాజుకు చావు ఉండవచ్చు గాని క్రౌన్‌కు చావులేదు. రాజు మరణించినా క్రౌన్ కర్తవ్యాలు ఒక క్షణకాలమైనా నిలిపివేయబడకుండా రాజు వారసుడు దాన్ని నిర్వహిస్తాడు. అంటే క్రౌన్ నిరంతరంగా, అనంతంగా, కొనసాగే వ్యవస్థ. ఆంగ్ల ప్రజలకొక ఆదర్శసంస్థ, కౌన్‌కు ఒక కృత్రిమవ్యక్తిత్వము (Artificial personality), ఒక ఊహాజనిత రూపము (Fictitious personality), న్యాయ సంబంధమైన రూపము (Juristic personality) ఉందని మన్రో మొదలైన రాజ్యాంగ ప్రవీణులు వర్ణించినారు.

క్రౌన్‌కు ఉన్న అధికారాలను రాజు వినియోగించడంలేదు. క్రౌన్ అధికారాలను ప్రజాప్రతినిధుల అభీష్టం ప్రకారం, అమలుజరపడంలో రాజు నామమాత్రంగా వినియోగపడుతున్నాడు. నేడు అధికారమంతా క్రౌన్ కే చెందినది. ఆ అధికారాన్ని 'రాజు, మంత్రి మండలి, పార్లమెంట్' కలిసి సమష్టిగా నిర్వహిస్తున్నాయి. అందుచేత 'క్రౌన్' అంటే రాజు, మంత్రిమండలి, పార్లమెంట్ కలసిన ఒక సమున్నత సమష్టి అధికారమండలి. అందువల్ల క్రౌన్ బ్రిటిష్ రాజ్యాంగానికి పునాది వంటిది.

“రాజరికం” అనేది ఒక సంస్థకావడంవల్ల కంటికి కనబడదు. రాజు ఒక వ్యక్తిగా కంటికి కనబడతాడు. రాజరికం రాజకీయాధికారానికి ఒక చిహ్నము (Crown is a symbol of political power). రాజరికం ఒక సంస్థ అనేఅభిప్రాయాన్ని బ్లాక్ స్టోన్ ఇట్లా వివరించినాడు: “హెన్రీ, ఎడ్వర్డ్ లేదా జార్జి (రాజుల పేర్లు) మరణించవచ్చు. కానీ రాజరికం వారి అనంతరం కూడా కొనసాగింది. (Henry, Edward or George may die, but the king survives them all).

### 6.6 (2) రాజరికము – వారసత్వపు హక్కు:

1688లో జరిగిన రక్తరహిత విప్లవ ఫలితంగా సార్వభౌమాధికారం ప్రజలలో ఉన్నట్లు, ఆ హక్కును వారు పార్లమెంట్ ద్వారా వినియోగించేటట్లు గుర్తింపబడింది. దానిని పురస్కరించుకొని బ్రిటిష్ పార్లమెంట్ 1701లో ఆమోదించిన వారసత్వ నిర్ణయ చట్టము (Act of Settlement) బ్రిటిష్ రాజరికము హనోవర్ వంశానికి చెందిన ప్రొటె స్టంట్ రాకుమారి సోఫియా వారసులకు చెందేటట్లు నిర్ణయించింది. ఆ తరువాత మొదటి ప్రపంచయుద్ధకాలంలో రాజరికం 'విండ్సర్' రాజవంశంలో ఉండేటట్లు నిర్ణయించబడింది. ఈ రాజవంశానికి చెందినవారు సింహాసన మధి ష్ఠించడానికి ప్రొటెస్టంట్ మతస్థులై ఉండవలెనని కూడా నిర్దేశించడం జరిగింది. ఈ చట్టం గుర్తించిన వారసులు ఈ వంశంలో లభించని పరిస్థితులలో కొత్త వారు సుని నిర్ణయించే హక్కు పార్ల మెంట్‌కే వదలివేసినారు.

1772లో ఆమోదించబడిన రాజరిక వివాహచట్టం (Royal Marriages Act) ప్రకారం రాజవంశంలోని వ్యక్తి ముఖ్యంగా సింహాసనానికి వారసుడుగా కాదగిన రాకుమారుడు తనకు 25 సంవత్సరాలు వచ్చేలోసల వివాహమాడదలిస్తే, ఆ వివాహానికి రాజుగారి సమ్మతి అవసరము. 26 సంవత్సరాలు దాటిన తరవాత రాజుగారి సమ్మతితో నిమిత్తం లేదు. కాని ఆ వివాహాన్ని గురించి అతడు ప్రీవీకౌన్సిల్కు ఒక్క సంవత్సరం ముందు నోటీసు ఇవ్వవలె. కాని ఆ వివాహానికి పార్ల మెంట్ సమ్మతించకపోతే ఆ వ్యక్తిని వివాహమాడరాదు. పార్లమెంట్ మాటను

జవదాటి వివాహమాడితే అతడు సింహాసన మధిష్ఠించే హక్కును కోల్పోతాడు. ఐదవ జార్జి చక్రవర్తి (Emperor George V) పెద్ద కుమారుడు ఎనిమిదవ ఎడ్వర్డ్ (Edward VIII) తండ్రినాటి ప్రభుత్వాభీష్టానికి వ్యతిరేకంగా, అంతకు ముందు రెండు పర్యాయాలు విడాకులిచ్చిన సిమ్సన్ సతిని (Mrs. Simson) వివాహం చేసుకోవడంవల్ల 10-12-1936న రాజ్యార్హ తను పరిత్యజించవలసి వచ్చింది. ఈ మధ్య ప్రస్తుతం ఇంగ్లండున్ను పాలిస్తున్న ఎలిజబెత్ రాణి సోదరి మార్గరెట్ రాకుమారి (Princess Margaret) అప్పుడే విడాకులిచ్చిన వివాహితుడైన 'పీటర్' టౌన్ షెండ్"ను వివాహమాడదలచింది. ప్రభుత్వమంగీకరించలేదు. ఆ వివాహాన్ని మానివేసి ప్రభుత్వమంగీకరించిన వేరొక వ్యక్తిని వివాహం చేసుకొన్నది.

రాజుగాని, రాణిగాని తన విధులను నిర్వహించలేనంత రుగ్మతకు గురిఅయినప్పుడు, సింహాసనా రూడుడైన వ్యక్తి మరణించి ఆ తరువాత వారసుడు మైనర్ గా ఉన్నప్పుడు ఒక సంరక్షకుని (Regent) పార్లమెంట్ నియమిస్తుంది

1953లో సంరక్షకత్వ చట్టం (Regency Act) ప్రకారం ఎలిజబెత్ రాణి భర్త అయిన ఎడింబరో ప్రభువును (Duke of Edinborough) ప్రథమ సంరచకునిగా, ఆయన తరవాత మార్గరెట్ రాకుమారిని సంరక్షకురాలిగా నియమించింది.

### 6.5.3 రాజరికపు ప్రత్యేకాధికారాలు (Royal prerogatives) :

రాజుకుగాని రాణికిగాని కొన్ని ప్రత్యేకాధికారాలున్నాయి. రాజుకూడా ఇతర పౌరులవలె సొంతఆస్తి ఏర్పరచుకొనే హక్కు ఉన్నది. బ్రిటిష్, రాజులు జారీ చేసే ప్రతి ఆజ్ఞపై బ్రిటిష్ కాబినెట్ లోని ఒక మంత్రి సంతకం చేస్తాడు. అట్లాంటి ఆజ్ఞ మంచిచెడుల గురించి వివాదాలు తలయెత్తినప్పుడు, ఆ మంత్రి బాధ్యత వహించి న్యాయస్థానానికి సమాధానం చెబుతాడు. అంటే- రాజును న్యాయస్థానంలో హాజరుపరిచి విచారించరాదు. ఆయనను నిర్బంధించడంగాని ప్రభుత్వ పన్నులు చెల్లించలేదని ఆస్తిని జప్తు చేయడంగాని రాజ్యాంగం అనుమతించదు.

### 6.5.4 క్రౌన్ అధికారాలు (Powers of the Crown):

రాజు అధికారాలు చాలావరకు చారిత్రకమైనవి. పూర్వ మొకప్పుడు రాజు చెలాయించిన అధికారాలే రాజు పేరిట పార్లమెంట్ ఆమోదంతో మంత్రివర్గం అమలు చేస్తుంది.

రాజు తన అధికారాలను మంత్రిమండలి సలహాపై అమలు జరుపుతున్నాడు గాబట్టి ఆ పేరుమీద జరిగిన ఏపనికి ఆయన బాధ్యుడుగాడు. రాజాజ్ఞ కింద మంత్రి సంతకంలేనిదే, అదిఅమలులోకి రాదు. అట్లాగే రాజాజ్ఞ కింద ఏ మంత్రి సంతకం చేస్తాడో అతడే ఆ ఆజ్ఞలోని మంచిచెడ్డలకు బాధ్యత వహిస్తాడు. అందువల్లనే 'రాజుతప్పుచేయలేడు ' (The king can do no wrong) అనే రాజకీయ సూక్తి ఉత్పన్నమయింది.

రాజు అధికారాలను మూడు రకాలుగా విభజించవచ్చు. (1) కార్యనిర్వహణాధికారాలు (Executive powers), (2) శాసనాధికారాలు (Legislative powers) (3) న్యాయాధికారాలు (Judicial powers)

### 6.5.4 (ఎ) రాజు - కార్యనిర్వహణాధికారాలు :

రాజు రాజ్యాధినేత, ఈయన రాజ్యా దీనికి అత్యున్నత కార్యనిర్వహణాధికారి. దేశంలోని అన్ని చట్టాలు

సక్రమంగా అమలుజరిగేటట్లు, ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమర్థవంతంగా పనిచేసేటట్లు రాజు పర్యవేక్షిస్తాడు. ప్రభుత్వానికి రావలసిన పన్నులను వసూలు చేయించి ప్రభుత్వాదాయాన్ని ప్రజాసంక్షేమ కార్యాలకు వినియోగపడేటట్లు చేస్తాడు.

ప్రధానమంత్రిని, మంత్రులను, న్యాయమూర్తులను, ప్రొటస్టంట్ మత గురువులను రాజు నియమిస్తాడు. ఆయన పదాతిదళ, నౌకాదళ, విమానదళాలకు సర్వసేనాధిపతి. ఆదళాల సేనాధిపతులను ఆయనే నియమిస్తాడు. ఒక్క న్యాయ మూర్తులను మినహాయించి మిగిలిన అధికారులను శిక్షించే అధికారం, పదవినుంచి తొలగించే అధికారం ఆయనకు ఉన్నాయి.

స్థానిక స్వపరిపాలనా సంస్థలైన బరోలు (%Borough) కౌంటిల (County) పాలనపై రాజు అజమాయిషీ చేస్తాడు. అదే విధంగా అన్ని పాలనాశాఖాధికారు లపై ఈయనకు తిరుగులేని అధికారం ఉంది. కాని ఈ అధికారాలన్నిటిని మంత్రి మండలి సలహాలపై రాజు వినియోగిస్తాడు. వాస్తవానికి మంత్రులే ఆయన పేరుతో అధికారాలనన్నిటిని చెలాయిస్తారు.

బ్రిటన్ విదేశ వ్యవహారాలను కూడా రాజు నిర్వహిస్తాడు. విదేశాలతో సత్సంబంధాలను నెలకొల్పడం ఆయన కర్తవ్యమే. ఇతరదేశాలపై యుద్ధ ప్రక టన చేయడం, శాంతి ఒడంబడికలను నెరపడమేగాక విదేశాలలో రాయవారు లను, దౌత్యాధికారులను ఆయనే నియమిస్తాడు. ఇతర దేశాల రాయబారుల, అధికార పత్రాలను అమోదిస్తాడు.

### 6.5.4 (బి) రాజు - కాసనాధికారాలు:

శాసన నిర్వహణాధికారం రాజుకు, పార్లమెంటుకు చెందిన సమష్టి అధికారము, పార్లమెంట్ లో ఆమోదింపబడిన ప్రతి చట్టమూ రాజానుమతి పొందవలె. అందువల్ల రాజును పార్లమెంట్ లో ఒక ప్రముఖభాగంగా చెప్పవచ్చు. పార్లమెంటును సమావేశపరచడం, దీర్ఘకాలంగా వాయిదా వేయడానికి, రద్దుపరచడానికి రాజుకు అధికారమివ్వడంజరిగింది. సాధారణ ఎన్నికల తరవాత, పార్లమెంట్ తొలిసమావేశంలో రాజు ప్రారంభోపన్యాస మిస్తాడు. ఆయన స్వయంగా ప్రభువుల సభాభవనంలో సమావేశమయిన ప్రభువు అను, కామన్స్ సభ్యులను ఉ ద్దేశించి ప్రసంగిస్తాడు. ఈ ప్రసంగంలో జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రభుత్వ విధానాలను గురించి ఆయన ప్రకటిస్తాడు. ఈ ప్రసంగాన్ని మంత్రి మండలే తయారుచేస్తుంది..

పార్ల మెంట్ ఆమోదించిన బిల్లులు రాజుగారి ఆమోదాన్ని పొందవలె. అంటే ఇష్టం లేని బిల్లును వీటో చేయవచ్చు. కాని ఈ అధికారం 1707 నుంచి నేటి వరకు ఏ ఇంగ్లీషు రాజు వినియోగించలేదు. అందువల్ల ఈ వీటో అధికారం నామమాత్రంగానే మిగిలి పోయింది.

ప్రస్తుతం పార్లమెంట్ ఆమోదించిన బిల్లులకు రాజు స్వయంగా సమ్మతిని తెలియజేయడం లేదు. ఆయన స్థానే ఆయనచే నియమితులైన ఐదుగురు రాయల్ కమిషనర్లు రాజసమ్మతిని తెలియజేస్తారు.

రాజు, కొన్ని ముఖ్య విషయాలపై పార్లమెంట్ కోరిక ప్రకారం కొన్ని ఆర్డర్స్ ఇన్ కౌన్సిల్ (Orders-in Council) తన సలహా సంఘమైన ప్రీవీ కౌన్సిల్ ద్వారా జారీ చేయవచ్చు. ఇట్లాంటి శాసనాలలో కొన్ని బ్రిటిష్ మంత్రిమండలి

కోరిక మేరకు రూపొందించబడినాయి. మరికొన్ని పార్ల మెంట్ కోరిక మీద రూపొందించబడినాయి.

### 6.5.4 (సి) న్యాయ నిర్వహణాధికారాలు :

ఒకప్పుడు రాజు న్యాయసంబంధమైన వివాదాలన్నింటిలో అంతిమ నిర్ణయాన్ని చేసే ప్రధానన్యాయనిర్ణేతగా వ్యవహరించేవారు. దిగువ న్యాయస్థానాల నుంచి వచ్చే అప్పీళ్ళకు ఈయవదే ఉన్నత న్యాయస్థానంగా ఉండేది. కాలక్రమేణ ఈ అధికారం బ్రిటిష్ హైకోర్టులోని కింగ్స్ బెంచి (Kings Bench) డివిజన్ లేదా క్వీన్స్ బెంచ్ డివిజన్‌కు బదిలీ చేయడం జరిగింది.

నేడు ఇంగ్లండ్ లో ప్రభువులసభ సమున్నత న్యాయస్థానంగా వ్యవహరిస్తున్నది. అందువల్ల రాజు స్వయంగా వివాదాలను లేదా అప్పీళ్ళను విచారించే విధానం అమలులో లేదు. అంతేగాక ఇంగ్లండ్ లో న్యాయస్థానాలకు న్యాయమూర్తులకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వబడింది. అందువల్ల న్యాయమూర్తులు మంత్రిమండలి, పార్లమెంట్ అదుపు ఆజ్ఞల నుంచి విముక్తులై నారు. అయినప్పటికీ న్యాయమూర్తులను మంత్రిమండలి సలహాపై నియమిస్తారు. ఈ నియామకంలో రాజుకు, ప్రభువుల సభకు సభాపతియైన లార్డ్ ఛాన్సలర్ సలహాదారునిగా వ్యవహరిస్తాడు. ప్రీవీకౌన్సిల్ యొక్క జుడిషియల్ కమిటీ విచారించిన అప్పిళ్ళలో న్యాయనిర్ణయాన్ని నేటికీ రాజేచేస్తాడు. ఈ ప్రీవీ కౌన్సిల్ బ్రిటిష్ వలస రాజ్యాలలోన్ని ఉన్నత న్యాయస్థానాలపై అప్పీళ్ళ – న్యాయస్థానంగా (Court of appeals) వ్యవహరిస్తుంది.

క్రిమినల్ కోర్టులు నేరస్తునిపై విధించిన శిక్షను తగ్గించవచ్చు, పూర్తిగా క్షమించి రద్దుచేయవచ్చు, ఒకరమైన శిక్షను మరో రకమైన శిక్షగా మార్చవచ్చు. " రాజకీయ నేరస్థులందరికి ఒకేసారి సర్వదమను (Amnesty) ప్రకటించి వారిని విడుదల చేయవచ్చు.

ఈ అధికారాలేకాక రాజుకు మతసంస్థల నిర్వహణాధికారాలు, ఇతర గౌరవబిరుదులు, హెూదాలు ఇచ్చే అధికారాలు ఉన్నాయి.

ఇంగ్లండ్ రాజు ఇంగ్లీష్ చర్చికి అధిపతి. ముఖ్యమైన ఆర్చిబిషప్‌లను, బిషప్‌లను నియమించవచ్చు. చర్చికి సంబంధించిన వివాదాలను పరిష్కరించటంలో అతడు ఉన్నతాధికారిగా వ్యవహరిస్తాడు. చర్చికి సంబంధించిన జాతీయ సమావేశాలను ఏర్పరుస్తాడు. మతరక్షణకు సర్వవిధాలా దోహదమిస్తాడు.

అర్హులైన వ్యక్తులకు తగిన బిరుదులు, హెూదాలు, పతాకాలు ప్రదానం చేస్తాడు. ఎగువసభలో నూతన ప్రభువులను అవసరమైనప్పుడు నియమిస్తాడు. నైట్ హుడ్ (knighthood) ఇచ్చి వివిధరంగాలలోని వ్యక్తులను గౌరవిస్తాడు.

పైన పేర్కొన్న అధికారాలన్నిటినీ రాజు మంత్రిమండలి సలహాపై మాత్రమే చెలాయిస్తాడు. మిగిలిన రాజ్యభారమంతా మంత్రులపై ఉంచినా దిగువ విషయాలలో రాజు స్వయంగా వ్యవహరిస్తాడు. (1) సాధారణ ఎన్నికల అనంతరం ప్రధానమంత్రికాబోయే నాయకుని, తానే స్వయంగా నిర్ణయించి ఆహ్వానించి నియమిస్తాడు. (2) విదేశాలనుంచి వచ్చిన రాయబారులను గుర్తి స్తాడు. (3) కామన్స్ సభాధ్యక్షుడైన స్పీకర్ ఎన్నికను ఆయన స్వయంగా ధృవపరుస్తాడు. (4) అదే విధంగా లార్డ్ ఛాన్సలర్ నియామకం ప్రభుత్వంలోని ప్రధాన కార్యనిర్వహణాధికారుల నియామకం ఆయనే స్వయంగా చేస్తాడు. (5) దేశంలో రాజకీయ పార్టీలమధ్య స్పర్థలు

భేదాభిప్రాయాలు కల్గినప్పుడు ఆ నాయకులను పిలిచి, వారితో మాట్లాడి వారిమధ్య రాజీకుదిర్చి రాజకీయ సంక్షోభాన్ని తొలగిస్తాడు.

ఆయన ఏ రాజకీయ పక్షానికి చెందకపోవడంవల్ల అన్ని పార్టీల రాజకీయనాయకులు ఆయన సలహాలను శ్రద్ధతో అలకించి పాటిస్తారు.

**6.5.5 బ్రిటిష్ రాజరికము దాని భవిష్యత్తు:**

ఆధునికకాలంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానానికి బలమైన పునాదులు వేసిన మొదటి రాజ్యం బ్రిటన్. అంతేగాక ఇతర ప్రజాస్వామ్యరాజ్యాలు బ్రిటన్ ను ఆదర్శప్రాయి మైన ప్రజారాజ్యంగా గుర్తించినాయి. ప్రభుత్వయంత్రాంగము, పార్ల మెంట్ కూడా ప్రజాప్రతినిధులవల్ల సమర్ధవంతంగా నిర్వహింపబడుతున్నది. అందువల్ల క్రౌన్ అధికారాలు, బాధ్యతలు మంత్రిమండలి నిర్వహించే పరిస్థితి వచ్చింది.

సాధారణంగా ప్రజాస్వామ్యవిధానం అమలులో ఉన్న రాజ్యాలలో రిపబ్లిక్ ప్రభుత్వవిధానము రూపొందించడం ఒక సంప్రదాయము. ఇంతఉత్తమ ప్రజాస్వామ్య జీవన విధానాన్ని అనుసరించిన బ్రిటన్ లో రిపబ్లిక్ విధావం ఎందుకు అమలులోకి రాలేదు? ప్రాచీన రాజకీయ సంప్రదాయాలకు నిలయమైన రాజరికము ఎందుకు రద్దు చేయబడలేదనే ప్రశ్న సాధారణంగా ఉత్పన్నమవుతుంది. బ్రిటిష్ రాజకీయ చరిత్ర పరిశీలించిన విక్టోరియా మహ రాణి పరిపాలనాకాలంలో రాజరికాన్ని రద్దుచేసి రిపబ్లిక్‌ను స్థాపించాలనే ఒక ప్రజా ఉద్యమము తలఎత్తింది. కాని అప్పటి పరిస్థితులలో అది ఆచరణసాధ్యం కాలేదు. ప్రస్తుతం ప్రజలలో రాజరికాన్ని రద్దుచేయాలనే కోరికలేక పోగా రాజరికాన్ని యథాతథంగా కొనసాగించవలెననే ప్రబలమైన కోర్కె ఉన్నది ఈనాటి ప్రజలకు రాజరికం లేని రాజ్యం ఊహకందని సత్యము.

ఈనాడు ఇంగ్లండ్ ప్రజలు బ్రిటిష్ రాజరికాన్ని తమ జాతి గౌరం ప్రతిష్ఠలకు చిహ్నంగా భావిస్తున్నారు. బ్రిటన్‌లోని పేద ప్రజలు, శ్రామికులు కూడా రాజరికంపట్ల భక్తి ప్రపత్తులను, శ్రద్ధాసక్తులను చూపిస్తున్నారు 'ట్రేడ్ యూనియన్' కాంగ్రెస్' అధికారిక వారాపత్రికులుకూడా రాజరికానికి రాజకుటుంబానికి సంబంధించిన వార్తల ప్రకటనకు ప్రాధాన్యం ఇవ్వడంతో రాజరిక వ్యవస్థపట్ల ప్రజలకు ఎంత ఆదరాభిమానాలు ఉన్నాయో వ్యక్తమ తున్నది,

రాజరికం పట్ల ప్రజలకు ఇంత ఆదరాభిమానాలకు కారణాలలో కొన్ని చారిత్రకమైనవి, కొన్ని మానసిక ప్రవృత్తికి సంబంధించినవి, మరికొన్ని ప్రయోజనాత్మకమైనవి ఉన్నాయి.

1957వ సంవత్సరంలో లార్డ్ ఆల్ ట్రించమ్ (Lord Altrinchem) ఎలిజిబెత్ రాణిని గురించి విమర్శిస్తూ టెలివిజన్లో ప్రసంగించినాడు. ఆ ప్రసంగం పూర్తి చేసి బయటికిరాగానే సామాన్య ప్రజలలో ఒకవ్యక్తి అతనిని చెంపదెబ్బ వేసి రాణిని గురించి అవమానకరంగా మాట్లాడినందుకు ఇది నీకు బహుమానమన్నాడు. అనేకులు ఆగ్రహావేశపరులై అతనిని కాల్చివేస్తామన్నారు. మొత్తం మీద ఈ వివాదం రాజకీయాలలో ఒక పెద్ద సంచలనాన్ని తెచ్చింది. రాజరికాన్ని బలపరిచే ప్రజలకే విశేషమైన బలమున్నట్లు విదితమవుతుంది. ఆ విమర్శకుడు బహిరంగంగా క్షమార్పణ చెప్పుకోవలసివచ్చింది.

ఒక సామాన్య బ్రిటిష్ పౌరుని రాజరికాన్ని మీ దేశంలో ఎందుకు రద్దు చేయరని ప్రశ్నస్తే దానికి సమాధానంగా బ్రిటిష్ రాజవంశానికి ఆ సమాజంలో ఉన్న ప్రతిష్ఠ, రాణిపట్ల ప్రజలకున్న భక్తివిశ్వాసాలు అచంచలమైనవి కాబట్టి రాజరికాన్ని రద్దుచేయబూనడం రాజకీయ దుస్సాహసమవు తుందంటాడు.

రాణి, ఆమె భర్త, రాకుమారులు, రాకుమార్తెలు ప్రజలకు కట్టుబాట్లలో ఆచార వ్యవహారాలలోను, వేషభాషలలోను ఒరవడిదిద్దే ఆదర్శప్రాయులు. 1939లో మార్గరెట్, రాకుమార్తెలు కొన్ని రోజులు సాయంత్రం వాహ్యాళి వెళ్ళేటప్పుడు టోపీలను తీసివేసి వెళ్ళేవారు. వారినిచూసి ఇంగ్లీషు బాలబాలికలు టోపీలను ధరించడం మానివేసినారట. దీనివల్ల టోపీ పరిశ్రమ దెబ్బతిని, ఆ పారిశ్రామికులు రాణిని కలుసుకొని వారి పరిశ్రమను ప్రోత్సహించవల సిందిగా ఆర్థించినారు. ఆ తరవాత రాణి తన బిడ్డలను షికారు వెళ్ళేటప్పుడు టోపీలు ధరించమని కోరింది. వారిని చూచి ఇతరులు కూడా టోపీలు ధరించినారు. ఆ పరిశ్రమకు తిరిగి తగిన ప్రోత్సాహం లభించింది. ఈ ఉదాహర ణను బట్టి రాజవంశానికి ప్రజలపై సాంఘికంగా ఎంత ప్రభావమున్న దో తెలుస్తున్నది.

రాజవంశీయులు దేశంలోని వివిధసభలలో సమావేశాలలో పాల్గొని ప్రజలను ఉత్తేజితులను చేస్తుంటారు. పట్టాభిషేక మహోత్సవాలు, రజితోత్సవాలు రాజరికానికి సంబంధించిన ఉత్సవాలలో వివిధ పార్టీనాయకులు, మతాధిపతులు ఆ సమావేశాలలో పాల్గొని వారికున్న రాజకీయ ఆర్థిక సాంఘిక వ్యత్యాసాలను విస్మరించి ఐక్యభావాన్ని ప్రదర్శిస్తుంటారు. అందువల్ల రాజరికము విభిన్న వర్గాల, పార్టీల, ప్రజలమధ్య జాతీయైక్యతను పెంపొందింపజేసే జాతీయ – సమైక్యతావ్యవస్థగా గుర్తింపబడింది.

రాణి బ్రిటిష్ ప్రజల సమైక్యతకు దోహదం చేయడమేగాక బ్రిటన్‌కు, ఇతర కామన్ వెల్త్ రాజ్యాలమధ్య స్నేహవారధివలె వ్యవహరిస్తున్నది. అందువల్ల ఈ భిన్న వ్యవస్థల మధ్య స్నేహ సుహృద్భావాలను పెంపొందించే మైత్రీ బంధంగా రాజరికం రూపొందింది.

ఇంగ్లీషు రాజరికాన్ని రద్దుచేసి బ్రిటన్‌ను రిపబ్లిక్ గా ప్రకటిస్తే, బ్రిటన్కు ఇతర రాజ్యాలకు మధ్య సత్సంబంధాలు దెబ్బతింటాయని డైసీ అభిప్రాయము, న్యూజిలాండ్, కెనడా, ఆస్ట్రేలియాలోని ప్రజలకు రాజరికాన్ని రద్దుచేసి దాని స్థానంలో ఒక రిపబ్లిక్‌ను రూపొందించడం ఊహాతీతమైంది. అందువల్ల రాజరికాన్ని రద్దుచేయడం, ఒక్క బ్రిటిష్ ప్రజల అభీష్టం ప్రకారమేగాక, తదితర బ్రిటిష్ డోమీనియన్‌ల వలసలలోని ప్రజల ఇష్ట ప్రకారం జరగవలసి ఉంది.

రాజరికాన్ని రద్దుచేసినా బ్రిటన్లో పార్లమెంటరీ ప్రభుత్వం అమలులో ఉంది. కాబట్టి రాణి స్థానంలో ఎన్నుకొనబడే అధ్యక్షుడు నామమాత్రమైన అధి పతిగానే ఉండగలడు. ఎందుకంటే పార్లమెంటుకు బాధ్యతవహించే మంత్రి మండలికి అమెరికా అధ్యక్షుని వంటి సర్వాధికారాలు గలిగిన అధ్యక్షునికి పొస గదు. బకింగ్‌హామ్ రాజభవనంపై, రాజవంశీయులపై ధనం అధికంగా వ్యయ మవుతున్నదనే ఆరోపణ అర్థరహితమైంది. ఇంతకంటె ఎక్కువ ఖర్చు ప్రెసి డెంట్ ఎన్నికకు, ఆయన జీతభత్యాలకు అవుతుంది. రాజరికాన్ని రద్దుచేసి అధ్యక్ష వ్యవస్థను స్థాపిస్తే, ప్రభుత్వానికి పొదుపు లేదు, ప్రయోజనం లేదు. ప్రజలలో, జాతిలో సమైక్యతాభావాన్ని పెంపొందించి తరతరాలుగా వస్తున్న ఉత్తమవ్యవస్థను కోల్పోయిన వారవుతారు.

రాజు కొన్ని ముఖ్యమైన వాధ్యతలను నిర్వహించవలసి ఉన్నది. ప్రధానంగా ప్రధాన మంత్రిని

నియమించడంలో తన సమయస్ఫూర్తిని, మేధాశక్తిని, విచక్షణాజ్ఞానాన్ని ఉపయోగించవలసి ఉంది. సామాన్య పరిస్థితులలో ప్రధాని నియామకం పెద్దసమస్య కాదు. కాని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రధానిని నియమించడంలో సాధక బాధకాలు చాలా ఉన్నాయి.

ఒక మంత్రి మండలి రాజీనామాచేసి మరో మంత్రి మండలి నియమింపబడబోయే ముందు, ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వ్యవహారాలన్నింటినీ రాజే స్వయంగా నిర్వహిస్తాడు. దేశంలోని వివిధ వర్గాలమధ్య స్పర్ధలు ఏర్పడినప్పుడు రాజు తన పలుకుబడిని, ప్రాబల్యాన్ని ఉపయోగించి ఆ వర్గాలమధ్య సయోధ్య కుదురుస్తాడు. 1884లో కామన్స్ సభ, ప్రభువుల సభలమధ్య తీవ్రాభిప్రాయ భేదాలు వచ్చినప్పుడు, విక్టోరియా మహారాణి వాటిమధ్య సమరస భావాన్ని కుదర్చడంలో కృతకృత్యురాలయింది. 1911 లో ప్రభువుల సభ అధికారాలను పరిమితం చేయడానికి ఉద్దేశింపబడిన చట్టంపై పార్లమెంట్ లోని రెండు సభల మధ్య తీవ్రాభిప్రాయ భేదాలు వచ్చినపుడు ఐదవ జార్జి చక్రవర్తి తన ప్రాబ ల్యాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించి ఆ రెండు సభలమధ్య విభేదాలను పరిష్క రించినాడు. 1931 లో రామ్సే మాక్డోనాల్డ్ (Ramsay MacDonald) ప్రధాన మంత్రిత్వం క్రింద జాతీయ ప్రభుత్వం ఏర్పడటానికి రాజు తగిన సహాయ సహ కారాలను అందించినాడు. మంత్రి మండలులు మారినా మారని వాడు రాజు. మంత్రి మండలి చర్చల సారాంశాన్ని ఆయనకు ప్రధానమంత్రే నివేదిస్తాడు. అవసరమైనప్పుడు రాజు తన పూర్వానుభవాన్ని పురస్కరించుకొని మంత్రులకు ప్రధాన మంత్రికి సలహాలనిస్తుంటాడు.

బ్రిటిష్ రాజరికము రాజ్యవ్యవస్థకు ఒక స్థిరత్వాన్ని సమకూర్చే సంస్థ. నైతికంగా ఉత్తమ సంప్రదాయాలను, సాంఘికంగా ఉత్తమ ప్రవర్తనారీతు ఉత్తమ అభిరుచులను కల్గిస్తుంది. అందుకే రాజు బకింగ్ హామ్ రాజభవనంలో, క్షేమంగా ఉన్నంత కాలం ప్రజలు నిశ్చింతగా నిద్రపోవచ్చుననే ఇంగ్లీషు –(With the King in Buckingham Palace, people sleep- more quietly in their beds)

"ముఖ్యంగా ప్రజాస్వామ్య పరిపాలనా విధానానికి రాజు ప పరిస్థితుల లోను అడ్డురాడు". అతనికి నామమాత్రంగా మాత్రమే అధికారాలు ఉండటంవల్ల పార్ల మెంట్,మంత్రిమండలివలెశాసించలేడు. (The king reigns but does not govern") "మాటలు నావికాని చేతలన్నీ నా మంత్రులవే" అని రాజుకు సంబం ధించిన నానుడి రాజుయొక్క నిష్పత పాతాన్ని తెలుపుతుంది. (My words are my own, my acts are my ministers). అతని హక్కు, ప్రోత్సహించే హక్కు, హెచ్చరించే హక్కు మాత్రమే. (Right to be consulted, right to encourage, and right to warn). ఎడ్వర్డ్ జెంక్స్ (Edward Jenks) అభిప్రాయంలో బ్రిటిష్ ప్రభుత్వ వ్యవహారాలకు రాజు వ్యక్తిగతంగా ఒక హొదాను, హుందాతనాన్ని ఇస్తాడు. సాధారణంగా సామాన్య ప్రజలకు, పార్లమెంట్, మంత్రిమండలి తదితర వ్యవస్థలు ఊహకందని విషయాలు. ఈ వ్యవస్థలనన్నీ ఒక వ్యక్తి రూపంలో చూడడం ప్రజలకు సులభసాధ్యము. అందుకే రాజవంశీయులను అనేక ఉత్సవాలలో ఊరేగింపులలో దర్శించటానికి ప్రజలు అసంఖ్యాకంగా వస్తుంటారు. తమ రాజకీయ వ్యవస్థలన్నీ వ్యక్తీకరింపబడిన ఆదర్శమూర్తిగా తమరాజును గురించి భావిస్తారు, ఎన్ని పర్యాయాలైనా సందర్శించడానికి ఇష్టపడతారు.

## 6.6. ప్రీ వీ కౌన్సిల్ (Privy Council)

బ్రిటిష్ రాణి మంత్రిమండలి సలహాపై అధికారంలో చాలాభాగం విని యోగిస్తుంది. కొన్ని అధికారాలను, విశేషాధికారాలను రాణి ప్రీవీకౌన్సిల్ సలహాపై వినియోగిస్తుంది.

బ్రిటిష్ రాజరికం' ఉద్భవించినప్పటి నుంచి రాజుకు కొందరు సలహా దారులుఉండేవారు. ఆ సలహాసంఘమే క్రమేణా ప్రీవీకౌన్సిల్‌గా ఆవిర్భవించింది. నార్మన్ రాజుల కాలంనుంచి అమలులో ఉన్న కింగ్స్ కౌన్సిల్ (Kings Council) కాలక్రమేణ ప్రీవీ కౌన్సిల్‌గా పరిణామం పొందింది. లంకాస్ట్రియన్ రాజుల కాలంలో పార్ల మెంట్ అధిపత్యం కిందికి ఈ ప్రీవీ కౌన్సిల్‌ను తీసికొనిరావలెననే ప్రయత్నం జరిగింది కాని అది విఫలమయింది. 16వ శతాబ్దిలో ట్యూడర్ రాజుల నిరంకుశ పాలనలో ప్రీవీకౌన్సిల్ అధికారాలు మరింత విస్తృతమైనాయి. రక్తరహిత విప్లవము (Bloodless Revolution, 1688) తరవాత రాజు ఆంతరంగిక సలహాదారులు అధికారాన్ని దశలవారీగా హస్తగతం చేసుకొని ప్రీని కౌన్సిల్ రాజకీయ ప్రాబల్యాన్ని క్రమంగా తగ్గించి నారు. ఈ అంతరంగిక సలహా దారులే మంత్రి మండలిగా రూపొందినారు. ప్రీవీ కౌన్సిల్ సభ్యుల సంఖ్య చాలా ఎక్కువ కావడంచేత రాజు దానిని తన సలహా సంఘంగా వినియోగించుకోడానికి ఇష్టపడక అందులోని ప్రముఖులను మాత్రమే తన అంతరంగిక సలహాదారులుగా గుర్తించి, వారి సలహా సంప్రదింపులపై పాలన సాగించినాడు.

### 6.6 (1) (ప్రివీ కౌన్సిల్ - ప్రస్తుత స్థితి :

ఇప్పుడుకూడా బ్రిటన్ ప్రీవీ కౌన్సిల్ పనిచేస్తున్నది. దీనిలో ప్రస్తుతమున్న సభ్యులు సుమారు 300. ఈ ప్రీవీ కౌన్సిల్ లో ప్రస్తుత కాబినెట్ మంత్రులు, మాజీ కాబినెట్ మంత్రులు, వేల్స్ రాకుమారుడు, ఎడింబరో డ్యూక్, ఇతర రాజవంశీయులైన డ్యూక్లు, ఆర్చిబిషప్'లు, లండన్ బిషప్, రాజనీతి, న్యాయశాస్త్రము, కళలు, విజ్ఞానశాస్త్రాలలో ప్రము ఖులుగా గుర్తింపబడి రాణిచే నియమితులైనవారు సభ్యులు. రాయబారులు, బ్రిటిష్ డొమీనియన్‌ల ప్రధానమంత్రులు, కామన్స్ సభాపతి కూడా ఇందులో సభ్యులే. ఈ సభ్యులను 'రైట్ ఆవరబుల్" (Right Honourable) బిరుదుతో పిలుస్తారు. స్తారు. నలుగురైదుగురు మంత్రులతో కూడిన ఒక సంఘం ప్రీని కౌన్సిల్ తరఫున పనిచేస్తుంది. 300 మంది సభ్యులతో కూడిన పీవీకౌన్సిల్. కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాజకుటుంబీ కుల వివాహాలను ఆమోదించడానికి, రాజు మరణానంతరం అతని వారసుని నియమించేటప్పుడు సమావేళమవుతుంది. ఈ కౌన్సిల్ సమావేశాన్ని కౌన్సిల్ క్లర్ (Council clerk) ఏర్పాటు చేస్తాడు. దీనికి రాజు అధ్యక్షతవహిస్తాడు. దీనికి కోరమ్ (Quorum) ముగ్గురు సభ్యులు. కానీ సంప్రదాయానుసారంగా కనీసం నలుగురై నా ఆహ్వానితులవుతారు. ఈ ప్రీవీకౌన్సిల్ చిన్న చిన్న కమిటీలుగా విభజింపబడుతుంది. ఇవి వివిధ విశ్వవిద్యాలయాలను పర్యవేక్షించడం, ప్రభుత్వంలోని కొన్ని పాలవా శాఖలను పరిశీలించడం, పార్లమెంట్ ఆదేశానుసారం కొన్ని కార్యాలను నిర్వహించడం, మొదలైన కర్తవ్యాలను నిర్వహిస్తుంటాయి.

### 6.7. ముగింపు :

ప్రీవీ కౌన్సిల్ కమిటీలలో అత్యంత ప్రధానమైంది న్యాయసంబంధమైన కమిటి (Judicial Committee of the Privy Council), ఇది 1833లో ఏర్పాటు అయింది. ఇది బ్రిటిష్ వలసలలోని న్యాయస్థానాల నుంచి అప్పీళ్ళను విచారించే ఉన్నత న్యాయస్థానము. కొన్ని కామన్‌వెల్త్ దేశాల నుంచి వచ్చే అప్పీళ్ళను కూడా ఇది విచారణ చేస్తుంది. లార్డ్ ఛాన్సలర్ (ప్రభువుల సభాపతి), మాజీ లార్డ్ ఛాన్సలర్, లార్డ్స్ ఆఫ్ అపీల్ (Lords of Appeal), ప్రీవీ కౌన్సిల్‌లోని మాజీ ప్రధాన న్యాయమూర్తులు, వలసరాజ్యాలలోని సమున్నత న్యాయస్థానంలోని ప్రధాన

న్యాయమూర్తులు ఇందులో సభ్యులు. ఉన్నత న్యాయస్థానం తీర్పు రాణికి ఇచ్చేసలహా రూపంలో ఉంటుంది. అట్లాంటి తీర్పును ఆమోదించి ప్రకటించే హక్కు రాణికి ఉన్నది. ఇంగ్లండ్ లోని ఇతర న్యాయస్థానాలకు ప్రీవీ కౌన్సిల్‌కు ఉన్న ముఖ్యభేదం ఏమంటే ఇతర న్యాయస్థానాలు, న్యాయనిర్ణయాన్ని రాణి ప్రమేయం లేకుండా చేస్తాయి. జుడీషియల్ కమిటీ మాత్రం న్యాయనిర్ణయంచేసి, ఈ నిర్ణయంప్రకారం వ్యవహరించవలసిందిగా రాణికి సలహాయిస్తుంది. రాణి ఆ విధంగా ఆచరిస్తుంది. మతసంబంధమైన వివాదాల విషయంలో అంతిమ అపీలు కోర్టు ప్రీవీ కౌన్సిల్ లార్డ్ శామ్యూల్ అభిప్రాయంలో ప్రీవీకౌన్సిల్, జుడిషియల్ కమిటీ ప్రపంచం లోని అత్యున్నత న్యాయస్థానంగా వర్ణించినాడు. (The judicial committee of the privy council is the most August tribunal in the world Lord Lowell).

## 6.8. స్వీయమదింపు ప్రశ్నలు

1) బ్రిటన్‌లో పార్లమెంటరీ వ్యవస్థ ఏ విధంగా ఆవిర్భవించిందో వివరించుము?
2) బ్రిటన్ పార్లమెంట్ అధికారాలు, విధులు వివరింపుము?
3) స్పీకర్ అధికారాలు, విధులు వివరింపుము?

## 6.9. ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| Dr. S.N. Dubey | : | World Constitutions. |
| C.A. Beard | : | American Government & Politics. |
| C.B. Munroe | : | The Government of United States. |
| H.J Laski | : | Parliamentary Government in England. |
| G.M. Coaster | : | Government of the Great Britian. |
| J.W. Ross | : | Modern British Government. |

# పాఠం -7

# బ్రిటిష్ మంత్రి వర్గము

**లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత బ్రిటన్‌లో మంత్రి వర్గం ఏ విధంగా ఆవిర్భవించిందో మరియు ఈ పరిణామక్రమంలో అభివృద్ధి చెందింది దాని అధికారాలు, విధులు తెలుసుకోవచ్చు. బ్రిటన్‌లో ప్రధాన మంత్రి అధికారాలు, విదులు, న్యాయశాఖ పనితీరు తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణక్రమం**

7.1. పరిచయం

7. 2. మంత్రివర్గము – చారిత్రక పరిణామము

7. 3. మంత్రివర్గము – మంత్రిమండలి.

7.4. మంత్రుల హెూదాలు

7.5 . మంత్రివర్గ ప్రదాన లక్షణాలు

- 7.5 (1) పార్టీ ప్రభుత్వము
- 7.5 (2) పార్లమెంట్ సభ్యత్వము
- 7.5(3) బాధ్యతాయుత మంత్రివర్గము
- 7.5(4) మంత్రిమండలి సమష్టి బాధ్యత
- 7.5(5) ప్రధానమంత్రి నాయకత్వం
- 7.5(6) రహస్యాల పరిరక్షణ

7.6. మంత్రివర్గ విధులు

- 7.6(1) కార్యనిర్వాహణ విధులు
- 7.6 (2) శాసన నిర్మాణ విధులు
- 7.6 (3) న్యాయ సంబంధ విధులు

7.7. మంత్రివర్గ నియంతృత్వము

7.8. కాబినెట్ పనిచేసే విధానం

7.9. కాబినెట్ కమిటీలు

7.10. ప్రధాన మంత్రి

7.11. న్యాయశాఖ

- 7.11(1) విశిష్ట లక్షణాలు
- 7.11(2) న్యాయస్థానాలు
- 7.11 (3) క్రిమినల్ కోర్టులు

7.11(4) హౌస్ ఆఫ్ లార్డ్స్
7.12. ముగింపు
7.13. స్వీయ మదింపు ప్రశ్నలు
7. 14. ఉపయుక్త గ్రంథాలు

## 7.1. పరిచయం

బ్రిటిష్ రాజ్యాంగంలో పార్లమెంటుకు బాధ్యతవహించే అధికారవ్యవస్థ మంత్రివర్గము. ఇది ప్రభుత్వవిధానాలను రూపొందించి సమర్థతతో అమలుపరిచి రాజ్యంలోని ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుంది. రాజ్యంలోని శాంతి భద్రత లను కాపాడి, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షిస్తుంది. ఇది పరిపాలనా యంత్రాం గంపై పూర్తి అజమాయిషీ చేస్తుంది. ఈ మంత్రివర్గానికి ఇన్ని అధికారా లున్నా పార్ల మెంటుకు లోబడి ఉంటుంది. పరిపాలనలోని లోపాలకు ఇది పార్ల మెంటుతరపున పూర్తి బాధ్యతవహిస్తుంది. బేజ్ హాట్ (Bagehot) అన్నట్లు మంత్రివర్గం కార్య నిర్వాహక వర్గాన్ని పార్లమెంట్ను సమన్వయంచేసి సమర్థ వంతంగా పనిచేయించే సంస్థ. లోవెల్ (Lowell) అభిప్రాయంలో ఇది రాజ్యాం. రాజ్యాంగమనే ఆర్చి (Arch)కి పునాదిరాయివంటిది. సర్ జాన్ మేరియట్ (Sir John Marriot) ఉద్దేశంలో ఇది రాజకీయ యంత్రాంగమనే చక్రానికి ఇరుసువంటిది. రామ్సే మ్యూర్ (Ramsay Muir) అన్నట్లు ఇది రాజ్యనౌకకు చుక్కాని వంటిది.

### 7.2 మంత్రివర్గము-చారిత్రక పరిణామము :

17వ శతాబ్దంలో బ్రిటన్ ను పాలించిన స్టూవర్ట్ రాజుల కాలంలో రాజు ప్రీవీ కౌన్సిల్ నుంచి కొంతమందిని తనకు సలహాదారులుగా తీసుకొన్నాడు. ఆ సలహాదారుల సంఘమే 'కాబినెట్ కౌన్సిల్' అని పిలువబడింది. రెండవ ఛార్లెస్ కాలంలో 'కాబల్' (Cabal) అని ఐదుగురు మంత్రులతో కూడిన సలహాదారుల సంఘమొకటుండేది. రాజు తన 2), కాబినెట్ లో విగ్గులు (Whigs), టోరీలు (Tories) అని పిలువబడే రెండు రాజకీయ పార్టీలనుంచి సలహాదారులను తీసుకొనేవాడు. ప్రారంభదశలో మంత్రివర్గానికి పార్లమెంట్‌కు సంబంధం ఉండేదిగాదు. పార్లమెంట్ తరపున రాజును అదుపులో ఉంచడానికి ఇది ఉద్దేశించబడలేదు. మంత్రివర్గ సభ్యులతో రాజు తన భవనంలోని ఒక చిన్న గదిలో సంప్రదింపులు చేసేనాడు. ఇతర రాజకీయ నాయకులు, పార్లమెంట్ సభ్యులు వీరిని, వీరు సమావేశమయ్యే గదిని 'క్యాబినెట్" అని పిలిచి అవహేళన చేసేవారు. 1688 విప్లవం నాటికి ఇది పూర్తిగా పరిణామం చెందలేదు, దాని అధికారాలు నిర్ణయం కాలేదు. ఈవిప్లవానంతరం రాజుపై పార్లమెంట్ ఆధిక్యత స్థాపితమైంది. అప్పటినుంచి మంత్రులు రాజుగారి సలహాదారులుగా పార్లమెంట్ ప్రతినిధులుగా మెలగవలసిన అవసరమేర్పడింది.

మూడో విలియమ్ మంత్రులపై కొంత అజమాయిషి చేసేవాడు. రాజకీయ పరిణామాల దృష్ట్యా, ఒకే పార్టీ నుంచి మంత్రులను నియమించవలె ననే సంప్రదాయ మేర్పడింది. అది పాటింపబడుతూ వచ్చింది. కాలక్రమేణ మంత్రులందరు పార్లమెంట్లోని మెజారిటీ పార్టీనుంచి ఎన్నిక చేయబడినారు. అట్లా ఎన్నిక చేయబడినవారు ఆపార్టీకి నాయకులు కావడంచేత వారి పార్టీకి పార్లమెంట్లో మెజారిటీ ఉడడం చేత కాబినెట్ అధికారం పెరిగింది. కాబినెట్ అధికారాన్ని తగ్గించాలనే ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. జర్మన్ రాజ వంశీయులైన జార్జి I, జార్జి II,

ప్రభువులకు ఇంగ్లీషు భాష రానందువల్ల రాజ్యాధికారాలన్ని మంత్రిమండలి స్వాధీనమైనాయి. జార్జి I కి రాజ్యవ్యవహారాలలో ఆసక్తి లేనందున మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహించే వాడు కాదు. అందువల్ల అనుభవశాలి అయిన సర్ రాబర్ట్ వాల్పోల్ (Sir Robert Walpole) మంత్రి వర్గ సమావేశాలకు అధ్యక్షత వహించడం, ఆయనే రాజు అధికారాల నన్నింటిని చెలాయిస్తూ, క్రమక్రమంగా ప్రధానమంత్రి, సర్వాధికారికావడం చారిత్రక సంఘటన. ఇదే పరిస్థితి రెండో జార్జి కాలంలో జరిగింది. మూడో జార్జి అధికారాలను చెలాయించినా మంత్రి వర్గ సమావేశాలకు హాజరయ్యేవాడు కాదు. అంతకుముందే 1742లో వాల్పోల్ ప్రవేశ పెట్టిన ఒక బిల్లు, కామన్స్ సభలో వీగిపోయినప్పుడు ఆయన తన ప్రధాన మంత్రి పదవికి రాజీనామాచేసి, పార్లమెంట్ కు మంత్రిమండలి బాధ్యత వహించాలనే సంప్రదాయాన్ని నెలకొల్పినాడు. అమెరికా స్వాతంత్ర్యయుద్ధంలో బ్రిటన్ అపజయం పొందడం చేత మూడో జార్జి నిరంకుశపాలన ప్రయత్నాలకు అంతరాయ మేర్పడింది. 1783లో ఆ రాజు పిట్ ది యంగర్ (Pit, the Younger)ను ప్రధానమంత్రిగా నియమించి అతడు తన కనుకూలుడు కావడం వల్ల అతనిపై విశ్వాసముంచి అతనికే రాజ్యపాలన బాధ్యతలన్నింటినీ వదిలివేసినాడు. అప్పటినుంచి క్రమక్రమంగా కాబినెట్ అధికారాలు విస్తృతమయి 19వ శతాబ్దిలో కాబినెట్ సంపూర్ణాధికారాలు పొందింది.

## 7.4 మంత్రివర్గము - మంత్రి మండలి (Cabinet and Council of Ministers):

మంత్రివర్గంలో (కాబినెట్ ) మంత్రుల సంఖ్య పరిమితంగా ఉంటుంది. మంత్రి మండలిలో కాబినెట్ హోదాలేని మంత్రులు సభ్యులుగా ఉంటారు. కాబినెట్ కన్న మంత్రిమండలి విస్తృతమైంది. ప్రధానమంత్రిగా నియమితుడైన వ్యక్తి సుమారు 90 మంది మంత్రులను నియమించడానికి రాజుకు సలహా యిస్తాడు. ఉదారహణకు : చర్చిల్ ప్రధానిగా 1951లో నియమింపబడినప్పుడు ఆయన కాబినెట్ మంత్రుల సంఖ్య 16. ఆయన మంత్రిమండలిలో కాబినెట్ హోదాలేని మంత్రులు 22 మంది. వీరుగాక జూనియర్ మంత్రులు 30 మందికి పైగా ఉండేవారు. 20 మందికి పైగా మంత్రుల స్థాయిలో పార్ల మెంటరీ కార్యదర్శులు నియమింపబడినవారు. 1964లో ప్రధానమంత్రి హేరాల్డ్ విల్సన్ (Harold Wilson) 28 మందిని కాబినెట్ మంత్రులుగాను, కాబినెట్ మంత్రులుగాని, కాబినెట్ హోదాలేని మరి 70 మందిని మంత్రులుగాగాని జూనియర్ మంత్రు లుగాగాని పార్ల మెంటరీ కార్యదర్శులుగా గాని నియమించినారు. కాలక్ర మేణ ఈ మంత్రుల హోదాలు, పదవుల పేర్లు మారుతుంటాయి.

## 7.4 మంత్రుల హోదాలు :

కాబినెట్ తరచు ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వవిధానాలను నిర్ణయించి పరిపాలనకొనసాగిస్తుంది. మంత్రిమండలి తరచు సమావేశం కానవసరంలేదు. కాబినెట్ మంత్రులలో కొందరు పరిపాలనా విభాగాలకు అధ్యక్షత వహించక, ప్రధానమంత్రికి అవసరమైన సహాయ సహకా రాలను అందిస్తూ ఆయన అవసరాన్ని బట్టి అప్పజెప్పిన కొన్ని విధులను నిర్వ హిస్తుంటారు. ఇట్లాంటి వారిలో లార్డ్ ప్రీవి సీల్ (Lord Privy Seal), లార్డ్ ప్రెసిడెంట్ (Lord President) లు ముఖ్యులు. కొందరు ప్రత్యేక శాఖలులేని మంత్రులుగా (Ministers without portfolios) ఉంటారు. కొందరి ప్రధాన మంత్రుల పదవీకాలంలో కాబినెట్లో లేని కొందరు మంత్రులు కాబినెట్ హోదాగల్గిన మంత్రులుగా వ్యవహరిస్తారు. లేబర్ పార్టీ ప్రధాని అట్లీ కాలంలో 15 మంది కాబినెట్ లోలేని మంత్రులకు కాబినెట్ హోదాయివ్వడం జరిగింది. వారికి కాబినెట్ మంత్రులకిచ్చే జీతము, సౌకర్యాలు

ఇవ్వడం జరుగుతుంది. కాని వారు కాబినెట్ మంత్రుల సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానం మీద హాజరవుతారు.

పై రెండు తరగతుల మంత్రులేగాక మరి రెండు తరగతులున్నారు. స్టేట్ మంత్రులు (Ministers for State), జూనియర్ మంత్రులు లేదా పార్లమెంటరీ కార్యదర్శులు. 1941లో స్టేట్ మంత్రుల పదవి ఏర్పాటుచేయబడింది. మొదటి స్టేట్ మినిస్టర్ లార్డ్ బ్రేవన్ బ్రూక్ (Lord Braven Brook) 1941 లో నియమితుడై నాడు. పార్ల మెంటరీ కార్యదర్శులు ప్రత్యేక పాలనా విభాగాలను నిర్వ హించక మంత్రుల కార్యభారాన్ని తగ్గిస్తూ, వారికి తోడ్పడతారు. అన్ని తరగతుల మంత్రులు పార్లమెంట్లో సభ్యులై ఉంటారు. వీరు సామాన్యంగా ఒక ప్రభుత్వ ప్రాముఖ్యాన్ని అనుసరించి ఒకరు లేదా ఇద్దరుగానో ఉండవచ్చు. కానీ వి వీరికి మంత్రుల హెూదాలేదు. అందరూ పార్లమెంట్కు సమష్టిగా బాధ్యత వహిస్తారు.

## 7.5 మంత్రివర్గ ప్రధాన లక్షణాలు :

### 7.5 (1) పార్టీ ప్రభుత్వము :

పార్లమెంట్ లోని కానన్స్ సభలోని మెజారిటీ పార్టీకి చెంది, ఆపార్టీతరఫున మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి ప్రభుత్వయంత్రాగాన్ని నెలకొల్పేవ్యవస్థయే మంత్రివర్గము. పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ప్రభుత్వయంత్రాంగాన్ని సమర్థవంతంగా నడపడమే దీని ప్రధానలక్షణం. ఈ వ్యవస్థ సరళమైంది. ఇది రాజ్యాంగ సంప్రదాయాలమీద, అనుపూర్వికాల (Precedents) మీద ఆధారపడి పనిచేస్తుంది.

### 7.6 (2) పార్లమెంట్ సభ్యత్వము:

పార్లమెంట్లో మంత్రులందరూ సభ్యులు. ప్రభుత్వము కామన్స్‌సభకు బాధ్యత వహిస్తుంది. మంత్రులందరు కామన్స్ సభలోని మెజారిటీ పార్టీముఖ్య నాయకులైనందువల్ల వారు ప్రధాన మంత్రికి అండదండలుగా ఉండి మంత్రిమండలి అధికారబాధ్యతలను నిర్వహించడంలో తోడ్పడతారు. వీరి సహాయంతో ప్రధాని మంత్రివర్గాన్ని అధికారంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తాడు.

పార్లమెంట్ సభ్యులుకానివారు మంత్రులుగా నియమితులైతే పార్లమెంట్ లో బిల్లులను ప్రవేశ పెట్టడానికిగాని, ప్రసంగించడానికిగాని, వోటుచేయ డానికిగాని కొన్ని ఇబ్బందులకు గురిఅవుతారు. అందుచేత పార్లమెంట్ సభ్యు లనే మంత్రులుగా నియమించడం జరుగుతుంది. సాధారణ పరిస్థితులలోమంత్రు లందరు ఒకే పార్టీకి చెంది ఉంటారు.

20వ శతాబ్దిలో మొదటి, రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఒకేపార్టీకి చెందిన ప్రభుత్వాలుగాక వివిధ పార్టీలతో కూడిన జాతీయ ప్రభుత్వాలు ఏర్ప డినాయి. 1919-1945 సంవత్సరాలమధ్య 12 సంవత్సరాలపాటు జాతీయప్రభు త్వాలు సమర్థవంతంగా పనిచేసినాయి. వాటిలో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వడంజరిగింది. దేశము ఆర్థికంగా క్లిష్టపరిస్థితులకు, యుద్ధాలకు గురిఅయినప్పుడు ఈ సంకీర్ణ మంత్రివర్గాలు బాగా పనిచేసినాయి.

### 7.5 (3) బాధ్యతాయుత మంత్రివర్గము (**Responsible Ministry**):

ప్రభుత్వ వ్యవహారాలన్నింటికి ప్రధాన బాధ్యత మంత్రివర్గానిదే. బ్రిటిష్ రాజుకు పాలనకు సంబంధించిన

విషయాలలో ఎట్లాంటి బాధ్యతలేదు. అతడు నామమాత్రంగానే రాజ్యాధినేతగా పనిచేస్తుంటాడు. మంత్రివర్గ సలహాలను తూచాతప్పకుండా పాటిస్తుంటాడు. కాబినెట్ మంత్రుల సమావేశాలకు రాజు హాజరుకాడు. జోక్యం కలిగించుకోడు.

### 7.5.(4) మంత్రిమండలి సమిష్టి బాధ్యత ( Collective Responsibility):

ప్రతి మంత్రి తనకు కేటాయించిన పాలనా విభాగానికి బాధ్యత వహిస్తాడు. దానితోపాటు కాబినెట్ లోని ఇతర మంత్రుల చర్యలకు కూడా బాధ్యత వహిస్తాడు. కాబినెట్ రాజుతో, పార్లమెంటుతో వ్యవహరించేటప్పుడు ఒక యూనిట్ (Unit)గా పనిచేస్తుంది. కాబినెట్ అంతా ఒకేసారి అధికారంలోకి వస్తుంది. ఒకే సారి పదవీచ్యుతమవుతుంది, లేదా రాజీనామా చేస్తుంది. కాబినెట్ సమావేశాలలో చేసిన నిర్ణయాలకు ప్రతి మంత్రి తన ఇష్టానిష్టాలతో పనిలేకుండా కట్టుబడి ఉండవలె అట్లా కట్టుబడి ఉండడానికి ఇష్టంలేకపోతే తన పదవికి రాజీనామాని ఇచ్చి తీరవలె. రాజీనామాఇవ్వకపోతే అతడు కాబినెట్ నిర్ణయాన్ని ఆమోదించినట్లే భావించడం జరుగుతుంది. అంటే పార్లమెంట్లో గాని, బయటగాని కాబినెట్ విధానాలను సమర్థించవలె. కాబినెట్ సమావేశాలలో చర్చించిన ఏఅంశాన్నయినా తానువ్యతిరేకించినా బయట కాబినెట్ నిర్ణయాన్నే సమర్థించవలెగాని వేరేవిధంగా మాట్లాడరాదు. ఈ ఆంక్ష జూనియర్' మంత్రులకు కూడా వర్తిస్తుంది. ఏమంత్రిగూడా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడి చేయరాదు.

పార్లమెంట్ లో ఒక మంత్రి తీవ్రవిమర్శకు గురి అయినప్పుడు, మిగిలిన మంత్రులు ముఖ్యంగా ప్రధానమంత్రి ఆ మంత్రికి అండగానిల్చి ఆ విమర్శనుంచి అతనిని తప్పించవలె. ఈ సమష్టి బాధ్యత సిద్ధాంతాలమీద మంత్రిమండలి అంతా – ఒకే వ్యక్తిగా వ్యవహరిస్తుంది. ఏ ఒక మంత్రి శాసనసభ విశ్వాసం కోల్పోయినప్పటికీ మంత్రివర్గ సభ్యులందరూ తమపదవులకు రాజీనామా చేయవలె. మునిగినా తేలినా మంత్రివర్గం ఒకటిగానే వ్యవహరించవలె. (The ministry sinks or sails together).

### 7.5 (5) ప్రధానమంత్రి నాయకత్వం :

మంత్రిమండలిని ఒకతాటిమీద నడి పించే నాయకుడు ప్రధానమంత్రి. మంత్రులందరు ఈయనకు విధేయులుగా ఉండవలసినదే. ప్రధానమంత్రి సలహామీదనే రాజు మంత్రులను నియమిస్తాడు, పదవినుంచి తొలగిస్తాడు. మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. వివిధ పాలనావిషయాలపై ఈయనే తుది నిర్ణయంచేస్తాడు. దానిని మంత్రు లందరు అనుసరిస్తారు. మంత్రుల చర్యలకు పార్లమెంట్‌కు బాధ్యత వహించేది ప్రధానే గాని రాజుగాదు,

### 7.5 (6) రహస్యాల పరిరక్షణ :

మంత్రిమండలి చర్చలు రహస్యంగా జరుగు తాయి. అవిరహస్యంగా ఉంచబడతాయి. అవి విశ్వసనీయ మైనవి(Confidential) గా పరిగణించబడతాయి. దీనిని చట్టము, సంప్రదాయమూ రెండూ బలపరుస్తున్నాయి. 1920 లో ఆమోదించిన అధికారిక రహస్యాల చట్టం (Official Secrets Act) ప్రకారం రహస్యాలను వెలువరించినవారు కఠినంగా శిక్షింపబడతారు. మంత్రిమండలి నిర్ణయం రాజుకు సలహా ఇవ్వడానికి ఉద్దేశింపబడింది.

రాజానుమతిలేనిదే "దానిని బయటకి చెప్పరాదు. ఈ రహస్యాల పరిరక్షణ రాజకీయ ఏకీభావానికి, సమైక్యతకు దోహదం చేస్తుంది.

మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలువచ్చి ఒక మంత్రి రాజీనామా ఇవ్వ వలసివస్తే అతడు పార్లమెంట్ లో ప్రకటన చేయవలసివస్తుంది. అట్లాంటి ప్రకటనకు ప్రధానిద్వారా రాజానుమతి పొందవలె. అవసరమైనంత వరకు తప్ప ఇతర విషయాలు బహిర్గతం చేయరాదు. రాజీనామా ఆమోదింపబడిన తరవాత గూడా ఆ మంత్రి ప్రభుత్వ రహస్యాలను బయల్పరచరాదు.

మొదటి ప్రపంచయుద్ధానికి పూర్వం మంత్రిమండలి చర్చలు ప్రధాని తప్ప ఇతరులెవ్వరు నోట్స్ (Notes)గా తీసుకోరాదు. కాని ఆతరవాత ప్రభుత్వానికి అవసరమైనంతవరకు కాబినెట్ చర్చలను లిఖితంచేయడానికి, మంత్రి మండలికి ఒక ప్రత్యేక సచివాలయం (Cabinet Secretariat) ఏర్పాటుచేయడం జరిగింది. ప్రభుత్వంలోని సమష్టి బాధ్యతను రహస్యాల రక్షణను, మంత్రివర్గ ఐక్యతను ప్రధానమంత్రి స్వయంగా నిర్వహిస్తారు.

## 7.6 మంత్రివర్గ విధులు :

బ్రిటిష్ ప్రభుత్వంలో కాబినెట్ ఒక ఉన్నత కార్య నిర్వాహక వర్గము. ప్రభుత్వ విధానాలను నిర్ణయించడం, పార్లమెంట్ కార్యక్రమాలను నిర్ణయించి నిర్వహించడం, పార్లమెంట్ నిర్ణయాల ప్రకారం చట్టాలను జాతీయ విధానాలను అమలు జరపడం, ప్రభుత్వంలోని వివిధ పాలనా విభాగాల ప్రధాన అధికారాలపై అజమాయిషీ చేయడం, విభిన్న పాలనా విభాగాల మధ్య సమన్వయ సహకారాలను సమకూర్చడం మొదలైనవి కాబినెట్ ప్రధాన విధులు.

### 7.6(1) కార్యనిర్వాహణ విధులు ( Executive Functions) :

జాతీయ అంతర్జాతీయ సమస్యలపై, మంత్రిమండలి కూలంకషంగా చర్చించి తన నిర్ణయాలను సంపూర్ణమైన ఏకీభావంతో ప్రకటిస్తుంది. పార్లమెంట్ ముందు, ప్రజల ముందు, ప్రపంచం ముందు, విధాన ప్రకటనద్వారా మంత్రిమండలి తన సంపూర్ణ సమైక్యతను చాటుతుంది. ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల నియామక విషయమై రాజుకు సిఫార్సు చేస్తుంది. ప్రభువుల సభలోని సభ్యులను, న్యాయమూర్తులను, డొమీనియన్ ల గవర్నర్–జనరల్ లను, బ్రిటీష్ ఉన్నతాధికారులను, ప్రభుత్వ దౌత్య ప్రతినిధులను నియమించడంలో కాబినెట్ రాజుకు సలహాయిస్తుంది. రాయల్ 'కమిషన్ ల నియామకం కూడా కాబినెట్ చేస్తుంది. ప్రభుత్వ పాలనా విభాగాలు క్రమశిక్షణతో సక్రమంగా పనిచేసేటట్లు ఇది చూస్తుంది. రాజు చేసే ముఖ్యమైన విధాన ప్రకటనలన్నిటినీ నుంత్రివర్గం తయారుచేస్తుంది. పార్ల మెంట్ సమావేశంలో లేనప్పుడు "ఆర్డర్స్ ఇన్ కౌన్సిల్ (Orders-in-Council) జారీచేయటానికి రాజుకు నివేదిస్తుంది, మంత్రుల పరిపాలనాస్థాయిని పెంచటానికి ప్రయత్నిస్తుంది.

బ్రిటిష్ రాజ్యాంగ సిద్ధాంతంరీత్యా ఉన్నతోన్నత కార్యనిర్వహణాధి –కారి రాజుఅయినప్పటికీ ఆచరణలో ఈఅధికారం మంత్రివర్గానికి ఉంది. ప్రతి కార్యనిర్వాహక తీర్మానం రాజు పేర జరిగినా దానిబాధ్యత మంత్రివర్గం వహిస్తుంది. (While every act of the state is done in the name of the Cro- wn, the real executive head of England is the cabinet).

### 7.6 (2) శాసన నిర్మాణ విధులు ( Legislative Functions) :

కాబినెట్ సభ్యులు ప్రభుత్వానికి అవసరమైన బిల్లులను పార్లమెంట్లో ప్రవేశపెట్టి వాటిని పార్ల మెంట్ చే ఆమోదింప జేస్తారు. ఛాన్సలర్ రూపొందించి ప్రతిపాదించిన బడ్జెట్‌ను పార్లమెంట్‌చే ఆమోదింపజేస్తుంది. పార్లమెంట్ సభ్యులోవేసే ప్రశ్నలకు, వారు చేసిన విమర్శలకు కాబినెట్ మంత్రులు సముచితసమాధానాలు ఇస్తారు.

చట్ట నిర్మాణానికి, పరిపాలనకు సన్నిహిత సంబంధముంది. కార్యనిర్వాహక వర్గాన్ని శాసననిర్మాణ శాఖతో కలిపి ఉంచేదే కాబినెట్. పార్లమెంట్ లో శాసననిర్మాణ కార్య క్రమానికి కాబినెట్ నాయకత్వం వహిస్తుంది. పార్లమోటి సమావేశానికి ముందు ఏయే చట్టాలను ప్రతిపాదించవలసింది నిర్ణయిస్తుంది కాబినెట్ చేసిని ప్రతిపాదనలను సామాన్యంగా పార్లమెంట్ తిరస్కరించదు. పార్లమెంట్ ఆమోదించిన బిల్లులో ప్రధాన ఆశయాల ప్రకటనతప్ప వివరాలు  ఉండవు. నియోజిత శాసననిర్మాణ (Delegated legislation) సిద్ధాంతం ప్రకారం కాబినెట్ చట్టాన్ని అమలుపరచటానికి అవసరమయ్యే నియమనిబంధనలను రూపొందిస్తుంది. పార్లమెంట్‌ను సమావేశపరచడం, దీర్ఘకాలం వాయిదా వేయడం, రద్దు చేయడంలో కాబినెట్ రాణికి సలహాఇస్తుంది.

### 7.6 (3) న్యాయ సంబంధ విధులు ( Judicial functions):

పార్లమెంట్ ఈ మధ్యకాలంలో చేసిన చట్టాలు మంత్రులను అప్పీలు కోర్టులుగా నియమించి నాయి. ఈ వివాదాలను పూర్వం న్యాయస్థానాలే విచారించేవి కాని ఇప్పుడు వారి పాలనా విభాగాలకు సంబంధించిన చట్టాలను అమలు పరచడంలో ఉత్పన్న 'మయ్యే వివాదాలను నుంత్రులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పరిష్కరిస్తున్నారు. రాజు నిర్వహించే విధులన్నీ ఒక్క మాటలో చెప్పాలంటే, కాబినెట్ సలహాపైననే నిర్వహించడం జరుగుతుంది.

### 7.7 మంత్రివర్గ నియంతృత్వము (Cabinet Dictatorship) :

బ్రిటిష్ ప్రజాస్వామ్యంలో సార్వభౌమాధికారం పార్లమెంట్లో ఉన్నప్పటికీ, వాస్తవానికి పార్లమెంట్ సార్వభౌమాధికారాన్ని కాబినెట్టే చెలాయిస్తున్నది. 20 వ శతాబ్దిలో రాజనీతిజ్ఞులు కాబినెట్‌ను ఒక నియంతృత్వ వ్యవస్థగా అభివర్ణించినారు. మంత్రి వర్గనియంతృత్వం యధార్థంగా దేశంలో ఉన్నదని అనేకులు భావించడంలో కింది కారణాలను తెలుపుతున్నారు. కాబినెట్ మంత్రులు పార్లమెంట్ లోని మెజారిటీ పార్టీ నాయకులు కావడంవల్ల మెజారిటీ పార్టీ అండదండలు వారికి ఉండడంవల్ల పార్ల మెంట్ కార్యక్రమమంతా వారి ఇష్టానుసారమే జరుగుతున్నది. పార్టీ సభ్యులందరూ పార్టీ క్రమశిక్షణవల్ల వారి చెప్పు చేతలలో ఉంటారు. పార్లమెంట్లోని సమస్త కార్యక్రమాలలో పార్టీసభ్యులను నాయకుల ఆదేశానుసారం వ్యవహరించేటట్లు పార్టీవిఫ్ (Party whip) చేస్తాడు. తన అభీష్టం ప్రకారం పార్లమెంట్ ఓటు చేయకపోతే కామన్స్ సభను రద్దుచేస్తామని కాబినెట్ బెదరిస్తుంది. రాజ్యాధికారమంతా రాజునుంచి పార్లమెంట్ కు సంక్రమించక కాబినెట్ హస్తగత మయిందని భావించవచ్చు. నియోజిత శాసన నిర్మాణాధికారము (Delegated legislation) ప్రకారం పార్లమెంటుకు చెందిన శాసనాధికారం మూడు వంతులకు పైగా కాబినెట్‌కు సంక్రమించింది. అధికారాన్ని వినియోగించి కాబినెట్ తనకు అనుకూలమైన ప్రయోజనకరమైన విధానాలను అమలుపరచవచ్చు. ప్రజలను తమ అడుగుజాడలలో నడిచేటట్లు కాబినెట్ చేయవచ్చు.

మంత్రులే వారి పాలనావిభాగాలలో ఉత్పన్నమయ్యే వివాదాలను తామే న్యాయమూర్తు లుగా వ్యవహరించటం వల్ల తమకనుకూలమైన వారిపట్ల పక్ష పాతంగా ప్రవర్తించవచ్చు. ప్రజలలో తమ పలుకుబడిని పెంచుకోవడానికి ఈ అదీకారాన్ని వారు వినియోగించవచ్చు.

మంత్రుల సమష్టి బాధ్యత సిద్ధాంతం ప్రకారం ప్రతిమంత్రిచేసేతప్పొప్పులకు మంత్రిమండలి అంతా బాధ్యత వహిస్తుంది. ఒక మంత్రి చేసిన పొరపాట్లకు మంత్రి వర్గమంతా రాజీనామా చేయవలసి వస్తుంది. అందువల్ల మంత్రులందరు ఒక జట్టుగా పని చేస్తారు. వారి సమైక్యతే వారికి బలాన్ని చేకూరుస్తుంది.

కామన్స్ సభను రద్దుచేయించే అధికారం ప్రధాన మంత్రికి ఉండడం వల్ల ఈ అధికారాన్ని వినియెగిస్తానని బెదిరించి పార్లమెంట్ సభ్యులను తన అదుపులో ఉంచుకొంటాడు. కామన్స్ సభను రద్దు చేస్తే తిరిగి సభ్యులు ఎన్నికలకు పోటీ చేయడానికి ఎంతో వ్యయప్రయాసలకు లోనవుతారు. అందువల్ల కామన్స్ సభ్యులు వీలై నంతవరకు తమ గడువు పూర్తి కాకమునుపే రద్దు కాకుండా పనిచేసేటట్లు చూస్తారు. వారు ప్రధానమంత్రికి అనుకూలంగా ఉంటారు. ఇది కాబినెట్ కు ఒక శక్తి మంత్రమైన ఆయుధం వంటిది.

పార్లమెంట్ పనిచేసే విధానాన్ని బట్టికూడా ప్రభుత్వవిధానాలపై పార్లమెంట్ అజమాయిషీ నూటికి 50 పాళ్లు తగ్గింది. సంవత్సరంలో 6 నెలలకు పైగా పార్లమెంట్ సమావేశాలు జరగవు. ఆకాలంలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది పార్లమెంట్ సభ్యులకు ప్రత్యక్షంగా జోక్యంలేదు. పార్లమెంట్ సమావేశమయ్యే 4 నెలల కాలంలో గూడా ప్రభుత్వ వ్యవహారాలను గురించి ప్రభుత్వం ఏమిచేస్తున్నదో వారి పార్టీ పార్లమెంటరీ సమావేశంలోనే తెలియజేస్తారు. 640 మందికిపైగా ఉన్న కామన్స్ సభలోని సభ్యులకు ఏవిషయంపైనా ఏకాభిప్రాయం ఉండకపోవచ్చు. వారి భేదాభిప్రాయాలే కాబినెట్ కు బలం చేకూరుస్థాయి. ఈ విధంగా కాబినెట్ను పార్లమెంట్ సృష్టించినాకూడా అదేతన్ను సృష్టించిన దాన్ని నడిపిస్తున్నది. (Although cabinet is the creature of parliament, It is the creature that leads the creator.)

దేశంలో ఒక విధమైన కాబినెట్ నియంతృత్వం నెలకొల్ప బడినప్పటికీ, క్యాబినెట్ పై పార్లమెంట్ కొన్ని ఆంక్షలను, నిషేదాలను సాంప్రదాయికంగా విదించకపోలేదు. ఆ ఆంక్షలు పార్లమెంటరీ సంప్రదాయాల రూపంలో కాబినెట్ ను కొన్ని కట్టుబాట్లకు లోనుచేస్తుంది.

స్పీకర్ అధికారాలు, పార్లమెంట్ సభ్యుల ప్రశ్నలు, ప్రతిపక్ష విమర్శలు కాబినెట్ ను తన విధ్యుక్త ధర్మ నిర్వహణలో అప్రమత్తంగా ఉంచుతాయి. ముఖ్యంగా ప్రతిపక్షాన్ని అలక్ష్యం చేయడం, వారి విమర్శనాత్మక ప్రసంగాలను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి ప్రమాదకరం, ప్రజలు, పత్రికలు పార్లమెంట్లోని చర్చలు కాబినెట్ నియంతృత్వానికి ప్రతిబంధకాల వంటివని హెరాల్డ్ జె. లాస్కీ అంటాడు. పార్టీ సభ్యులు తమనియోజకవర్గంలోని ప్రజాభిప్రాయాన్ని, విప్‌లు(Whips) దేశంలోని జనవాక్యాన్ని పరిశీలించి అట్లాంటి జనవాక్యానికి అనుకూలంగా సరిదిద్దుకోవడంలో జాగ్రత్త వహిస్తారు.

1935 లో ఇటలీ – అబిసీనియా లకు వచ్చిన వివాదంలో బ్రిటిష్ కాబినెట్ తాను చేసిన ప్రతిపాదనలను ప్రజాభిప్రాయబలం వల్ల ఉపసంహరించుకోక తప్పలేదు. అందువల్ల లాస్కీ ప్రజాభిప్రాయాన్ని (Public opinion)

కాబినెట్ ప్రభుత్వాధికారానికి ఒక బ్రేక్ గా (Brake) అభివర్ణించినాడు.

## 7.8 కాబినేట్ పనిచేసే విధానం :

బ్రిటిష్ మంత్రిమండలి పనిచేసే తీరుతెన్నులు ఇతర దేశంలోని పార్లమెంటరీ మంత్రి వర్గాలకు మార్గదర్శకంగా ఉన్నది. కాబినెట్ వారానికి రెండు పర్యాయాలు సమావేశమవుతుంది. ఈ సమావేశాలు ప్రధాని నివాస భవనమైన 10 డౌనింగ్ స్ట్రీట్ లో గాని కామన్స్ సభా భవనంలోగాని, ప్రధాని గదిలోనగాని జరుగుతాయి.

ఈ సమావేశాలకు అజెండాను (Agenda) కాబినెట్ సచివాలయం తయారు చేస్తుంది. ఆ అజెండాను అచ్చువేయించి, మంత్రులందరికి పంపుతుంది. ముఖ్యమమైన విషయాలను ప్రధాని అప్పటికప్పుడే ప్రవేశ పెట్టవచ్చు.

మంత్రివర్గ సమావేశాలలో చర్చలు ప్రభుత్వ విధానాలపై ప్రభుత్వకార్యకలాపాలపై జరిగి సముచిత నిర్ణయాలు చేయడం జరుగుతుంది. వివరాలను గురించి ఆ సమావేశాలలో చర్చలుజరగవు. కాబినెట్ తీసుకొన్న నిర్ణయాలను సచివాలయము అన్ని పాలనా విభాగాలకు అంద జేస్తుంది.

## 7.9 కాబినెట్ కమిటీలు (Cabinet Committees):

కాబినెట్ కార్యభారం అధికం కావడంవల్ల పనిసౌలభ్యంకోసం, సక్రమ నిర్వహణకోసం, 19 వ శతాబ్దిలో ఈ కమిటీలు ఏర్పడినాయి. వాటిలో ముఖ్యమైనవి. (1) శాసన నిర్మాణ కమిటీ. (2) రక్షణ కమిటీ. (3) లార్డ్ ప్రెసిడెంట్ కమిటీ. (4) ఆర్థిక, విద్యా కమిటీ (5) ఉత్పత్తి కమిటీ వగైరాలు. ఈ కమిటీలో సభ్యులెవరో గుప్తంగా ఉంచబడుతుంది. తమముందు చర్చకువచ్చిన జటిల సమస్యలను చర్చించి, వాటికి తగిన పరిష్కారమార్గాలను ఈకమిటీలు సూచిస్తాయి. ఈకమిటీలు చర్చించే అంశాలపై అవసరమైన సమాచారాలను తదితర సలహాలను ముఖ్యసివిల్ అధి కారాలను సమకూరుస్తారు.

కాబినెట్ సమావేశాలకు, కమిటీల సమావేశాలకు అవసరమయ్యే సహాయ సహకారాలను అంద జేయడానికి కాబినెట్ సచివాలయం (Cabinet Secret tariat) పూర్తి కృషి చేస్తుంది. దీనిసహాయంతో కమిటీల సహకారంతో మంత్రి మండలి తన విధులను సక్రమంగా నిర్వహిస్తుంది.

## 7.10 ప్రధానమంత్రి (Prime Minister)

బ్రిటిష్. ప్రధానమంత్రి ప్రభుత్వానికి, మంత్రిమండలికి, 'పార్లమెంట్కు ఏకైక నాయకుడు. జెన్నింగ్స్ (Jennings) ప్రధానిని, బ్రిటిష్ రాజ్యాంగానికి పునాదిరాయిగా అభివర్ణించినాడు. అతడు రాజుకు బాధ్యతాయితుడైన సలహాదారు. దేశానికి ఆధిపత్యం వహించేది ప్రభుత్వం. ప్రభుత్వాధినేత ప్రధాని.

ప్రధానిపదవినిగురించి ఏప్రభుత్వ రికార్డులలోనూ ఉదహరించడం జరగలేదు. 1721వరకు ఈయన ట్రెజరీకి మొదటిప్రభువు (First Lord of the Treasury). ఆ పేరుతోనే జీతం తీసుకొనేవాడు. 1876 లో ప్రప్రథమంగా ఈ ప్రధానమంత్రి హెూదాను తెలియజేసింది. అప్పటి ప్రధానిబికన్స్ ఫీల్డ్ (Lord Beacons- field) ఆ సంవత్సరంలో బెర్లిన్ ఒడంబడికపై (Berlin Treaty) సంతకంచేస్తూ ఫస్ట్ లార్డ్ ఆఫ్ హర్ మెజెస్టిస్ ట్రెజరీ అండ్ ప్రైమ్మినిష్టర్ ఆఫ్

ఇంగ్లాండ్' (First Lord of Her Majestys Treasury and Prime Minister of England) అని వ్రాసినాడు. అప్పటినుంచి తరచుగా 'ప్రధానమంత్రి' అనే పదం ప్రభుత్వరికార్డులలో వాడబడుతూ వచ్చింది. 1906లో ప్రధానమంత్రికి రాజ్యంలో 4వ స్థానం ఇవ్వడంజరిగింది. ఈయన స్థానము యార్క్ ఆర్చిబిషప్ స్థానానికి తరువాతదిగా నిశ్చయించడంజరిగింది. 1917లో రూపొందించిన చెకర్స్ ఎస్టేట్ ఆర్టు (Chequers Estate Act) ప్రధానిమంత్రి పదవిని గుర్తిస్తూ, ఆయన విశ్రాంతికోసం, చెకర్ఎస్టేట్ను ప్రత్యేకించింది. దీనితో ప్రధానమంత్రిపదవి పూర్తిగా గుర్తింపబడింది. 1937 లో ఆమోదించిన మినిస్టర్స్ ఆఫ్ ది క్రౌన్ యాక్ట్ (Mnisters of the Crown Act) ప్రకారం ప్రధానమంత్రిని ఫస్ట్ లార్డ్ ఆఫ్ ది ట్రెజరీ (First Lord of the Treasury) గా గుర్తిస్తూ సాలుకు 10,000 పౌన్ ల జీతం ఇచ్చినారు.

1923కు పూర్వం ప్రధానమంత్రి పార్లమెంట్ లోని ఉభయసభలలో ఏ సభలోనైనా సభ్యుడుగా ఉండవచ్చు. 1923 నుంచి ప్రభువుల సభ నుంచి గాక కామన్స్ సభనుంచి ఎన్నిక కావలెననే సంప్రదాయం అమలులోకి వచ్చింది.

ప్రధాని పార్లమెంట్లో లో తిరుగులేని నాయకుడు. మంత్రివర్గసభ్యుల నియామకంలో గానీ వారిని పదవినుంచి తొలగించడంలో గానీ ప్రధానికి పూర్తి అధికారముంది. అందువల్ల మంత్రులు ఆయన ఆజ్ఞానువర్తులై ఉంటారు. సాధారణంగా ఎన్నికలలో ప్రజలు ప్రధానమంత్రి వ్యక్తిత్వాన్ని దృష్టిలో ఉంచుకొనే ఓటు చేస్తారు. ఈయన పదవిలో ఉన్నంతకాలం తనపార్టీ వారికేగాక ప్రతిపక్షాలకు, అల్పసంఖ్యాక వర్గాలకు తనపట్ల విశ్వాసం పెరిగేటట్లు వ్యవహరిస్తాడు. పార్లమెంట్లో ప్రభుత్వపు బిల్లులకు మెజారిటీ తోడ్పాటు లభించేటట్లు చూస్తాడు, పార్లమెంట్ను రద్దుచేసి ఎన్నికలను జరిపిస్తారనే భయంతో సాధారణంగా సభ్యులు ఆయన విధానాలకు అనుకూలంగా ఉంటారు. పార్లమెంట్ ఆమోదించే ప్రభుత్వపు బిల్లులన్నీ ప్రధాని ఆమోదం పొందినటువంటివే. బ్రిటిష్ ప్రభుత్వ యంత్రాంగంలో ప్రధాని పదవికి సరితూగే పదవి మరేది లేదు. కొన్ని విషయాలలో ప్రధాని అధికారాలు అమెరికా అధ్యక్షుని అధికారాలకు సరిసమానంగా ఉంటాయి. క్రౌన్ అధికారాలనన్నీటినీ చెలాయించేది మంత్రి మండలి. ఆ మంత్రిమండలి అధికారాలనన్నిటిని వాస్తవంగా చెలాయించేది ప్రధానమంత్రే. ఈవిధంగా బ్రిటిష్ ప్రధాని బ్రిటిష్ రాజ్యాంగలో అత్యున్నత స్థానమలంకరించి ప్రభుత్వ బాధ్యతను పూర్తిగా వహించి, రాజ్యపాలనను సమర్థతతో చేస్తాడు.

బ్రిటిష్ ప్రధాని రాజుకు, పార్లమెంటుకు సంధానకర్తగా వ్యవహరించడం వల్ల రాజరికానికి, ప్రజాస్వామ్యానికి మధ్య సమన్వయం కలుగుతుంది.

మెజారిటీ పార్టీ నాయకుడుగా, కామన్స్ సభకు అధినేతగా, మంత్రులలో ప్రథముడుగా, రాజుకు ఆంతరంగిక సలహాదారుగా, దేశ ప్రజానీకానికి చుక్కానిగా ప్రధాని విరాజిల్లుతున్నాడు.

బ్రిటిష్ ప్రధాని నివాస స్థానమైన 10 డౌనింగ్ వీధి ప్రపంచఖ్యాతిగన్నది. ఇతర మంత్రులు ఎక్కడ నివసించేది తెలియక పోవచ్చు. ఈ విధంగా బ్రిటిష్ ప్రధాని స్థానం అతిప్రధానమైనది.

## 7.11న్యాయ శాఖ (Judiciary)

యునైటెడ్ కింగ్‌డమ్‌లోని న్యాయస్థానాలన్నీ ఒకేరీతిగా సంఘటితమై లేవు. ఇంగ్లండ్‌లోనూ, వేల్స్‌లోనూ పనిచేసే కోర్టులు స్కాట్లాండ్ న్యాయ స్థానాలలాగ ఉండక వేరేవిధంగా ఉన్నాయి. స్కాట్‌లాండ్‌లో అమలు జరిపే చట్టాలు కూడా ఇంగ్లండ్ నూ వెల్స్‌లోనూ అమలుజరిపే చట్టాలకు భిన్నంగా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో వీటిమధ్య ఉన్న భేదాలు తగ్గించడం జరిగింది.

### 7.11 (1) విశిష్ట లక్షణాలు :

ఇంగ్లండ్ పరిపాలక న్యాయస్థానాలు (Adminis trative Courts) కాని, పరిపాలకన్యాయం కాని ఫ్రాన్స్‌లోవలె అమలులో లేవు. పరిపాలక న్యాయం (Administrative Law) అమలులో ఉన్న ఫ్రాన్స్ తదితర యూరోపియన్ దేశాలు ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన వివాదాలలో ఈన్యాయంప్రకారం న్యాయ నిర్వహణ జరుగుతుంది. కాని ఇంగ్లండ్ లో సాధారణ పౌరులకు ప్రభుత్వోద్యోగులకు మధ్య న్యాయ విచారణలో -ఎట్లాంటి వ్యత్యాసం చూపడం జరగదు.

ఇంగ్లీషు న్యాయశాఖ అమలు పరిచే ముఖ్య సూత్రం చట్టరీత్యా సమానత్వం లేదా సమన్యాయపాలన. సమన్యాయపాలనను అధునాతన కాలంలో అమలుపరిచింది ఒక్క బ్రిటన్‌లోనే. ఒక్కమాటలో చెప్పవలెనంటే ఇంగ్లండును పాలించేది ఆదేశ చట్టమేగాని ఏ వ్యక్తి అభీష్టంగాదు. దేశంలోనీ వ్యక్తులు వ్యవస్థలు, సంస్థలు అన్నీ చట్టానికి లోబడి వ్యవహరించవలసిందే. చట్టానికి ఎవరూ అతీతులుగారు. ఈ చట్టరీత్యా సమానత్వాన్ని ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించే ప్రధాన సాధనం ఆ దేశ న్యాయశాఖే. సమన్యాయపాలన అంటే చట్టం అందరికీ సమానంగావర్తిస్తుంది. అదే సర్వోన్నతమైన శాసనము. ఏ వ్యక్తి చట్టాన్ని అతిక్రమించనంత వరకు శిక్షార్హుడు కాడు. వ్యక్తులనందరిని చట్టం సమంగా చూస్తుంది. దీనినెవరూ అతిక్రమించే వీలులేదు. ఒకప్పుడు రాజు లేదా రాణి చట్టానికి అతీతులుగా గుర్తింపబడినారు. కాని నేడు వారు నిర్వహించే బాధ్యతలకు, అధికారాలకు గూడా ఏదోఒక మంత్రి బాధ్యుడుగా ఉంటాడు. బ్రిటిష్ పౌరులకు హక్కులను, స్వేచ్ఛను ఇచ్చి సంరక్షించేదే సమన్వయ పాలన, ఈ విధిని న్యాయశాఖ తన ప్రధాన కర్తవ్యంగా నిర్వహిస్తుంది.

ఇంగ్లీషు న్యాయవ్యవస్థ విశిష్ట లక్షణమేమంటే న్యాయనిర్వహణంలో న్యాయస్థానాలు స్వతంత్రంగా నిష్పక్షపాతంగా, త్వరితగతిని వ్యవహరిస్తాయి. కర్తవ్యనిర్వహణలో న్యాయమూర్తులు న్యాయసూత్రాలను, సమబుద్ధిని పాటిస్తారు.

న్యాయమూర్తులను పదవులనుంచి తొలగించే హక్కు ఒక్క పార్లమెంటుకు తప్ప మరెవ్వరికీ లేదు. అందువల్ల వారు స్వేచ్ఛగా, నిర్భయంగా న్యాయవిచారణ చేయడానికి వీలుకలిగింది.

న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష (Judicial review) చేసే అధికారం లేదు. అందువల్ల పార్లమెంట్ రూపొందించిన చట్టాలను కోర్టులు యథాతథంగా అమలు జరపవలెనేగాని అందులోని గుణదోషాలను విమర్శించ డానికి వీలులేదు.

జ్యూరీ విచారణ (Trial by jury) అనేది ఇంగ్లండ్ ప్రపంచానికి ఇచ్చిన ఒక విశిష్ట సంప్రదాయము. దీని

ప్రకారం ఒక్క న్యాయమూర్తేగాక తదితర జూరర్ల ఏకాభిప్రాయాన్ని కూడా అతడు పరిశీలించి తీర్పు ఇస్తాడు. క్రిమినల్ వివాదాలలో జ్యూరీ విచారణ ఎక్కువ అమలులో ఉంది. క్రిమినల్ కేసుల విచారణలో నిందితునిపై నేరాన్ని రుజువు చేయవలసిన బాధ్యత నేరారోపణ చేసిన వారిపై ఉన్నది. నిందితునిపై నేరాన్ని రుజువు చేయడంలో తలయెత్తే సందేహాలు, వాటి ప్రయోజనాలు నిందితునికే ఉపయోగకరంగా ఉంటాయి. నిందితునిపై మోపిన నేరాన్ని సందేహానికి అవకాశం లేని తీరులో స్పష్టంగా తగిన సాక్ష్యాధారాలతో రుజువు చేయవలసిన బాధ్యత నేరారోపణ జేసే వానిదే. అందుకోసం జరిగే వాదప్రతివాదాలను, సాక్ష్యాధారాలను కోర్టు వారు బహిరంగంగా విచారిస్తారు. ఇందులో రహస్య విచారణకు తావులేదు.

రాజ్యాంగంలోని వివిధ ప్రాంతాల మధ్య న్యాయస్థాన స్వరూపంలో, చట్టంలో భిన్నత్వం ఉన్నప్పటికీ న్యాయస్థాన వ్యవస్థీకరణ ఉదాత్తమై ఇతర దేశాలకు కూడా మార్గదర్శకమైనది.

### 7.11 (2) న్యాయస్థానాలు:

సివిల్ కోర్టులు యునైటెడ్ కింగ్‌డమ్‌లో సివిల్ క్రిమనల్ అని రెండురకాలైన కోర్టులున్నాయి. సివిల్ కోర్టులలోని దిగువ కోర్టును కౌంటీ కోర్టుఅంటారు. ఈ కౌంట్ కోర్టులు దేశంలోని వివిధ ప్రదేశాలలో న్యాయనిర్వహణ జేస్తాయి. ఈ కోర్టులలోని న్యాయమూర్తులను లార్డ్ ఛాన్సలర్ నియమిస్తాడు. సాధారణంగా ఈ కోర్టుముందు విచారణకు వచ్చే వివాదాలలో వాదిప్రతివాదుల మధ్య రాజీచేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి. ఈ కోర్టు వారికి 400 పౌండ్ల విలువకు మించని సివిల్ వివాదాలను, ఇతర వివాదాలను విచారణచేసే అధికారం ఉన్నది. ఇటువంటివి దేశంలో 50కోర్టులున్నాయి.

కౌంటీ కోర్టులపైన సుప్రింకోర్టు ఆఫ్ జూడికేచర్ న్యాయ నిర్వహణ చేస్తుంది. దీనిలో రెండు భాగాలున్నాయి. మొదటిది హైకోర్టు ఆఫ్ జస్టిస్, రెండవది కోర్టు ఆఫ్ ఆపిల్, హైకోర్టులో ఒక లార్డ్ ఛీఫ్ జస్టిస్, ఆయన కింద 30 మంది న్యాయమూర్తులుంటారు. హైకోర్టును మళ్ళీ మూడు విభాగాలుగా చేసినారు. అందులో ఛాన్సరీ డివిజన్ బీ క్వీన్స్ బెంచి డివిజన్; ప్రొబేట్, డైవోర్స్; . అడ్మిరాలిటీ డివిజన్. ఈ విభాగాలు లండన్ నగరంలో నెలకొల్పినారు. ఇవి కౌంటీ కోర్టుల తీర్పుల పైన చేసిన అప్పీళ్లను విచారిస్తాయి. ఛాన్సరీ డివిజన్ లో ఈ కౌంటీ వివాదాలు విచారిస్తారు. క్వీన్స్ బెంచి డివిజన్‌లో కామన్‌లా కేసులలో పై అప్పీళ్లు విచారిస్తారు. మూడోరకపు కోర్టులో వీలునామాలు, విడాకులు, నౌకా సంబంధమైన వివాదాలపై అప్పీళ్లు విచారిస్తారు. ఈకోర్టులో న్యాయనిర్ణయం జరిగిన వివాదాలలో తలయెత్తే అప్పీళ్లు లండన్‌లోని కోర్టు ఆఫ్ అప్పీల్ దాఖలు చేస్తారు. కౌంటీ కోర్టుల నుంచి వచ్చే అప్పీళ్ళను కోర్టు ఆఫ్ అప్పీల్ విచారిస్తుంది. ఈ కోర్టు ఆఫ్ అప్పీలుకు ప్రధాన న్యాయమూర్తి మాస్టర్ ఆఫ్ రోల్స్ (Master of Rolls). ఈయనకు ఎనిమిదిమంది న్యాయమూర్తులు(Lord Justices of Appeal) లార్డ్ జస్టిస్ ఆఫ్ అప్పీల్ తోడ్పడతారు. ఈ 9 మంది న్యాయమూర్తులు కలిసి రెండు మూడూ విభాగాలుగా ఏర్పడి ఒక్కొక్క విభాగం ఒక్కొక్క అప్పీలును విచారిస్తుంది. ముఖ్యమైన కేసులలో ఈ 9 మంది కలిసి ఒకటిగా న్యాయనిర్ణయం చేస్తారు.

ఈ కోర్టు ఆఫ్ అప్పీల్ నుంచి అప్పీల్ చేయడానికి హౌస్ ఆఫ్ లార్డ్స్ అనే ఉన్నత న్యాయస్థానముంది. ఇది దేశంలోని సివిల్, క్రిమినల్ కేసులపై న అప్పీళ్లు విచారించే అత్యున్నత న్యాయస్థానము.

### 7.11 (3) క్రిమినల్ కోర్టులు :

క్రిమినల్ కేసులు విచారించడానికి జస్టిస్ ఆఫ్ పీస్ కోర్టు (Justice of Peace) లేదా స్టైపెండియరీ మెజిస్ట్రేట్ కోర్టులు (Stipendiary Magistrate Courts) ఉన్నాయి. ఇవి చిన్న క్రిమినల్ తగాదాలను అతిత్వరితంగా అక్కడికక్కడే విచారిస్తాయి. జస్టిస్ ఆఫ్ పీస్ న్యాయమూర్తులు గౌరవ న్యాయనిర్ణేతలు. స్టైపెండరీ మెజిస్ట్రేట్లు జీతాలు తీసికొనే న్యాయమూర్తులు. దేశీయాంగ శాఖకార్యదర్శి 7 సంవత్సరాలు న్యాయవాద వృత్తిలో అనుభవం గడించిన బారిస్టర్లను మేజస్ట్రేటులుగా నియమిస్తాడు. జస్టిస్ ఆఫ్ పీసు లార్డ్ ఛాన్సలర్ నియమిస్తారు. ఈ రెండు కోర్టులకు 20 షిల్లింగ్ వరకు 14 రోజుల జైలుశిక్ష విధించే అధికారం ఉన్నది.

ఈ కోర్టుల నుంచి వివాదాలకు వచ్చే అప్పీళ్ళను విచారించేది కోర్ట్ ఆఫ్ క్వార్టర్ సెషన్ (Court of Quarter Session). దీని తీర్పులపై వచ్చే అప్పిళ్ళను కోర్టు ఆఫ్ అసైజస్ (Court of Assizes) విచారిస్తాయి. ఈ అసైజెస్ కోర్టులు సంచార న్యాయస్థానాలు (Circuit Courts). ఇవి కౌంటీ టౌన్‌లలో, ముఖ్యనగరాలలో సంవత్సరానికి మూడుపర్యాయాలు న్యాయవిచారణ చేస్తాయి. హైకోర్టులోని క్వీన్స్ బెంచి (Queens Bench) లోని న్యాయమూర్తి ఒకరు ఈ సంచార న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తాడు. ఈ సంచార న్యాయస్థానాలు ముఖ్యమైన క్రిమినల్ కేసులనన్నింటిని విచారించి తీర్పుయిస్తాయి.

ఈ సంచార న్యాయస్థానాలపైన కోర్టు ఆఫ్ క్రిమినల్ అప్పీల్ (Court of Criminal Appeal) ఉంది. ఇది హైకోర్టులోని క్వీన్స్ బెంచి డివిజన్‌కు దగ్గరగా ఉంటుంది. ఎందుకంటే క్వీన్స్ బెంచి డివిజన్‌లలోని న్యాయమూర్తులు అందులో కూడా న్యాయమూర్తులు. వీరంత లార్డ్ ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఇంగ్లండ్ (Lord Chief Justice of England) ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన సమావేశమై అప్పీళ్ళలో తీర్పు ఇస్తారు. ఈ కోర్టు దిగువ క్రిమినల్ కోర్టుల నుంచి వచ్చే అన్నిరకాలైన అప్పీళ్ళను విచారిస్తుంది. ఈ కోర్టునుంచి వచ్చే అప్పీళ్ళను హౌస్ ఆఫ్ లార్డ్స్ విచారిస్తుంది. అట్లా అప్పీలు చేయడానికి అటార్నీ జనరల్ ఒక సర్టిఫికేట్ ఇవ్వవలె. అందులో అ కేసులో రాజ్యాంగ లేదా చట్టసంబంధమైన వివాదం ఉందని ఆయన చెప్పవలె.

### 7.11 (4) హౌస్ ఆఫ్ లార్డ్స్ :

ఈ న్యాయస్థానం అప్పీళ్ళను విచారించేటప్పుడు 1876లో 7గురు న్యాయమూర్తులు ఉండేవారు. వారిని లార్డ్స్ ఆఫ్ అపీల్ లేదా లా లార్డ్స్ అనేవారు. వీరి సంఖ్య 1847 లో ఆమోదించిన అప్పెలైట్ లేదు. జ్యూరిన్ డిక్షన్ ఆక్ట్ ప్రకారం 7 నుంచి 9 కి పెరిగింది. ఈ 9 మందిలో కూడిన హౌస్ ఆఫ్ లార్డ్స్ కోర్టులో అధ్యక్షస్థానమలంకరించే ప్రధాన న్యాయమూర్తిని లార్డ్స్ ఛాన్సలర్ (Lord Chancellor) అంటారు. ఈ 10 మంది న్యాయమూర్తులు న్యాయశాస్త్రంలో ప్రవీణులు. వీరుచేసే న్యాయ నిర్ణయాలు తిరుగులేనివి.

### 7.12. ముగింపు

బ్రిటన్‌లో 17వ శతాబ్దంలో బ్రిటన్‌ను పాలించిన స్టువర్ట్ రాజుల కాలంలో మంత్రి మండలికి సబందించి పునాది ఏర్పడింది. ప్రారంభంలో మంత్రి వర్గానికి పార్లమెంట్‌కి సంబంధం ఉండేదికాదు. కాని 1688 విప్లవం తరువాత బ్రిటన్ పార్లమెంట్ పై రాజు అధికారం తగ్గించబడి మంత్రిమండలి, ప్రధానమంత్రి అధికారం సుస్థిరం చేయబడి పార్లమెంటరీ వ్యవస్థఉ ఒక దిక్సూచిగా ప్రపంచంలోని చాలా దేశాలను ఒక ఆదర్శవంతమైన వ్యవస్థగా

విరాజిల్లుతుంది.

## 7.13. స్వీయమదింపు ప్రశ్నలు

1) బ్రిటన్‌లో మంత్రిమండలి ఆవిర్భావం దాని అధికారాలు, విధులు వివరింపుము?

2) బ్రిటన్‌లో ప్రధానమంత్రి అదికారాలు, విధులు వివరింపుము?

3) బ్రిటన్‌లోని న్యాయశాఖ పనితీరును వివరింపుము?

## 7.14. ఉపయుక్త గ్రంథాలు


| | | |
|---|---|---|
| Dr. S.N. Dubey | : | World Constitutions. |
| C.A. Beard | : | American Government & Politics. |
| C.B. Munroe | : | The Government of United States. |
| H.J Laski | : | Parliamentary Government in England. |
| G.M. Coaster | : | Government of the Great Britian. |
| J.W. Ross | : | Modern British Government. |

# పాఠం -8
# బ్రిటిష్ రాజకీయ పార్టీలు

**లక్ష్యాలు :**

* ఈ పాఠం చదివిన తరువాత బ్రిటన్‌లో రాజకీయ పార్టీలు ఏ విధంగా ఆవిర్భవించాయో తెలుసుకోవచ్చు. మరియు లిబరల్‌పార్టీ, కన్సర్వేటివ్ పార్టీ బ్రిటన్‌లోని పార్లమెంటరీ వ్యవస్థను ఏ విధంగా ముందుకు నడిపిస్తున్నాయో తెలుసుకోవచ్చు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణక్రమం**

8.1. పరిచయం
8.2 కన్సర్వేటీవ్ పార్టీ (Conservative Party)
8.3 లిబరల్ పార్టీ (CLiberal Party)
8.4 లేబర్ పార్టీ (Labour Party)
8.5 హౌస్ ఆఫ్ లార్డ్స్
8.6 సమన్యాయపాలన (Rule of Law)
8.7 ముగింపు
8.8 స్వీయమదింపు ప్రశ్నలు
8.9 ఉపయుక్త గ్రంథాలు

## 8.1. పరిచయం :

**రాజ కీయ పార్టీలు (Political Parties)**

రాజకీయ పార్టీలు లేని ప్రజాస్వామ్యం చరిత్రలో ఎక్కడా కనిపించదు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలనూ, అవి పనిచేసే తీరునూ, నిశితంగా పరీక్షిస్తే పార్టీల ప్రాముఖ్యం మనకు బోధపడుతుంది. రాజకీయ పార్టీల ద్వారానే ప్రజలు తమ ప్రతినిధులనూ, వారి ద్వారా పరిపాలకులను ఎన్నుకొంటారు. ప్రభుత్వ విధానాల లోటుపాట్లను గురించి ప్రజలకు తెలియజెప్పే సాధనము రాజకీయ పార్టీయే.

బ్రిటిష్ రాజ్యాంగంలో రాజకీయ పార్టీలను గురించి ఎక్కడా చెప్పలేదు. కామన్స్ సభలో కమిటీలను ఏర్పాటు చేసేటప్పుడు పార్టీలను ఉదహరిస్తారు. ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ఈ పార్టీలు అవసరమని తెలుస్తుంది. బ్రిటన్‌లో రెండు పార్టీల విధానం అమలులో ఉంది. అవి కన్సర్వేటివ్, లేబర్ పార్టీలు. ఇవిగాక లిబరల్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీకూడా ఉన్నా వాటికి చెప్పకోతగినంత బలం లేదు. 1846 నుంచి బ్రిటన్‌లో ప్రముఖమైన రెండు పార్టీలు. ఒకటి మిత వాదానికి, మరొకటి అభ్యుదయవాదానికి ప్రాతినిధ్యం వహించినాయి. ఎన్ని కలలో మెజారిటీ సంపాదించి ఒక పార్టీ ప్రభుత్వాన్ని స్థాపిస్తే, ఎన్నికలలో ఓడిపోయిన పార్టీ ప్రతిపక్షంగా వ్యవహరిస్తుంది.

## 8.2 కన్సర్వేటివ్ పార్టీ (Conservative Party) :

ఫైనర్ చెప్పినట్లు ఈపార్టీకి కొన్ని సాంఘిక వ్యవస్థలపట్ల, ఆర్థికాభివృద్ధి విధానాలపట్ల ప్రత్యేకాభిప్రాయాలున్నాయి. ఈ పార్టీ జాతీయ సమైక్యతను పరిరక్షించడానికి, రాజరికాన్ని కొనసాగించడానికి, చర్చిని పోషించడానికి, ప్రభుత్వ జోక్యం తగ్గించడానికి, వ్యక్తి ఆస్తి రక్షణకు, బలమైన ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ఏర్పడింది. ఇది సంప్రధాయాన్ని గౌరవిస్తుంది. సనాతన సంస్థలపై విమర్శను అంగీకరించదు. ఈపార్టీ వారికి బ్రిటిష్ జాతి ఆధిక్యతలో నమ్మకం హెచ్చు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వీలయినంత వరకు కొనసాగించాలనే అభిలాష వీరిలో అధికంగా ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థను, స్వేచ్ఛా వ్యాపారాన్ని, ప్రయివేట్ రంగంలో పరిశ్రమలు నెలకొల్పడాన్ని, వ్యక్తి ఆస్తి పరిరక్షణనూ ఈ పార్టీ బలపరుస్తుంది. ఈ పార్టీని 19 శతాబ్దిలో భూస్వాములు, పెట్టుబడిదారులు పోషిస్తూ వచ్చినారు. వీరు కూడా కాలక్రమేణ కొన్ని అభ్యుదయ భావాలను అలవరచుకొంటున్నారు. కార్మికులకు, ఉద్యోగులకు తగిన సంక్షేమాన్ని కల్పించవలెనని వీరు గుర్తించినారు. గృహనిర్మాణ కార్యక్రమాలు మొదలైన అభివృద్ధి పథకాలను వీరు నిర్వ హించినారు. 1956 లో 'వ్యక్తిగత కృషిద్వారా దేశసౌభాగ్యం' అనే నినాదాన్ని ఇచ్చింది. ఈ నినాదాన్ని అనాడు లేబర్‌పార్టీ, బ్రిటిష్ ప్రజలకు ఒక నూతన శకాన్ని ప్రారంభిస్తామనే నినాదంతో ఎదుర్కొన్నది. ఈ రెండు పార్టీల మధ్య లక్ష్యాలలో భిన్నత్వం కంటె ఏ పార్టీ త్వరితంగా ప్రగతిని సాధించగలదనే జిజ్ఞాస అధికంగా కనిపిస్తుంది. ఈ పార్టీలో సంపన్నులు, కొందరు మధ్యతరగతి ప్రజలు, మరికొందరు నిపుణులైన కార్మికులు, దేశభక్తి పూరితులై న శ్రామికులు ఉన్నారు. ఈ పార్టీకి సారధ్యం వహించిన ప్రముఖులలో కొందరు విన్‌స్టన్ చర్చిల్ (Winston Churchil) హెరాల్డ్ మాక్మిలన్ (Harold Macmillan), సర్ ఆంథోని ఈడెన్ (Sir Anthony Eden), ఎడ్వర్డ్ హీత్ (Edward Health)లు.

## 8.3 లిబరల్ పార్టీ (Liberal Party) :

బ్రిటన్‌లోని ప్రముఖ పార్టీలలో ఇది ఒకటి. దీనిలో బ్రిటిష్ మేధావులు అనేకులు ఉన్నారు. ఈ పార్టీకి సాధారణ ఎన్నికలలో 25 లక్షల నుంచి 35 లక్షలవరకు వోట్లు లభించినాయి. 1950 ఎన్నికలలో కామన్స్ సభలో దీనికి 9, 1955లో 7, 1964 ఎన్నికలలో 9 స్థానాలు లభించినాయి.

ఈ పార్టీ వ్యక్తి స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యమిస్తుంది. ముఖ్యంగా మత స్వేచ్ఛకోసం ఈ పార్టీ పోరాడింది. అనసువర్తుల (Non-conformsts)కు ఆరాధనా స్వేచ్ఛ లభించేటట్లు చేయడంలోను వారిపైన నిషేధాజ్ఞలను తొలగించడంలోనూ కృషిసల్పింది. ప్రజల సమాన వోటింగ్ హక్కును, పార్ల మెంట్ సార్వభౌమాధికారాన్ని ఇది బలపరుస్తుంది. కామన్స్‌సభ ఆధిపత్యాన్ని బలపరుస్తుంది. 1911 పార్ల మెంట్‌చట్టము ఈ పార్టీ కృషి ఫలితమే. వీరి ఆశయాల ప్రకారం కన్సర్వేటివ్ పార్టీ అమలుజరిపే ఆర్థిక విధానాలు లేబర్, పార్టీవారి సాంఘిక నియంత్రణ (Social control), వ్యక్తి స్వేచ్ఛకు గొడ్డలి పెట్టువంటివి. పరిశ్రమలలో కార్మికుల యాజమాన్యాన్ని ఈపార్టీ బలపరుస్తుంది. వ్యక్తికి స్వేచ్ఛ, భద్రత, ఆస్తిహక్కు సంపూర్ణంగా ఉండవలెననే ఈ పార్టీవాంఛ పౌరులలో దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని కాంక్షిస్తుంది. యథార్థానికి ఈ పార్టీవాదులు కన్సర్వేటివ్ ఫార్టీ విధానాలకు, లేబర్ పార్టీ విధానాలకుమధ్యమార్గాన్ని సమర్థిస్తారు. ఈ పార్టీలో ధనికులు, పేదవారు తక్కువగా ఉంటారు. ఇందులో మధ్యతరగతి ప్రజలకు అధికంగా సభ్యత్వం ఉంది. ఈ పార్టీకీ ప్రస్తుతం ఎక్కువ పలుకుబడిలేదు. ఇది అనుయాయులు లేని పార్టీగా తయారయింది.

### 8.4 లేబర్ పార్టీ (Labour Party) :

పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఎన్నో పరిశ్రమలు నెలకొన్నాయి. ఈ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, వారిసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసుకొన్న కార్మిక సంఘాలు కాలక్రమేణ ఒక మహ త్తర రాజకీయ సంస్థగా రూపొందినాయి. అట్లాపరిణామం పొందిన కార్మి కోద్యమ రాజకీయ ఫలమే లేబర్ పార్టీ.

కార్మిక సంఘాల, సహకారసంస్థల, చార్టిస్ట్ ఉద్యమ (Chartist movement) పోరాట ఫలితంగా ప్రజలకు వయోజన వోటింగ్ హక్కులభించింది. లేబర్ పార్టీ 1906లో ప్రారంభమైన 1922 నాటికి దేశంలోని ద్వితీయ స్థానాన్ని గడించుకొన్నది.

ఈ పార్టీ ప్రధానలక్ష్యం ప్రజాస్వామ్య సామ్యవాద (Democratic Socialism) వ్యవస్థ నిర్మాణము. భారీపరిశ్రమలను జాతీయం చేయడం, గుత్తాధిపత్యం (Monopoly) కింద ఉన్న వ్యాపార సంస్థలను జాతీయంచేయడం ఈపార్టీ ప్రధాన ఆశయాలు, 20% పరిశ్రమలు ప్రభుత్వరంగంలో ఉండాలని, మిగిలిన 80% వ్యక్తి యాజమాన్యం కింద ఉండాలని ఈ పార్టీ భావిస్తుంది. ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికలకు అనుగుణంగా వ్యక్తిపరమైన పరిశ్రమలపై ప్రభుత్వఅజమాయిషి ఉండవలె. ప్రజా బహుళ్యాన్ని విస్తృత ప్రచారంద్వారా తన కార్యక్రమాలను ఆమోదించేటట్లు చేయవలె, వ్యక్తి స్వేచ్ఛ కుంటుపడరాదు. వాకాస్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము, సంఘనిర్మాణ స్వాతంత్ర్యము, సభాస్వాతంత్ర్యము మొదలైన హక్కులు ప్రజలకు ఇవ్వవలె. మిగిలినపార్టీలతో బహిరంగంగా పోటీచేసి ఎన్నికలో గెలవవలె.

శ్రామిక వర్గాలకు, పీడిత ప్రజలకు రాజకీయ, సాంఘిక, ఆర్థిక స్తోమత కల్పించవలె. ప్రజలను సాంఘిక దురాచారాలనుంచి విముక్తి చేయవలె. వారిజీవనస్థాయిని పెంచవలె. ఈ పార్టీసామ్యవాద సిద్ధాంతాన్ని బహుళ ప్రచారంలోకి తెచ్చింది.

1945-51ల మధ్యలో కొన్ని ప్రధానపరిశ్రమలను లేబర్పార్టీ జాతీయం చేసింది. బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేకవలసలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది. ఐక్యరాజ్య సమితివంటి అంతర్జాతీయ సంస్థలకు సహకారాన్ని అందించింది, ప్రపంచసామ్యవాద వ్యవస్థనిర్మాణానికి తోడ్పడవలెనని ఆశిస్తున్నది.

లేబర్ పార్టీలో సభ్యులు అధికసంఖ్యలో ఉన్నారు. కార్మికులేగాక పెట్టు బడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే మధ్యతరగతివారు ఇందులో సభ్యులు. ఇందులో కార్మికసంఘాలు, ఫేబియనో సైటీవంటి సంఘాలకు సభ్యత్వం ఉన్నది. పార్లమెంటరీ లేబర్పార్టీ సమావేశంలో పార్టీ నాయకుని ఎన్నుకొంటారు. పార్టీవిధానాలను సమష్టినాయకత్వమే (Collective leadership) నిర్ణయిస్తుంది.

ఈపార్టీవార్షిక సమావేశంలో పార్టీ అనుబంధ సంస్థలనుంచి ప్రతివేయి మందిసభ్యులకు ఒక ప్రతినధిని ఎన్నుకొంటారు. ఈ ప్రతినిధులు జాతీయ కార్యవర్గ సభ్యులను ఎన్నుకొంటారు. ఈజాతీయ కార్యవర్గం పార్టీ విధానాలకు నిర్ణయించి, పార్టీ కార్యక్రమాన్ని రూపొందించి, కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటుచేసి దానిద్వారా పార్టీని నడిపిస్తుంది. ఈ కార్యావర్గము పార్టీలో క్రమశిక్షణ అమలుపరుస్తుంది.

(Lord Chief Justice of England) ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన సమావేశమై అప్పీళ్ళలో తీర్పు ఇస్తారు. ఈ కోర్టు దిగువ క్రిమినల్ కోర్టుల నుంచి వచ్చే అన్నిరకాలైన అప్పీళ్ళను విచారిస్తుంది. ఈ కోర్టునుంచి వచ్చే

అప్పీళ్ళను హౌస్ ఆఫ్ లార్డ్స్ విచారిస్తుంది. అట్లా అప్పీలు చేయడానికి అటార్నీ జనరల్ ఒక సర్టిఫికేట్ ఇవ్వవలె. అందులో అ కేసులో రాజ్యాంగ లేదా చట్టసంబంధమైన వివాదం ఉందని ఆయన చెప్పవలె.

### 8.5 హౌస్ ఆఫ్ లార్డ్స్:

ఈ న్యాయస్థానం అప్పీళ్ళను విచారించేటప్పుడు 1876లో 7 గురు న్యాయమూర్తులు ఉండేవారు. వారిని లార్డ్స్ ఆఫ్ అపీల్ లేదా లా లార్డ్స్ అనేవారు. వీరి సంఖ్య 1847 లో ఆమోదించిన అప్పెలై ట్ జ్యూరిస్ డిక్షన్ఆక్ట్ ప్రకారం 7నుంచి 9కి పెరిగింది. ఈ 9 మందిలో కూడిన హౌస్ ఆఫ్ లార్డ్స్ కోర్టులో అధ్యక్షస్థానమలంకరించే ప్రధాన న్యాయమూర్తిని లార్డ్స్ ఛాన్సలర్ (Lord Chancellor) అంటారు. ఈ 10 మంది న్యాయమూర్తులు న్యాయశాస్త్రంలో ప్రవీణులు. వీరుచేసే న్యాయనిర్ణయాలు తిరుగులేనివి.

### 8.6 సమన్యాయపాలన (Rule of Law)

బ్రిటిష్ రాజ్యాంగ విశిష్టలక్షణాలలో సమన్యాయపాలన ప్రధానమైందని రాజ్యాంగవేత్తలందరు ఏకగ్రీవంగా ప్రస్తుతించినారు. ఈ సమన్యాయపాలనను బ్రిటిష్ ప్రజలు ఎన్నో శతాబ్దాలుగా, అక్కడి ప్రభుత్వంపై ప్రభువుపై నిర్విరామంగా పోరాటంచేసి నెలకొల్పినారు. తత్ఫలితంగా నేడు బ్రిటన్ చట్టం యొక్క ఆధిక్యత సర్వత్రా గుర్తింపబడింది. ఈచట్టం ఆధ్యికత ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పరిరక్షించడానికి వినియోగించడం జరుగుతున్నది తత్ఫలితంగా వ్యక్తి, చట్టాన్ని విధేయతతో గౌరవిస్తున్నాడు. బ్రిటిష్ పార్లమెంటరీ కమిటీ అభిప్రాయంలో సమన్యాయపాలన, పార్ల మెంట్ కార్యనిర్వాహకవర్గం వల్ల, న్యాయశాఖవల్ల, తమ తమ అధికారపరిధులలో సక్రమంగా, సామరస్యపూర్వకంగా, సమన్వయభావంతో పనిచేయిస్తూ, ప్రభుత్వాధికారాన్ని ప్రజల స్వేచ్ఛను పరిరక్షిస్తుంది.

సమన్యాయపాలనను స్థూలంగా పరిశీలిస్తే అందులో మూడు అంశాలు కనిపిస్తాయి. చట్టం దేశంలో సర్వోన్నతంగా ఉంటుంది. చట్టం దేశంలో సర్వోన్నతంగా ఉంటుంది. చట్టం ఆధిపత్యాన్ని అందరూ అంగీకరిస్తారు. అంటే సమన్యాయపాలన అమలులో ఉన్న ఇంగ్లండ్‌లో ప్రభువుగాని, ప్రభుత్వాంగాలుగాని, వ్యక్తులుగాని, వ్యవస్థలుగాని నిరంకుశంగా ప్రవర్తించలేరు. అందరూ చట్టానికి విధేయులై ఉంటారు.

ప్రజలు ప్రాథమిక హక్కుల (Fundamental rights)ను ప్రభుత్వంగుర్తించి అమలుపరిచి సంరక్షించవలె. ఈ ప్రాథమికహక్కుల విషయంలో చట్టం ముందు సమానత్వం (Equality before law) ప్రధానాంశము. వ్యక్తులందరి హక్కుల సమాన పరిరక్షణకూడా ఇందులో ఒకభాగమే.

ప్రతివ్యక్తి చట్టానికి విధేయుడై ఉండవలె. ఏవ్యక్తి చట్టానికి అతీతుడుగా వ్యవహరించరాదు. అట్లా వ్యవహరించినవారు శిక్షకు గురి అవుతారు.

సమన్యాయపాలనను సంపూర్ణంగా అర్థంచేసుకోవలెనంటే ఇది అమలులోలేని రాజ్యంలో పరిస్థితులు ఎట్లా ఉంటాయో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు : ఫ్రాన్స్‌లో సమన్యాయపాలనకు భిన్నమైన పరిపాలక న్యాయం (Administrative law) అమలులో ఉంది. ఈ రకమైన చట్టం అమలులో ఉన్న ఫ్రాన్స్ తదితర యూరోపియన్ దేశాలలో చట్టసమానత్వం ఉండదు. అంటే సామాన్యపౌరులు చట్టాన్ని అతిక్రమిస్తే వారిని న్యాయస్థానాలు దేశాలలో అమలులో ఉన్న చట్టాల ప్రకారం న్యాయనిర్ణయం చేసి శిక్షిస్తాయి. ప్రభుత్వోద్యోగులు

అవే నేరాలను చేస్తే వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరిపాలకన్యాయస్థానాలు (Administrative courts) దేశంలో ఉన్న చట్టానికి భిన్నమైన పరిపాలక న్యాయం ప్రకారం విచారించి న్యాయనిర్ణయం చేస్తాయి. ఒకే రకమైన నేరానికీ సామాన్య పౌరులకు ఒకరకమైన చట్టము, ప్రభుత్వోద్యోగులకు మరొకరకమైన చట్టము వర్తిస్తాయి. ఈ దేశాలలో సమన్యాయపాలన ఉండదు.

బ్రిటన్లో ప్రభుత్వోద్యోగులకుగాని, మరే ఇతర ఉన్నతవర్గాలకుగాని ప్రత్యేక హక్కులు, ప్రత్యేక చట్టాలు లేవు, అందరూ ఒకేచట్టానికి విధేయులై ఉండవలసిందే. సామాన్యపౌరుడు, ప్రభువు, ప్రభుత్వాధికారి, విద్యాధికారి, సంపన్నుడు, ఒకరేమిటి అందరికీ ఒకే చట్టము, ఒకే న్యాయస్థానము. దీనినే చట్టం ముందు సమానత్వము (Equality before law) అంటారు. నాజీ జర్మనీలో హిట్లర్ నియంతృత్వం కింద సమన్యాయ పాలనకు స్థానంలేదు. హిట్లర్ ఆజ్ఞలే చట్టాలుగా అమలుచేయబడినాయి. ముఖ్యంగా రెండో ప్రపంచయుద్ధ ప్రకటనానంతరం హిట్లర్ వ్యక్తి స్వేచ్ఛను, పత్రికా స్వాతంత్ర్యాలను నామమాత్రంగా మిగిల్చినాడు.

డైసీ వ్రాసిన లా ఆఫ్ ది కానిస్టిట్యూషన్ (Law of the Constitution) అనే గ్రంథంలో సమన్యాయపాలనలో మూడు భావాలిమిడి ఉన్నాయని అన్నారు.

1. న్యాయస్థానాలలో ఏదో ఒక చట్టాన్ని అతిక్రమించి నేరాన్ని చేసినాడనే తీర్పు ఇవ్వకుండా ఏ పౌరుని శిక్షించరాదు. దీని ప్రకారం సమన్యాయ పాలన అమలులో ఉన్న దేశంలో ప్రభుత్వానికి, ఇతర ప్రభుత్వాలకు తేడా ఉంది. కొన్ని దేశాల ప్రభుత్వాలకు నియంతృత్వాధికారాలు రాజ్యాంగపరంగానే లభి స్తాయి. ఇట్లాంటి దేశాల ప్రభుత్వాలు నియంతృత్వపు పోకడలను అనుసరిస్తాయి. కాని సమన్యాయపాలన అమలులో ఉన్న రాజ్యంలో పౌరులు ప్రాణాన్ని, స్వేచ్ఛను, ఆస్తిని చట్టాన్ని, అతిక్రమించనిదే కోల్పోరు. నేరస్తుడైన వ్యక్తిని న్యాయస్థానాధిపతి పూర్వానుమతి లేనిదే నిర్బంధించరు. న్యాయస్థానంలో విచారణ బహిరంగంగా జరుపవలె. నిందితుడు తనతరపున వాదించడానికి న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవచ్చు. క్రిమినల్ కేసులలో జ్యూరీచేత విచారింపబడె హక్కు పౌరునికి ఇచ్చినారు. తనకు న్యాయం జరగలేదని భావించినప్పుడు పై కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. వీటివల్ల పాలకుల నిరంకుశాధికారాలకు తగినఅవధులు కల్పించినారు.

2. ప్రతివ్యక్తి, విద్య, ధనము, అంతస్తు, హోదాలతో నిమిత్తం లేక రాజ్యంలోని ఇతర పౌరులవలెనే చట్టానికి లొంగిఉండవలె. ఇటువంటి సమత్వం ఇంగ్లండ్‌లో ఉంది. ప్రభుత్వాధికారులందరు వారుచేసే నేరాలకు సామాన్యన్యాయస్థానాలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. వారిని కూడా సామాన్య పౌరులవలెనే ఒకే న్యాయస్థానం విచారణ జరుపుతుంది.

3. ఇంగ్లీషు పౌరుల వ్యక్తిగత హక్కులు రాజ్యాంగపరమైనవికావు. ఇవి న్యాయస్థానాలలో కాలక్రమేణ ఆయా కేసులలో ఇచ్చిన తీర్పుల ఆధారంగా ఉద్భవించినాయి. న్యాయస్థానాలలో నిర్వచించిన ఈ హక్కులను కాలానుగుణంగా ప్రజలు ప్రజల ప్రభుత్వం ఆమోదించి అనుసరిస్తున్నారు.

డైస్ వ్యక్తంచేసిన అభిప్రాయాల ప్రకారం పౌరులందరికి చట్టము సమంగా వర్తిస్తుంది. ఇందులో నిరంకుశంగా అధికారం చెలాయించడానికి అవకాశంలేదు. కాని నేటి ప్రభుత్వాలు నియమనిబంధనలను

రూపొందించి అమలు పరిచేతీరును పరిశీలిస్తే ప్రతిప్రభుత్వ పాలనావిభాగం కొంత నిరంకుశాధికారాన్ని సంతరించుకొన్నదని చెప్పకతప్పదు. ఈవిధమైన అధికారాలు ఆయా ప్రభుత్వశాఖాధిపతులకు ఇవ్వకపోతే, ప్రభుత్వం పనిచేయడమే కష్టసాధ్యమవుతుంది. కాబట్టి ప్రభుత్వాధికారులకు సామాన్య పౌరులకన్న, వాస్తవానికి కొన్ని అధికారాలు ప్రత్యేక హక్కులు ఉండకమానవు.

పబ్లిక్ అథారిటీస్ ఆర్ట్ ఆఫ్ 1893, లిమిటేషన్ ఆక్ట్ ఆఫ్ 1939 ఇండియన్ పీనల్‌కోడ్ ఆఫ్ 1858 (Publc Authorities Act of 1893, Limitation Act of 1939, Indian Penal Code of 1858) ప్రకారం ప్రభుత్వాధికారులు వారి విధినిర్వహణలో చేసిన పొరబాట్లకు చట్టం రక్షణ కల్పించింది. అంటే ప్రభుత్వాధికారులకు, సామాన్యపౌరులకు లేని ఒక ప్రత్యేకఅధికారం కల్పించినారు. ఇది సమన్యాయపాలన సూత్రాలకు విరుద్ధము.

విదేశ పౌరులకు, దౌత్యప్రతినిధులకు అన్ని దేశాలలో అంతర్జాతీయ న్యాయం (International law) ప్రకారం కొన్ని రక్షణలు కల్పించినారు. ఇట్లాంటి రక్షణ సమన్యాయపాలన సూత్రానికి అనుగుణంగాదు. అయినప్పటికీ అంతర్జాతీయ సహకారం దృష్ట్యా వాంఛనీయమే.

గత 40 సంవత్సరాలలో అనేక ప్రభుత్వశాఖలు అయాశాఖలకు సంబందించిన వివాదాలలో అప్పీలు న్యాయస్థానాలుగా రూపొందినాయి. ఉదా:- కార్మికులకు మధ్య వచ్చిన వివాదాలలో కార్మికశాఖకు ఇటువంటి అధికారం ఇచ్చినారు. అదేవిధంగా విదేశీయులకు పౌరసత్వమివ్వడం, ఇచ్చినవారిని దేశ భద్రత దృష్ట్యా బహిష్కరించే అధికారం దేశీయాంగశాఖా కార్యదర్శి (Home Secretary) కి ఇచ్చినారు. ఈ విషయంలో ఈయనదే తుదినిర్ణయము, దానిమీద అప్పీలులేదు. కార్యనిర్వాహక వర్గంలో భాగాలైన ప్రభుత్వశాఖలకు ఇట్లాంటి న్యాయనిర్ణయ హక్కులివ్వడంవల్ల సమన్యాయపాలన దెబ్బతిన్నదని చెప్పకతప్పదు. పౌర హక్కులు చాలావరకు న్యాయస్థానాల నిర్ణయం ప్రకారం ఏర్పడినవే.

డైసీ వాదం లోపభూయిష్టమైంది. పార్లమెంట్ నియతశాసనాల (Statutes) ద్వారా ఎన్నో హక్కులు ప్రజలకు లభ్యమైనాయి. స్వేచ్ఛహక్కు, ఆత్మ రక్షణహక్కు, సమావేశహక్కు, ఉచితవిద్య, భీమా (Insurance) మొదలైన హక్కులు పార్లమెంటరీ చట్టాలద్వారా లభ్యమైనాయి. నేడు బ్రిటిష్ ప్రజల హక్కులలో ఎక్కువభాగం పార్ల మెంటరీ చట్టాలద్వారా లభ్యమైనవేగాని, న్యాయస్థానాల తీర్పువల్ల సంప్రాప్తమైనవిగావు.

సమన్యాయపాలనపై డైసీ వ్యక్తంచేసిన అభిప్రాయాలు విమర్శకు గురి అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ఆసూత్రాలను సమన్వయంచేసుకొని అమలుపరచవలె. సమన్యాయపాలన వలన ప్రజలకు స్వేచ్ఛలభిస్తుంది. బాధ్యతాయుతమైన పౌరులు, వారి సక్రమమైన నడవడి ద్వారా దేశంలో శాంతిభద్రతలు నెలకొంటాయి. సమన్యాయపాలనకు పార్లమెంట్ సార్వభౌమాధికారానికి మధ్య చక్కని సంబంధంఉంది. ఎందుకంటే సమన్యాయపాలన ప్రకారం చట్టము అత్యున్నతమైంది. అందువల్ల అటువంటి చట్టాలను రూపొందించే పార్ల మెంట్‌కు సార్వభౌమాధికారం ఉన్నది.

ఏ ప్రభుత్వానికైె నా సివిల్ సర్వీస్ వెన్నెముక వంటిది. పాలనా యంత్రాంగానికి సివిల్ సర్వీస్ ఉక్కుచట్రం వంటిదని అంటారు. సిపిల్ సర్వీస్ అంటే ప్రభుత్వంలో పనిచేసే మంత్రిమండలి ప్రధాన కార్యదర్శినుంచి కింది తరగతి వరకుగల ఉద్యోగుల సమూహము. ఇందులో మంత్రులను చేర్చరాదు. సివిల్ సర్వీస్ ఉద్యోగులు

వయోపరిమితిని బట్టి పదవీ విమరణ చేస్తారు. అంతే గాని జయాపజయాలు పొందే పార్టీ బలబలాలతో వీరికి నిమిత్తంలేదు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ఈ సివిల్ సర్వీస్ ఉద్యోగులు మారరు. అంతేగాక ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకివస్తే ఆ పార్టీ విధానాలను అమలుపరస్తూ వారికి విధేయులుగా వ్యవహరిస్తారు. ఈ సివిల్ సర్వీస్ ఉద్యోగులు దేశభక్తితో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలన కొనసాగించవలె.

19వ శతాబ్దిలో సివిల్ సర్వీస్‌లో చాలా మార్పులు వచ్చినాయి. అంతకు పూర్వము సివిల్ సర్వీస్‌లోని లోపాలను జాన్‌బ్రైట్(John Bright), ఎడ్మండ్ బర్క్ (Edmund Burke), సర్ చార్లెస్ ట్రెవెలీన్ (Sir Charles Trevelyen) వంటి బ్రిటిష్ ప్రముఖులు విమర్శించినారు. ఆ లోపాలు కాలక్రమేణ సరిదిద్దబడినాయి. సివిల్ సర్వీస్ ఉద్యోగులను ఒకప్పుడు రాజు సలహాదారులు నియమిస్తుండే వారు. కాని, 1855 లో ముగ్గురు సభ్యులు గల ఒక సివిల్ సర్వీస్ కమిషన్ ఏర్పడింది. అది ప్రభుత్వోద్యోగులను నియమించింది. అభ్యర్థులకు పోటీ పరిక్షలు పెట్టి అందులో ఉన్నత స్థాయిలో వచ్చినవారిని కమిషన్ ఉద్యోగులుగా నియమించింది. పోటీ పరీక్షలద్వారా నియమింపబడిన ఉద్యోగులు కాలక్రమేణ తరగతుల వారీగా విభజింపబడినారు. వారి అర్హత, నైపుణ్యం ప్రకారం పై ఉద్యోగాలకు ప్రమోట్ (Promote) చేయడం జరుగుతుంది. ఈ సివిల్ సర్వీస్ ఉద్యోగులపై అజమాయిషీ చేసే హక్కు బ్రిటిష్ ట్రెజరీకి ఇచ్చినారు. వీరిని బదిలీచేసే హక్కు వివిధ ప్రభుత్వశాఖలకు ఇచ్చినారు. ఉద్యోగులను నియమించడంలోనూ, వారిని ప్రమోట్ చేయడంలోనూ, వారిని అవసరమైతే శిక్షించే హక్కునూ సివిల్ సర్వీస్ కమిషన్‌కు ఇచ్చినారు.

బ్రిటన్‌లోని విద్యావిధానానికి సివిల్ సర్వీస్ కమిషన్ వారు ఏర్పాటు చేసే పరీక్షలకు దగ్గర సంబంధము ఉంది. 1917 నుంచి ఈ పోటీ పరీక్షలతో బాటుఉన్నత తరగతి ఉద్యోగాలకు మౌఖిక పరీక్ష (Viva voice test) కూడా పెట్టినారు. మనదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షల విధానానికి ఇంగ్లండ్‌లోని సివిల్ సర్వీస్ కమిషన్ విధానానికి ఎన్నో పోలికలు ఉన్నాయి. 1947 అక్టోబర్ 1 నాటికి బ్రిటిష్ సివిల్ సర్వీస్‌లోని ఉద్యోగుల సంఖ్య 9,46,000. అందు 2,50,000 మంది పరిశ్రమలకు సంబంధించిన ఉద్యోగులు. మిగిలిన 4,399 మంది పాలనా విభాగాలలో ఆఫీసర్ల తరగతికి చెందినవారు, 59,520 మంది గుమాస్తా తరగతివారు. 2,55,100 టైపిస్టులు, 29,605 మంది టెక్నికల్ ఉద్యోగులు, 42,382 మంది విజ్ఞానశాస్త్రవేత్తలు, 5,280 మంది తనిఖీ చేసే ఉద్యోగులు. మిగిలిన వారు వార్తాహరులు, బంట్రోతులు వగైరా ఉన్నారు.

